# కాల నిర్ణయానికి ఉపయోగించేవి.. శీతోష్ణస్థితిని గుర్తించేవి

గ్రూప్స్ ప్రత్యేకం

జాగ్రఫీ




### భారతదేశ ఉనికి-పరిమాణం

- విష్ణుపురాణంలో, ప్రాచీన గ్రంథాల్లో భారత్‌ను 'భారతి' అని పిలిచేవారు.
- భారత్ ఆసియా ఖండంలో దక్షిణ భాగాన ఉత్తరార్ధగోళంలో ఉంది. ఇక్కడి భూభాగానికి ఒక ఖండానికి ఉండాల్సిన లక్షణాలు అధిక విస్తీర్ణం, భౌతిక, సాంఘిక, సాంస్కృతిక వైవిధ్యతలు, భిన్న రకాలైన శీతోష్ణస్థితులను కలిగి ఉంది. అందువల్ల ఉపఖండం అని పిలుచుకుంటున్నాం.
- భారత ఉప ఖండంలో భారత్, పాకిస్థాన్, నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు, అఫ్గానిస్థాన్ ఉన్నాయి.
- ఒక వైపు భూభాగం, మూడు వైపుల నీరు ఆవరించి ఉండటం వల్ల భారత్‌ను ద్వీపకల్పంగా పిలుస్తున్నారు.
- ప్రపంచంలో అతిపెద్ద ద్వీపకల్పం అరేబియన్ ద్వీపకల్పం. భారత్ రెండో స్థానంలో ఉంది.
- ప్రపంచం విస్తీర్ణంలో భారత్ ఏడో స్థానంలో ఉంది. మొదటి ఆరు దేశాలు వరుసగా.. రష్యా, కెనడా, అమెరికా, చైనా, బ్రెజిల్, ఆస్ట్రేలియా.
- ప్రపంచంలో భారతదేశం 2.4 శాతం వైశాల్యం కలిగి ఉంది.
- వైశాల్యపరంగా భారత్‌తో పోలిస్తే రష్యా 5, కెనడా 3, అమెరికా 2.8, బ్రెజిల్ 2.6, ఆస్ట్రేలియా 2.4 రెట్లు ఎక్కువగా కలిగి ఉన్నాయి.
- భారత వైశాల్యం 32,87,263 చ.కి.మీ. (12,69,219 చ.మైళ్లు)

**భారత్‌తో వర్తకం చేసిన విదేశీయులు భారత్‌ను పిలిచిన పేర్లు**

- చైనీయులు- టియన్‌జు
- జపాన్ దేశస్థులు- తెన్-జి-కు
- కొరియన్ దేశస్థులు- చెయాన్-చుక్
- మలేషియా దేశస్థులు- భారత్
- భారత్ అంటే మలేషియా భాషలో పశ్చిమ దిక్కు అని అర్థం.
- తియన్‌జు, తెన్‌జు అర్థం- హెవెన్ సెంటర్ ఆఫ్ ది వరల్డ్

**ఉనికి**

- ఒక ప్రాంత ఉనికిని తెలుసుకోవడానికి అక్షాంశాలు, రేఖాంశాలను ఉపయోగిస్తారు.

**అక్షాంశాలు**

- తూర్పు నుంచి పడమరకు గీసి ఉన్నవి.
- భారత్ అక్షాంశాల పరంగా ఉత్తరార్ధగోళంలో $8^0 4'$ నుంచి $37^0 6'$ ఉత్తర అక్షాంశాల మధ్య ఉంది.
- దక్షిణ భాగంలో ఇందిరా పాయింట్ నుంచి పరిశీలిస్తే భారత్ $6^0 45'$ ఉత్తర అక్షాంశం నుంచి ప్రారంభమవుతుంది.
- ఉత్తర, దక్షిణ ప్రాంతాల మధ్య 3,214 కి.మీ ల దూరం ఉంది.
- తూర్పు, పశ్చిమ ప్రాంతాల మధ్య 2,933 కి.మీ ల దూరం ఉంది.

**కర్కటరేఖ**

- దేశాన్ని అడ్డంగా రెండు సగభాగాలుగా వేరు చేస్తున్న అక్షాంశమే కర్కటరేఖ.
- ఇది భారత్‌లో 8 రాష్ట్రాల మీదుగా ప్రయాణిస్తుంది. అవి.. గుజరాత్, రాజస్థాన్ (అతి తక్కువగా కర్కటరేఖ వెళ్తుంది), మధ్యప్రదేశ్ (కర్కటరేఖ ఎక్కువగా వెళ్తుంది), ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, త్రిపుర, మిజోరం.

**కర్కటరేఖ సమీపాన ఉన్న నగరాలు**

- గాంధీనగర్ (గుజరాత్)
- భోపాల్ (మధ్యప్రదేశ్)
- రాంచి (జార్ఖండ్)
- అగర్తల (త్రిపుర)
- ఐజ్వాల్ (మిజోరం)
- ఉదయ్‌పూర్
- ఉజ్జయిని (మధ్యప్రదేశ్)
- జబల్‌పూర్ (మధ్యప్రదేశ్)
- హజారీబాగ్ (జార్ఖండ్)
- కోల్‌కతా (పశ్చిమ బెంగాల్)

**కర్కటరేఖను ఖండిస్తూ ప్రవహించే నదులు**

- హుగ్లీ, దామోదర్, కెన్, బెట్వా, సబర్మతి, మహి
- మహి నది కర్కటరేఖను రెండుసార్లు దాటుతుంది.
- కర్కటరేఖ మధ్యప్రదేశ్‌లోని కన్హా జాతీయ పార్కు గుండా వెళ్తుంది.

**అక్షాంశాలు-శీతోష్ణస్థితి**

- ఒక ప్రాంత శీతోష్ణస్థితిని అక్షాంశాల ఆధారంగా గుర్తిస్తారు. కర్కటరేఖ భారత్ మధ్య గుండా పోతుంది.
- $23\ 1/2^0$ కర్కటరేఖ (అక్షాంశం) ఆధారంగా చేసుకొని దేశంలో రెండు ప్రధానమైన శీతోష్ణస్థితులు కనిపిస్తాయి.
- $23\ 1/2^0$ అక్షాంశానికి ఉత్తరాన సమ శీతోష్ణస్థితి, దక్షిణాన ఉష్ణ మండల శీతోష్ణస్థితి కలిగి ఉంది.
- ఉత్తరాన అతి శీతలమైన హిమాలయ శ్రేణుల నుంచి దక్షిణాన వేడి ఆర్ద్రత కలిగిన కన్యాకుమారి వరకు దేశం విస్తరించి ఉంది.

## రేఖాంశాలు

- భారత్ రేఖాంశాల పరంగా పూర్వార్ధగోళంలో $68^0 7'$ నుంచి $97^0 25'$ తూర్పు రేఖాంశాల మధ్య ఇమిడి ఉంది.
- భారత్ రేఖాంశాల పరంగా 30 డిగ్రీలు విస్తరించి ఉంది.
- తూర్పు భాగానికి, పశ్చిమ భాగానికి మధ్య ఉన్న సమయ భేదం సుమారు రెండు గంటలు.
- మొత్తం ప్రపంచాన్ని ఒక గంట కాలవ్యవధి తేడాతో 24 కాల మండలాలుగా విభజించారు.
- రేఖాంశాలు కాల నిర్ణయానికి ఉపయోగిస్తారు. తూర్పు రేఖాంశాల్లో మొదట సూర్యోదయం అవుతుంది.

**భారత ప్రామాణిక కాల రేఖాంశం**

- $82\ 1/2^0$ తూర్పు రేఖాంశం. ఈ రేఖాంశాన్ని భారత ప్రామాణిక కాల రేఖ అని పిలుస్తారు.
- ఈ రేఖాంశం దేశాన్ని నిలువున రెండు సగ భాగాలుగా వేరు చేస్తుంది.

**ఈ రేఖాంశం భారత్‌లో ఐదు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం గుండా ప్రయాణిస్తుంది. అవి..**

- ఉత్తరప్రదేశ్ (అలహాబాద్)
- మధ్యప్రదేశ్ (జబల్‌పూర్
- ఛత్తీస్‌గఢ్ (రాయ్‌పూర్)
- ఒడిశా (కోరాపుట్)
- ఏపీ (కాకినాడ)
- పాండిచ్చేరి (యానాం)
- గ్రీనిచ్ కాలమానం కంటే భారత కాలమానం 5 1/2 గంటలు ముందు ఉంటుంది. కారణం గ్రీనిచ్ రేఖకు భారత్ తూర్పుగా ఉండటమే.
- సూర్యోదయం మొదటిగా తూర్పు రేఖాంశాల్లో జరుగుతుంది.

**అంతర్జాతీయ సరిహద్దులు**

- భారత్‌కు ఉన్న అంతర్జాతీయ భూసరిహద్దు పొడవు 15,106.7 కి.మీ
- ఈ అంతర్జాతీయ సరిహద్దును భారత్‌లో 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు పంచుకుంటున్నాయి.
- ఏడు దేశాలతో భారత్ అంతర్జాతీయ సరిహద్దును కలిగి ఉంది. అవి... పశ్చిమాన పాకిస్థాన్, తూర్పున బంగ్లాదేశ్, బర్మా, ఉత్తరాన చైనా, నేపాల్, భూటాన్, వాయవ్యాన అఫ్గానిస్థాన్.
- మొత్తం ఏడు దేశాలతో 15,106.7 కి.మీ భూ సరిహద్దును కలిగి ఉంది.
- భారత్‌కు దక్షిణాన సరిహద్దుగా ఉన్న దేశం శ్రీలంక.

**భారత్, శ్రీలంక మధ్య ఉన్న సరిహద్దులు**

- పాక్ జల సంధి
- పాక్ అఖాతం
- పంబన్ దీవి
- మన్నార్ సింధు శాఖ
- రామసేతు ప్రాజెక్టు (ఆడమ్స్ వంతెన)
- కచ్చతీవు దీవులు

**సరిహద్దు వివరాలు**

| | |
|---|---|
| - బంగ్లాదేశ్ (26.95 శాతం) | 4,096.7 కి.మీ |
| - చైనా (25.55 శాతం) | 3,488 కి.మీ |
| - పాకిస్థాన్ (21.78 శాతం) | 3,323 కి.మీ |
| - నేపాల్ (11.53 శాతం) | 1,751 కి.మీ |
| - మయన్మార్ (9.89 శాతం) | 1,643 కి.మీ |
| - భూటాన్ (3.89 శాతం) | 699 కి.మీ |
| - అఫ్గానిస్థాన్ (0.52 శాతం) | 106 కి.మీ |

- భారత్‌తో సరిహద్దు కలిగిన అఫ్గానిస్థాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఇండియా, మాల్దీవులను కలిపి దక్షిణాసియాగా పిలుస్తారు.
- ఈ దేశాలు ఒక ప్రాంతీయ కూటమిగా ఏర్పరుచుకున్నాయి. దీని పేరు సార్క్. దీనిలో 8 దేశాలు ఉన్నాయి.

**సముద్ర తీరరేఖ**

- భారత్‌లోని తొమ్మిది రాష్ట్రాలు, నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి. పశ్చిమ భాగంలో ఐదు రాష్ట్రాలు, తూర్పు భాగంలో నాలుగు రాష్ట్రాలు.

**పశ్చిమ తీరం**

1. గుజరాత్ (1,054 కి.మీ)
2. మహారాష్ట్ర (804 కి.మీ)
3. గోవా (36 కి.మీ)
4. కర్ణాటక (280 కి.మీ)
5. కేరళ (480 కి.మీ)

**తూర్పు తీరం**

1. తమిళనాడు (850 కి.మీ)
2. ఏపీ (974 కి.మీ)
3. ఒడిశా (722 కి.మీ)
4. పశ్చిమబెంగాల్ (400 కి.మీ)

**కేంద్రపాలిత ప్రాంతాలు**

- డామన్ డయ్యూ (10 కి.మీ)
- పాండిచ్చేరి (30 కి.మీ)
- లక్ష్యద్వీప్ (132 కి.మీ)
- అండమాన్ నికోబార్ (1,962 కి.మీ)
- ద్వీపకల్ప భారతదేశ తీరరేఖ పొడవు -6,100 కి.మీ
- మొత్తం భారతదేశ తీరరేఖ పొడవు (దీవులు కలుపుకొని) - 7,516 కి.మీ

**ప్రాదేశిక, ఆర్థిక జలాలు**

- సముద్రాల్లో దూరాలను కొలవడానికి ఉపయోగించే ప్రమాణం నాటికల్ మైల్ (1 నాటికల్ మైల్ = 1.82 కి.మీ)
- దేశ ప్రాదేశిక జలభాగం విస్తరించిన దూరం - 12 నాటికల్ మైళ్లు (21.4 కి.మీ)
- దేశంలో వ్యాపార జలాల సరిహద్దు- 200 నాటికల్ మైళ్లు (320 కి.మీ)

**సింధు శాఖలు**

- మన్నార్ సింధు శాఖ: ఇండియా, శ్రీలంక మధ్య ఉంది. తమిళనాడులోని నాగర కోయిల్ నుంచి శ్రీలంకలోని మన్నార్ వరకు విస్తరించి ఉంది. ఆడమ్స్ వంతెనకు దక్షిణాన సింధు శాఖ ఉంది.
- **కంబాట్, కచ్ సింధు శాఖలు:** అరేబియా సముద్రంలో గుజరాత్‌లో ఉన్నాయి.
- **పాక్ జలసంధి:** దేశ భూభాగం నుంచి శ్రీలంకను పాక్ జలసంధి వేరు చేస్తున్నది. ఇండియాలోని కొడికిరామ్, శ్రీలంకలోని పీడ్‌మాంట్ మధ్య ఉంది.
- **ద్వీపకల్పం:** గుజరాత్‌లోని కచ్‌కు దక్షిణాన కథియవార్ ద్వీపకల్పం ఉంది.
- **అండమాన్ సముద్రం:** ఇండియాకు, థాయ్‌లాండ్ మధ్య అండమాన్ సముద్రం ఉంది.

**దీవులు**

- అండమాన్ నికోబార్ దీవులు బంగాళాఖాతంలో, లక్షదీవులు అరేబియా సముద్రంలోనూ ఉన్నాయి.
- లక్షదీవులు కేరళ రాష్ట్రానికి దగ్గరగా ఉన్నాయి.
- అండమాన్ నికోబార్ దీవులు తమిళనాడుకు దగ్గరగా ఉన్నాయి.
- ఇండియా, శ్రీలంక మధ్య పంబన్ ద్వీపం ఉంది.
- న్యూమూర్ దీవులు, బంగాళాఖాతంలో పశ్చిమ బెంగాల్‌కు దగ్గరలో ఉన్నాయి.
- శ్రీలంక ఒక ఖండదీవి.

**చానెల్స్**

- మాల్దీవులు, భారత్ మధ్య $8^0$ చానెల్ ఉంది.
- మయన్మార్, భారత్ మధ్య- కోకో
- ఇండోనేషియా, భారత్ మధ్య- గ్రేట్
- థాయ్‌లాండ్, భారత్ మధ్య- అండమాన్ సముద్రం
- బంగ్లాదేశ్- భారత్ మధ్య - న్యూమూర్ దీవులు

## భూ పరివేష్టిత రాష్ట్రాలు

- అంతర్జాతీయ సరిహద్దు, అంతర్జాతీయ జల సరిహద్దు లేని రాష్ట్రాలను 'భూ పరివేష్టిత రాష్ట్రాలు' అని పిలుస్తారు.
- భారత్‌లో భూ పరివేష్టిత రాష్ట్రాలు ఐదు ఉన్నాయి. అవి.. హర్యానా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, తెలంగాణ.
- భారత్‌లో పశ్చిమ బెంగాల్, గుజరాత్ అంతర్జాతీయ సరిహద్దును, అంతర్జాతీయ జల సరిహద్దును కలిగి ఉన్నాయి.

**దేశంలో అధిక రాష్ట్రాలతో సరిహద్దును కలిగిన రాష్ట్రాలు**

- ఉత్తరప్రదేశ్: ఉత్తరప్రదేశ్ 8 రాష్ట్రాలతో సరిహద్దును కలిగి ఉంది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, బీహార్, హర్యానా.
- అసోం: ఏడు రాష్ట్రాలతో సరిహద్దును కలిగి ఉంది. పశ్చిమబెంగాల్, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, మేఘాలయ.
- ఒకే రాష్ట్రంతో సరిహద్దును కలిగి ఉన్న రాష్ట్రాలు రెండు ఉన్నాయి. అవి.. సిక్కిం (పశ్చిమబెంగాల్‌తో), మేఘాలయ (అసోంతో).

జీబీకే పబ్లికేషన్స్ సౌజన్యంతో..

### విద్య, ఉద్యోగ సమాచారం

**ఎస్‌బీఐలో ...**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో రెగ్యులర్/కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 41
- పోస్టులు: చీఫ్ ఆఫీసర్, మేనేజర్, డిప్యూటీ మేనేజర్
- విభాగాలు: సెక్యూరిటీ, డేటా సైంటిస్ట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 24
- వెబ్‌సైట్: bank.sbi/web/careers

**డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌లో..**

డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 22
- పోస్టులు: కన్సల్టెంట్, ప్రాజెక్ట్ మేనేజర్, హైడ్రోగ్రాఫిక్ సర్వేయర్, లీగల్ కన్సల్టెంట్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 25
- వెబ్‌సైట్: www.dredge-india.com

**బెల్‌లో ...**

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 5
- పోస్టులు: సీనియర్ అసిస్టెంట్ ఆఫీసర్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 26
- వెబ్‌సైట్: www.bel-india.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : జనరల్ స్టడీస్, ఉద్యమచరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.


# 1952లో గైర్ ముల్కీ ఉద్యమం రావడానికి ప్రధాన కారణం?

పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

జనవరి 30 తరువాయి

38. సాధారణంగా చూస్తే తుఫాను సగటు జీవిత చక్రం ఎంత?
 1) 2 గంటలు 2) 6 రోజులు
 3) 4 వారాలు 4) 3 నెలలు
39. NMDA అంటే ఏంటి?
 1) నేచురల్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ అథారిటీ
 2) నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ
 3) నేషనల్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ
 4) నేచురల్ డీప్ మౌంటేన్ అథారిటీ
40. ప్రాథమిక చికిత్సలో ముఖ్యమైన నియమం ఏంటి?
 1) త్వరగా పరుగెత్తాలి - వేచి చూడకూడదు
 2) ఉన్నచోట ఉండాలి - కదలకూడదు
 3) నిబ్బరంగా ఉండాలి - కంగారు పడకూడదు
 4) మంచి చేయి - సహాయం చేస్తుంది
41. కండర సంకోచానికి కావాల్సిన ఆవశ్య మూలకం?
 1) Na 2) K 3) Ca 4) P
42. కార్బోహైడ్రేట్ జీర్ణక్రియ ప్రారంభమయ్యే ప్రదేశం?
 1) నోరు 2) ఆహారవాహిక
 3) జీర్ణాశయం 4) చిన్నపేగు
43. ఏ నాడి క్లోమరసం, ఉత్పత్తి హృదయ స్పందన, రక్తనాళాలు, శ్వాస నాళికల చలనాన్ని నియంత్రిస్తుంది?
 1) 9వ కపాల నాడి
 2) 12వ కపాల నాడి
 3) 10వ కపాల నాడి
 4) 11వ కపాల నాడి
44. మెదడులోని ఏ భాగం లోపల న్యూరాన్స్ అధిక ప్రజాశక్తి సామర్థ్యానికి కేంద్రం?
 1) ఎరుపు పదార్థం
 2) పసుపు పదార్థం
 3) తెలుపు పదార్థం
 4) బూడిద పదార్థం
45. డయాలసిస్ యంత్రంలోకి పంపడం, రక్తదానం చేసేటప్పుడు ఎక్కడి నుంచి తీసి దేనికి ఎక్కిస్తారు?
 1) ధమని నుంచి లేని సిరకు
 2) సిర నుంచి ధమనికి
 3) రక్త నాళిక నుంచి సిరకు
 4) సిర నుంచి రక్త కేశ నాళికలు
46. జతపరచండి.
 ఎ. గుండె 1. ఆంజియాలజీ
 బి. రక్తం 2. హెమటాలజీ
 సి. వినాళ గ్రంథులు 3. కార్డియాలజీ
 డి. మూత్ర పిండాలు 4. ఎండోక్రైనాలజి
 5. నెఫ్రాలజీ
 1) ఎ-1, బి-2, సి-3, డి-4
 2) ఎ-2, బి-1, సి-4, డి-5
 3) ఎ-3, బి-2, సి-4, డి-5
 4) ఎ-1, బి-2, సి-4, డి-5
47. శ్వాసవ్యవస్థకు సంబంధించిన వ్యాధి?
 1) టీబీ 2) సార్స్
 3) డెంగీ 4) న్యుమోనియా
48. వైరస్ ప్రత్యేక లక్షణాల్లో కింది వాటిలో కానివి?
 ఎ. అవి బ్యాక్టీరియాపై దాడి చేస్తాయి
 బి. వాటిని స్ఫటీకరించవచ్చు
 సి. అవి ప్రతికృతి చెందుతాయి
 డి. అవి మానవుని దేహంపై దాడిచేస్తాయి
 1) బి,సి 2) సి,డి
 3) ఎ, సి, డి 4) ఎ, బి, డి
49. మానవునిలో సాధారణంగా శుక్రకణం, అండంతో ఫలదీకరణ చెందే భాగం?
 1) గర్భాశయ ముఖద్వారం
 2) ఫాలోపియన్ నాళిక
 3) గర్భాశయ కింది భాగం
 4) గర్భాశయ పైభాగం
50. గబ్బిలాల గురించి కింది వ్యాఖ్యల్లో ఏది సరైనది?
 ఎ. గబ్బిలాలు క్షీరదాలు
 బి. రాత్రిపూట సంచరిస్తాయి
 సి. వీటి ముందుకాళ్లు రెక్కలుగా రూపాంతరం చెందాయి
 1) ఎ, బి 2) బి, సి
 3) ఎ, సి 4) ఎ, బి, సి
51. వస్తువును చంద్రుడిపైకి తీసుకొని వస్తే?
 1) భారం మారదు
 2) ద్రవ్యరాశి మారుతుంది
 3) ద్రవ్యరాశి మారదు
 4) ఏదీకాదు
52. ప్రాథమిక రంగులేవి?
 1) ఎరుపు, ఆకుపచ్చ, నీలం
 2) నీలం, పసుపుపచ్చ, ఆకుపచ్చ
 3) ఎరుపు, పసుపుపచ్చ, ముదురు నీలం
 4) పసుపుపచ్చ, ఊదా, నీలం
53. భూమి ఎప్పుడు రవి నీచ స్థానానికి చేరుకుంటుంది?
 1) చంద్రునికి దగ్గరగా ఉన్నప్పుడు
 2) సూర్యుడికి దగ్గరగా ఉన్నప్పుడు
 3) ప్లూటోకి దగ్గరగా ఉన్నప్పుడు
 4) సూర్యుడికి అతి దూరంగా ఉన్నప్పుడు
54. చాకలి సోడా రసాయన నామం?
 1) సోడియం కార్బోనేట్
 2) సోడియం క్లోరైడ్
 3) సోడియం బైకార్బోనేట్
 4) సోడియం సల్ఫేట్
55. కింది వాటిలో ఆమ్లాల లక్షణాలు తెలపండి.
 ఎ. ఎరుపు లిట్మస్ నీలిగా మారుతుంది
 బి. హైడ్రోజన్‌ను కలిగి ఉంటుంది
 సి. పీహెచ్ విలువ 7 కంటే తక్కువగా ఉంటుంది
 డి. పైవన్నీ
56. రెక్టిఫైడ్ స్పిరిట్ అంటే?
 1) 90% ఆల్కహాల్
 2) 94% ఆల్కహాల్
 3) 96% ఆల్కహాల్
 4) 98% ఆల్కహాల్
57. సిమెంట్ కింది ఏ పదార్థాల మిశ్రమం?
 1) కాల్షియం సిలికేట్, కాల్షియం అల్యూమినేట్
 2) కాల్షియం ఆక్సైడ్, కాల్షియం సిలికేట్
 3) ఐరన్ ఆక్సైడ్, మెగ్నీషియం ఆక్సైడ్
 4) సోడియం ఆక్సైడ్, పొటాషియం ఆక్సైడ్
58. రిఫ్రిజిరేటర్‌లో శీతలకారిణిగా ఉపయోగించే ద్రావణం?
 1) నీరు 2) నైట్రోజన్ ద్రావణం
 3) ఫ్రియాన్స్
 4) అమ్మోనియం ద్రావణం
59. హైడ్రోజన్ బాంబు నిర్మాణం కింది ఏ చర్య ఆధారంగా జరిగింది?
 1) కేంద్రక సంలీనం
 2) కేంద్రక విచ్ఛిత్తి
 3) ఆక్సీకరణం 4) క్షయకరణం
60. ధ్వనివేగం దేనిలో గరిష్ఠం?
 1) 0 డిగ్రీస్ వద్ద ఉన్న పొడి గాలిలో
 2) 30 డిగ్రీస్ వద్ద ఉన్న పొడి గాలిలో
 3) 0 డిగ్రీస్ వద్ద ఉన్న తడి గాలిలో
 4) 30 డిగ్రీస్ వద్ద ఉన్న తడి గాలిలో
61. బతుకమ్మను రాష్ట్ర పండుగగా తెలంగాణ ప్రభుత్వం ఏ రోజున అధికారికంగా నిర్వహించింది?



 1) 2015, ఆగస్టు 15
 2) 2014, అక్టోబర్ 2
 3) 2015, జూన్ 16
 4) 2014, జూన్ 16
62. వందేమాతరం గీతాన్ని నిజాం ప్రభుత్వం ఏ సంవత్సరంలో నిషేధించింది?
 1) 1929 2) 1938
 3) 1940 4) 1942
63. 1952లో గైర్ ముల్కీ ఉద్యమం రావడానికి ప్రధాన కారణం?
 1) ముల్కీ నిబంధనలను కఠినంగా అమలుచేయడం
 2) ప్రభుత్వ వర్గాల్లో అవినీతి పెచ్చు పెరిగిపోవడం
 3) ప్రభుత్వంలో స్థానికేతరులు పెరిగిపోయి, తెలంగాణ సంస్కృతి, భాషలను చిన్న చూపు చూడటం
 4) పైవేవీ కాదు
64. పెద్ద మనుషుల ఒప్పంద లక్ష్యం ఏంటి?
 1) కుల ద్వేషాల నిర్మూలన
 2) తెలంగాణ రక్షణలు
 3) మత ద్వేషాల నిర్మూలన
 4) ఆంధ్ర ప్రాంత రక్షణలు
65. జీవో నంబర్ 610 అమలును పరిశీలించడానికి నియమించిన కమిటీ ఏది?
 1) రేవూరి ప్రకాశరావు హౌస్ కమిటీ
 2) జేఎం గిర్‌గ్లాని కమిటీ
 3) సుందరేశన్ కమిటీ
 4) ఆఫీసర్స్ కమిటీ
66. 2008లో మావోయిస్టులు ఏ దేశంలో అధికారంలోకి వచ్చారు?
 1) భూటాన్ 2) నేపాల్
 3) మయన్మార్ 4) ఉత్తర కొరియా
67. 2009 ఎన్నికల్లో టీఆర్ఎస్ (నేటి బీఆర్ఎస్) గెలిచిన అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు ఎన్ని?
 1) 11 అసెంబ్లీ, 1 పార్లమెంట్
 2) 9 అసెంబ్లీ స్థానాలు
 3) 10 అసెంబ్లీ, 2 పార్లమెంట్
 4) 12 అసెంబ్లీ, 3 పార్లమెంట్
68. తెలంగాణకు మద్దతు తెలుపుతూ ఎన్ని పార్టీలు ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖలు ఇచ్చాయి?
 1) 24 2) 34 3) 36 4) 30
69. జతపరచండి.
 ఎ. తెలంగాణ పోరు యాత్ర 1. బీజేపీ
 బి. తెలంగాణ ప్రజాయాత్ర 2. సీపీఐ
 సి. తెలంగాణ విద్యార్థి రణభేరి 3. ఏబీవీపీ
 డి. తెలంగాణ యుద్ధ భేరి 4. తెలంగాణ సంఘర్షణ సమితి
 1) ఎ-1, బి-2, సి-4, డి-3
 2) ఎ-1, బి-2, సి-3, డి-4
 3) ఎ-2, బి-1, సి-3, డి-4
 4) ఎ-4, బి-3, సి-2, డి-1
70. సరైన జతను గుర్తించండి.
 1. సీ నారాయణ రెడ్డి - మానవాళి
 2. సామల సదాశివ - ఉర్దూ సాహిత్య చరిత్ర
 3. బోయ జంగయ్య - ఉర్సు
 4. అల్లం రాజయ్య - గోండుల చరిత్ర
71. గల్ఫ్ ఆఫ్ మన్నార్ ఎక్కడ ఉంది?
 1) గుజరాత్‌కు పడమరలో
 2) తమిళనాడుకు తూర్పులో
 3) కన్యాకుమారికి దక్షిణంలో
 4) ముంబయికి దక్షిణంలో
72. కింది వాటిలో అగ్నిపర్వత దీవులు కానివి ఏవి?
 1) మినికాయ్ 2) కార్‌నికోబార్
 3) కవరత్తి 4) పైవన్నీ
73. ప్రపంచంలో అత్యంత ఉన్నతమైన పర్వత శిఖరం ఎవరెస్ట్ అని తెలుసు. కింద పేర్కొన్న శిఖరాల్లో ఏవి 2, 3, 4 స్థానాల్లో ఉన్నాయి?
 1) కాంచనగంగ, నంగా పర్బత్, అన్నపూర్ణ
 2) నంగా పర్బత్, కాంచన గంగ, మకాలు
 3) కే2, కాంచన గంగ, మకాలు
 4) కే2, మకాలు, నంగా పర్బత్
74. భారతదేశంలో అధికంగా సంభవించే వర్షపాతం?
 1) సంవహన వర్షపాతం
 2) పర్వతీయ వర్షపాతం
 3) చక్రవాత వర్షపాతం
 4) ప్రతిచక్రవాత వర్షపాతం
75. జతపరచండి.
 1. పశ్చిమబెంగాల్ ఎ. సుందరవనాలు
 2. తమిళనాడు బి. పాయింట్ కాలిమోర్, పిచ్చవరం
 3. ఒడిశా సి. భితర్‌కనిక
 4. మహారాష్ట్ర డి. అబ్రా
 1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
 2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
 3) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
 4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
76. కింది వాటిని జతపరచండి.
 1. తమిళనాడు ఎ. మదురై - పెరియార్
 2. ఛత్తీస్‌గఢ్ బి. లేమరూ
 3. అరుణాచల్ ప్రదేశ్ సి. డియోమలి
 4. కర్ణాటక, తమిళనాడు డి. నీలాంబర్
 1) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
 2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
 3) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
 4) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
77. కిమోలదేవ్ ఘనా జాతీయ ఉద్యానవనం ఎక్కడ ఉంది?
 1) ఒడిశాలోని సిమ్లిపాల్
 2) రాజస్థాన్‌లోని భరత్‌పూర్
 3) తమిళనాడులోని మందతులై
 4) బెంగాల్‌లోని సుందరవనాలు
78. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
 1) ఒండ్రు మృత్తికలు భారత్‌లో అధికంగా ఉన్నాయి
 2) తోట పంటలకు జేగురు నేలలు అనుకూలం
 3) ఎర్రనేలలో బాక్సైట్ ఖనిజం అధికం
 4) ఏదీకాదు
79. కృష్ణా జలాల వివాతం ఏ రాష్ట్రాల మధ్య ఉంది?
 1) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
 2) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
 3) కర్ణాటక, తమిళనాడు
 4) మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్
80. వంశధార నది ఏ రాష్ట్రాల సరిహద్దుగా ప్రవహిస్తుంది?
 1) ఒడిశా - శ్రీకాకుళం
 2) ఒడిశా - విశాఖపట్నం
 3) ఒడిశా - విజయవాడ
 4) ఒడిశా - తూర్పుగోదావరి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 38.2 | 39.2 | 40.3 | 41.3 |
| 42.1 | 43.3 | 44.4 | 45.1 |
| 46.3 | 47.3 | 48.4 | 49.2 |
| 50.4 | 51.3 | 52.1 | 53.2 |
| 54.1 | 55.4 | 56.3 | 57.1 |
| 58.4 | 59.1 | 60.4 | 61.4 |
| 62.2 | 63.3 | 64.2 | 65.2 |
| 66.2 | 67.3 | 68.3 | 69.2 |
| 70.2 | 71.2 | 72.4 | 73.3 |
| 74.2 | 75.1 | 76.2 | 77.2 |
| 78.2 | 79.1 | 80.1 | |

ఆంజనేయులు
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్, వికారాబాద్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్‌కు సంబంధించిన స్టడీమెటీరియల్, సిలబస్, గైడెన్స్, ప్రీవియస్ పేపర్స్, మోడల్ పేపర్స్ మొదలైన వాటి కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. మీకు కావాల్సిన సమాచారం తెలుసుకోండి.



# భారతదేశంలో మొదటిసారి అడుగుపెట్టిన ఆంగ్లేయుడు ఎవరు?

**సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం**

**జనరల్ స్టడీస్**

**ఇండియన్ హిస్టరీ**

## ఆధునిక భారతదేశ చరిత్ర

**పోర్చుగీసు నావికుడైన వాస్కోడిగామా అట్లాంటిక్ సముద్రం ద్వారా ప్రయాణించి ఆఫ్రికా దక్షిణాన ఉన్న గుడ్‌హోప్ అగ్రాన్ని చేరుకున్నాడు. ఆ తర్వాత హిందూ మహాసముద్రం ద్వారా 1498లో భారతదేశ పశ్చిమ తీరాన ఉన్న కాలికట్‌ను చేరుకున్నాడు. ఈ సంఘటన భారతదేశ చరిత్రలో కీలక మలుపునకు నాంది పలికింది. వాస్కోడిగామా చూపిన మార్గంలో అనేక మంది యురోపియన్లు భారత్ బాటపట్టారు. మొదట వీరంతా వర్తకం కోసం భారత్‌లోకి ప్రవేశించారు. ఆ తర్వాత మనదేశంపై పూర్తి గుత్తాధిపత్యం సాధించారు.**

వాస్కోడిగామా చూపిన మార్గంలో అనేక మంది పోర్చుగీసు వర్తకులు భారతదేశానికి వచ్చారు. 1503లో ఫ్రాన్సిస్-డి-అల్మీడా భారతదేశంలోని పోర్చుగీస్ స్థావరాలకు మొదటి గవర్నర్‌గా నియామకమయ్యాడు. ఇతడు నీలి నీటి విధానం (Blue Water Policy)ను విస్తరింపజేశాడు. ఆల్ఫెన్సో-డి-ఆల్బ్‌కర్క్ 1509 నుంచి 1515 వరకు భారత్‌లో రెండో పోర్చుగీసు గవర్నరుగా పని చేశాడు. ఇతడు పోర్చుగీస్ సామ్రాజ్యానికి పునాదులు వేశాడు. గోవాను, పర్షియా సింధుశాఖలోని హార్మోజ్‌ను 1510లో ఆక్రమించాడు.

### ఆంగ్లేయుల రాక..

భారతదేశంలో మొదటిసారి అడుగుపెట్టిన ఆంగ్లేయుడు ఫాదర్ థామస్ స్టీవెన్స్. ఇతడు 1579లో గోవా చేరాడు. 1600లో ఎలిజబెత్ రాణి (లండన్) అనుమతితో భారతదేశంలో వాణిజ్యం చేయడానికి 'ఈస్టిండియా కంపెనీ'ని స్థాపించాడు. 1611లో కెప్టెన్ జేమ్స్ హాకిన్స్ భారతదేశం వచ్చి మొదటి జేమ్స్ ఉత్తరంతో మొగలు పాదుషా జహంగీర్‌ను కలుసుకున్నాడు. జహంగీర్ అనుమతితో ఇతడు 1612లో సూరత్‌లో మొదటి కర్మాగారం స్థాపించాడు. తర్వాత అహ్మదాబాద్, ఆగ్రా, హుబ్లీ, కాశింబజార్, ఢాకాలో కర్మాగారాలు ఏర్పాటు చేశాడు. ఆంగ్లేయులు భారతదేశంలో ప్రధానంగా దుస్తులు, నల్లమందు వ్యాపారం చేసేవారు. పోర్చుగీసువారితో బ్రిటిషర్లకు ఆధిపత్య పోరు మొదలైంది. 1614లో ఈస్టిండియా కంపెనీవారు పోర్చుగీసువారిని 'సూరత్' సమీపంలో ఓడించారు. 1618లో మొదటి జేమ్స్ రాయబారిగా సర్ థామస్ (1615-19) జహంగీర్ ఆస్థానానికి వచ్చి రెండు 'ఫర్మానా'లు పొందాడు. వీటిలో మొదటిది భారతదేశంలో వాణిజ్యం చేసుకోవడానికి అనుమతించడం. రెండోది స్వదేశీ వాణిజ్యంపై సుంకాలు తగ్గించడం. దక్షిణ భారతదేశంలో మొదటి కర్మాగారాన్ని మచిలీపట్నంలో స్థాపించారు. 1641లో సెయింట్-జార్జికోట (మద్రాసు) ను నిర్మించారు. 1654లో ఇంగ్లిష్ కంపెనీ వాణిజ్య ఆధిపత్యాన్ని పోర్చుగీస్ గుర్తించింది. 1661లో పోర్చుగీస్ వారు



బ్రిటిష్ రాజైన రెండో చార్లెస్‌కు బొంబాయిని కట్నంగా ఇచ్చారు. 1698లో ఈస్టిండియా కంపెనీ సత్నౌటి, కాలికట, గోవిందపూర్ ప్రెసిడెన్సీల్లో జమీందారీ హక్కులు పొందింది. ఆ తర్వాత ఈ మూడు ప్రెసిడెన్సీలను కలిపి 'కలకత్తా' నగరాన్ని ఏర్పాటు చేశారు. 1690లో జాబ్ చార్నాక్ కలకత్తాకు శంకుస్థాపన చేశాడు. 1696లో ఇక్కడ జార్జి విలియం కోట నిర్మాణం మొదలైంది. 1746 నుంచి 1763 వరకు బ్రిటిషర్లు, ఫ్రెంచివారి మధ్య ఆధిపత్యం కోసం మూడు కర్ణాటక యుద్ధాలు జరిగాయి. ఇందులో మూడో కర్ణాటక యుద్ధం (1758-63) ముఖ్యమైంది. 1760లో వాండివాష్ యుద్ధంలో ఇంగ్లిషువారు, ఫ్రెంచివారిని ఓడించి పూర్తి ఆధిపత్యం సాధించారు. 1756లో బెంగాల్ నవాబైన సిరాజుద్దౌలా కలకత్తా పోర్టును ఆక్రమించి చీకటి గది ఉదంతానికి కారకుడయ్యాడు. 1757లో ప్లాసీ యుద్ధంలో సిరాజుద్దౌలాను ఓడించి ఇంగ్లిషువారు కలకత్తాను తిరిగి ఆక్రమించుకున్నారు. 1759లో ఇంగ్లిష్ కంపెనీవారు డచ్‌వారిని బెదరా యుద్ధంలో ఓడించారు. 1764 బక్సార్ యుద్ధం విజయంతో ఉత్తర భారతంలో బ్రిటిషర్ల ఆధిపత్యానికి తిరుగులేకుండా పోయింది. ఈ విజయం కారణంగా 1767లో బెంగాల్‌లో ద్వంద్వ ప్రభుత్వం ఏర్పాటైంది.

### 1664లో ఫ్రెంచ్ ఈస్టిండియా

కంపెనీని 14వలూయీ మంత్రి కోల్బర్ట్ స్థాపించాడు. 1667లో ఫ్రాంకోయిస్ కరన్ 'సూరత్'లో ఫ్యాక్టరీని స్థాపించాడు. ఫ్రాన్సిస్కో మార్టిన్ 1673లో ముస్లిం గవర్నర్ నుంచి అనుమతి పొంది పాండిచ్చేరికి పునాదులు వేశాడు. ఇతడు 1764లో గవర్నర్‌గా నియమితుడయ్యాడు. ఫ్రెంచ్‌వారు 1674లో షాయిస్థాఖాన్ నుంచి అనుమతి పొంది బాలాసోర్, కాశిం బజార్, చంద్రనాగూర్ వద్ద ఫ్యాక్టరీలు నిర్మించుకున్నారు. 1674లో డూప్లే పాండిచ్చేరి గవర్నర్‌గా నియమితుడయ్యాడు. ఇతడు రెండు ఆస్ట్రియా వారసత్వ యుద్ధాలు చేశాడు.

### డచ్ కంపెనీ

డచ్చివారు యూరప్‌లోని హాలెండ్ (నెదర్లాండ్స్) దేశానికి చెందినవారు. వీరు 1602లో డచ్ ఈస్టిండియా కంపెనీ స్థాపించారు. వీరు తూర్పు ఇండియా సుగంధ దీవులపై దృష్టి కేంద్రీకరించారు. 1604లో గోల్కొండ నవాబు అనుమతితో మచిలీపట్నంలో మొదటి డచ్చి వర్తక స్థావరం ఏర్పాటు చేశారు. 1610లో పులికాట్ వద్ద స్థావరాన్ని నిర్మించుకున్నారు.

## గవర్నర్ జనరల్స్

### వారన్ హేస్టింగ్స్ (1772-85)



వారన్ హేస్టింగ్స్ 1772లో బెంగాల్ గవర్నర్‌గా నియమితులయ్యాడు. ఇతడు 1773 నుంచి 1785 వరకు గవర్నర్ జనరల్‌గా పనిచేశాడు. 1773లో ద్వంద్వ ప్రభుత్వాన్ని రద్దు చేశాడు. 1773లో రెగ్యులేటింగ్ చట్టం చేశారు. దీంతో కంపెనీకి తూర్పుదేశ వర్తకంపై గుత్తాధిపత్యం లభించింది. వారన్ హేస్టింగ్స్ రాజధానిని ముర్షిదాబాద్ నుంచి కలకత్తాకు మార్చాడు. సివిల్ న్యాయస్థానానికి కలెక్టరును, క్రిమినల్ న్యాయస్థానానికి భారతీయుడిని న్యాయాధిపతిగా నియమించాడు. న్యాయ సంస్కరణలలో భాగంగా ముఖ్యంగా జిల్లాల్లో 'దివానీ', 'ఫౌజ్‌దారీ' అదాలత్‌లను ప్రవేశపెట్టాడు. ప్రెసిడెన్సీ (కలకత్తా)లలో సాదర్, దివానీ సాదర్, నిజామత్ అదాలత్‌లను ఏర్పాటు చేసి హిందూ, ముస్లిం చట్టాలు అమలు చేశాడు. 1784లో బ్రిటిషర్లు పిట్స్ ఇండియా చట్టం చేశారు.

### కారన్ వాలిస్ (1786-93)



ఇతడు సివిల్ సర్వీసులను ప్రవేశపెట్టాడు. ప్రభుత్వ యంత్రాంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టాడు. వివిధ స్థాయిల్లో కోర్టులను ఏర్పాటు చేశాడు. న్యాయశాఖ నుంచి పరిపాలన శాఖను వేరుపరిచాడు. 1793లో శాశ్వత శిస్తు విధానం ప్రవేశపెట్టాడు. న్యాయ విచారణ పద్ధతిని రాయించాడు. న్యాయ పద్ధతిపై కారన్ వాలీస్ కోడ్‌ను పొందుపరిచాడు. మూడో మైసూర్ యుద్ధంలో టిప్పుసుల్తాన్‌ను ఓడించి రాజ్యంలో సగభాగాన్ని తీసుకున్నాడు.

### సర్ జాన్‌షోర్ (1793-98)

శాశ్వత శిస్తు విధానంలో ఇతడి పాత్ర ప్రధానమైంది. జాన్‌షోర్ కాలంలో బ్రిటిష్ పార్లమెంట్ 1793లో చార్టర్ చట్టం చేసింది.

### లార్డ్ వెల్లస్లీ (1798-1805)



ఇతడు ఉద్యోగుల శిక్షణ కోసం 1800లో పోర్ట్ విలియం కళాశాల స్థాపించాడు. సంస్థానాధీశులను సామంతులుగా చేసుకున్నాడు. నాలుగో మైసూర్ యుద్ధంలో టిప్పుసుల్తాన్‌ను ఓడించాడు. 1798లో సైన్య సహకార పద్ధతిని ప్రవేశపెట్టాడు. దీనికి మొదటగా హైదరాబాద్ నిజాం అంగీకరించి ఒప్పందం చేసుకున్నాడు. వెల్లస్లీ రెండో మరాఠా యుద్ధం చేశాడు. ఇతడి కాలంలో మద్రాస్ ప్రెసిడెన్సీ ఏర్పడింది.

- 1805 నుంచి 1807 వరకు జార్జ్‌బార్లో గవర్నర్ జనరల్‌గా పని చేశాడు. ఇతడి కాలంలో వెల్లూరు తిరుగుబాటు జరిగింది.

### మొదటి లార్డ్ మింటో (1807-1813)

ఇతడి కాలంలో 1813లో చార్టర్ చట్టం చేశారు. రంజిత్ సింగ్‌తో అమృత్‌సర్ ఒప్పందం చేసుకున్నాడు.

### లార్డ్ హేస్టింగ్స్ (1813-1823)

ఇతడు నేపాల్ యుద్ధం, మూడో మరాఠా యుద్ధం చేశాడు. పీష్వా పదవి రద్దు చేశాడు. బొంబాయి ప్రెసిడెన్సీ ఏర్పాటు చేశాడు. పిండారులు అనే దారి దోపిడీదారులను అదుపులోకి తెచ్చాడు. బొంబాయి, మద్రాసులో రైత్వారీ పద్ధతి అమలు పరిచాడు. దీనికి సర్ థామస్ మన్రో, ఎల్ఫిన్‌స్టోన్ సహకరించారు. 1817లో కలకత్తాలో ఆంగ్ల మాధ్యమంలో బోధించే హిందూ కళాశాలను స్థాపించాడు. 1813 చట్టంతో ఇంగ్లిష్ ఈస్టిండియా కంపెనీకి చైనాతో పూర్తి స్వేచ్ఛా వాణిజ్యం చేసుకునే వెసులుబాటు కలిగింది. హేస్టింగ్స్ 1799లో పత్రికలపై ఆంక్షలు రద్దు చేశాడు.

### లార్డ్ అమ్హెర్స్ట్ (1823-1828)

ఇతడి కాలంలో మొదటి బర్మా యుద్ధం జరిగింది. భరత్‌పూర్‌ను ఆక్రమించాడు.

### విలియం బెంటింక్ (1828-1835)



ఇతడు గవర్నర్ జనరళ్లలో గుర్తింపు పొందినవాడు. విలియం బెంటింక్ 'థగ్గులు' అనే దారి దోపిడీ దొంగలను అణచివేశాడు. మైసూర్ రాజును పదవి నుంచి తొలగించాడు. కాచర్, జైంషియా, కూర్గ్‌ను ఆక్రమించాడు. 1828లో బెంగాల్ రాష్ట్రానికే కాకుండా భారతదేశమంతటికీ గవర్నర్ జనరల్‌గా నియమితుడయ్యాడు. 1829లో సతీసహగమనాన్ని నిషేధించాడు. పురిటిలో ఆడ పిల్లలను చంపడం లాంటి దురాచారాలను అదుపు చేశాడు. భారతీయులు ఉన్నత ఉద్యోగాలకు అర్హులని ప్రకటించాడు. బెంటింక్ కలకత్తాలో వైద్య కళాశాలను స్థాపించాడు. 1835లో మెకాలే అధ్యక్షతన న్యాయ సంఘాన్ని నియమించాడు. దీనికి సంబంధించి ఇంగ్లిష్ భాషలో విద్యా బోధన ప్రవేశపెట్టాడు. 1833లో చార్టర్ చట్టంతో స్వేచ్ఛా వాణిజ్యాన్ని ఎత్తేశారు.

- 1835 నుంచి 1836 వరకు సర్ చార్లెస్ మెట్‌కాఫ్ గవర్నర్ జనరల్‌గా పని చేశాడు.
- 1836-42 మధ్య లార్డ్ ఆక్లాండ్ గవర్నర్ జనరల్‌గా ఉన్నాడు. ఇతడు అఫ్గానిస్తాన్‌లో బ్రిటిషర్ల పరాజయం ఫలితంగా పదవి కోల్పోయాడు.

### లార్డ్ ఎలెన్‌బరో (1842-44)

ఇతడు సింధ్‌ను బ్రిటిష్ ఇండియాలో విలీనం చేశాడు. ఇతడి కాలంలో మొదటి అఫ్గాన్ యుద్ధం ముగిసింది. ఇతడు గ్వాలియర్ యుద్ధం చేశాడు.

### మొదటి లార్డ్ హార్డింజ్ (1844-48)

ఇతడి కాలంలో మొదటి సిక్కు యుద్ధం జరిగింది. ఆంగ్ల మాధ్యమంలో చదివిన భారతీయులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాడు.

### లార్డ్ డల్హౌసి (1848-56)

ఇతడు రెండో సిక్కు యుద్ధం తర్వాత పంజాబ్‌ను ఆక్రమించాడు. రెండో బర్మా యుద్ధం తర్వాత బర్మా దిగువ ప్రాంతాన్ని ఆక్రమించాడు. రాజ్య సంక్రమణ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టి సతారా, సంబల్‌పూర్, ఝాన్సీ, నాగ్‌పూర్‌ను ఆక్రమించాడు. అయోధ్యను ఆక్రమించాడు. ఇతడి హయాంలో వితంతు పునర్వివాహ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఇతడి కాలంలో సంతాలులు తిరుగుబాటు చేశారు. ప్రతి రాష్ట్రంలో పబ్లిక్ వర్క్స్ శాఖను ప్రవేశపెట్టారు. 1854లో చార్లెస్ ఉడ్స్ అధ్యక్షుడిగా విద్యకు సంబంధించిన అంశాలపై కమిటీ ఏర్పాటు చేశాడు.

ఈ కమిటీ సూచనలతో విద్యాలయం నుంచి విశ్వవిద్యాలయాల వరకు కీలక సంస్కరణలు ప్రవేశపెట్టాడు. 1853లో రైళ్లు, తంతితపాలా, రోడ్డు రవాణా సౌకర్యాలు ప్రవేశపెట్టాడు. బొంబాయి నుంచి థానే వరకు మొదటి రైల్వే లైన్ వేశారు. కలకత్తా నుంచి పెషావర్ వరకు మొదటి తంతి నిర్మించాడు. 1854లో మొదటిసారిగా తపాలా బిళ్లలను ప్రవేశపెట్టాడు. పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేశాడు. 1853లో చార్టర్ చట్టంతో పోటీ పరీక్షలను ప్రవేశపెట్టారు. ఈ చట్టం వ్యాపార సంస్థలకు.. వ్యాపారంలో తప్ప మిగతా విషయాలతో సంబంధం లేకుండా చేసింది. 1854లో బొంబాయిలో మొదటి నూలు మిల్లు, కలకత్తాలో జనపనార మిల్లును స్థాపించారు.

### లార్డ్ కానింగ్ (1856-62)

1857 సిపాయిల తిరుగుబాటు తర్వాత బ్రిటిష్ పార్లమెంట్ 1858లో ఒక చట్టం చేసింది. దీని ప్రకారం బ్రిటిష్ ఇండియాలో 'వైస్రాయ్' పదవిని ఏర్పాటు చేశారు. లార్డ్ కానింగ్ 1858 చట్టం ప్రకారం తొలి రాజప్రతినిధిగా నియమితులయ్యాడు. 1861లో ఇండియా కౌన్సిళ్ల చట్టం ప్రవేశపెట్టారు. 1859లో రాజ్య సంక్రమణ సిద్ధాంతాన్ని రద్దు చేశారు. 1858లో భారత శిక్షాస్మృతి, 1861లో హైకోర్టు చట్టాన్ని ప్రవేశపెట్టారు. 1865లో లారెన్స్ మూడు హైకోర్టులను స్థాపించాడు. 1857లో కానింగ్ కలకత్తా, బొంబాయి, మద్రాసులో విశ్వవిద్యాలయాలు స్థాపించాడు. ఇతడి కాలంలో 1859లో శ్వేత సైనికుల విప్లవం, 1860లో నీలి మందు రైతుల తిరుగుబాటు, 1863లో పాబ్నా రైతుల తిరుగుబాటు చెలరేగాయి.

# సముద్ర అడుగు భాగంలో ఉండే జీవులను ఏమంటారు?

**బయాలజీ - నమూనా ప్రశ్నలు (ఎస్‌ఏ)**

**టెట్/డీఎస్సీ- ప్రత్యేకం**

**బయాలజీ**



1. హారిక బ్రెడ్‌ను ఆహారంగా తీసుకోవాలను కుంది. ప్యాకెట్ తెరిచి చూస్తే అది చెడిపోయినట్లు వాసన వచ్చింది. భూతద్దంతో పరిశీలిస్తే తంతువుల లాంటి పోగులు కనిపించాయి. ఆమె గుర్తించిన సూక్ష్మజీవులు ఏ రకానికి చెందుతాయి?
   1) శైవలాలు 2) శిలీంద్రాలు
   3) బ్యాక్టీరియా 4) వైరస్
2. ఎల్లోస్పాట్‌లో ఎక్కువ సంఖ్యలో ఉండే కణాలు?
   1) దండాలు 2) రోమాలు
   3) కోనులు 4) ఉపకళా కణాలు
3. క్షయకరణ విభజనకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   1) ప్రత్యుత్పత్తి కణాల్లో జరుగుతుంది
   2) క్రోమోజోముల సంఖ్య సగానికి తగ్గించడానికి ఉపకరిస్తుంది
   3) జీవుల్లో క్రోమోజోముల సంఖ్య స్థిరంగా ఉండటానికి దోహదపడుతుంది
   4) ఇది శారీరక కణాల్లోనే జరుగుతుంది
4. సంక్లిష్ట కణజాలాలకు ఉదాహరణ ఇవ్వండి అని ఉపాధ్యాయుడు అడిగినప్పుడు నలుగురు విద్యార్థులు కిందివిధంగా సమాధానం చెప్పారు. వీటిలో సరైనవి ఏవి?
   శేఖర్ - దృఢ కణజాలం
   శ్వేత - మృదు కణజాలం
   శ్రియ - దారు కణజాలం
   శంకర్ - పోషక కణజాలం
   1) శేఖర్, శంకర్
   2) శ్వేత, శ్రియ
   3) శ్రియ, శంకర్
   4) శ్వేత, శేఖర్
5. క్లోమరసంలో కీమోట్రిప్సిన్ అనే ఎంజైమ్ ఏ పదార్థాన్ని వేటిగా మారుస్తుంది?
   1) కొవ్వులు - కొవ్వు ఆమ్లాలు
   2) ప్రోటీన్లు- పెప్టైడులు
   3) పిండి పదార్థాలు - మాల్టోజ్
   4) పిండి పదార్థాలు - పెప్టోనులు
6. మొక్కల్లో లెగుమినేసి - రైజోబియం మాదిరిగా జంతువుల్లో...?
   1) పీతలు - సముద్ర జంతువులు
   2) పీతలు - సీ ఎనిమోన్లు
   3) ఆల్చిప్పలు - జలగలు
   4) సముద్ర నక్షత్రం - షార్క్ చేప
7. రాద్యులా కలిగి ఉన్న జీవికి ఉదాహరణ?
   1) దోమ 2) వానపాము
   3) నత్త 4) కప్ప
8. మానవ శరీరంలో అతి చిన్న ఎముకను కలిగి ఉండే అవయవం ఏది?
   1) కన్ను 2) చెవి
   3) ముక్కు 4) కపాలం
9. వినాళ గ్రంథులకు సంబంధించి కిందివాటిలో సరికాని ప్రవచనం?
   1) జీర్ణ రసాలను స్రవించవు
   2) అంతస్రావ గ్రంథులు అని కూడా అంటారు
   3) వీటి స్రావాలు నాళాల ద్వారా అవసరమైన చోటుకు ప్రవహిస్తాయి
   4) వీటి స్రావాలను హార్మోన్లు అంటారు
10. కిందివాటిలో వేటిలో పుపుస శ్వాసక్రియ జరగదు?
    ఎ. కప్ప బి. పావురం
    సి. చేపలు డి. టాడ్‌పోల్ లార్వా
    1) ఎ,బి
    2) ఎ, డి
    3) బి, సి
    4) సి, డి
11. ఎర్రరక్తకణాల శ్మశాన వాటిక అని ఏ అవయవాన్ని పేర్కొంటారు?
    1) ప్లీహం 2) కాలేయం
    3) ఊపిరితిత్తులు 4) ఎముక మజ్జ
12. విత్తనాలు లేని ఫలాలు ఏర్పడటానికి ఉపయోగపడే రసాయన పదార్థం?
    1) ఆక్సిన్లు 2) అబ్‌సిసిక్ ఆమ్లం
    3) ఇథిలీన్ వాయువు 4) జిబ్బరెల్లిన్లు
13. పన్నెండు జతల కపాల నాడుల్లో హృదయ స్పందన నియంత్రించే వేగస్ నాడీ ఎన్నోది?
    1) 9 2) 12 3) 10 4) 8
14. రవి కోపం, బాధ, ఆనందం లాంటి భావావేశాలను నియంత్రించుకోలేకపోతున్నాడు. అతడి మెదడులోని ఏ భాగంలో లోపం ఉండవచ్చు?
    1) అనుమస్తిష్కం
    2) ద్వారగోర్థం
    3) మజ్జాముఖం
    4) ఘ్రాణలంబికలు
15. సినర్జిడ్లు అనేవి మొక్కల్లోని ఏ భాగానికి సంబంధించినవి?
    1) పరాగకోశం 2) పిండకోశం
    3) వేరు పోషక కణాలు
    4) శిఖరాగ్ర మొగ్గలు
16. సయాన్, స్టాక్ అనేవి వేటిలో కనిపిస్తాయి?
    1) కోరకీభవనం 2) కణజాలవర్ధనం
    3) అంటుకట్టడం 4) ఫలదీకరణం
17. కిందివాటిలో ఏ రెండు జీవుల్లో బాహ్య ఫలదీకరణం జరుగుతుంది?
    ఎ. బొద్దింక బి. వానపాము
    సి. కప్ప డి. పాము
    1) ఎ, బి
    2) బి, సి
    3) సి, డి
    4) ఎ, డి
18. రాజేష్ వైద్యుడిని సంప్రదించినప్పుడు అతడు ప్రోటీన్లతో కూడిన ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోకపోవడం వల్ల వ్యాధిగ్రస్తుడయ్యాడని తెలిపాడు. రాజేష్‌కు ఏ వ్యాధి వచ్చి ఉండవచ్చు?
    1) క్వాషియోర్కర్ 2) రికెట్స్
    3) అనీమియా 4) జీరాప్తాల్మియా
19. జ్యోతి అనే గృహిణి ఆహార పదార్థాలను అతిగా ఉడకబెడుతుంది. వారి కుటుంబ సభ్యుల్లో ఏ విటమిన్ లోపం ఉండవచ్చు?
    1) రెటినాల్
    2) కాల్సిఫెరాల్
    3) ఫోలిక్ ఆమ్లం
    4) నియాసిన్
20. మలేరియా పరాన్నజీవి జీవితచక్రంలో షైజాంట్ దశ ఎక్కడ అభివృద్ధి చెందుతుంది?
    1) కాలేయ కణాలు
    2) లాలాజల గ్రంథులు
    3) ఎర్రరక్తకణాలు 4) జీర్ణాశయ గోడలు
21. ఎముకల సామాన్య విరుపునకు మరో పేరు?
    1) జటిల ఎముకల విరుపు
    2) మూసివేసిన ఎముకల విరుపు
    3) లేత ఎముక విరుపు
    4) బహిర్గత ఎముక విరుపు
22. కండరాలు ఉత్తేజం చెంది సంకోచస్థితిలోనే ఉండిపోవడాన్ని టిటాని అంటారు. ఈ స్థితికి కారణం?
    1) సమతుల ఆహార లోపం
    2) వాసోప్రెస్సిన్ తగినంత ఉత్పత్తి కాకపోవడం
    3) ఆహార పదార్థాల్లో తగినంత అయోడిన్ లేకపోవడం
    4) పారాథార్మోన్ అధికంగా ఉత్పత్తవడం
23. మెదడులోని ఏ భాగం అతి ముఖ్యమైన శ్వాసక్రియ, హృదయ స్పందన, రక్త పీడనం, శరీర ఉష్ణోగ్రత, లాలాజలం స్రవించడం లాంటి క్రియలను నియంత్రిస్తుంది?
    1) ద్వారగోర్థం 2) మజ్జాముఖం
    3) పిట్యూటరీ గ్రంథి
    4) మస్తిష్క గోళార్థాలు
24. ఒక మొక్క కణం పూర్తి మొక్కను ఇవ్వగలిగే శక్తిని ఏమంటారు?
    1) టోటిపొటెన్సీ 2) కాలస్
    3) ఎక్స్‌ప్లాంట్ 4) సయాన్
25. కిందివాటిలో ఏ రెండు ఆవశ్యక అమైనో ఆమ్లాలు కావు?
    ఎ. ఐసోటూసిన్ బి. గ్లిసరాల్
    సి. లైజీన్ డి. లిపిడ్లు
    1) ఎ, బి
    2) బి, డి
    3) ఎ, సి
    4) బి, సి
26. కిందివాటిలో నీటిలో, కొవ్వులో కరిగే విటమిన్లకు సంబంధించి సరైన క్రమం?
    1) BDE - ACK
    2) AEKC - BD
    3) BC - ADEK
    4) CD - ABEK
27. కిందివారిలో ఏ ఇద్దరు శాస్త్రవేత్తలు హెచ్ఐవీని కనుగొన్నారు?
    ఎ. ల్యూక్ మ్యాంట్ గ్నాయర్
    బి. ఇస్‌మార్క్
    సి. రాబర్ట్ గాలో
    డి. కార్ల్ లాండ్ స్టీనర్
    1) ఎ, బి
    2) ఎ, సి
    3) బి, డి
    4) బి, సి
28. సముద్ర అడుగు భాగంలో ఉండే జీవులను ఏమంటారు?
    1) నెక్టాన్ 2) ప్లవకాలు
    3) బెంథాస్ 4) నిమ్నటిక్
29. సముద్ర మొక్కలు దేన్ని నిక్షిప్తం చేసుకుంటాయి?
    1) క్లోరిన్
    2) బ్రోమిన్
    3) అయోడిన్
    4) సోడియం
30. పప్పుధాన్యాల్లో ఎక్కువగా ఉండే పోషకాలు?
    1) మాంసకృత్తులు
    2) పిండి పదార్థాలు
    3) కొవ్వులు
    4) విటమిన్లు
31. జుట్టు రాలకుండా ఉండటానికి ఉపయోగించే కొంథారిడియన్ తైలాన్ని స్రవించేది?
    1) సిల్వర్ ఫిష్ 2) లక్కమాత్
    3) పట్టుమాత్ 4) బ్లిస్టర్ బీటిల్
32. కిందివాటిలో ఎలక్ట్రాన్ గ్రహీత కానిది?
    1) పైరిడాక్సిన్
    2) అడినోసిన్ ట్రై ఫాస్ఫేట్
    3) సైటోక్రోం 4) ప్లాస్టో క్వినోన్
33. మైటోకాండ్రియా మాత్రికలో జరిగే శ్వాస క్రియ చర్యల వలయాలను విశదీకరించిన వారు?
    1) మెల్విన్ కాల్విన్ 2) ఆండ్రూ బెన్సన్
    3) సర్‌హాన్స్ క్రెబ్స్ 4) లిన్నియస్
34. కిరణజన్య సంయోగక్రియకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?
    1) ఉష్ణశక్తి వినియోగితమవుతుంది
    2) ఉష్ణశక్తి విడుదలవుతుంది
    3) వికిరణ శక్తి వినియోగమవుతుంది
    4) రసాయన శక్తి విడుదలవుతుంది
35. నికర ప్రాథమిక ఉత్పాదకతను ప్రదర్శించేవి?
    1) మొక్కలు 2) సూక్ష్మజీవులు
    3) జంతువులు 4) నిర్జీవ కారకాలు
36. వాణిజ్యపరంగా విలువైన నారను ఇచ్చే మొక్క శాస్త్రీయనామం?
    1) టెక్టోనా గ్రాండ్
    2) క్రొటలేరియా జన్షియా
    3) షోరియారాబస్టా
    4) ఇల్యూసిస్ కొరకాన
37. కిందివాటిలో వరి వంగడం కానిది?
    1) బాసుమతి 2) పూసామోతి
    3) హంస 4) రవి
38. శక్తివనరు మొక్కకు సంబంధించిన కింది ఏ మొక్కలో ప్రత్యేక వేర్లు కనిపిస్తాయి?
    1) యూకలిప్టస్ 2) కాజురైనా
    3) అవిసీనియా 4) లూసినా
39. పెట్రో పంటగా దేన్ని పిలుస్తారు?
    1) డాల్బర్జియా లాటిపోలియా
    2) డిజిటాలిస్
    3) రిసినస్ కామ్యునిస్
    4) టోడ్రియో కైకస్ బ్రానై
40. ఏకదళ బీజ వర్గానికి చెందిన కార్బోహైడ్రేట్లను కలిగిన మొక్కల్లో పుష్పవిన్యాస రకం?
    1) స్పాడిక్స్ 2) సమశిఖి
    3) కంకి 4) గుచ్ఛం
41. చిన్న పిల్లల్లో ఎక్కువ సంఖ్యలో ఉండే రక్త కణాలు?
    1) ఎర్ర రక్తకణాలు
    2) తెల్ల రక్తకణాలు
    3) లింఫోసైట్లు
    4) థ్రాంబోసైట్లు

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 4 | 4) 3 | 5) 2 |
| 6) 2 | 7) 3 | 8) 2 | 9) 3 | 10) 4 |
| 11) 1 | 12) 4 | 13) 3 | 14) 2 | 15) 2 |
| 16) 3 | 17) 2 | 18) 1 | 19) 3 | 20) 3 |
| 21) 2 | 22) 4 | 23) 2 | 24) 1 | 25) 2 |
| 26) 3 | 27) 2 | 28) 3 | 29) 3 | 30) 1 |
| 31) 4 | 32) 2 | 33) 1 | 34) 3 | 35) 1 |
| 36) 2 | 37) 2 | 38) 3 | 39) 4 | 40) 3 |
| 41) 1 | | | | |

# ఆసామీ షక్మి చట్టం ఎప్పుడు అమలులోకి వచ్చింది?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ ఎకానమీ

**భారతదేశంలోని రైతాంగ పోరాటాల్లో తెలంగాణ, పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఉద్యమాలే విప్లవాత్మకమైనవని కొందరు చరిత్రకారుల భావన. తెలంగాణలో జరిగిన పోరాటం ఒక్కటే విప్లవాత్మకమైందని మరికొందరు పేర్కొన్నారు. నిజాం కాలంలో అనేక రకాల భూస్వామ్య విధానాలు అమలులో ఉండేవి. వీటిలో సంస్థానాలు, జాగీర్లు, ఇనామ్‌లు, సర్ఫేఖాస్, దివానీ లేదా ఖలసా లేదా రైత్వారీ పద్ధతులు ముఖ్యమైనవి. నిజాం నవాబుకు ప్రత్యేకంగా సేవ చేసినవారికి దానంగా ఇచ్చిన భూములను జాగీర్లు అనే వారు.**

## భూసంస్కరణల ఆవశ్యకత - కారణాలు

స్వాతంత్ర్యానంతరం భారతదేశం, రాష్ట్రంలోనూ వ్యవసాయ రంగంలో భూ సంస్కరణల పేరుతో భూ సంబంధాలు, వ్యవసాయక నిర్మాణంలో విప్లవాత్మకమైన మార్పులు రావడానికి అనేక కారణాలున్నాయి.

రాష్ట్రంలో భూ సంస్కరణలను ప్రధానంగా రెండు దశలుగా వర్గీకరించవచ్చు. మొదటి దశ 1947 నుంచి 1970 వరకు, రెండోదశ 1970 తర్వాత వచ్చిన భూ సంస్కరణలుగా పేర్కొనవచ్చు.

**మొదటిదశ (1947–1970):** భూ సంస్కరణలు రావడానికి మూడు అంశాలు ప్రధాన పాత్ర వహించాయని చెప్పొచ్చు.

1. **వ్యవస్థాపూర్వక అంశాలు:** ఇందులో భూస్వామ్య పద్ధతులు, కౌలు విధానాలు, భూ కేంద్రీకరణ మొదలైనవి ఉన్నాయి.
2. **రాజకీయ అంశాలు:** జాతీయస్థాయిలో అఖిల భారత కాంగ్రెస్, రాష్ట్ర కాంగ్రెస్ తీర్మానాలు, విధానాలు.
3. **రైతాంగ ఉద్యమాలు:** ఫ్యూడల్ దోపిడీకి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం పోరాటం చేసింది. ఉదా: 1920లో విస్నూరు దేశ్ ముఖ్‌కు వ్యతిరేకంగా జరిగిన రైతు పోరాటం.

భారతదేశ రైతాంగ పోరాటాల్లో తెలంగాణ, పశ్చిమ బెంగాల్‌లో జరిగిన రైతాంగ పోరాటాలే విప్లవాత్మకమైనవని కొందరు భావి స్తే, మరికొందరు తెలంగాణ పోరాటం ఒక్కటే విప్లవాత్మకమైందిగా పేర్కొంటారు.

### I. వ్యవస్థాపూర్వక అంశాలు

రాష్ట్రంలో వ్యవస్థాపూర్వకమైన అంశాల్లో భూస్వామ్య వ్యవస్థలు, కౌలు విధానాలు, భూమి కేంద్రీకరణ మొదలైనవన్నీ వ్యవసాయ రంగం అభివృద్ధికి నిరోధంగా ఉన్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ (1956) కు ముందు తెలంగాణ ప్రాంతం హైదరాబాద్ రాష్ట్రంలో, ఆంధ్రా ప్రాంతం 1953 అక్టోబర్ 1 వరకు మద్రాసు రాష్ట్రంలో భాగంగా ఉన్నాయి. ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లోని భూస్వామ్య పద్ధతుల్లో కొంత సారూప్యం ఉన్నప్పటికీ వీటిని సమగ్రంగా అర్థం చేసుకోవడానికి వేర్వేరుగా అధ్యయనం చేయడం ఉత్తమం.

- భారతదేశంలో బ్రిటిష్, నైజాం ప్రాంతాల్లో ప్రవేశపెట్టిన భూస్వామ్య పద్ధతులు రెండూ అభివృద్ధి నిరోధకాలే.
- తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాల్లో ప్రవేశపెట్టిన జాగీర్దారీ లేదా జమీందారీ, రైత్వారీ మొదలైన పద్ధతులు వ్యవసాయాభివృద్ధికి ఉపయోగపడకపోగా స్తబ్ధతకు దారితీశాయి.
- జమీందారీ, రైత్వారీ పద్ధతులు రెండూ బ్రిటిష్ అధికారులు ప్రవేశపెట్టిన వ్యవసాయక విప్లవ రూపాలు. ఇవి ఒకదానికొకటి విరుద్ధమైనవిగా కార్ల్ మార్క్స్ గుర్తించారు. జమీందారీ విధానం పెత్తందారీ వ్యవస్థ కాగా, రైత్వారీ విధానాన్ని ప్రజాతంత్ర వ్యవస్థగా పేర్కొన్నారు.
- జమీందారీ విధానం బ్రిటిష్ భూస్వామ్య వ్యవస్థకు, రైత్వారీ విధానం ఫ్రెంచి రైతుస్వామ్య వ్యవస్థకు ప్రతిబింబాలు. కానీ ఈ రెండు పద్ధతులు హానికరమైనవేనని గుర్తించాలి. ఇవి రెండూ పరస్పర విరుద్ధ అంశాల మేళవింపుతో రూపొందాయి.
- ఈ పద్ధతులు భూమిని దున్నే రైతు, భూయజమానుల ప్రయోజనాలకు ఉద్దేశించినవి కావు. భూములపై పన్ను వేసి, ప్రభుత్వానికి ఉపయోగపడే సాధనాలుగా గుర్తించారు.

### హైదరాబాద్ రాష్ట్రంలో భూస్వామ్య విధానాలు

- హైదరాబాద్ రాష్ట్రం నిజాం పరిపాలనలో ఉండేది. వీరి కాలంలో అనేక రకాల భూస్వామ్య విధానాలుండేవి. అవి సంస్థానాలు, జాగీర్లు, ఇనాంలు, సర్ఫేఖాస్, దివానీ లేదా ఖలసా లేదా రైత్వారీ విధానాలు ముఖ్యమైనవి.

#### 1. జాగీర్లు

నిజాం నవాబుకు ప్రత్యేకంగా సేవ చేసినవారికి లేదా ఆ వ్యక్తి గౌరవాన్ని నిలబెట్టడానికి దానపూర్వకంగా ఇచ్చిన భూములను జాగీర్లు అనే వారు. వీటిలో అనేక రకాలైన జాగీర్లుండేవి. కొన్ని నిజాంకు కొంత బాటకం చెల్లించాల్సినవి. కొన్ని భాటకం చెల్లించనవసరం లేని జాగీర్లు.

#### 2. ఇనాందారులు

- హైదరాబాద్ ప్రాంతంలో కొన్ని విధులను నిర్వహించినందుకు పారితోషికంగా ప్రభుత్వం ఇచ్చిన భూములను ఇనాం భూములంటారు.
- ఈ భూముల నుంచి వచ్చే భూమి శిస్తును పొందే హక్కు పూర్తిగానో, పాక్షికంగానో ఇనాందారుడికి సంక్రమిస్తుంది.
- ఉద్యోగులు, సమాజానికి సేవలు అందించిన వారికి కూడా ఇనాం భూములు ఇచ్చేవారు.
- దేవాలయాలు, ధర్మాలయాల నిర్వహణ కూ ఇనాంలు ఇచ్చేవారు.
- హైదరాబాద్ సంస్థానంలో మొత్తం ఇనాందారుల సంఖ్య 82,000 కాగా వీరిలో 57,000 మంది దివానీప్రాంతంలో ఉండగా 26000 మంది జాగీరు ప్రాంతంలో ఉండేవారు. వీరి ఆధీనంలో సుమారు 8 లక్షల ఎకరాల భూమి ఉండేది. వీటిలో కూడా అనేక రకాలైన ఇనాంలు ఉండేవి.

**ఉదా:** అరాజమక్తా, అరాజ అగ్రహార్, మజరాను బేసరి ఇనాం, బలవతా ఇనాం, నీరడి ఇనాం, చిధుమతి ఇనాం మొదలైనవి.

#### 3. సర్ఫేఖాస్

- సర్ఫేఖాస్ భూములు నిజాం సొంత ఖర్చుల కోసం నిర్దేశించిన భూమి లేదా గ్రామాలు. వీటి నుంచి వచ్చే ఆదాయం లేదా భాటకం నిజాం ఖజానాకు వెళ్లేది. ఈ భూములు 5,682 చదరపు మైళ్ల విస్తీర్ణంలో 1,374 గ్రామాల్లో వ్యాపించి ఉండేవి.

#### 4. ఖల్సా/దివానీ/రైత్వారీ పద్ధతి

- ఈ పద్ధతి హైదరాబాద్ ప్రాంతంలోని 60 శాతం విస్తీర్ణంలో ప్రభుత్వ ప్రత్యక్ష పాలన కింద ఉండేది. ప్రభుత్వ యంత్రాంగమే శిస్తు వసూలు చేసేది.
- ప్రభుత్వ యంత్రాంగమే శిస్తును వసూలు చేసే ప్రభుత్వ ప్రత్యక్ష పాలనలో ఉండే భూమిని ఖలీసా భూమి అంటారు.
- దివానీ భూములు సర్ఫేఖాస్ భూముల్లో భాగాలే.
- క్రమబద్ధమైన సర్వే సెటిల్‌మెంట్ పద్ధతిని మొదటి సాలార్‌జంగ్ 1875లో ప్రవేశపెట్టారు.
- క్రమబద్ధమైన సర్వే సెటిల్‌మెంట్ విధానాన్ని ప్రవేశపెట్టడానికి (1875) ముందు ఖల్సా/దివానీ భూముల్లో దళారీలు ఉండేవారు.

**పామిగా జమీయత్**
- పామిగా అంటే గుర్రాలను కట్టేసే స్థలం
- సైన్యానికి అవసరమైన గుర్రాలను పోషించడానికి ప్రతిఫలంగా ఇచ్చే జాగీర్లు.



**జాత్**
- విస్తృతమైన ప్రాంతాల్లో సేవ చేసినందుకు ఎలాంటి షరతులు లేకుండా ఇచ్చిన జాగీర్లు

**అవతమామ్**
- శిస్తు చెల్లించకుండానే వంశ పారంపర్యం గా వచ్చే హక్కులు ఉన్న జాగీర్లు

**తనఖా**
- జీతానికి బదులుగా ఇచ్చే జాగీర్లు

**మాదద్ మాష్**
- ఉద్యోగుల పోషణకు జీతానికి తోడుగా ఇచ్చే జాగీర్లు

**మసురూదీ**
- మత, సైనిక, పౌర సంబంధమైన సేవ చేసే షరతులపై ఇచ్చే జాగీర్లు
- పై విధంగా అనేక రకాలైన జాగీర్లు ఉండేవి. ఈ జాగీర్లు హైదరాబాద్‌లో 6535 గ్రామాల్లో 40,000 చదరపు మైళ్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉండేవి. 1922లో జాగీర్ల సంఖ్య 1,167 కాగా, 1949 నాటికి 1500 వరకు పెరిగింది.

#### 5. సంస్థానాలు

- హైదరాబాద్ ప్రాంతంలో మొదటి నుంచి అనేక చిన్న చిన్న ప్రాంతాలకు హిందూ రాజులు అధిపతులుగా ఉండేవారు. నిజాం వీరి హక్కులను అంగీకరించడానికి వీరు ఏటా నిజాంకు 'పేష్కష్' పేరుతో నిర్ణీతమైన డబ్బు చెల్లించాలి. వీరికి ఆయా ప్రాంతాల్లో విస్తృతమైన పరిపాలనా అధికారాలుండేవి.
- హైదరాబాద్ రాష్ట్రంలో మొత్తం 14 సంస్థానాలు ఉన్నప్పటికీ, వీటిలో ఐదు ప్రధానమైనవి. అవి

1) గద్వాల్ (అతి పెద్దది)
2) వనపర్తి 3) జట్టిప్రోలు
4) అమరచింత 5) పాల్వంచ.

- ఈ ఐదు సంస్థానాల్లో పరిపాలన అంతా సంస్థానాధీశులదే. వీరి ఆధీనంలో 497 గ్రామాలు, 5,030 చదరపు మైళ్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉండేవి. వీరికి సర్‌బస్తా, పాన్‌మక్తా, ఇజారా అనే మధ్యవర్తులుండేవారు.

**సర్‌బస్తా:** వేలంపాట ద్వారా శిస్తు వసూలు చేసుకునే హక్కును పొందినవారు.

**పాన్‌మక్తా:** స్థిరమైన కౌలును చెల్లించేవారు.

**ఇజారా భూములు:** నిర్మానుష్యమైన గ్రామాల్లోని భూములు. ఇక్కడ పునరావాసం ఉండే వారికి తక్కువ కౌలు చెల్లించే వెసులుబాటు ఉండేది.

- ప్రాంతీయంగా ఉండే వీరినే దేశ్‌ముఖ్, సర్ దేశ్‌ముఖ్, దేశాయ్, సర్‌దేశాయ్, దేశ్‌పాండేలుగా పిలిచేవారు. వీరికి శిస్తు వసూలు చేసే అధికారం ఉండటం వల్ల అనేక మార్గాల ద్వారా వేల ఎకరాలు తమ పేరున రాసుకొని 1875 తర్వాత ఖల్సా / దివానీ ప్రాంతాల్లో అతిపెద్ద భూస్వామ్యులుగా చెలామణి అయ్యారు.
- పై భూస్వామ్య విధానాలన్నింటిలోనూ జాగీర్దార్లు, ఇనాందార్లు, సంస్థానాధీశులు చివరకు భాటకాన్ని పొందే ఖల్సా ప్రాంతంలోని పెద్ద భూస్వాములందరూ భాటకాన్ని పొందే అనుపస్థితి (అబ్సెంటీ ల్యాండ్‌లార్డ్స్) భూస్వాములుగా మారారు. వీరి సంఖ్య 1891లో లక్ష ఉండగా 1921 నాటికి 7.6 లక్షలకు పెరిగింది.
- ఈ ప్రాంతంలో భాటకం వసూలు చేసేవారు వ్యవసాయాభివృద్ధి కంటే కౌలును పెంచుకునే మార్గాలను అన్వేషించేవారు.
- భూమి శిస్తును ఉత్పత్తితో సంబంధం లేకుండా పెంచడం, కౌలు గడువు పెంచుకోవాలన్నా కొత్తగా సేద్యం చేసుకోవడానికి భూమిని తీసుకోవాలన్నా వీరికి 'నజరానాలు' (బహుమతులు) చెల్లించాల్సి వచ్చేది.
- భూమిశిస్తుతోపాటు ఇంటి పన్ను, వృత్తిపన్ను, మగ్గపు పన్ను..ఇలా అనేక అక్రమ పన్నులు నిర్బంధంగా వసూలు చేసేవారు.
- వీరి ఇళ్లలో ఏ శుభకార్యం జరిగినా రైతులు, కౌలుదారులు విధిగా చేసే వెట్టి చాకిరీ తోపాటు కట్నాలు, కానుకలు చెల్లించేవారు.
- ఫలవృక్షాలు, చింతచెట్లు మొదలైనవి జాగీర్దార్ల ఆస్తిగా భావించేవారు.
- వీరి దోపిడీ హైదరాబాద్ ప్రాంతంలో చాలా ఎక్కువగా ఉండేది. హైదరాబాద్ సంస్థాన రెవెన్యూ ఆదాయం రూ. 8 కోట్లు కాగా హైదరాబాద్ ప్రాంతంలోని 110 మంది జమీందార్ల ఆదాయం రూ. 10 కోట్లు ఉండేది.
- నిజాం జారీ చేసిన ఫర్మానాలో 82 రకాలైన అక్రమ నిర్బంధ వసూళ్లు ఉండేవని తెలుస్తుంది.
- కులమతాలు, వయసు, లింగ భేదాలతో సంబంధం లేకుండా అందరూ వెట్టి చాకిరీ చేయడం ఈ ప్రాంతం అంతటా ఉండేది.
- అత్యధికమైన భూ కేంద్రీకరణ, అధికార బలం, ఆర్థికబలం, అంగబలం వల్ల ఫ్యూడల్ దోపిడీ నిరాటంకంగా కొనసాగింది. దీంతోపాటు వడ్డీ వ్యాపారం, నిర్బంధ లేవీ పద్ధతి, ఆర్థికమాంద్యం మొదలైనవాటితో రైతాంగం పూర్తిగా కుంగిపోయింది. రైతాంగం కౌలుదారులు, వ్యవసాయ కూలీలు మారడమో, వలస వెళ్లడమో జరిగింది.

### కౌలుదారీ విధానాలు

- హైదరాబాద్, ఆంధ్రా ప్రాంతంలోనూ భూస్వామ్య పద్ధతుల్లో ఉండే లోపాల వల్ల భాటకం వసూలు చేసేవారి సంఖ్య విపరీతంగా పెరగడం వల్ల కౌలుదారీ సంబంధాలు ఉండడం సర్వ సాధారణ విషయంగా మారింది.

### హైదరాబాద్ రాష్ట్రంలో కౌలు విధానాలు

- హైదరాబాద్ సంస్థానంలో 1354 ఫసలీ (1944)లో ఆసామీ షక్మి చట్టం అమలులోకి వచ్చే నాటికి రెండు రకాలైన కౌలుదార్లు ఉండేవారు.

**షక్మిదారులు..**

వీరే శాశ్వత కౌలుదారులు.

కౌలుదారునికి రక్షణ, భూమిని సాగు చేసుకునే హక్కులు ఉన్న వారే షక్మిదారులు.


**ఆసామీ షక్మిదారులు:**

వీరు ఏ హక్కులు లేని కౌలుదారులు. ఆసామీ షక్మిదారులు కౌలుభూమిని 12 ఏళ్ల తన స్వాధీనంలో ఉంచుకోగలిగినప్పుడు షక్మిదారులుగా గుర్తింపు లభించేది. కానీ హైదరాబాద్ సంస్థానం వంటి ఫ్యూడల్ వ్యవస్థలో ఏ హక్కులు లేని కౌలుదారుడు పన్నెండేళ్లు కౌలుభూమిని తన స్వాధీనంలో ఉంచుకోవడం జరగదు. ఒకవేళ పన్నెండేళ్లు ఒకే భూమిని కౌలు పద్ధతిలో సాగు చేస్తున్నప్పటికీ దాన్ని రుజువు చేసుకోవడం అంత సులభం కాదు. దీంతో కౌలుదారులందరూ ఆసామి షక్మిదారులు (రక్షణలేని కౌలుదారులు)గానే ఉండేవారు.

# How is 'never' written in a code language?

BANK EXAMS

REASONING



### Model Questions

1. In a certain code, PLANT is written as "$@2H©" and YIELD is written as "β64@%". How is "DELAY" written in that code?
1) β4H2% 2) β4@2%
3) %42@β 4) %4@2β
5) None of these

2. How many meaningful English words can be formed with the letters ARILT using each letter only once in that word?
1) None 2) One 3) Two
4) Three 5) More than three

3. D said, "A's father is the only brother of my sister's son." How is A's father related to D?
1) Cousin 2) Nephew 3) Aunt
4) Data inadequate
5) None of these

***Directions (Q. No. 4-6):*** The following questions are based on the 5 three-digit numbers given below:

394 632 783 576 895

4. If the positions of the first and the second digit within each number are interchanged, then which of the following will be the second highest number?
1) 632 2) 783 3) 576
4) 895 5) 394

5. If the first and second digits of each of the numbers are added, the resulting sum of which of the following numbers will not be exactly divisible by 3?
1) 895 2) 394 3) 576
4) 632 5) 783

6. If 2 is added to the last digit of each number and then the positions of the first and the third digits are interchanged, which of the following will be the highest number?
1) 576 2) 895 3) 783
4) 394 5) 632

7. If A is coded as 1, B as 3, C as 5 and so on, which of the following is the numerical value of the word "FAZED"?
1) 81 2) 79 3) 77
4) 80 5) None of these

8. Which of the following pairs of words have the same relationship as FAN : HEAT?
1) Water : Drink
2) Light : Night
3) Teach : Student
4) Air : Breathe 5) Food : Hunger

9. Q types faster than R but not as fast as V. T types faster than R. S types faster than V. Who amongst the five types the fastest?
1) V 2) T 3) S
4) Data Inadequate
5) None of these

10. If "B × C" means "B is the daughter of C", "B + C" means "B is the husband of C" and "B – C" means "B is the sister of C", then what does "M + N – P × Q" mean?
1) M is the brother-in-law of Q
2) M is the uncle of Q
3) M is the son-in-law of Q
4) Q is the mother-in-law of M
5) None of these

***Directions (Q. No. 11-15):*** Study the following arrangement carefully and answer the questions given below:

R D A K 5 B I 2 M J E N 9 7 U
Z V 1 W 3 H 4 F Y 8 P 6 T G

11. How many such numbers are there in the above arrangement, each of which is immediately preceded by a consonant and immediately followed by a vowel?
1) None 2) One 3) Two
4) Three 5) More than three

12. Which of the following is the eighth to the left of the seventeenth from the left end?
1) M 2) J 3) 8
4) 5 5) None of these

13. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
1) E 9 J 2) Z 1 U 3) H W 4
4) Y 4 8 5) B 2 K

14. Which of the following is the sixth to the right of the nineteenth from the right end?
1) 5 2) Z 3) V
4) 1 5) None of these

15. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a number and immediately followed by another consonant?
1) None 2) One 3) Two
4) Three 5) More than three

***Directions (Q. No. 16-19):*** Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and

**Give answer:**

1) If the data in statement I alone are sufficient to answer the question, while the data in statement II alone are not sufficient to answer the question.
2) If the data in statement II alone are sufficient to answer the question, while the data in statement I alone are not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone are sufficient to answer the question.
4) If the data given in both the statements I & II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I & II together are necessary to answer the question.

16. How is 'never' written in a code language?
I) "never ever go there" is written as "na ja ni ho" in that code language.
II) "go there and come back" is written as "ma ho sa ni da" in that code language.

17. Among M, P, K, J, T and W, who is lighter than only the heaviest?
I) P is heavier than M and T.
II) W is heavier than P but lighter than J who is not the heaviest.

18. What does "$" mean in a code language?
I) "5 $ # 3" means "flowers are really good".
II) "7 # 3 5" means "good flowers are available".

19. How many students are there between Suresh and Mohan in a row of fifty students?
I) Suresh is twelfth from the left end and Mohan is seventeenth from the right end.
II) Suresh is six places away from Jayesh, who is twentieth from the left end.

### Key And Explanations

1. Ans: 4

| P | L | A | N | T | Y | I | E | D |
|---|---|---|---|---|---|---|---|---|
| $ | @ | 2 | ✳ | © | β | 6 | 4 | % |

$\therefore$ DELAY $\Rightarrow$ %4@2β

2. Ans: 3. TRAIL, TRIAL,
3. Ans: 2. A's father
= the only brother of D's sister's son
= D's sister's son
= D's nephew
4. Ans: 5. Interchanging the first two digits, we get 934, 362, 873, 756 and 985. Of these, 934 is the second highest.
5. Ans: 1. 895 $\Rightarrow$ 8 + 9 = 17 is not divisible by 3.
6. Ans: 1. Look for the highest third digit.
7. Ans: 2. In general, $n^{th}$ letter of the alphabet $= 2n - 1$ Here, FAZED = 11 + 1 + 51 + 9 + 7 = 79
8. Ans: 5. The first dispels the second.
9. Ans: 4. V > Q > R; T > R; S > V Combining, we get S > V > Q > R and T > R. Hence, either S or T is the fastest.
10. Ans: 3.

```
                    Q
                    |
M(+) ⇔ N(–)<—>P(–)
```

11. Ans: 1.
12. Ans: 1. $8^{th}$ to the left of $17^{th}$ from left $= 17 - 8 = 9^{th}$ from the left = M
13. Ans: 5. In all others, the first and third elements are consecutive ones.
14. Ans: 3. $6^{th}$ to the right of $19^{th}$ from the right $= 19 - 6 = 13^{th}$ from the right = V
15. Ans: 4. M, F and T
16. Ans: 4. Only two words are common between I and II.
17. Ans: 5. From I: P > M, T
From II: J > W > P
Combining, we get K > J > W > P > M, T Hence, K is the heaviest and J lighter than only the heaviest.
18. Ans: 5.
**From I:** 5$#3 = flowers are really good ... (i)
**From II:** 7#35 = good flowers are available ... (ii)
**From I and II:** 5#3 = flowers are good ... (iii)
Putting (iii) in (i), we get: $ = really.
19. Ans: 1. **From I:** Suresh = $12^{th}$ from left
Mohan = $17^{th}$ from right
$\therefore$ No. of students between them = 50 – 29 (12+17) = 21
**From II:** No data about Mohan.

ఈనాడు ప్రతిభ
హైదరాబాద్, శుక్రవారం, ఫిబ్రవరి 7, 2025
21
pratibha.eenadu.net/eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!



SENIOR INTER
Botany

They appear in...

Q&A

Molecular Biology
Molecular Basis of Inheritance

2 Marks

1) Distinguish between Heterochromatin and euchromatin, which of the two is transcriptionally active?

A: **Heterochromatin:** 1) The chromatin that is more densely packed and stains dark is called heterochromatin. 2) It is transcriptionally inactive.

**Euchromatin:** 1) The chromatin that is loosely packed and stains light is called Euchromatin.
2) It is transcriptionally active.

2) What is the function of DNA Polymerase?

A: DNA Polymerase is a highly efficient enzyme which catalyse polymerisation of a large number of nucleotides in a very short time.

★ It also catalyzes the reaction with a high degree of accuracy.

3) What are the components of a nucleotide?

A: A nucleotide has 3 components, there are Nitrogenbase, pentose sugar and phosphate molecule.

4) What is the difference between exons and Introns?

A: 1) **Exons:** These are coding sequences. They appear in mature or processed RNA.
2) **Introns:** These are non-coding sequences. They do not appear in mature or processed RNA.

**Some more Imp questions (2 Marks)** — for answers

1) What is meant by capping and tailling?
2) Define stop codon. Write the codons.
3) In a typical DNA molecule, the proportion of thymine is 30% of the N bases. Find out the percentages of the N bases.
4) The proportion of nucleotide in a given nucleic acid are, Adenine 18%, Guanine-30%, Cytosine-42% and Uracil-10%. Name the nucleic acid and mention the number of strands in it.
5) Write the important features of the genetic code. (4 M)


- D. Rakesh

SUBSCRIBE CHANNEL



# రెండే ఉంటే.. అంతకు మించితే!

జనరల్ స్టడీస్ అరిథ్‌మెటిక్



**ఇప్పుడు ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఈ-కామర్స్ వినియోగం సర్వసాధారణంగా మారిపోయింది. సమాచారాన్ని పంపడం, స్వీకరించడం నిత్యం జరుగుతున్నాయి. ఇలాంటి సందర్భాల్లో కోడ్ నంబర్లు కీలకంగా వ్యవహరిస్తుంటాయి. ఆ క్రిప్టోగ్రఫీ కోడ్‌లను సృష్టించడానికి ప్రధాన సంఖ్యలను ఉపయోగిస్తారు. కొన్ని రకాల అల్గారిథమ్‌లు రాయడానికీ సంయుక్త సంఖ్యలను వాడతారు. ఈ నేపథ్యంలో అంకగణితంలో ప్రాథమిక భావనలైన ప్రధాన సంఖ్యలు, సంయుక్త సంఖ్యల గురించి పోటీ పరీక్షార్థులు కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలి. వాటిని అర్థం చేసుకుంటే గణితంలో ఇతర అనేక అంశాలపైనా పట్టు పెంచుకోవచ్చు.**

## ప్రధాన సంఖ్యలు - సంయుక్త సంఖ్యలు

ప్రధాన సంఖ్య: ఒక సంఖ్యను, ఒకటితో పాటు అదే సంఖ్యను కారణాంకాలుగా కలిగి ఉంటే అలాంటి సంఖ్యను 'ప్రధాన సంఖ్య' అని అంటారు. లేదా

కేవలం రెండే కారణాంకాలు ఉంటే అలాంటి సంఖ్యను 'ప్రధాన సంఖ్య' అని అంటారు.

ఉదా:

(1) 2 → 1 × 2, 2 × 1 (2) 3 → 1 × 3, 3 × 1

(3) 5 → 1 × 5, 5 × 1 (4) 7 → 1 × 7, 7 × 1

★ అతిచిన్న ప్రధాన సంఖ్య, సరి ప్రధాన సంఖ్య: 2

ప్రధాన సంఖ్యల్లో రకాలు:

1. మెర్సన్ ప్రధాన సంఖ్య:

మెర్సన్ వివరణ ప్రకారం అతడు కనిపెట్టిన ప్రధాన సంఖ్యలు $(2^P - 1)$ రూపంలో ఉంటాయని వివరించారు. ఇక్కడ P అనేది ప్రధాన సంఖ్య.

∴ $2^P - 1$   P = 2, 3, 5, 7, 11,....

∴ P = 2 అయితే $2^2 - 1 = 3$

P = 3 అయితే $2^3 - 1 = 7$

P = 5 అయితే $2^5 - 1 = 31$

P = 7 అయితే $2^7 - 1 = 127$

మెర్సన్ వివరణ ప్రకారం

3, 7, 31, 127, 2047,......

ప్రధాన సంఖ్యల శ్రేణిగా వివరించారు.

2. కవల ప్రధాన సంఖ్యలు:

రెండు వరుస ప్రధాన సంఖ్యల మధ్య భేదం 2 అయితే అలాంటి సంఖ్యల జతలను 'కవల ప్రధాన సంఖ్యలు' అని అంటారు.

ఉదా: (3, 5) (5, 7) (11, 13) (17, 19) (29, 31) (41, 43) (59, 61) (71, 73)

∴ 1 నుంచి 100 వరకూ ఉండే ప్రధాన సంఖ్యల జతలు - 8

ప్రధాన సంఖ్యా త్రికం:

మూడు వరుస ప్రధాన సంఖ్యల మధ్య భేదం 2 అయితే అలాంటి సంఖ్యల జతలను 'ప్రధాన సంఖ్యాత్రికం' అని అంటారు.

ఉదా: (3, 5, 7)

3. పాలిన్‌డ్రోమ్ ప్రధాన సంఖ్య:

పాలిన్ డ్రోమ్ ప్రధాన సంఖ్యలను కొన్నిసార్లు 'పాల్‌ప్రైమ్' అని కూడా అంటారు.

పాలిన్ డ్రోమ్ ప్రధాన సంఖ్యల శ్రేణి:

2, 3, 5, 7, 11, 101, 131, 151, 181, 191, 313, 353, 373, 383, 727, 757, 787, 797, 919, 929,.....

గమనిక: ప్రధానసంఖ్య సాధారణ రూపం (6n ± 1) (ప్రధానసంఖ్యల శ్రేణిలో 2, 3 లకు ఈ సాధారణ రూపం వర్తించదు.)

ఉదాహరణ: 6n ± 1

n = 1, 2, 3, 4, 5, 6, 7,...........

n = 1 అయితే 5, 7

n = 2 అయితే 11, 13

n = 3 అయితే 17, 19

n = 4 అయితే 23, 25 కానీ 25 ప్రధాన సంఖ్య కాదు.

n = 5 అయితే 29, 31

n = 6 అయితే 35, 37 కానీ 35 ప్రధాన సంఖ్య కాదు.

పైన ఇచ్చిన వివరణ ప్రకారం..

ప్రతి ప్రధాన సంఖ్య 6n ± 1 రూపంలో ఉంటుంది. కానీ 6n ± 1 రూపంలో ఉండే ప్రతి సంఖ్యా ప్రధాన సంఖ్యలు కానవసరం లేదు.

1 నుంచి 1000 లోపు ప్రధాన సంఖ్యలు = 168 అవి..

1 – 100 = 25
101 – 200 = 21
201 – 300 = 16
301 – 400 = 16
401 – 500 = 17
501 – 600 = 14
601 – 700 = 16
701 – 800 = 14
801 – 900 = 15
901 – 1000 = 14
168



ప్రధాన సంఖ్యను గుర్తించడం ఎలా!

ఉదా: 193 ప్రధాన సంఖ్యా! కాదా?

**193** ఇచ్చిన సంఖ్యకు దగ్గరలో ఉన్న వర్గ సంఖ్యను గుర్తించి, ఆ సంఖ్య ఏ సంఖ్యకు వర్గమూలమో ఆ సంఖ్యను రాసుకోవాలి.

∴ 193 కు దగ్గరలో ఉన్న వర్గ సంఖ్య 196. ఈ సంఖ్యకు వర్గమూలం 14.

ఇప్పుడు 14 కింద ఉన్న అన్ని ప్రధాన సంఖ్యలను రాసుకోవాలి.

∴ 13, 11, 7, 5, 3, 2

ఈ సంఖ్యలు కనుక్కోవాల్సిన సంఖ్యను భాగించకపోతే ఇచ్చిన సంఖ్య ప్రధాన సంఖ్యయే.

**సంయుక్త సంఖ్యలు:** ఒక సంఖ్యకు 2 కంటే ఎక్కువ కారణాంకాలు ఉంటే అలాంటి సంఖ్యలను 'సంయుక్త సంఖ్యలు' అని అంటారు.

ఉదా: 4 → 1 × 4, 2 × 2, 4 × 1

6 → 1 × 6, 2 × 3, 3 × 2, 6 × 1



అతిచిన్న సంయుక్త సంఖ్య లేదా అతి చిన్న సరి సంయుక్త సంఖ్య - 4

**సమున్నతా సంయుక్త సంఖ్య:**

ఉదాహరణకు 4కు ఉండే కారణాంకాల సంఖ్య - 3

6కు ఉండే కారణాంకాల సంఖ్య - 4

దీన్ని బట్టి తన ముందున్న సంఖ్య కంటే తన దగ్గర ఎక్కువ కారణాంకాలు ఉంటే ఆ సంఖ్యను 'సమున్నతా సంఖ్య' అని అంటారు.

గమనిక:

ప్రతి సంయుక్త సంఖ్యను ప్రధాన సంఖ్యల లబ్ధంగా రాయవచ్చు.

ఉదా: 36 → 2, 18; 18 → 2, 9; 9 → 3, 3

2 × 2 × 3 × 3



∴ 36 = 2 × 2 × 3 × 3 (ప్రధాన సంఖ్య లబ్ధం)

కారణాంకాల సంఖ్యను కనుక్కోవడం:

ఉదా: 36 యొక్క కారణాంకాలు

1 × 36
2 × 18
3 × 12
4 × 9
6 × 6
9 × 4
12 × 3
18 × 2
36 × 1



ఈ వివరణను బట్టి 36 యొక్క కారణాంకాలు = 9

పెద్ద సంఖ్య ఇస్తే కనుక్కోవడం కష్టతరం అవుతుంది. కాబట్టి

∴ $36 = 2^2 \times 3^2$

దీన్ని $a^p \times b^q$ రూపంలో తీసుకుంటే

∴ కారణాంకాల సంఖ్య (p + 1) (q + 1)

= (2 + 1) (2 + 1)

= 3 × 3 = 9



రచయిత: డాక్టర్ కంచుమర్తి దొర

కరెంట్ అఫైర్స్



✿ ఘనా నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఈయన 2012 నుంచి 2017 వరకు దేశాధ్యక్షుడిగా కొనసాగారు. తాజా ఎన్నికల్లో అధికార న్యూ పేట్రియాటిక్ పార్టీ (ఎన్‌పీపీ)కి చెందిన మహాముడు బావుమియాపై ఈయన గెలుపొందారు. ఘనా 14వ అధ్యక్షుడిగా 2025, జనవరి 7న పదవీ బాధ్యతలు స్వీకరించారు.) జ: జాన్ డ్రామని మహామా

✿ యూబీఎస్ బిలియనీర్ యాంబిషన్స్ నివేదిక ప్రకారం బిలియనీర్ల సంఖ్యలో భారత్ ప్రపంచంలో ఎన్నో స్థానంలో నిలిచింది? (2023లో దేశంలో బిలియనీర్ల సంఖ్య 153 కాగా, 2024 నాటికి 185కు చేరుకున్నట్లు నివేదిక పేర్కొంది. బిలియనీర్ల సంఖ్యలో అమెరికా, చైనాలు తొలి రెండు స్థానాల్లో నిలిచాయి.) జ: మూడో స్థానం

**మాదిరి ప్రశ్నలు**

✿ 2000, ఏప్రిల్ నుంచి 2024, సెప్టెంబరు వరకు భారత దేశానికి ఎంత మొత్తం విదేశీ పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) వచ్చినట్లు అధికారిక గణాంకాలు వెల్లడించాయి? (భారత్‌కు వచ్చిన ఎఫ్‌డీఐల్లో దాదాపు 25% మారిషస్ నుంచి వచ్చాయి. తర్వాత సింగపూర్ (24%), అమెరికా (10%) ఉన్నాయి. నెదర్లాండ్స్, జపాన్, యూకే, యూఏఈ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.) జ: ఒక ట్రిలియన్ డాలర్లు

మరింత సమాచారం

ఇంటర్మీడియట్-2025 మోడల్ పేపర్లు
నిపుణుల సమాధానాలతో..

**ప్రిపరేషన్ టెక్నిక్**

క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీ తదితర సబ్జెక్టులకు సంబంధించి నిర్ణీత సమయం పెట్టుకుని టెస్టులు ప్రాక్టీస్ చేయాలి. వేగం, కచ్చితత్వం ప్రధాన లక్ష్యాలుగా సాధన ఉండాలి. ఎక్కడ తప్పులు జరుగుతున్నాయో గుర్తించి సరి చేసుకోవాలి.

# జాతీయ విధానాలపై చర్చలకు అత్యున్నత వేదిక!

**భారత రాజ్యాంగం ప్రకారం రాజ్య యంత్రాంగం శాసన, కార్య నిర్వాహక, న్యాయ అనే మూడు వ్యవస్థలుగా ఉంటుంది. వీటిలో ఏ ఒక్కటీ అపరిమిత అధికారం చెలాయించకుండా, సామరస్యపూర్వక నియంత్రణ, సమన్వయంతో వ్యవహరించే విధంగా రాజ్యాంగపరమైన విభజనలు, నిబంధనలు రూపొందాయి. న్యాయమూర్తుల నియామకం కార్యనిర్వాహక వ్యవస్థ చేతిలో ఉంటే, తొలగింపు అధికారం శాసన వ్యవస్థకు ఇచ్చారు. అలాగే పార్లమెంటు చేసే చట్టాలు రాజ్యాంగాన్ని ఉల్లంఘించకుండా న్యాయసమీక్ష రూపంలో న్యాయవ్యవస్థ పరిశీలిస్తుంది. ఈ రాజ్యాంగబద్ధ వ్యవస్థలు, సంస్థల నిర్మాణం, పనితీరు, పరిధి గురించి పోటీ పరీక్షార్థులకు సమగ్ర అవగాహన ఉండాలి. రాష్ట్రపతి, ప్రధానమంత్రి అధికారాలు, కేంద్ర మంత్రిమండలి కూర్పు, ప్రభుత్వం నియమించిన కీలక కమిషన్‌లు, వాటి సిఫార్సులు తెచ్చిన ప్రధాన పరిణామాలతోపాటు ఇతర ప్రజాస్వామ్య దేశాల్లో రాజ్యాంగ వ్యవస్థల పనితీరు, ప్రభుత్వాధినేతల అధికారాలు, భారత్‌తో పోలిస్తే ఉండే వ్యత్యాసాలను తెలుసుకోవాలి.**


పార్లమెంటు


లోక్‌సభ

## డీఎస్సీ 2025 - పౌరశాస్త్రం

### సంస్థల పనితీరు

1. భారత ప్రభుత్వం 1979లో రెండో వెనుకబడిన తరగతుల కమిషన్‌ను ఎవరి అధ్యక్షతన ఏర్పాటు చేసింది?
   1) కె.ఆర్. మండల్  2) బి.ఆర్. మండల్
   3) బి.పి. మండల్  4) ఎం.సి. మండల్
2. మండల్ కమిషన్‌ను దేన్ని అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేశారు?
   1) ఆర్థికంగా, సాంస్కృతిపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించడానికి
   2) సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించడానికి
   3) సామాజికంగా, సాంస్కృతికపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించడానికి
   4) ఆర్థికంగా, అభివృద్ధి చెందిన వెనుకబడిన తరగతులను గుర్తించడానికి
3. మండల్ కమిషన్ తన నివేదికను భారత ప్రభుత్వానికి ఎప్పుడు సమర్పించింది?
   1) 1980, జులై 31  2) 1980, ఆగస్టు 31
   3) 1980, అక్టోబరు 31  4) 1980, డిసెంబరు 31
4. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల వారికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎంత శాతం రిజర్వేషన్ కల్పించాలని మండల్ కమిషన్ సిఫార్సు చేసింది?
   1) 18%  2) 21%  3) 27%  4) 29%
5. లోక్‌సభకు 1989లో జరిగిన ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తామని ఏ రాజకీయ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది?
   1) భారతీయ జనతాపార్టీ  2) జనతాదళ్
   3) కమ్యూనిస్ట్ పార్టీ
   4) బహుజన సమాజ్‌వాది పార్టీ
6. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.
   ఎ) రాష్ట్రపతి దేశం మొత్తానికి అధిపతి. దేశంలో అత్యున్నత సాధారణ అధికారం ఆయనదే.
   బి) ప్రధానమంత్రి ప్రభుత్వానికి అధిపతి. వాస్తవానికి అన్ని ప్రభుత్వ అధికారాలను ఆయన ఉపయోగిస్తారు.
   సి) కేంద్ర కేబినెట్ సమావేశాలకు ప్రధాని అధ్యక్షత వహిస్తారు. అతడు అనేక కీలక నిర్ణయాలను తీసుకుంటారు.
   డి) కేంద్ర కేబినెట్ సమావేశాలకు రాష్ట్రపతి హాజరవుతారు.
   1) ఎ, బి, సి  2) ఎ, సి, డి
   3) ఎ, బి, డి  4) ఎ, బి, సి, డి
7. రాజ్యాంగం ప్రకారం పార్లమెంటు అంటే?
   1) ప్రధానమంత్రి, రాజ్యసభ, లోక్‌సభ
   2) కేంద్ర కేబినెట్, రాజ్యసభ, లోక్‌సభ
   3) రాష్ట్రపతి, రాజ్యసభ, లోక్‌సభ
   4) రాజ్యసభ, లోక్‌సభ
8. మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని కేంద్రమంత్రివర్గం ఎప్పుడు నిర్ణయం తీసుకుంది?
   1) 1991, ఆగస్టు 6  2) 1990, ఆగస్టు 6
   3) 1992, ఆగస్టు 6  4) 1991, అక్టోబరు 3
9. మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తున్నట్లు పార్లమెంటు ఉభయ సభల్లో ప్రకటించిన ప్రధానమంత్రి ఎవరు?
   1) చంద్రశేఖర్  2) రాజీవ్‌గాంధీ
   3) వి.పి. సింగ్  4) హెచ్.డి. దేవేగౌడ
10. కేంద్రప్రభుత్వం విద్య, ఉద్యోగాల్లో వెనుకబడిన వర్గాలవారికి 27% రిజర్వేషన్లు కల్పించడాన్ని ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు సమర్థించింది?
    1) ఇందిరాసాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (1992)
    2) అనూప్ మిత్రా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (1992)
    3) మాంటెగ్ సింగ్ అహ్లూవాలియా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (1992)
    4) అనిల్ ముఖర్జీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (1992)
11. వెనుకబడిన తరగతుల్లో బాగా సంపన్న వ్యక్తులను రిజర్వేషన్ల ప్రయోజనం పొందకుండా మినహాయించాలని (క్రీమీలేయర్) సుప్రీంకోర్టు పేర్కొనడంతో, దానికి అనుగుణంగా కేంద్ర సిబ్బంది శిక్షణ మంత్రిత్వ శాఖ ఒక కీలకమైన ఉత్తర్వును ఎప్పుడు జారీచేసింది?
    1) 1992, జూన్ 8  2) 1992, సెప్టెంబరు 8
    3) 1993, సెప్టెంబరు 8  4) 1993, డిసెంబరు 8
12. పార్లమెంటు ఆవశ్యకతను గుర్తించండి.
    ఎ) కొత్త చట్టాలను రూపొందించవచ్చు లేదా ఉన్న చట్టాలను మార్పు చేయవచ్చు.
    బి) ప్రభుత్వాన్ని నడిపేవారిపై నియంత్రణ కలిగి ఉంటుంది.
    సి) పార్లమెంటు ఆమోదం పొందిన తర్వాతే ప్రజాధనం ఖర్చు చేస్తారు.
    డి) ప్రజాసమస్యలు, జాతీయ విధానంపై చర్చకు అత్యున్నత వేదికగా నిలుస్తుంది.
    1) ఎ, బి, డి  2) ఎ, బి, సి
    3) ఎ, సి, డి  4) ఎ, బి, సి, డి
13. లోక్‌సభ ఆమోదించి పంపిన ద్రవ్యబిల్లులను రాజ్యసభ గరిష్ఠంగా ఎన్ని రోజులు ఆమోదించకుండా ఆలస్యం చేయగలదు?
    1) 7 రోజులు  2) 14 రోజులు
    3) 21 రోజులు  4) 30 రోజులు
14. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.
    ఎ) లోక్‌సభ మంత్రిమండలిని నియంత్రిస్తుంది.
    బి) లోక్‌సభలో మెజార్టీ సభ్యుల మద్దతు ఉన్న వ్యక్తి మాత్రమే ప్రధానమంత్రిగా నియమితులవుతారు.
    సి) లోక్‌సభలో మెజార్టీ సభ్యులు మంత్రిమండలిపై తమకు 'విశ్వాసం లేదు' అని చెబితే ప్రధానితో సహా మంత్రులందరూ నిష్క్రమించాలి.
    డి) లోక్‌సభ పదవీకాలం నిర్దిష్టంగా ఐదేళ్లు అని రాజ్యాంగంలో పేర్కొన్నారు.
    1) ఎ, బి, సి  2) ఎ, సి, డి
    3) ఎ, బి, డి  4) ఎ, బి, సి, డి
15. ప్రధానికి సంబంధించి కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.
    ఎ) లోక్‌సభలో మెజార్టీ పార్టీ లేదా మెజార్టీ ఉన్న పార్టీల కూటమి నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు.
    బి) ఏ ఒక్కపార్టీ లేదా పార్టీల కూటమికి మెజార్టీ రాని పక్షంలో మెజార్టీ మద్దతు పొందే అవకాశం ఉన్న వ్యక్తిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు.
    సి) ప్రధానమంత్రి పదవీకాలం ఐదేళ్లు.
    డి) ప్రధానమంత్రి సలహా మేరకు రాష్ట్రపతి మంత్రి మండలి సహచరులను నియమిస్తారు.
    1) ఎ, బి, సి  2) ఎ, సి, డి
    3) ఎ, బి, డి  4) ఎ, బి, సి, డి
16. పార్లమెంటు సభ్యుడు కాని వ్యక్తిని మంత్రిగా నియమిస్తే ఎంతకాలంలోగా పార్లమెంటు ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి? (ఎన్నిక కాకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయాలి లేదా పదవి నుంచి వైదొలగాలి.)
    1) 30 రోజులు  2) 3 నెలలు
    3) 6 నెలలు  4) 14 రోజులు
17. మంత్రులందరూ ఉన్న కూటమిని 'మంత్రి మండలి' అంటారు. దీనిలో సాధారణంగా వివిధ హోదాల మంత్రులు ఎంతమంది ఉంటారు?
    1) 10 నుంచి 25  2) 25 నుంచి 50
    3) 30 నుంచి 60  4) 60 నుంచి 80
18. కేబినెట్ మంత్రులకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.
    ఎ) ఇందులో దాదాపు 25 మంది మంత్రులు ఉంటారు.
    బి) 'కేబినెట్' అనేది మంత్రిమండలి లోపలి వలయం.
    సి) ప్రభుత్వంలోని అత్యంత కీలకమైన మంత్రిత్వ శాఖలను స్వతంత్రంగా నిర్వహిస్తారు.
    డి) సాధారణంగా కేబినెట్ మంత్రులు సమావేశమై 'మంత్రిమండలి' పేరుతో నిర్ణయాలు తీసుకుంటారు.
    1) ఎ, బి, సి  2) ఎ, సి, డి
    3) ఎ, బి, డి  4) ఎ, బి, సి, డి
19. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.
    ఎ) 'కేబినెట్' ఒక బృందంగా పనిచేస్తుంది.
    బి) మంత్రులకు భిన్నమైన అభిప్రాయాలు, ఆలోచనలు ఉండొచ్చు. కానీ కేబినెట్ నిర్ణయాలకు ప్రతిఒక్కరూ కట్టుబడి ఉండాలి.
    సి) పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కేబినెట్ తరహా ప్రభుత్వం అని పిలుస్తారు.
    డి) ప్రతి మంత్రిత్వశాఖలోనూ ప్రభుత్వ ఉద్యోగులే కార్యదర్శులుగా ఉంటారు. వారు సివిల్ సర్వెంట్లు.
    1) ఎ, బి, సి  2) ఎ, సి, డి
    3) ఎ, బి, డి  4) ఎ, బి, సి, డి
20. కింది వాటిలో ప్రధానమంత్రి అధికారాలు, విధులకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.
    ఎ) కేబినెట్ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. వివిధ శాఖల పనిని సమన్వయం చేస్తారు.
    బి) మంత్రులకు మంత్రిత్వశాఖలను కేటాయించడంలో తిరుగులేని అధికారం కలిగి ఉంటారు.
    సి) ప్రధానమంత్రి రాజీనామా చేస్తే మంత్రివర్గం మొత్తం నిష్క్రమిస్తుంది.
    డి) ప్రధానమంత్రి తన రాజీనామాను లోక్‌సభకు సమర్పించాలి.
    1) ఎ, బి, డి  2) ఎ, సి, డి
    3) ఎ, బి, సి  4) ఎ, బి, సి, డి
21. కింది వాటిలో 'భారత రాష్ట్రపతి'కి సంబంధించి సరైన జవాబును గుర్తించండి.
    ఎ) దేశాధినేతగా వ్యవహరిస్తారు. నామమాత్రపు కార్యనిర్వాహక అధికారాలు కలిగి ఉంటారు.
    బి) బ్రిటన్ రాణి/రాజు పదవితో సరి పోల్చవచ్చు.
    సి) పార్లమెంటుకు ఎన్నికైన సభ్యులు (ఎంపీలు), శాసనసభలకు ఎన్నికైన సభ్యులు (ఎమ్మెల్యేలు) ఎన్నుకుంటారు.
    డి) ప్రభుత్వ కార్యకలాపాలన్నీ రాష్ట్రపతి పేరు మీదుగానే జరుగుతాయి.
    1) ఎ, బి, సి  2) ఎ, సి, డి
    3) ఎ, బి, డి  4) ఎ, బి, సి, డి
22. కింది వాటిలో రాష్ట్రపతి అధికారాలు, విధులకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.
    ఎ) పార్లమెంటు ఆమోదించిన బిల్లు రాష్ట్రపతి ఆమోదం ద్వారానే చట్టంగా మారుతుంది.
    బి) సుప్రీంకోర్టు, హైకోర్టులకు ప్రధాన, ఇతర న్యాయమూర్తులను నియమిస్తారు.
    సి) రాష్ట్రాలకు గవర్నర్లను, కేంద్రపాలిత ప్రాంతాలకు లెఫ్టినెంట్ గవర్నర్లను నియమిస్తారు.
    డి) కేంద్ర ఎన్నికల సంఘానికి ప్రధాన, ఇతర కమిషనర్లను నియమిస్తారు.
    1) ఎ, బి, సి  2) ఎ, సి, డి
    3) ఎ, బి, డి
    4) ఎ, బి, సి, డి



రచయిత: బంగారు సత్యనారాయణ

**సమాధానాలు**

1-3; 2-2; 3-4; 4-3; 5-2; 6-1; 7-3; 8-2; 9-3; 10-1; 11-3; 12-4; 13-2; 14-1; 15-3; 16-3; 17-4; 18-4; 19-4; 20-3; 21-4; 22-4.

(c) eenadu

## పర్యావరణం - తాజా అంశాలు

**మానవ మనుగడలో పర్యావరణం కీలకపాత్ర పోషిస్తుంది. ప్రకృతి అనేకానేక జీవరాశుల నిలయంగా కొలువై ఉంది. అనంత జీవకోటికి నీరు, ప్రాణవాయువు, ఆహారం ఈ ప్రకృతి నుంచే లభిస్తాయి. గతకొన్ని సంవత్సరాల నుంచి మానవ తప్పిదాలు, ఇతర కారణాలతో ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయి. విలువైన సహజ సంపదను కాపాడుకునే దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేస్తేనే భావితరాలు సాఫీగా సాగుతాయి. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో ప్రభుత్వాలు, సంస్థలు తమవంతు కృషి చేస్తూ పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపడుతున్నాయి.**

# పర్యావరణ పరిరక్షణలో లోపం
# ప్రాణకోటి జీవనానికి విఘాతం

### ఎకో మార్క్ స్కీమ్

భారత ప్రధాని నరేంద్రమోదీ కాప్-26లో ప్రకటించిన 'లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్' మార్గదర్శకాలను అమలు చేసే క్రమంలో భారత పర్యావరణ అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ 26 సెప్టెంబరు 2024న ఎకో మార్క్ రూల్స్ రూపొందించింది.

- 1991లో ప్రారంభించిన ఎకో మార్క్ స్కీమ్ స్థానంలో 2024లో నోటిఫై చేసిన నూతన మార్గదర్శకాలను అనుసరించాల్సి ఉంటుంది.
- 'లైఫ్' సూత్రాలకు అనుగుణంగా పర్యావరణహిత ఉత్పత్తులను ప్రోత్సహించడం, తక్కువ శక్తిని వినియోగించుకునే కార్యక్రమాలను ఆచరించడానికి కావాల్సిన విధివిధానాల రూపకల్పన, వనరుల సామర్థ్యాన్ని పెంపొందింపజేస్తూ చక్రీయ ఆర్థిక వ్యవస్థను అవలంబించడం దీని ముఖ్య ఉద్దేశం.
- ఈ వ్యవస్థ ద్వారా ఆయా ఉత్పత్తులపై కచ్చితమైన లేబులింగ్ ప్రక్రియను అనుసరిస్తారు. తద్వారా తప్పుదోవ పట్టించే సమాచారాన్ని నియంత్రించి ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తుల వినియోగాన్ని సులభతరం చేస్తారు.

### రక్షిత ప్రాంతాలు

భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో ఉన్న ఆర్టికల్ 48ఏ ప్రకారం దేశంలో ఉన్న అటవీ, వన్యప్రాణి సంపదను సంరక్షిస్తూ దేశ పర్యావరణాన్ని కాపాడాలనే నియమానికి అనుగుణంగా భారతదేశంలో పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నారు.

- 2014లో 745గా ఉన్న రక్షిత ప్రాంతాలు 2024 నాటికి 1022గా నమోదయ్యాయి, ఇవి భారత భౌగోళిక విస్తీర్ణంలో 5.43% ఉన్నాయి. కమ్యూనిటీ రిజర్వులను 43 (2014) నుంచి 220 (2024)కు పెంచారు.
- భారతదేశంలో ప్రస్తుతం ఉన్న ఎలిఫెంట్ రిజర్వుల సంఖ్య 33.
- 2014లో 59గా ఉన్న రామ్‌సర్ సైట్లు 2024 నాటికి 85కు చేరాయి. 2025 ఫిబ్రవరి నాటికి 89కి చేరుకున్నాయి. ఏటా ఫిబ్రవరి 2న చిత్తడి నేలల దినోత్సవాన్ని నిర్వహిస్తారు.
- ఈ రామ్‌సర్ సైట్లు భారత భూవిస్తీర్ణంలో 1.35 మిలియన్ హెక్టార్లకుపైగా ఉన్నాయి.



- చిత్తడి నేలల విస్తీర్ణంలో ప్రపంచవ్యాప్తంగా భారత్ మూడో స్థానంలో ఉండగా, ఆసియా ఖండంలో మొదటి స్థానంలో ఉంది.
- ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2022 నివేదిక ప్రకారం, భారతదేశంలోని పులుల సంఖ్య 3682 కాగా, ప్రపంచంలోనే 70% అటవీ పులుల జనాభా దేశంలోనే ఉందని పేర్కొన్నారు.

### CCUS

CCUS - కార్బన్ క్యాప్చర్, యుటిలైజేషన్ అండ్ స్టోరేజ్

- అంతర్జాతీయ ఉద్గారాల లక్ష్య నియంత్రణకు అనుగుణంగా భారతదేశం క్లైమేట్ యాక్షన్‌ను ప్రతిపాదించి, దీనిలో భాగంగా 2070 నాటికి నెట్ జీరో ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకునే విధంగా మార్గదర్శకాలు రూపొందించారు.
- అంతర్జాతీయ నిర్దేశాలకు అనుగుణంగా 'Nationally Determined Contribution'ను అప్‌గ్రేడ్ చేసుకుంటూ వివిధ రంగాలను దానికి అనుగుణంగా సిద్ధం చేస్తోంది.

**ఆర్ఆర్‌బీ, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం**
**సైన్స్ అండ్ టెక్నాలజీ**

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న జనాభాలో భారత్ 17% జనాభాను కలిగి ఉన్నప్పటికీ ఇక్కడి నుంచి వెలువడే ఉద్గారాలు 4% మాత్రమే ఉన్నాయి. అయినప్పటికీ భారత్ క్లైమేట్ ఛేంజ్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వివిధ దేశాలకు దిశానిర్దేశం చేస్తోంది.
- భారతదేశ జీడీపీకి అనుగుణంగా లెక్కించే ఉద్గార తీవ్రత 2005 నుంచి 2019 నాటికి 33% తగ్గింది. 31 అక్టోబరు 2024 నాటికి శిలాజేతర ఇంధనాల నుంచి ఉత్పత్తి అయ్యే శక్తి సామర్థ్యం 46.52%గా ఉంది. ఇది 2030 నాటికి భారత నిర్దేశిత లక్ష్యమైన 50% టోటల్ కుములేటివ్ పవర్ ఇన్‌స్టాల్ కెపాసిటీ ఫ్రమ్ నాన్ ఫాసిల్ ఫ్యూయల్ రిసోర్సెస్‌కి చేరువలో ఉంది. అంతర్జాతీయ నిర్దేశాలకు అనుగుణంగా భారత్ క్లైమేట్ యాక్షన్ ప్లాన్లను రూపొందించడమే కాకుండా అత్యంత విజయవంతంగా అమలు చేస్తోంది.



### నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ

- వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 సెక్షన్ 38V ప్రకారం, నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ టైగర్ రిజర్వుల సంఖ్య 57కు పెరిగింది. దేశంలో టైగర్ రిజర్వుల విస్తీర్ణం 82,836.45 చదరపు కిలోమీటర్లు. ఇది భారత భౌగోళిక విస్తీర్ణంలో సుమారు 2.5%.
- 56వ టైగర్ రిజర్వుగా ఛత్తీస్‌గఢ్‌లోని గురు గాసిదాస్ తమోర్ పింగ్లాను, 57వ టైగర్ రిజర్వుగా మధ్యప్రదేశ్‌లోని రతాపాణి టైగర్ రిజర్వును గుర్తించారు.
- ఈ అథారిటీ మధ్యప్రదేశ్‌లోని మాధవ నేషనల్ పార్కును కూడా టైగర్ రిజర్వుగా గుర్తించేందుకు కావాల్సిన నోటిఫికేషన్లను జారీ చేసింది.

### బయోడైవర్సిటీ అమెండ్‌మెంట్ యాక్ట్ - 2023

- 2023లో సవరించిన బయోడైవర్సిటీ అమెండ్‌మెంట్ యాక్ట్ 2024 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది.
- 2024 అక్టోబరు - నవంబరులో కొలంబియాలోని కాలీలో జరిగిన కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ కన్వెన్షన్ ఆన్ బయోలాజికల్ డైవర్సిటీ 16వ సదస్సుకు భారత్ నుంచి భారత పర్యావరణ అటవీ, వాతావరణ మార్పు సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కన్మింగ్ మాంట్రియల్ గ్లోబల్ బయోడైవర్సిటీ ఫ్రేమ్‌వర్క్ అనుసంధానిత భారత జాతీయ జీవవైవిధ్య లక్ష్యాల కార్యాచరణ నివేదికను సమర్పించారు.
- ఈ వివరాలను 2024 అక్టోబరు 22న బయోలాజికల్ డైవర్సిటీ రూల్స్ 2024 భారత్ ప్రభుత్వ గెజిట్‌లో ప్రచురించారు.

### MISHTI

MISHTI - Mangrove Initiative for Shoreline Habitats & Tangible Incomes

- మడ అడవుల ఆధారిత సహజ ఆవరణ వ్యవస్థలను పరిరక్షించడం, తీరప్రాంత ఆవాసాల సుస్థిరాభివృద్ధి కోసం 2024 పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- కార్యక్రమ ముఖ్య లక్ష్యం - మడ అడవుల పునరుత్తేజం.
- భారతదేశ తీర ప్రాంతం వెంట మడ అడవుల పునరుద్ధరణ కోసం కంపెన్సేటరీ ఎఫారెస్టేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ (CAMPA)కి రూ. 100 కోట్లు కేటాయించారు.
- 13 రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల్లో హీన దశలో ఉన్న సుమారు 22,561 హెక్టార్ల మడ అడవుల పునరుద్ధరణ జరుగుతుంది. 6 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 3836 హెక్టార్ల అడవుల పునరుత్తేజం కోసం రూ.17.96 కోట్లు కేటాయించారు.

### అటవీ పరిరక్షణ

- భారత పర్యావరణ అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ భోపాల్ సంయుక్తంగా 2024 ఆగస్టు 21, 22న జాతీయ వర్క్‌షాప్‌ను నిర్వహించాయి.
- ఈ సదస్సులో 'అప్లికేషన్ ఆఫ్ స్పేస్ టెక్నాలజీ ఇన్ ఫారెస్ట్ అండ్ వైల్డ్ లైఫ్ మేనేజ్‌మెంట్ ఇన్ ఇండియా'ను ప్రధాన అంశంగా తీసుకున్నారు. భారతదేశంలోని వన్యప్రాణి సంరక్షణకు అంతరిక్ష రంగ అనువర్తనాలను వినియోగించడమే దీని ముఖ్య లక్ష్యం.



### అటవీ, వృక్ష సంపద పెరుగుదల



ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ 2023 నివేదికను 21 డిసెంబరు 2024న పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రి భూపేందర్ యాదవ్ విడుదల చేశారు. ఈ నివేదిక ప్రకారం...

- భారతదేశ ఫారెస్ట్, ట్రీ కవర్ 8,27,357 చదరపు కిలోమీటర్లుగా ఉంది. ఇది భారత భౌగోళిక విస్తీర్ణంలో 25.17%.
- ఇందులో 7,15,343 చదరపు కిలోమీటర్లు (21.76%) ఫారెస్ట్ కవర్ ఉండగా, 1,12,014 చదరపు కిలోమీటర్ (3.41%) ట్రీ కవర్ ఉంది.
- ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ 2021తో పోల్చితే 1445 చదరపు కిలోమీటర్ల ఫారెస్ట్ అండ్ ట్రీ కవర్ పెరగగా, ఇందులో 156 చదరపు కిలోమీటర్లు ఫారెస్ట్ కవర్, 1289 చదరపు కిలోమీటర్ల ట్రీ కవర్ ఉంది.
- భారతదేశంలోని సుమారు 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు 33% కంటే ఎక్కువ ఫారెస్ట్ కవర్‌ను కలిగి ఉన్నాయి.
- వీటిలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు అంటే మిజోరం, లక్షద్వీప్, అండమాన్ నికోబార్ ద్వీపాలు, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర, మణిపూర్ ఫారెస్ట్ కవర్ లేదా అటవీ విస్తీర్ణాన్ని 75% కంటే ఎక్కువ కలిగి ఉన్నాయి.
- ప్రస్తుత నివేదికలో భారతదేశ కార్బన్ స్టాక్ 7285.5 మిలియన్ టన్నులు కాగా, 2021 నివేదిక కంటే 81.5 మిలియన్ టన్నుల పెరుగుదలను గమనించవచ్చు.
- ప్రభుత్వం అటవీ సంరక్షణకు అవసరమైన నియమ నిబంధనలను ఎప్పటికప్పుడు రూపొందిస్తుంది.

### 'ఏక్ పేడ్ మా కే నామ్' క్యాంపెయిన్

- భారత ప్రధాని నరేంద్రమోదీ 2024 జూన్ 5న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ క్యాంపెయిన్‌ను ప్రారంభించారు.
- భారతీయులు వారి తల్లి పట్ల, ప్రకృతి పట్ల ఉన్న గౌరవాన్ని చూపిస్తూ, తల్లి పేరిట ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు సహాయపడాలనేదే ఈ కార్యక్రమ ఉద్దేశం.
- మార్చి 2025 నాటికి 140 కోట్ల మొక్కలను నాటాలని మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ క్లైమేట్ ఛేంజ్ అంచనా.
- 2024 డిసెంబరు నాటికి వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, మంత్రిత్వ శాఖలోనూ 102 కోట్ల మొక్కలు నాటినట్లు అంచనా.


రచయిత
రేమల్లి సౌజన్య
విషయ నిపుణులు

### 553 Word of the Day

**Hollering**

***Telugu meaning:*** అరవడం, గగ్గోలు పెట్టడం

***English meaning:*** The word hollering (హలాలరింగ్) is a verb that describes shouting or yelling loudly, often to get attention.

***Synonyms:*** Yelling, Screaming

***Antonyms:*** Whispering, Murmuring

***Usage:*** **1.** The coach was hollering instructions at the players from the sidelines.

**2.** She kept hollering for help when she saw the fire spreading in the kitchen.

## నోటిఫికేషన్స్

### డీసీఐఎల్, విశాఖపట్నం

విశాఖపట్నంలోని సీతమ్మధారలో డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (డీసీఐఎల్) ఒప్పంద ప్రాతిపదికన డ్రెడ్జ్ క్యాడెట్లు, ట్రైనీ మెరైన్ ఇంజినీర్లు, ఎన్‌సీవీ (ట్రైనీలు), టీఈఎల్‌ఓ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. మొత్తం పోస్టుల సంఖ్య 45. అర్హులైన అభ్యర్థులు 2025, ఫిబ్రవరి 13, 14 తేదీల్లో ఇంటర్వ్యూకు హాజరుకావొచ్చు.

### ఇంజినీర్ పోస్టులు

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్), బెంగళూరు తాత్కాలిక ప్రాతిపదికన ఇంజినీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. మొత్తం పోస్టుల సంఖ్య 137. అర్హులైన అభ్యర్థులు 2025, ఫిబ్రవరి 20లోగా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

### అసిస్టెంట్ పోస్టులు

పంజాబ్‌లోని ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పరిధిలోని సెమీ కండక్టర్ ల్యాబొరేటరీ (ఎస్‌సీఎల్) అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం పోస్టుల సంఖ్య 25. దరఖాస్తు ఫీజు రూ.944. ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ 26 ఫిబ్రవరి 2025.

### దరఖాస్తు చేశారా..?

**కింది ఉద్యోగాలు/ అప్రెంటిస్ పోస్టులకు నేడే (ఫిబ్రవరి 7) చివరి తేదీ**

- సీఎన్ సీఐలో 33 సీనియర్ రెసిడెంట్ పోస్టులు. పీజీ, ఎండీ (ల్యాబ్ మెడిసిన్/బయోకెమిస్ట్రీ/మైక్రోయాలజీ) ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉన్నవారు అర్హులు.
- బామర్ లారీ లిమిటెడ్‌లో 13 మేనేజిరియల్ ఉద్యోగాలు. డిప్లొమా, సీఏ/ఐసీడబ్ల్యూఏ, బీఈ/బీటెక్, ఎంబీఏ/ పీజీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉన్నవారు అర్హులు.
- దిల్లీ ఐఆర్‌ఈడీఏలో 63 మేనేజిరియల్ పోస్టులు. సీఏ, సీఎంఏ/ ఎంబీఏ ఉత్తీర్ణులు అర్హులు.
- సుప్రీంకోర్టులో 90 లా క్లర్క్ కమ్ రిసెర్చ్ అసోసియేట్ పోస్టులు. డిగ్రీ (లా), పీజీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉన్నవారు అర్హులు.
- ఈసీహెచ్ఎస్, చెన్నైలో 50 పోస్టులు. ఇంటర్మీడియట్, డిప్లొమా, బీఎస్సీ డిగ్రీ, ఎంబీబీఎస్/ బీడీఎస్/ బీఫార్మసీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉన్నవారు అర్హులు.
- ఐఓసీఎల్‌లో 313 అప్రెంటిస్ పోస్టులు. పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు.

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.


లేటెస్ట్ నోటిఫికేషన్ అప్డేట్స్, కరెంట్ అఫైర్స్; ఎస్ఎస్‌సీ, బ్యాంక్, ఏపీపీఎస్సీ, టీజీపీఎస్సీ ఇలా అన్ని పోటీపరీక్షలకు సంబంధించిన ఈ-బుక్స్, ప్రి-రికార్డెడ్ వీడియో పాఠాలు, ప్రాక్టీస్ టెస్ట్స్ అన్నీ ఒకే వేదికపై అందిస్తోంది.. 'ఈనాడు ఈప్రతిభ'.
లేటెస్ట్ నోటిఫికేషన్స్, కరెంట్ అఫైర్స్ మిస్ కాకుండా.. ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఈనాడు ఈప్రతిభ యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి..

# First Portuguese viceroy of India...

### Current Affairs

**1.** Which of the following persons is the new CEO of Zoho Corp?
A) Shailesh Kumar B) Praveen Kumar
C) Srinij D) Rakesh Sharma

**2.** Through which of the following schemes the Indian government cancelled its plan to recruit 45 mid-level bureaucrats?
A) Lateral Entry B) General entry
C) Tragical Entry D) Moral entry

**3.** Which of the following cricketers achieved a monumental feat 10000 run on January 29, during the first Test against Sri Lanka in Galle?
A) Travis Head B) Pat Cummins
C) Mitchel Starc D) Steve Smith

**4.** Recent scientific findings have revealed that the Magnetic North Pole is shifting at an accelerated pace, moving closer to ........ and continuing its drift toward Russia.
A) Sahara B) Sahel
C) Siberia D) Alaska

**5.** Which of the following persons has been honored with the esteemed Padma Shri for his groundbreaking contributions to Indian agriculture?
A) Hariman Sharma B) Raghuram
C) Venkateshwar D) Srinivasulu

### SSC Exams Special
**General Awareness**

### Economics

**6.** What forms the basis for estimating the National Income?
A) Gross Domestic Product
B) Income distribution angle
C) Net National Product
D) Public expenditure

**7.** What is payroll tax?
A) Tax imposed on corporate profits
B) Tax levied on employee salaries and wages
C) Tax on goods and services
D) Tax on capital gains

**8.** Who introduced the concept of 'money illusion' for the first time?
A) John Maynard Keynes
B) Milton Friedman
C) Irving Fisher
D) Adam Smith

**9.** Which measure of money supply is referred to as the aggregate monetary resources?
A) M1 B) M2
C) M3 D) M4

### History

**10.** Who was the founder of the Suryavamsi Gajapati dynasty that ruled parts of Orissa and Andhra Pradesh in the 15th century?
A) Narasimha Deva B) Kapilendra Deva
C) Krishnadevaraya D) Prataparudra Deva

**11.** Who, along with Vallabhbhai Patel, assisted Gandhi in organizing the Kheda Satyagraha by touring the villages and encouraging peasants to resist the government's demands?
A) Jawaharlal Nehru B) Rajendra Prasad
C) Indulal Yajnik D) Subhas Chandra Bose

**12.** Who was the first Indian to be executed by hanging?
A) Raja Nand Kumar B) Bhagat Singh
C) Lala Lajpat Rai D) Surya Sen

**13.** Who was the first Portuguese viceroy of India?
A) Alfonso de Albuquerque
B) Francisco de Almeida
C) Vasco da Gama
D) None of the above

**14.** Mahatma Gandhi was profoundly influenced by the writings of......
A) Bernard Shaw B) Lenin
C) Leo Tolstoy
D) Raja Ram Mohan Roy

### Polity

**15.** According to Article 167 of the Indian Constitution, what is the responsibility of the Chief Minister regarding the Governor?
A) To present the annual budget to the Governor
B) To keep the Governor informed of decisions made by the Council of Ministers
C) To report on the state's financial position to the Governor
D) To take the Governor's permission before forming a government

**16.** Which Article of the Indian Constitution deals with the provision for a special majority in the Rajya Sabha?
A) Article 249 B) Article 256
C) Article 356 D) Article 368

**17.** Who was appointed as the Minister of Home Affairs in the Union Cabinet by Jawaharlal Nehru on 10 January 1955?
A) Rajendra Prasad
B) Govind Ballabh Pant
C) Sardar Vallabhbhai Patel
D) Jawaharlal Nehru

**18.** Which state has the highest number of Legislative Assembly (Vidhan Sabha) constituencies in India?
A) Maharashtra B) Uttar Pradesh
C) Bihar D) West Bengal

**19.** The judges of the Supreme Court retires at the age of.....
A) 65 B) 58 C) 61 D) 62

**Scan the QR code for Key**

*These model questions were prepared by subject experts of* ***QnA Academy,*** *Hyderabad*

(c) eenadu



# వసుంధర

vasundhara@eenadu.in

వెట్టి చాకిరీ నుంచి బయటపడి చదువుకోవాలని ఆశపడే అక్కాచెల్లెళ్ల కథే అనుజా. ఆస్కార్‌కి నామినేట్ అయిన ఈ లఘుచిత్రంలో నటించిన చిన్నారి సజ్దా జీవితమూ అంతే ఆసక్తికరం. బాలకార్మికురాలైన ఆ పాపను కాపాడి... నటిగా నిలబెట్టిన ఘనత మాత్రం... ప్రముఖ చిత్ర దర్శకురాలు మీరా నాయర్ ఏర్పాటు చేసిన సలామ్ బాలక్ ట్రస్ట్‌దే.

## ఆమెకు సలామ్ చెప్పాల్సిందే!





మీరా

వీధి బాలలకోసం పనిచేసే ప్రముఖ స్వచ్ఛంద సంస్థ సలామ్ బాలక్ ట్రస్ట్(ఎస్‌బీటీ). అనుజా చిత్ర నటి సజ్దా సలామ్‌ని బాలకార్మికురాలిగా గుర్తించి ఆశ్రయం కల్పించింది ఈ సంస్థే. తనకే కాదు... ఇలాంటి వేలమంది పిల్లలకు అండగా నిలుస్తోంది ఈ ఎన్జీవో. బాలీవుడ్ దర్శకురాలు మీరా నాయర్ 1988లో వీధి బాలల జీవితాల ఆధారంగా తెరకెక్కించిన చిత్రం 'సలామ్ బాంబే'. దీనికి వచ్చిన ఆదాయంతోనే ఈ బాలక్ ట్రస్ట్‌ను న్యూదిల్లీ కేంద్రంగా ఏర్పాటుచేశారీమె.

**చదువు-ఉపాధి...**

తప్పిపోయిన పిల్లలను వారి కుటుంబాలతో తిరిగి కలపడం, వారి ఆరోగ్య అవసరాలను తీర్చడం, పోషకాహారం అందించడం, వారిని పాఠశాలల్లో చేర్చడం, పెద్ద పిల్లల జీవనోపాధికి వృత్తి ఆధారిత శిక్షణ ఇప్పించడం వంటివెన్నో చేస్తుందీ సంస్థ. కుంగిపోయిన చిన్నారులకు మానసిక సాంత్వన అందించేందుకు కౌన్సెలింగ్ సాయమూ అందిస్తుంది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా పిల్లలకోసం 24 గంటల కంప్లీట్ కేర్ హోమ్స్‌.. ఏడు శాఖల్ని ఏర్పాటు చేసింది. వీటిలో రెండు (ఆరుషి ఉడాన్ - రోజ్ హోమ్) ప్రత్యేకంగా ఆడపిల్లల కోసమే నిర్వహిస్తున్నారు. పట్టణాల్లో ముఖ్యంగా రైల్వే స్టేషన్ల దగ్గర్లో ఉన్న 13 డేకేర్ సెంటర్లు, 5 రిహాబిలిటేషన్ హోమ్స్‌, 24 గంటల టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ సర్వీసులు పని చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా కష్టాల్లో ఉన్న పిల్లల అవసరాలకు ఈ సంస్థ తక్షణం స్పందిస్తుంది. ఇలా ఏటా సుమారు పదివేల మంది పిల్లల సంరక్షణ బాధ్యతల్ని చూస్తోందీ సంస్థ. దీన్ని టోనీబ్లెయిర్ దంపతులు, వేల్స్ యువరాణి కేట్‌మిడిల్‌టన్ సహా ఎంతోమంది ప్రముఖులు సందర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా పలు విశ్వవిద్యాలయాల వాలంటీర్లతో కలిసి పనిచేస్తోంది. ఎస్‌బీటీ తమ పిల్లలకు ఉన్నత విద్య అందించేందుకు ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకుంది.

**ప్రదర్శనలు ఇస్తున్నారు...**

నాటకం, నృత్యం, తోలుబొమ్మలాట... వంటి కళల్లోనూ శిక్షణ అందిస్తోంది సలామ్ బాలక్ ట్రస్ట్. ఇప్పటికే ఈ చిన్నారులు ప్రపంచ వ్యాప్తంగా ప్రదర్శనలెన్నో ఇచ్చారు. అంతేకాదు, 2007 నుంచి దిల్లీ సిటీ వాక్ ప్రోగ్రామ్ నిర్వహిస్తోంది. దీనికి గైడ్‌లుగా వ్యవహరించే వారంతా ఒకప్పుడు బాలక్ ట్రస్ట్‌లో ఆశ్రయం పొందిన వీధి బాలలే. ఈ వాక్‌లో... నగరం గొప్పతనాన్నీ, కట్టడాల ప్రాముఖ్యతనే కాదు.. వీధి బాలల స్థితిగతులను కూడా సందర్శకులకు చూపిస్తారు. తమ జీవిత కథలను పంచుకుంటూనే డేకేర్ సెంటర్లు, నివాస గృహాలను చూపిస్తారు. ఇలా యువతలో కమ్యూనికేషన్, మార్కెటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పిస్తుంది. ఇప్పటివరకూ వెయ్యికిపైగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ అవగాహన కల్పిస్తున్నారు.

**స్ఫూర్తి ఎవరిదంటే...**

దర్శకురాలిగా, రచయితగా సుపరిచితమైన మీరా నాయర్ భువనేశ్వర్‌లో పుట్టిపెరిగారు. హార్వర్డ్ యూనివర్సిటీలో చదివారు. ఆమె 'సలామ్ బాంబే' తీస్తున్న సమయంలో... రోడ్ల మీదా, స్టేషన్ల వద్ద జీవిస్తున్న వీధి బాలలతో కొన్నాళ్లు గడిపారు. వారి దీన పరిస్థితిని చూసి చలించిపోయారు. దీంతో ఆ పిల్లల జీవితాలను కేవలం ఆ సినిమాలో చూపించి వదిలేయకుండా వారి భవిష్యత్తుకి బాటలు వేయాలనుకున్నారు. ట్రస్ట్ ప్రారంభించి విద్య, ఆరోగ్యం, సోషల్ రిహాబిలిటేషన్ అందిస్తూ వారిని తీర్చిదిద్దుతున్నారు.

> ఆర్థిక స్వేచ్ఛ సాధించిన మహిళలు చాలా శక్తిమంతమైన వాళ్లు. ఎందుకంటే, వాళ్లకు 'అవును', 'కాదు' అని చెప్పగలిగే సామర్థ్యం ఉంటుంది.

---

**పరీక్షా సమయం**

## హగ్ ఇవ్వండి

పరీక్షలను చూసి ప్రళయాన్ని చూసినట్టే భయపడుతుంటారు పిల్లలు. కానీ మావాళ్లకి మాత్రం అదో ఆట. అలా భయపడకుండా వాళ్లను తీర్చిదిద్దా. చదివీ, ఎక్కువగా ఆలోచించీ బుర్ర అలసిపోతుంది. దానికి తగిన విశ్రాంతినివ్వాలి. ప్రతి పరీక్షకీ మధ్య ఎలాగూ ఖాళీ ఉంటుంది కదా! పగలు చదువుకుంటారు. రాత్రి మాత్రం కనీసం 8గంటలు పడుకోనిస్తా. వేళకి ఆరోగ్యకరమైన ఆహారాన్నిస్తా. ఇంకా పరీక్షల సమయంలో కాస్త తొందరగా రాత్రి భోజనం పూర్తయ్యేలా చూసుకుంటా. గంటలకొద్దీ కూర్చొని చదువుతారు. శారీరక శ్రమ ఉండదని కొద్దిసేపు ఆడిస్తా. నేనూ వాళ్లతో కలిసి ఆడుకుంటా. దీంతో చురుగ్గా ఉంటారు. తరవాత శ్రద్ధగా చదువుకుంటారు. ఉదయాన్నే అల్పాహారాన్ని మాత్రం అస్సలు మిస్ కానివ్వను. ఏదైనా అర్థం కాకపోయినా భయపడుతున్నా ఒక హగ్ ఇవ్వండి. వాళ్లకి భరోసా దొరుకుతుంది. అర్థంకాని వాటిని కసురుకోకుండా మాతృభాషలో చిన్న ఉదాహరణలతో వివరిస్తే తప్పక గుర్తుంచుకుంటారు. కొన్నిసార్లు వాళ్లకు నచ్చిన కార్టూన్లు, పండ్లు, స్వీట్లను లింక్ చేసుకుంటూ చదవమంటా. నిజానికి ముందునుంచే ఏరోజు పాఠాలు ఆరోజు చదివిస్తా. మార్కులతో సంబంధం లేకుండా సబ్జెక్టు అర్థమైందా లేదా అన్నదానికే ప్రాధాన్యమిస్తా. కాబట్టే, పరీక్షలంటే భయపడరు. ఆ సమయంలో ఆడొద్దు, టీవీ చూడొద్దు అంటూ నియమాలు పెట్టను. సమయానికి మాత్రం పరిమితులు విధిస్తా. కాబట్టే ఆడుతూపాడుతూ చదువుతారు, ఉత్సాహంగా పరీక్షలు రాస్తారు.

– మంజుల చింతమనేని

---



## బంగారం-వెండి

06న ముగింపు-క్రితం

తమిళనాడు (రూ.లలో)

| | | |
|---|---|---|
| ఆర్నమెంట్ (గ్రా) | 7,930 | 7,905 |
| వెండి (గ్రా) | 107.00 | 107.00 |

| | హైదరాబాద్ | | విజయవాడ | | ప్రొద్దుటూరు | | రాజమహేంద్రవరం | | విశాఖపట్నం | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| బంగారం (24క్యా) | 87,290 | 87,250 | 84,895 | 84,290 | 86,400 | 85,200 | 87,200 | 86,500 | 86,200 | 85,930 |
| ఆర్నమెంట్ | 79,900 | 79,650 | 79,300 | 79,050 | 79,910 | 78,900 | 79,350 | 78,750 | 79,300 | 79,050 |
| వెండి (కిలో) | 97,679 | 98,034 | 98,700 | 98,100 | 96,500 | 96,000 | 97,000 | 97,000 | 98,000 | 97,000 |

---

## మీకు తెలుసా?



మనం కళ్లు మూసుకున్నప్పుడు అంతా చీకటిగా, నలుపు రంగులో ఉన్నట్లుగా కనిపిస్తుంది కదా! అయితే, నిజానికి అది నలుపు కాదట... ఐగెన్‌గ్రవ్ రంగు. ముదురు బూడిదరంగులో ఉంటుందట.

---

**ఇలా చేద్దాం!**

నీట్ డ్రెస్సింగ్‌లో తళతళలాడే షూ ఉండాల్సిందే! అన్నిసార్లూ పైపైన తుడిస్తే సరిపోదు. లోతైన శుభ్రత తప్పనిసరి. ఇక పిల్లల స్పోర్ట్స్ షూని ప్రతివారం శుభ్రం చేయకపోతే అంతే సంగతులు. అంతలా నల్లగా చేసుకుని వస్తారు. పని తేలిక అవుతుందని వాషింగ్ మెషీన్‌లో పడేస్తున్నారా? అయితే వీటిని గమనించుకోండి.

## షూ... వాషింగ్ మెషీన్‌లో!

**అసలు ఉతకొచ్చా?**

షూ కొన్నాక బాక్సు మీద చెక్ చేయండి. శుభ్రత, ఎలా భద్రపరచుకోవాలి అన్న విషయాలు ఉంటాయి. దాని ప్రకారం నడుచుకుంటే మేలు. లెదర్, తోలు, రబ్బర్, వినైల్... వంటివాటితో తయారైన వాటిని చేత్తో శుభ్రం చేసుకోవాలి. లేదంటే పాడయ్యే, రూపు మారే అవకాశముంటుంది. కాన్వాస్, నైలాన్, కాటన్, పాలిస్టర్ రకాలను ధైర్యంగా వాషింగ్ మెషీన్‌లో ఉతకొచ్చు. అయితే ఎంబ్రాయిడరీ, సీక్విన్లు, రాళ్ల లాంటివి ఉంటే వాటినీ చేత్తోనే శుభ్రం చేసుకోవాలి.

**డిటర్జెంట్ ఎంత వేస్తున్నారు?**

ఎంత మెషీన్‌లో ఉతకడానికి వీలుగా ఉన్నా... డిటర్జెంట్‌లలోని కఠిన రసాయనాలు షూకి హాని కలిగించొచ్చు. కాబట్టి టేబుల్ స్పూను వేస్తే చాలు. అలాగే ఎక్కువ వేడినీటినీ వాడొద్దు. కుచించుకుపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, గోరువెచ్చని నీటినే వాడాలి. ఎంత క్లాత్‌తో తయారైనవైనా బ్లీచ్, ఫ్యాబ్రిక్ సాఫ్టెనర్‌లనీ వాడొద్దు.



**ప్రీ క్లీనింగ్ చేశారా!**

వాకింగ్, ఆఫీసు అంటూ షూతో ఎక్కడెక్కడో తిరిగొస్తాం. కొన్నిసార్లు మట్టి వెనకవైపు అతుక్కునిపోయి ఉంటుంది. వాటినలాగే వేస్తే మరకలు పోవడం సంగతేమోకానీ వాషింగ్ మెషీన్‌కి హాని కలగొచ్చు. కాబట్టి, వాడని టూత్ బ్రష్‌తో ఆ మట్టిని తొలగించాలి. వీలుంటే ఇన్‌సోల్స్, షూ లేసులు వంటివీ తీసి శుభ్రం చేస్తే మేలు. షూని నేరుగా మెషీన్‌లో పడేయొద్దు. దిండు గలేబు లేదా పాత తువాలులో చుట్టే వేయాలి. అప్పుడు అవి మెషీన్ తిరుగుతున్నప్పుడు పాడవకుండా ఉంటాయి. లో స్పిన్‌లో ఉంచి ఉతికితే మేలు. లేత, ముదురు రంగుల షూను కలిపీ ఉతకొద్దు.

**ఆరబెట్టేటప్పుడూ జాగ్రత్త!**

నేరుగా ఎండలో పెట్టేయొద్దు. షూ లోపల పేపర్ టవళ్లు కానీ పాత వస్త్రాలను కానీ ఉంచి, ఎండలో పెట్టండి. అప్పుడు వేసుకునేటప్పుడు ఇబ్బందిగా ఉండవు. అలాగే పూర్తిగా ఆరాకే భద్రపరచాలి. లేదంటే సూక్ష్మజీవులకు ఆవాసంగా మారతాయి. పాదాల ఇన్‌ఫెక్షన్లకు దారితీస్తాయి. ఇదండీ సంగతి... లోతైన శుభ్రత కోరుకోవడం మంచిదే. కానీ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే పనీ సులువవుతుంది. డబ్బులూ వృథా కావు.

---

## నాకు బ్రేక్ కావాలి

నాకు 18ఏళ్లు. నా ప్రపంచమంతా ఇల్లు, క్రీడలే. నేనో క్రీడాకారిణిని. పోటీల కారణంగా స్కూలు, కాలేజీకి సక్రమంగా వెళ్లిందే లేదు. పరీక్షలు మాత్రం రాస్తుంటా. దీంతో స్నేహితులూ లేరు. నాకిప్పుడు బ్రేక్ తీసుకోవాలనుంది. అమ్మావాళ్లేమో నేను అంతర్జాతీయ పతకాలతో తిరిగి రావాలని కలలు కంటున్నారు. ఇప్పుడేం చేయను? – ఓ సోదరి

క్రీడలపట్ల చాలామంది పిల్లలు ఆసక్తి చూపించరు. ఒకవేళ చూపించినా అమ్మానాన్నలు ప్రోత్సహించట్లేదు. నీ విషయంలో మీ పెద్దవాళ్లు నీ వెన్నంటే నిలవడం గొప్ప విషయం. అయితే నువ్విప్పుడు చెబుతోన్న సమస్య నీదొక్కదానిదే కాదు. క్రీడాకారులందరూ ఎదుర్కొనేదే. స్కూలు, కాలేజీలకు తక్కువ రోజులు వెళ్తుండటంతో సహజంగానే స్నేహితులు ఉండరు. కానీ స్మార్ట్‌ఫోన్‌తో ప్రపంచమే చేతిలోకి వచ్చేసిందిప్పుడు. కాబట్టి, తరగతిలో నీకు నచ్చినవాళ్లను ఎంచుకుని స్నేహం చెయ్యి. తీరిక సమయంలో కాలేజీలో జరిగే విషయాలను తెలుసుకో. నువ్వెప్పుడు ఖాళీగా ఉంటావో తెలియదు కాబట్టి, నువ్వే వాళ్లని మెసేజ్, కాల్స్ రూపంలో పలకరించు. అంతేకాదు, క్రీడల్లో నీతోపాటే ఉన్న ఇతర పిల్లలతోనూ స్నేహంగా ఉండొచ్చు. ఎక్కువ సమయం ఎలాగూ కలిసి ఉంటారు కాబట్టి, త్వరగానే స్నేహితులవుతారు. ఏదైనా సాధించాలి అనుకున్నప్పుడు కొన్ని త్యాగాలు తప్పవు. నీ విషయంలో స్కూలు, కాలేజీ జీవితాన్ని కొంత త్యాగం చేయాల్సి ఉంటుంది. అందరూ చదవగలరు. కానీ కొందరే క్రీడాకారులుగా రాణించగలరు. పతకాలు సాధిస్తూ రాష్ట్ర, దేశ పేరును అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టే అవకాశం నీ చేతిలో ఉంది. కాబట్టి, కొనసాగు. కావాలనిపిస్తే అమ్మానాన్నలతో మాట్లాడి ఎటైనా విహారానికి ప్లాన్ చేసుకో. క్రీడాకారులు రాణించగలిగేదీ కొన్నాళ్లే. కొంత వయసు వచ్చాక రిటైర్‌మెంట్ తప్పదు. అప్పటివరకూ నీ వంతు ప్రయత్నించు. స్నేహితులను చేసుకోవడానికీ వయసుకీ సంబంధం లేదు.

**డియర్ వసుంధర**



డా. స్వాతి పైడిపాటి
మానసిక నిపుణురాలు

---

## ఆరుపదులు... నిండితేనేం!

మీనాక్షిమేనన్ ఓసారి ఐఫోన్ కొనడానికి పెద్ద దుకాణానికెళితే, అక్కడి సేల్స్‌మాన్ 'మీ వయసువారికి ఇది సరిపోతుందం'టూ తక్కువ ధరలోని ఆండ్రాయిడ్ ఫోన్ అమ్మడానికి ప్రయత్నించాడు. ఈ అనుభవమే వృద్ధుల కోసం ప్రత్యేక కమ్యూనిటీ స్థాపించాలనే ఆలోచనను ఇచ్చిందీమెకు. వృద్ధులపట్ల ఇలాంటి సామాజికపరమైన దృష్టిని మార్చాలనుకున్నారామె. అలా మేనన్ ప్రారంభించిన యాప్ ఇప్పుడు దేశవిదేశాల్లోని వృద్ధులకు సేవలు అందిస్తోంది.



మీనాక్షి

ముంబయికి చెందిన మీనాక్షి డిగ్రీ తరవాత అడ్వర్టయిజింగ్‌లో అడుగు పెట్టారు. నైపుణ్యాలను పెంచుకుంటూ ఓ పెద్ద సంస్థలో సేల్స్-మార్కెటింగ్ హెడ్‌గా ఎదిగారు. ఆపై 2003లో మీడియా అండ్ మార్కెటింగ్ ఆడిట్ కన్సల్టెన్సీ సంస్థ 'స్పెషియల్ యాక్సెస్'ను ప్రారంభించారు. ఈ సంస్థను 2020లో డెలాయిట్ కొనుగోలు చేసింది. 'నా కెరియర్‌లో యాప్స్, బ్రాండ్స్ అంటూ నిత్యం బిజీగా గడిపాను. ఆరుపదులు నిండిన తర్వాత వ్యాపారం నుంచి విరామం తీసుకున్నా. ఈ వయసులో స్వేచ్ఛగా నాకు నచ్చినట్లుగా ఉండాలనుకున్నా. అప్పుడే ఫోన్ కొనడానికని వెళ్లా. తీరా అక్కడ నాకెదురైన అనుభవం ఒక కొత్త ఆలోచనను రేకెత్తించింది. నాలాంటివారికి ప్రత్యేకంగా చేయూతనివ్వాలనిపించింది. ఆర్థిక, ఆరోగ్యసమస్యలపై అవగాహన కలిగించాలని, 'జెన్స్ లైఫ్' ప్రారంభించా. పట్టణ ప్రాంతాల్లో మహిళలకు ఆయుర్దాయం 78, పురుషులకు 74 ఏళ్లకు పెరగడంతో ఇండియాలో యువతకన్నా త్వరలో వృద్ధుల శాతం పెరుగుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ మార్పు వృద్ధుల ప్రత్యేక అవసరాలను తీర్చే వ్యవస్థ లను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతోంది. ఆ దిశగా ఈ యాప్ సాయపడుతుంది. మెంబర్‌షిప్ మోడల్‌లో ఇది ప్రస్తుతం 12 భాషల్లో ఉంది. యోగా, ఆరోగ్యం, పోషకాహార విలువలపై అవగాహన, వైద్య సలహాలు, సూచనలు ఇందులో ఉంటాయి. అత్యవసర వైద్య, రవాణా సౌకర్యం దీనిద్వారా కల్పిస్తాం. బిల్లుల చెల్లింపులో సాయపడతాం. మానసికారోగ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలూ... ఉంటాయి. దీంతోపాటు రెగ్యులర్ చెకప్స్, డిమెన్షియా... వంటి అనారోగ్యాలకు ప్రత్యేక సాయం పొందొచ్చు. సీనియర్-ఫ్రెండ్లీ టూర్స్ ప్యాకేజీ వివరాలూ అందిస్తాం. ఇండియాసహా అమెరికా, ఇంగ్లాండ్ సింగపూర్, కెనడా, కువైట్, సౌదీ అరేబియా తదితర దేశాలన్నింటికి ఇది అందుబాటులో ఉండేలా చేశాం. ప్రపంచవ్యాప్తంగా వృద్ధులకు సమానమైన సమాజాన్ని నిర్మించాలనేదే నా ప్రయత్నం' అంటున్న మీనన్ కృషి అభినందనీయం కదూ!

---

## నాటి అందం... నేటి అమ్మాయిలకు!






రెట్రో ఫ్యాషన్... కాలేజీ, ఆఫీసు, తాజాగా ఇంటి వేడుకల్లోనూ దీనికి చోటివ్వడం చూస్తున్నాం. అంతా కలిసి దశాబ్దాల క్రితం నాటి ఫ్యాషన్లలో మెరిసిపోతుంటే చూడటానికి ముచ్చటగానూ ఉంటుంది. ఇదంతా సరదా సంగతి. కానీ తన జీవితంలో ముఖ్య ఘట్టమైన పెళ్లిళ్లకీ నవవధువులు అమ్మమ్మలు, బామ్మల ఫ్యాషన్‌వైపే చూస్తున్నారు. అలనాటి ఫొటోలు ఎప్పుడైనా చూశారా? బ్లాక్ అండ్ వైట్‌లో ఉన్నా వాటి అందమే వేరు. బ్లవుజు వెనక మెడ కాస్త పైకీ... ముందేమో 'యు' లేదా 'వీ' నెక్. ఇక చేతులేమో పట్టు అంచుతో మోచేతులకు కాస్త పైకి ఉంటాయంతే. సాదా అయినా కుచ్చులతో బుట్ట చేతులే పెట్టినా చీర అందాన్నంతా బ్లవుజే నిర్ణయిస్తున్నట్టు ఉంటుంది. చిన్న చిన్న బుటీలతో వచ్చే ఆ ఆకర్షణ మరింత ప్రత్యేకం. ఆ బ్లవుజు, దానికి తగ్గ పట్టు చీర కట్టిన యువతిని చూసిన వారెవరైనా బుట్ట బొమ్మలా ఉంది అనాల్సిందే! మరి ఇంతటి వైభవాన్ని కోరుకోని అమ్మాయి ఉంటుందా? అందుకే లక్షల ఖర్చు చేసే భారీ వర్క్‌లను కాదంటున్నారు. చేయించినా మెడకే పరిమితం చేస్తున్నారు. ఇక బ్లవుజంతా బుటీలే! అలాంటి కొన్ని డిజైన్లే ఇవి. అచ్చమైన భారతీయ అందం ఉట్టిపడుతున్నట్టు లేదూ? మీ ప్రత్యేకమైన రోజుకు మీరూ ప్రయత్నిస్తారా మరి?

నేటి ఫ్యాషన్






(c) eenadu

## ఈనాడు బిజినెస్

## క్యాన్సర్ ఔషధం అభివృద్ధి, పంపిణీకి హెన్లియస్‌తో డాక్టర్ రెడ్డీస్ ఒప్పందం

ఈనాడు, హైదరాబాద్: 'హెచ్‌ఎల్ఎక్స్ 15' అనే క్యాన్సర్ ఔషధాన్ని అభివృద్ధి చేసి, పంపిణీ కార్యకలాపాలు నిర్వహించేందుకు చైనాలోని షాంఘై హెన్లియస్ బయోటెక్ అనే సంస్థతో డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ఒప్పందం కుదుర్చుకుంది. హెచ్‌ఎల్ఎక్స్ 15, అనేది రీ-కాంబినెంట్ యాంటీ-సీడీ38 హ్యూమన్ మోనోక్లోనల్ యాంటీబాడీ ఇంజెక్షన్. దీన్ని ఇంజెక్షన్ ద్వారా లేదా సెలైన్ ద్వారా రోగికి ఇస్తారు. ఇది దరాతుముమ్యాబ్ బయోసిమిలర్ ఔషధానికి సమానం. మల్టిపుల్ మైలోమా అనే క్యాన్సర్ వ్యాధి చికిత్సలో దీన్ని వినియోగిస్తారు. రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ ఔషధం అభివృద్ధి, ఉత్పత్తి, వాణిజ్య సరఫరా బాధ్యతలను హెన్లియస్ చేపడుతుంది. దీన్ని అమెరికా, ఐరోపా దేశాల్లో డాక్టర్ రెడ్డీస్ పంపిణీ చేస్తుంది. ఈ మందుకోసం డాక్టర్ రెడ్డీస్ 131.6 మిలియన్ డాలర్ల (రూ.1100 కోట్లకు పైగా)ను హెన్లియస్‌కు చెల్లిస్తుంది. ఔషధ నియంత్రణ అమల్లో ఉన్న మార్కెట్లలో తమ బయోసిమిలర్ ఔషధాల శ్రేణిని విస్తరించడానికి హెన్లియస్‌తో ఒప్పందం తమకు వీలుకల్పిస్తుందని డాక్టర్ రెడ్డీస్ సీఈఓ ఎరెజ్ ఇజ్రాయిలి అన్నారు.

## అరబిందో ఫార్మాకు తగ్గిన లాభాలు

ఈనాడు, హైదరాబాద్: అరబిందో ఫార్మా డిసెంబరు త్రైమాసికానికి ఏకీకృత ఖాతాల ప్రకారం రూ.7,979 కోట్ల ఆదాయం, రూ.846 కోట్ల నికరలాభం ఆర్జించింది. త్రైమాసిక ఈపీఎస్ రూ.14.56గా ఉంది. 2023-24 ఇదే కాలంలో ఆదాయం రూ.7,352 కోట్లు, నికరలాభం రూ.940 కోట్లు ఉన్నాయి. దీంతో పోల్చితే ఆదాయం 8.5% పెరిగినా, నికరలాభం 10% తగ్గింది. అమెరికా ఫార్ములేషన్ల ఆదాయం 2.3% తగ్గినా, ఐరోపా ఫార్ములేషన్ల ఆదాయం 22.7% పెరిగినట్లు కంపెనీ వెల్లడించింది. ఏఆర్వీ ఔషధాల ఆదాయం 71.2% పెరిగినా, ఏపీఐ ఆదాయాలు 1.6% తగ్గాయి. కొత్త ఔషధాలు విడుదల చేయడం వల్ల అత్యధిక త్రైమాసిక ఆదాయాన్ని నమోదు చేసినట్లు కంపెనీ ఎండీ కె.నిత్యానంద రెడ్డి వివరించారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని ఇంకా పెంచుతున్నట్లు, స్పెషాలిటీ ఔషధాల ఉత్పత్తిని అధికం చేయనున్నట్లు తెలిపారు.

## ఎన్‌సీసీకి రూ.193 కోట్ల లాభం

ఈనాడు, హైదరాబాద్: ఎన్‌సీసీ లిమిటెడ్, ఏకీకృత ఖాతాల ప్రకారం డిసెంబరు త్రైమాసికానికి రూ.5,382.86 కోట్ల టర్నోవర్ నమోదు చేసింది. దీనిపై రూ.193.18 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో టర్నోవర్ రూ.5,287.74 కోట్లు, నికరలాభం రూ.220.65 కోట్లు ఉన్నాయి. వీటితో పోల్చితే ఈసారి ఆదాయం పెరిగి, నికరలాభం తగ్గింది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలలకు సంస్థ టర్నోవర్ రూ.16,165.55 కోట్లు, నికరలాభం రూ.566.06 కోట్లు ఉన్నాయి. 2023-24 ఇదేకాలంలో టర్నోవర్ రూ.14,440.86 కోట్లు, నికరలాభం రూ.471.53 కోట్లు కావడం గమనార్హం. సమీక్షా త్రైమాసికంలో కంపెనీకి రూ.8,440 కోట్ల విలువైన కొత్త ఆర్డర్లు లభించాయి. దీంతో కంపెనీ చేతిలో ఉన్న మొత్తం ఆర్డర్ల విలువ రూ.55,548 కోట్లకు పెరిగింది.

## ఎస్‌బీఐ లాభంలో 84% వృద్ధి




ముంబయి: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) అంచనాలను మించి ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరు త్రైమాసికంలో బ్యాంక్ నికర లాభం రూ.16,891 కోట్లకు చేరింది. 2023-24 ఇదే కాల లాభం రూ.9,164 కోట్లతో పోలిస్తే ఇది 84% అధికం. నికర లాభం 64% పెరగొచ్చని విశ్లేషకులు అంచనా వేయడం గమనార్హం. సెప్టెంబరు త్రైమాసికంలో బ్యాంకు నికర లాభం రూ.18,331 కోట్లతో పోలిస్తే మాత్రం, ఈసారి తక్కువే. ఏడాది వ్యవధిలో మొత్తం ఆదాయం రూ.1,18,193 కోట్ల నుంచి రూ.1,28,467 కోట్లకు పెరిగింది. ఇందులో వడ్డీ ఆదాయమే రూ.1,06,734 కోట్ల నుంచి రూ.1,17,427 కోట్లకు పెరిగింది.

**నికర వడ్డీ మార్జిన్ తగ్గింది:** పింఛను చెల్లింపులకు రూ.7,100 కోట్ల కేటాయింపు వల్ల, గత ఆర్థిక సంవత్సరం డిసెంబరు త్రైమాసికంలో లాభం రూ.9,164 కోట్లకు పరిమితం కావడంతో సమీక్షా త్రైమాసిక లాభంలో వృద్ధి అధికంగా కనపడేందుకు కారణమైంది. సమీక్షా త్రైమాసికంలో రుణాల జారీలో 14% వృద్ధి కనిపించినా.. నికర వడ్డీ ఆదాయం 4 శాతమే పెరిగి రూ.41,446 కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎమ్) 0.19% తగ్గి 3.15 శాతానికి పరిమితం కావడం ప్రభావం చూపింది.

**మెరుగైన ఆస్తుల నాణ్యత:** స్థూల నిరర్థక ఆస్తులు డిసెంబరు చివరకు 2.07 శాతంగా నమోదయ్యాయి. 2023 డిసెంబరు చివరకు ఇవి 2.42 శాతంగా ఉన్నాయి. నికర ఎన్‌పీఏలు 0.64% నుంచి 0.53 శాతానికి పరిమితమయ్యాయి. డిసెంబరు చివరకు మూలధన కనీస నిష్పత్తి 13.03 శాతంగా ఉంది. రుణ అవసరాలకు సరిపడా మూలధనం బ్యాంకు వద్ద ఉందని ఎస్‌బీఐ ఛైర్మన్ శ్రీనివాసులు శెట్టి పేర్కొన్నారు. రిటైల్ రుణాల్లో 11% వృద్ధి నమోదైంది. హామీలేని వ్యక్తిగత రుణాలు 2 శాతానికి పరిమితమయ్యాయి.

✦ ఆర్‌బీఐ రేట్ల కోత విధించినా.. ఎస్‌బీఐపై ఆ ప్రభావం పరిమితంగానే ఉంటుందని ఛైర్మన్ తెలిపారు. కేవలం 28% రుణాలు మాత్రమే ప్రామాణిక రుణ రేటుకు అనుసంధానమై ఉండటం ఇందుకు కారణమన్నారు. మిగతా రుణాలు ఫిక్స్‌డ్ రేట్లు లేదా ఎమ్‌సీఎల్ఆర్‌కు అనుసంధానమై ఉన్నాయని శెట్టి వివరించారు.

## బ్రైట్‌కామ్ ప్రమోటర్లకు రూ.34 కోట్ల జరిమానా

- సెక్యూరిటీస్ మార్కెట్ నుంచి అయిదేళ్ల నిషేధం
- కేఎంపీలుగా వ్యవహరించొద్దు: సెబీ




ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్‌కు చెందిన బ్రైట్‌కామ్ గ్రూపు (బీసీజీ) ప్రమోటర్లపై సెబీ రూ.34 కోట్ల జరిమానా విధించింది. కంపెనీ ఆదాయాలు, లాభాలను తప్పుగా చూపినందుకు ఈ చర్య తీసుకుంది. ప్రమోటర్ల గ్రూపునకు చెందిన ఎం.సురేష్‌కుమార్ రెడ్డి, విజయ్ కంచర్ల.. చెరి రూ.15 కోట్ల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. దీంతో పాటు వై.శ్రీనివాసరావుకు రూ.2 కోట్లు, కంపెనీకి రూ.1 కోటి, యర్రదొడ్డి రమేష్ రెడ్డికి రూ.1 కోటి చొప్పున జరిమానా విధించింది. అయిదేళ్ల పాటు సెక్యూరిటీస్ మార్కెట్లో లావాదేవీలు నిర్వహించకుండా ఎం.సురేష్‌కుమార్‌రెడ్డి, విజయ్ కంచర్లపై నిషేధం విధించింది. అయిదేళ్ల పాటు కంపెనీలో కేఎంపీ (కీ మేనేజిరియల్ పర్సనల్)గా వ్యవహరించరాదనీ స్పష్టం చేసింది. శ్రీనివాసరావు, రమేష్‌రెడ్డిలను ఒక ఏడాది పాటు కేఎంపీగా వ్యవహరించరాదని ఆదేశించింది.

✦ బ్రైట్‌కామ్ గ్రూప్ ఆన్‌లైన్, డిజిటల్ మార్కెటింగ్ కార్యకలాపాలు సాగిస్తోంది. 2014-15 నుంచి 2019-20 వరకు ఈ సంస్థ సరైన అకౌంటింగ్ ప్రమాణాలను పాటించలేదని, తప్పుడు ఆదాయాలు, లాభాలు చూపించినట్లు.. ఈ ఉత్తర్వుల్లో సెబీ పూర్తికాలపు సభ్యుడు అనంత నారాయణ్ పేర్కొన్నారు. ఆస్తుల విలువ మదింపులోనూ లోపాలు ఉన్నట్లు స్పష్టం చేశారు. దీనివల్ల 2019, 2020 ఆర్థిక సంవత్సరాల్లో రూ.1280.06 కోట్ల మేరకు ఎక్కువ లాభాలు వచ్చినట్లు కనిపిస్తోందని వివరించారు. అందువల్ల 2014-15 నుంచి 2021-22 వరకు, కంపెనీ స్టాండ్‌అలోన్ ఫలితాలను వివిధ సబ్సిడరీ సంస్థల వారీగా విడివిడిగా వెబ్‌సైట్లో ప్రదర్శించాలని ఆదేశించారు. 'షేర్ హోల్డింగ్' వివరాలూ తప్పుల తడకగా ఉన్నట్లు, దీనివల్ల ప్రమోటర్లు 2014 నుంచి 2022 మధ్య తమ వాటాను 40.45% నుంచి 3.51 శాతానికి తగ్గించుకునే అవకాశం వచ్చినట్లు తెలిపారు. తద్వారా ప్రమోటర్లు అనైతిక లాభాలు ఆర్జించినట్లు తేలిందన్నారు. పీఎఫ్‌యూటీపీ (ప్రొహిబిషన్ ఆఫ్ ఫ్రాడ్యులెంట్ అండ్ అన్‌ఫెయిర్ ట్రేడ్ ప్రాక్టీసెస్) నిబంధనలను ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయిందన్నారు. ప్రమోటర్లు చేసిన ఈ తప్పుల వల్ల, ఈ కంపెనీ షేర్లు కొన్న మదుపరులు తీవ్రంగా నష్టపోయినట్లు స్పష్టం చేశారు.

## ఎన్ఎండీసీ లాభంలో 30% వృద్ధి

ఈనాడు, హైదరాబాద్: ఇనుప ఖనిజం ఉత్పత్తి చేసే ప్రభుత్వ రంగ సంస్థ ఎన్ఎండీసీ లిమిటెడ్, డిసెంబరు త్రైమాసికానికి మెరుగైన ఫలితాలు నమోదు చేసింది. ఆదాయం 20%, నికరలాభం 30% పెరిగాయి. సమీక్షా త్రైమాసికంలో రూ.6,531 కోట్ల ఆదాయం, రూ.1,944 కోట్ల నికరలాభాన్ని సంస్థ ఆర్జించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ.5,410 కోట్లు, నికర లాభం రూ.1,492 కోట్లు ఉన్నాయి. ఇదే సమయంలో ఇనుప ఖనిజం ఉత్పత్తి, అమ్మకాలు వరుసగా 9%, 5% పెరిగినట్లు ఎన్ఎండీసీ వెల్లడించింది. ఈ ఆర్థిక సంవత్సరం 9 నెలలకు సంస్థ 30.77 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజాన్ని ఉత్పత్తి చేసింది. ఇదే కాలానికి ఆదాయం రూ.16,715 కోట్లు, నికరలాభం రూ.5,196 కోట్లుగా నమోదయ్యాయి. దేశీయ మార్కెట్లో ఇనుప ఖనిజం, స్టీలుకు డిమాండ్ పెరుగుతున్నట్లు ఎన్ఎండీసీ సీఎండీ అమితవ ముఖర్జీ వివరించారు. అందువల్ల మెరుగైన ఫలితాలు నమోదు చేసే అవకాశం లభిస్తోందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో ఉత్పత్తి, ఆదాయాలు ఆర్జించగలుగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఎయిర్‌టెల్ లాభం అయిదు రెట్లు




దిల్లీ: భారతీ ఎయిర్‌టెల్ అక్టోబరు- డిసెంబరులో రూ.16,134.6 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. 2023-24 ఇదేకాల లాభం రూ.2,876.4 కోట్లతో పోలిస్తే ఇది అయిదు రెట్లకు పైగా అధికం. ఇండస్ టవర్ వ్యాపార స్థిరీకరణ, మొబైల్ టారిఫ్ పెంపు ప్రయోజనాలు, ఆఫ్రికాల్లో స్థిర కరెన్సీ రూపేణ వృద్ధి వంటివి సంస్థ నికర లాభం పెరగడానికి దోహదపడ్డాయి. మొత్తం కార్యకలాపాల ఆదాయం రూ.37,899.5 కోట్ల నుంచి 19% వృద్ధితో రూ.45,129.3 కోట్లుగా నమోదైంది. భారత వ్యాపార ఆదాయం 24.6% పెరిగి రూ.34,654 కోట్లకు చేరింది. 15 దేశాల్లో కంపెనీ మొత్తం ఖాతాదారుల సంఖ్య దాదాపు 55.7 కోట్లుగా ఉంది. భారత్‌లో ఈ సంఖ్య 41.4 కోట్లు. భారత వినియోగదారుపై సగటు ఆదాయం (ఆర్పు) ఏడాది క్రితంతో పోలిస్తే రూ.233 నుంచి రూ.245కు పెరిగింది.

## లోకల్ నంబరుకూ ఎస్‌టీడీ కోడ్

దిల్లీ: ల్యాండ్‌లైన్ నంబరు నుంచి ఇంకో ల్యాండ్‌లైన్‌కు కాల్ చేసే విధానంలో మార్పులు రానున్నాయి. ప్రస్తుతం ల్యాండ్‌లైన్ స్థానిక నంబరు అయితే, నేరుగా డయల్ చేస్తున్నాం. ఇకపై '0' డయల్ చేసి ఎస్‌టీడీ కోడ్, సబ్‌స్క్రైబర్ నంబరునూ డయల్ చేయాల్సి ఉంటుంది. అంటే ఇప్పుడు వేరే ప్రాంతాల్లోని ఎస్‌టీడీ నంబరుకు చేసిన తరహాలోనే లోకల్ నంబరుకూ 10 అంకెలు డయల్ చేయాల్సి ఉంటుంది. ఇది మినహా ప్రస్తుత ఫోన్ నంబర్లలో మార్పులేమీ ఉండవు. ట్రాయ్ చేసిన ఈ సిఫారసుకు ప్రభుత్వం అనుమతి లభిస్తే ఇది అమల్లోకి వస్తుంది. కొత్త విధానానికి మారేందుకు టెలికాం సంస్థలకు 6 నెలల గడువు ఇచ్చే అవకాశం ఉంది.

✦ ఒక ల్యాండ్‌లైన్/మొబైల్ ఫోన్ నంబరును 90 రోజుల పాటు వినియోగించకపోతే, ఆ తదుపరి 365 రోజుల తరవాత ఆ నంబరును డీయాక్టివేట్ చేయాల్సి ఉంటుంది.

## హీరో మోటోకార్ప్ డివిడెండు 5000%




దిల్లీ: హీరో మోటోకార్ప్‌కు అధిక విక్రయాలు కలిసొచ్చాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరు త్రైమాసికంలో కంపెనీ ఏకీకృత నికర లాభం రూ.1,108 కోట్లకు చేరింది. 2023-24 ఇదే కాల లాభం రూ.1,091 కోట్లతో పోలిస్తే ఇది 2% అధికం. ఇదే సమయంలో కార్యకలాపాల ఆదాయం రూ.9,788 కోట్ల నుంచి రూ.10,260 కోట్లకు పెరిగింది. వాహన విక్రయాలు 14.60 లక్షల నుంచి 14.64 లక్షలకు పెరిగాయి. పండగల కారణంగా త్రైమాసికం వారీగా రికార్డు స్థాయిలో రిటెయిల్ విక్రయాలు నమోదయ్యాయి.

✦ రూ.2 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుకు రూ.100 (5000%) మధ్యంతర డివిడెండును కంపెనీ బోర్డు ప్రకటించింది. 'మా వ్యూహాత్మక ప్రాధాన్యతలను విజయవంతంగా అమలు చేయగలిగినందునే, ఫలితాల్లో రాణించినట్లు' హీరో మోటోకార్ప్ సీఎఫ్ఓ వివేక్ ఆనంద్ పేర్కొన్నారు.

## ఐటీసీ లాభం రూ.5,013 కోట్లు

దిల్లీ: ఐటీసీ డిసెంబరు త్రైమాసికంలో రూ.5,013.16 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. 2023-24 ఇదే కాల లాభం రూ.5,406.52 కోట్లతో పోలిస్తే ఇది 7.27% తక్కువ. మొత్తం కార్యకలాపాల ఆదాయం రూ.18,660.37 కోట్ల నుంచి 9.05% పెరిగి రూ.20,349.96 కోట్లకు చేరింది. మొత్తం వ్యయాలు 12.18% అధికమై రూ.14,413.66 కోట్లుగా నమోదయ్యాయి. రూ.1 ముఖవిలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.6.50 మధ్యంతర డివిడెండ్ చెల్లించేందుకు బోర్డు నిర్ణయించింది.

## కిమ్స్ లాభంలో 36.4% వృద్ధి

హైదరాబాద్: కృష్ణా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లిమిటెడ్ (కిమ్స్ హాస్పిటల్స్), డిసెంబరు త్రైమాసికంలో రూ.205 కోట్ల ఏకీకృత లాభాన్ని నమోదు చేసింది. 2023-24 ఇదే కాల లాభం రూ.150.3 కోట్లతో పోలిస్తే ఇది 36.4% అధికం. స్థూల ఆదాయాలు రూ.609.1 కోట్ల నుంచి 29.7% వృద్ధితో రూ.790.2 కోట్లకు పెరిగాయి. 'కొత్త యూనిట్లు అన్ని విధాలుగా సేవలు అందించడం మొదలుపెట్టిన నేపథ్యంలో 2024-25, ఆపై సంవత్సరాలకు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరతామన్న ధీమా మాకుంద'ని కిమ్స్ హాస్పిటల్స్ సీఎండీ బి. భాస్కర రావు పేర్కొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ కీలక వడ్డీ రేట్ల కోత

లండన్: బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ కీలక వడ్డీ రేట్లను 0.25% తగ్గించి 4.5 శాతానికి పరిమితం చేసింది. 2023 మధ్య నాటి కనిష్ఠ స్థాయి ఇది. గత ఆరు నెలల్లో కీలక వడ్డీ రేట్లను తగ్గించడం ఇది మూడో సారి. బ్రిటన్ వృద్ధిరేటును పెంచడం కోసమే, కీలక రేట్లు తగ్గించేందుకు పరపతి విధాన కమిటీలో మెజార్టీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు.

### కోడి గుడ్లు

7న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్) (100కు రూపాయలలో)

| | |
|---|---|
| హైదరాబాద్ | 440 |
| వరంగల్ | 442 |
| విజయవాడ | 500 |
| గోదావరి | 452 |
| విశాఖపట్నం | 470 |
| చిత్తూరు | 493 |

## వాహన విక్రయాలు 7% పెరిగాయ్: ఫాడా

దిల్లీ: ఈ ఏడాది జనవరిలో 22,91,621 వాహనాలు రిటెయిల్‌గా విక్రయమయ్యాయని వాహన డీలర్ల సమాఖ్య ఫాడా గురువారం వెల్లడించింది. 2024 జనవరిలో అమ్ముడైన 21,49,117 వాహనాలతో పోలిస్తే, ఇవి 7% అధికం. ద్విచక్ర- త్రిచక్ర వాహనాలు, ప్రయాణికుల - వాణిజ్య వాహనాలు, ట్రాక్టర్లు.. ఇలా ప్రతి విభాగంలోనూ స్థిరమైన వినియోగదారు విశ్వాసం, మార్కెట్ రికవరీ కనిపించాయని ఫాడా ప్రెసిడెంట్ సీఎస్ విఘ్నేశ్వర్ వెల్లడించారు. గిరాకీ మెరుగవ్వడానికి తోడు, గత ఏడాది భారీ రాయితీలు ప్రకటించడంతో పాత మోడళ్ల విక్రయాలు, రిజిస్ట్రేషన్లు జరిగాయని, డీలర్ల వద్ద వాహన నిల్వల స్థాయి కూడా 50-55 రోజులకు తగ్గినట్లు పేర్కొన్నారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో విక్రయాలు వరుసగా 5%, 4% పెరిగాయి. కొత్త మోడళ్ల ఆవిష్కరణలు, పెళ్లిళ్ల సీజన్ గిరాకీ, మెరుగైన రుణ సదుపాయాలు విక్రయాల వృద్ధికి దోహదం చేశాయి.

**జనవరిలో వాహన విక్రయాలు**

| వాహన విభాగం | 2025 | 2024 | వృద్ధి(%) |
|---|---|---|---|
| ప్రయాణికుల | 4,65,920 | 4,03,300 | 16 |
| ద్విచక్ర | 15,25,862 | 14,65,039 | 4 |
| వాణిజ్య | 99,425 | 91,877 | 8 |
| ట్రాక్టర్లు | 93,381 | 88,741 | 7 |
| త్రిచక్ర | 1,07,033 | 1,00,160 | 5 |

## ఫలితాల్లో పీవీఆర్ ఐనాక్స్ తగ్గేదేలే

- డిసెంబరు త్రైమాసిక లాభం మూడింతలు
- మొత్తం వసూళ్లలో 36% వాటా పుష్ప 2 దే




దిల్లీ: మల్టీప్లెక్స్ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) డిసెంబరు త్రైమాసికంలో రూ.35.9 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2023-24 ఇదే కాల లాభం రూ.12.8 కోట్లతో పోలిస్తే ఇది మూడింతలు అధికం. కార్యకలాపాల ఆదాయం రూ.1,545.9 కోట్ల నుంచి 11% పెరిగి రూ.1,717.3 కోట్లకు చేరింది. సమీక్షా త్రైమాసికంలో బ్లాక్‌బస్టర్ సినిమాలు అత్యధిక బాక్సాఫీసు ఆదాయాన్ని తీసుకొచ్చాయని పీవీఆర్ ఐనాక్స్ తెలిపింది. పుష్ప-2 సినిమా దేశ సినిమా చరిత్రలో అత్యధిక వసూళ్లు సాధించిందని సంస్థ వివరించింది. సమీక్షా త్రైమాసికంలో పీవీఆర్ ఐనాక్స్ మొత్తం వసూళ్లలో 36% వాటా ఈ సినిమాదే. 2024 మొత్తం వసూళ్లలో 12% వాటా దీనిదే.

✦ సమీక్షా త్రైమాసికంలో సగటు టికెట్ ధర రూ.281తో మొత్తం 3.73 కోట్ల మంది సినిమాలు వీక్షించారని, ఇదే అత్యధిక త్రైమాసిక సగటు అని పీవీఆర్ ఐనాక్స్ తెలిపింది. ఆహార పదార్థాలు, పానీయాలపై ఒక్కో వ్యక్తి సగటున రూ.140 ఖర్చు చేశారు. ప్రకటనల ఆదాయం కూడా కొవిడ్ తర్వాత అత్యధికంగా రూ.148.6 కోట్లు లభించింది.

✦ సమీక్షా త్రైమాసికంలో సంస్థ మొత్తం వ్యయాలు 7.9% పెరిగి రూ.1,712.8 కోట్లకు చేరాయి. సినిమా ప్రదర్శన వ్యాపారాదాయం 5% పెరిగి రూ.1,638.8 కోట్లకు చేరింది. చిత్ర నిర్మాణం, పంపిణీ ఆదాయం రూ.41.2 కోట్ల నుంచి మూడు రెట్లు పెరిగి రూ.146.4 కోట్లకు చేరింది. ఇతర ఆదాయంతో కలిపి మొత్తం ఆదాయం 9.6% పెరిగి రూ.1,759.1 కోట్లకు చేరింది.

**కొత్తగా 11 తెరలు ప్రారంభం:** సమీక్షా త్రైమాసికంలో పీవీఆర్ ఐనాక్స్ కొత్తగా 11 తెరలను ప్రారంభించింది. దీంతో మొత్తం తెరలు 1,728కి చేరాయి. భారత్, శ్రీలంకలోని 111 నగరాల్లో పీవీఆర్ ఐనాక్స్‌కు 350 మల్టీప్లెక్స్‌లున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 77 తెరల్ని జత చేసుకున్నా, లాభదాయకంగా లేని 67 తెరలను మూసివేసింది. మొత్తం ఆర్థిక సంవత్సరంలో సుమారు 100-110 కొత్త తెరలను ప్రారంభించాలన్నది కంపెనీ ప్రణాళికగా ఎండీ అజయ్ కుమార్ బిజ్లి వెల్లడించారు.

## కియా ఇండియాకు రూ.1,350 కోట్ల పన్ను నోటీసు

దిల్లీ: పన్ను వర్గాల నుంచి 155 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.1,350 కోట్లు) డిమాండ్ నోటీసు అందుకున్నట్లు కియా ఇండియా వెల్లడించింది. ప్రీమియం కారు కార్నివాల్ అసెంబ్లింగ్‌కు అవసరమైన విడిభాగాల దిగుమతులకు, తప్పుడు వివరాలు ఇచ్చినందుకు ఈ నోటీసులు ఇచ్చారని పరిశ్రమ వర్గాల సమాచారం. తాము ఎటువంటి తప్పు చేయలేదని, ఈ అంశానికి సంబంధించి పూర్తి వివరాలను పన్ను వర్గాలకు తెలియజేస్తామని కియా వెల్లడించింది. కంపెనీ కార్యకలాపాల్లో అన్ని నియంత్రణపరమైన నిబంధనలను పాటిస్తున్నట్లు స్పష్టం చేసింది.

## 3 కంపెనీలుగా హనీవెల్ విభజన

వాషింగ్టన్: అమెరికా పారిశ్రామిక దిగ్గజం హనీవెల్ త్వరలో మూడు స్వతంత్ర కంపెనీలుగా విడిపోనుంది. జనరల్ ఎలక్ట్రిక్, అల్కోవా బాటలోనే ఇదీ పయనిస్తుండడం విశేషం. ఆటోమేషన్, ఏరోస్పేస్ టెక్నాలజీస్ వ్యాపారాలను విడదీయనున్నట్లు నార్త్ కరోలినా కేంద్రంగా కార్యకలాపాలు సాగించే హనీవెల్ గురువారం వెల్లడించింది. అంతక్రితం ప్రకటించిన అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ వ్యాపార విభజన నేపథ్యంలో, ఈ గ్రూప్ నుంచి 3 పబ్లిక్ లిస్టెడ్ కంపెనీలు ఉంటాయి. 'మా బలమైన పునాదులపై 3 స్వతంత్ర కంపెనీలు ఏర్పాటవుతున్నాయి. మా వృద్ధి వ్యూహాలకు అనుగుణంగా పయనించి వాటాదార్లు, వినియోగదార్లకు విలువ జోడించడానికి సిద్ధంగా ఉన్నామ'ని హనీవెల్ ఛైర్మన్, సీఈఓ విమల్ కపూర్ పేర్కొన్నారు. 2026 ద్వితీయార్థంలో ఈ విభజన పూర్తి కావొచ్చని అంచనా.

## స్నాక్స్ విభాగంలోకి లాటీ

### అయిదేళ్లలో మనదేశంలో రూ.2600 కోట్ల పెట్టుబడి

దిల్లీ: దక్షిణ కొరియాకు చెందిన బహుళ జాతీయ సంస్థ లాటీ, మన దేశ విపణిలో తన ఉత్పత్తుల విభాగాన్ని విస్తరించే ప్రణాళికలో ఉంది. ప్రస్తుతం ఐస్ క్రీం, చాకో ఉత్పత్తులనే అందిస్తున్న ఈ సంస్థ, స్నాక్స్ విభాగంలోకి అడుగుపెడుతోంది. హ్యావ్‌మోర్ వ్యాపారం కోసం పుణెలో ఐస్‌క్రీం తయారీ ప్లాంటును రూ.500 కోట్లతో లాటీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. రాబోయే అయిదేళ్లలో భారత విపణిలో మరో రూ.2600 కోట్లు (300 మిలియన్ డాలర్లు) పెట్టుబడిగా పెట్టనుంది. చాక్‌లెట్ కోటెడ్ బిస్కెట్ స్టిక్ 'పెపెరో'ను విడుదల చేసే యోచనలోనూ ఉన్నామని లాటీ వెల్ ఫుడ్ సీఈఓ పాల్ యి తెలిపారు.

## ఆకాశ ఎయిర్‌లో ప్రేమ్‌జీ పెట్టుబడులు

దిల్లీ: ఆకాశ ఎయిర్‌లో అజీమ్ ప్రేమ్‌జీకి చెందిన పెట్టుబడుల సంస్థ ప్రేమ్‌జీ ఇన్వెస్ట్, మణిపాల్ గ్రూపు అధినేత రంజన్ పాయ్ పెట్టుబడుల సంస్థ క్లేపోండ్ కేపిటల్ వాటాలు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ వాటా కొనుగోలుకు ఎంత మొత్తాన్ని వెచ్చించారనే విషయం తెలియరాలేదు.

## జొమాటో.. ఇకపై ఎటర్నల్

దిల్లీ: ఆహార పదార్థాలు, నిత్యావసరాల డెలివరీ సంస్థ జొమాటో పేరును ఎటర్నల్‌గా మార్చేందుకు ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. దీనికి వాటాదార్లు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంది. ఆహార పదార్థాల డెలివరీ వ్యాపారం మాత్రం జొమాటో బ్రాండుపైనే కొనసాగుతుంది. యాప్‌లోనూ ఇదే పేరుతో ఉంటుంది. చట్టబద్ధ అనుమతులు వచ్చాక కంపెనీ కార్పొరేట్ వెబ్‌సైట్‌ను జొమాటో.కామ్ నుంచి ఎటర్నల్.కామ్‌కు మారుస్తామని, స్టాక్ టికర్ కూడా మారుతుందని జొమాటో వ్యవస్థాపకుడు, సీఈఓ దీపిందర్ గోయల్ తెలిపారు.

## వర్ట్యూసా సీఈఓగా నితీశ్ బంగా

దిల్లీ: అమెరికా ఐటీ కంపెనీ వర్ట్యూసా కార్పొరేషన్ అధ్యక్షుడు, సీఈఓగా భారత సంతతికి చెందిన నితీశ్ బంగా నియమితులయ్యారు. ఆయన నియామకం ఫిబ్రవరి 3 నుంచి అమల్లోకి వచ్చినట్లు కంపెనీ తెలిపింది.

## కొనసాగిన లాభాల స్వీకరణ



సెన్సెక్స్ ▼213 78058 | నిఫ్టీ ▼93 23603

### ఎఫ్ఐఐల అమ్మకాలు, రూపాయి క్షీణత ప్రభావమూ

ఎఫ్ఐఐ అమ్మకాలు- రూ.3549.95 కోట్లు

డీఐఐ కొనుగోళ్లు- రూ.2721.66 కోట్లు

**సమీక్ష**

ఆర్‌బీఐ పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు శుక్రవారం వెలువడనున్న నేపథ్యంలో మదుపర్ల అప్రమత్తత కొనసాగింది. లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో వరసగా రెండో రోజైన గురువారమూ సూచీలు నష్టాల్లో ముగిశాయి. విదేశీ సంస్థాగత మదుపర్ల (ఎఫ్ఐఐ) అమ్మకాలు, రూపాయి క్షీణతా ప్రభావం చూపాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 16 పైసలు తగ్గి 87.59 వద్ద ముగిసింది. ఇది తాజా జీవనకాల కనిష్ఠ స్థాయి. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు ధర 0.37% పెరిగి 74.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో జపాన్ నిక్కీ, దక్షిణ కొరియా కోస్పి, హాంకాంగ్ హాంగ్‌సెంగ్, చైనా షాంఘై సూచీలు రాణించాయి. ఐరోపా మార్కెట్లు లాభాలతో ఆరంభమయ్యాయి.

✦ బీఎస్ఈలోని నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.2.22 లక్షల కోట్లు తగ్గి రూ.424.97 లక్షల కోట్ల (4.85 లక్షల డాలర్ల) వద్ద ముగిసింది.

**లాభాలతో మొదలైనా...:** ఉదయం సెన్సెక్స్ క్రితం ముగింపు (78,271.28)తో పోలిస్తే 242 పాయింట్ల లాభంతో 78,513.36 పాయింట్ల వద్ద ఆరంభమైనా, వెంటనే నష్టాల్లోకి వెళ్లింది. అదే ధోరణి కొనసాగిస్తూ 77,843.99 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి దిగివచ్చింది. చివరకు 213.12 పాయింట్ల నష్టంతో 78,058.16 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 92.95 పాయింట్లు నష్టపోయి 23,603.35 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 23,773.55 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని, 23,556.25 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని నమోదుచేసింది.

**ఎయిర్‌టెల్ డీలా:** సెన్సెక్స్ 30 షేర్లలో 10 షేర్లు రాణించగా.. మిగతావి నష్టాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్‌టెల్ షేరు 2.47%, టైటన్ 2.28%, ఎన్‌టీపీసీ 2.13%, ఎస్‌బీఐ 1.79%, ఐటీసీ 1.53%, టాటా స్టీల్ 1.38%, పవర్‌గ్రిడ్ 1.37%, ఎంఅండ్ఎం 1.2% డీలా పడ్డాయి. అదానీ పోర్ట్స్ 1.72%, ఇన్ఫోసిస్ 0.99%, యాక్సిస్ బ్యాంక్ 0.71%, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 0.64%, టెక్ మహీంద్రా 0.58% పెరిగాయి.

✦ **స్విగ్గీ షేర్లు కుదేలు:** డిసెంబరు త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన నష్టం పెరగడంతో స్విగ్గీ షేరు బీఎస్ఈలో 6.98% నష్టపోయి రూ.388.90 వద్ద ముగిసింది.

✦ **రిలయన్స్ పవర్ రాణింపు:** డిసెంబరు త్రైమాసికానికి లాభాన్ని ప్రకటించడంతో రిలయన్స్ పవర్ షేరు బీఎస్ఈలో 6.27% పెరిగి రూ.42.39 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 10% వరకు ఈ షేరు పెరిగింది.

✦ **హెగ్జావేర్ టెక్నాలజీస్** రూ.8,750 కోట్ల తొలి పబ్లిక్ ఆఫర్‌కు ధరల శ్రేణిగా రూ.674- 708ను నిర్ణయించారు. ఇష్యూ ఈ నెల 12వ తేదీన ప్రారంభమై 14న ముగుస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్లు 11న దరఖాస్తు చేసుకోవచ్చు. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో ఈ షేర్ల విక్రయం జరగనుంది. హెగ్జావేర్‌లో ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజ సంస్థ కార్లైల్ గ్రూపునకు పెట్టుబడులు ఉన్నాయి.

✦ **పీఎస్ రాజ్ స్టీల్స్** ఐపీఓకు ధరల శ్రేణి రూ.132-140. ఈ ఇష్యూ ఈనెల 12న ప్రారంభమై 14న ముగియనుంది.

✦ **ఐటీసీ చేతికి ప్రసుమా:** ఫ్రోజెన్, రెడీ టూ కుక్ ఆహార విభాగంలో కార్యకలాపాలు సాగిస్తున్న ప్రసుమాలో 100% వాటా కొనుగోలు చేసేందుకు ఐటీసీ ఒప్పందం కుదుర్చుకుంది. ప్రసుమాలో 62.5% వాటా కొనుగోలు చేసేందుకు 2027 ఏప్రిల్ కల్లా దాదాపు రూ.187 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఐటీసీ తెలిపింది. వచ్చే మూడేళ్లలో పలు దఫాల్లో ఈ లావాదేవీ జరగనుంది.

### నేడు 10 గంటలకు ఆర్‌బీఐ సమీక్ష నిర్ణయాలు

ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆర్‌బీఐ కొత్త గవర్నరు సంజయ్ మల్హోత్రా వెల్లడిస్తారు. ఆరుగురు సభ్యులు గల పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశం బుధవారం ప్రారంభమైంది. కీలక రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తారని చాలా మంది విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## అక్టోబరు- డిసెంబరు త్రైమాసిక ఫలితాలు (రూ.కోట్లలో)

| కంపెనీ | నికర లాభం/(నష్టం) 2024-25 | నికర లాభం/(నష్టం) 2023-24 | మొత్తం ఆదాయం 2024-25 | మొత్తం ఆదాయం 2023-24 |
|---|---|---|---|---|
| ట్రెంట్ | 496.54 | 370.64 | 4,656.56 | 3,466.62 |
| సఫైర్ ఫుడ్స్ | 12.73 | 9.83 | 756.53 | 665.56 |
| సూర్య రోష్ని | 89.9 | 90.1 | 1,867.96 | 1,937.80 |
| ఆర్ఈసీ1 | 4,076.35 | 3,308.42 | 14,286.91 | 12,071.54 |
| కెప్టెన్ పాలీప్లాస్ట్ | 6.72 | 4.96 | 90.89 | 83.46 |
| ఎంఆర్ఎఫ్2 | 315.46 | 509.71 | 7,000.82 | 6,162.46 |
| కేపీ గ్రీన్ ఎనర్జీ | 25.17 | 9.21 | 204.28 | 69.84 |
| జేకే లక్ష్మీ సిమెంట్ | 60.46 | 150.15 | 1,496.83 | 1,702.84 |
| శ్రీరామ్ లైఫ్ | 43 | 50 | 1,151 | 841 |
| మదర్సన్ సుమీ | 139.98 | 167.86 | 2,300.28 | 2,114.53 |
| అపోలో టైర్స్ | 337 | 497 | 6,927.95 | 6,595.37 |
| టీడీ పవర్ సిస్టమ్స్ | 44.93 | 29.89 | 353.96 | 247.92 |
| బ్రిటానియా | 582.3 | 555.66 | 4,592.62 | 4,256.33 |
| రామ్‌కో సిమెంట్స్ | 181.58 | 81.57 | 1,983.45 | 2,110.88 |
| శోభా | 21.68 | 15.08 | 1,256.87 | 713.74 |
| బీఎస్ఈ | 220 | 108.2 | 835.4 | 431.3 |
| గల్ఫ్ ఆయిల్ లూబ్రికెంట్స్ | 98.15 | 80.74 | 817.26 | 904.88 |
| భారతీ హెక్సాకామ్ | 260.9 | 212.7 | 2,250.7 | 1,800.6 |

1) మధ్యంతర డివిడెండ్ రూ.4.30 2) డివిడెండ్ రూ.3

(c) eenadu

## స్టాక్ మార్కెట్లు

| దేశీ సూచీలు | | |
|---|---|---|
| సెన్సెక్స్ ▽ | 213 | 78,058 |
| నిఫ్టీ ▽ | 93 | 23,603 |

| విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు) | | | |
|---|---|---|---|
| నాస్‌డాక్ | 19,728 | ▲ | 38 |
| డోజోన్స్ | 44,741 | ▽ | 132 |
| ఎఫ్‌టీఎస్‌ఈ 100 | 8,727 | ▲ | 104 |
| డాక్స్ | 21,902 | ▲ | 316 |
| షాంఘై | 3,271 | ▲ | 4 |
| నికాయ్ | 39,067 | ▲ | 235 |

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

## బులియన్ రూ.లలో

| ముంబై | | |
|---|---|---|
| బంగారం (99.9 స్వచ్ఛత) | | |
| 84,613 | ▽ | 33 |
| బంగారం (99.5 స్వచ్ఛత) | | |
| 84,274 | ▽ | 44 |
| వెండి (కిలో) | | |
| 94,762 | ▽ | 663 |

## ఫారెక్స్ రేట్లు రూ. లలో

| | | | కొనుగోలు | అమ్మకం |
|---|---|---|---|---|
| $ | యూఎస్ డాలర్ | ఎస్‌బీఐ | 87.10 | 88.12 |
| £ | బ్రిటన్ పౌండ్ | ఎస్‌బీఐ | 108.00 | 110.88 |
| € | యూరో | ఎస్‌బీఐ | 89.74 | 92.38 |
| ¥ | జపాన్ ఎన్ (100) | ఎస్‌బీఐ | 56.85 | 58.28 |
| AU$ | ఆస్ట్రేలియా డాలర్ | ఎస్‌బీఐ | 53.80 | 56.02 |
| S$ | సింగపూర్ డాలర్ | ఎస్‌బీఐ | 62.08 | 62.40 |
| SAR | సౌదీ రియాల్ | థామస్‌కుక్ | 22.45 | 24.06 |
| UAE D | యూఏఈ దిర్హామ్ | థామస్‌కుక్ | 22.95 | 24.74 |
| ¥ | చైనా యువాన్ | థామస్‌కుక్ | 11.14 | 12.96 |

# ఎస్‌బీఐ లాభం హైజంప్

### క్యూ3లో రూ. 16,891 కోట్లు ● వడ్డీ ఆదాయం రూ. 41,446 కోట్లు



**ముంబై:** ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (2024–25,క్యూ3)లో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. స్టాండెలోన్ నికర లాభం 84% దూసుకెళ్లి రూ. 16,891 కోట్లను తాకింది. గతేడాది (2023–24) ఇదే కాలంలో రూ. 9,164 కోట్లు ఆర్జించింది. పెన్షన్ చెల్లింపులకు రూ. 7,100 కోట్ల మేర ప్రొవిజన్ చేపట్టడం ప్రభావం చూపిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఏడాది క్యూ2(జూలై–సెప్టెంబర్)లో ఎస్‌బీఐ రూ. 18,331 కోట్ల లాభం ఆర్జించింది. కాగా.. మొత్తం ఆదాయం రూ. 1,18,193 కోట్ల నుంచి రూ. 1,28,467 కోట్లకు బలపడింది. నికర వడ్డీ ఆదాయం 4% పుంజుకుని రూ. 41,446 కోట్లకు చేరింది. రుణాల్లో 14% వృద్ధి నమోదైనప్పటికీ నికర వడ్డీ మార్జిన్లు 0.19% నీరసించి 3.15%కి పరిమితమయ్యాయి. కాసాకు బదులు కస్టమర్లు అధిక రాబడినిచ్చే ఫిక్స్‌డ్ డిపాజిట్లకు మొగ్గు చూపడం ఇందుకు కారణమైనట్లు బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి పేర్కొన్నారు.

**ఎన్‌పీఏలు తగ్గాయ్:** ప్రస్తుత సమీక్షా కాలంలో ఎస్‌బీఐ కన్సాలిడేటెడ్ నికర లాభం 70 శాతం జంప్‌చేసి రూ. 18,853 కోట్లను తాకింది. గతేడాది క్యూ3లో రూ. 11,064 కోట్ల లాభం ఆర్జించింది. ఆదాయం రూ. 1,53,072 కోట్ల నుంచి రూ. 1,67,854 కోట్లకు ఎగసింది. స్థూల మొండిబకాయిలు(ఎన్‌పీఏలు) 2.42 శాతం నుంచి 2.07 శాతానికి దిగివచ్చాయి. నికర ఎన్‌పీఏలు 0.64 శాతం నుంచి 0.53 శాతానికి తగ్గాయి.

ఫలితాల నేపథ్యంలో ఎస్‌బీఐ షేరు 1.8% క్షీణించి రూ. 752 వద్ద క్లోజైంది.

# ఎయిర్‌టెల్ లాభాల ట్యూన్

### క్యూ3లో రూ. 16,135 కోట్లు ● ఏఆర్‌పీయూ రూ. 245



**న్యూఢిల్లీ:** మొబైల్ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024–25) మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్ (క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 5 రెట్లు పైగా దూసుకెళ్లి రూ. 16,135 కోట్లకు చేరింది. గతేడాది (2023–24) ఇదే కాలంలో కేవలం రూ.2,876 కోట్లు ఆర్జించింది. ఇండస్ టవర్స్ బిజినెస్ కన్సాలిడేషన్ కారణంగా రూ. 14,323 కోట్లు ఆర్జించినట్లు కంపెనీ పేర్కొంది. రూ. 1,194 కోట్ల విదేశీ మారక లాభం అందుకుంది. మరోపక్క రూ. 128 కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ లభించింది. మొత్తం ఆదాయం సైతం 19% ఎగసి రూ. 45,129 కోట్లను తాకింది. గత క్యూ3లో రూ. 37,900 కోట్ల టర్నోవర్ అందుకుంది. ఈ కాలంలో ఒక్కో వినియోగదారునిపై సగటు ఆదాయం (ఏఆర్‌పీయూ) రూ. 233 నుంచి రూ. 245కు బలపడింది. ప్రస్తుత సమీక్షా కాలంలో ఎయిర్‌టెల్ దేశీ బిజినెస్ 25%జంప్‌చేసి రూ. 34,654 కోట్లను తాకింది. దాదాపు రూ. 7,546 కోట్ల అనూహ్య లాభాలు ఆర్జించింది.

ఫలితాల నేపథ్యంలో షేరు 2.5% క్షీణించి రూ. 1,620 వద్ద ముగిసింది.

సుమారు 15 ఏళ్ల తదుపరి తొలిసారి దేశీ స్టాక్ మార్కెట్లలో సరికొత్త ట్రెండ్‌కు తెరలేవనుంది. ఇటీవల దేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల (డీఐఐలు) పెట్టుబడులు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐలు) అమ్మకాలను మించుతున్నాయి. దీంతో ఎన్‌ఎస్‌ఈ లిస్టెడ్ కంపెనీలలో డీఐఐల వాటా ఎఫ్‌పీఐలకున్న పెట్టుబడుల విలువను అధిగమించనుంది! ఫలితంగా తొలిసారి లిస్టెడ్ కంపెనీలలో ప్రమోటర్ల తదుపరి అతిపెద్ద వాటాదారులుగా డీఐఐలు నిలవనున్నాయి. వెరసి రేసులో ఎఫ్‌పీఐలను వెనక్కి నెట్టనున్నాయి. –సాక్షి, బిజినెస్ డెస్క్

# మార్కెట్‌కు దేశీ ఇంధనం!

### విదేశీ ఇన్వెస్టర్లకు దేశీ ఫండ్స్ చెక్

ఇటీవల స్టాక్స్‌లో డీఐఐల భారీ పెట్టుబడులు

| ఎఫ్‌పీఐల అమ్మకాలను మించుతున్న కొనుగోళ్లు | ఎన్‌ఎస్‌ఈ లిస్టెడ్ కంపెనీలలో 16.9% వాటా | 17.2%కి దిగివచ్చిన ఎఫ్‌పీఐల వాటా |
|---|---|---|

**దే**శీ లిస్టెడ్ కంపెనీలలో ఈ ఏడాది ప్రమోటర్లేతర ఓనర్‌షిప్‌లో ఆధిపత్యం చేతులు మారనుంది. 1992లో దేశీ స్టాక్ మార్కెట్లలో ఎఫ్‌పీఐలను అనుమతించాక భారీ పెట్టుబడులతో దూకుడు చూపుతున్నారు. డీఐఐల పెట్టుబడులకంటే అధికంగా ఇన్వెస్ట్ చేస్తూ దేశీ స్టాక్స్‌లో ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. అయితే ఇటీవల ట్రెండ్ మారుతోంది. గత నాలుగేళ్లుగా బుల్ ట్రెండ్‌తో దేశీ మార్కెట్లు సరికొత్త గరిష్టాలను తాకుతూ వచ్చాయి. ఇందుకు ప్రధానంగా దేశీ సంస్థాగత ఇన్వెస్టర్లుగా పిలిచే మ్యూచువల్ ఫండ్స్, బీమా కంపెనీలు, పెన్షన్ ఫండ్స్ పెట్టుబడులు ప్రభావం చూపుతున్నాయి. అయితే గతేడాది అక్టోబర్ నుంచి ఎఫ్‌పీఐలు యూటర్న్ తీసుకున్నారు. ఇదే సమయంలో డీఐఐలు మరిన్ని పెట్టుబడులు కుమ్మరిస్తున్నారు. వెరసి ఎన్ఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో ఎఫ్‌పీఐల వాటా తగ్గుతుంటే.. డీఐఐల వాటా పెరుగుతోంది.

### 2015తో పోలిస్తే


**2025**లో ఎఫ్‌పీఐలు, డీఐఐల పెట్టుబడుల విలువ మధ్య అంతరం 2009 తదుపరి అత్యంత కనిష్టానికి చేరింది. ఎన్ఎస్ఈ లిస్టెడ్ కంపెనీలలో 2024 డిసెంబర్‌కల్లా ఎఫ్‌పీఐల వాటా 17.23 శాతానికి దిగిరాగా.. డీఐఐల వాటా 16.90 శాతానికి బలపడింది. అంటే అంతరం 33 బేసిస్ పాయింట్లు(0.33 శాతం) మాత్రమే. నిజానికి 2015లో ఎఫ్‌పీఐ, డీఐఐ వాటాల మధ్య అంతరం 1032 బేసిస్ పాయింట్లు(10.32 శాతం)గా నమోదైంది. జనవరిలోనూ ఎఫ్‌పీఐల అమ్మకాలు కొనసాగడం, పెట్టుబడుల బాటలో డీఐఐలు కొనసాగుతుండటంతో త్వరలో ఎఫ్‌పీఐలపై డీఐఐలు ఆధిపత్యం వహించనున్నట్లు మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### ఫండ్స్ ఆధిపత్యం

డీఐఐలలో మ్యూచువల్ ఫండ్స్‌దే అగ్రస్థానంకాగా.. వీటికి రిటైల్ ఇన్వెస్టర్ల నుంచే అధిక బలం సమకూరుతోంది. గత నెల(జనవరి)లో ఎఫ్‌పీఐలు నికరంగా రూ. 78,000 కోట్ల విలువైన స్టాక్స్ విక్రయిస్తే.. డీఐఐలు రూ. 86,000 కోట్లు ఇన్వెస్ట్ చేశాయి. ఇక 2024 అక్టోబర్–డిసెంబర్‌లో ఎఫ్‌పీఐలు రూ. లక్ష కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకోగా.. డీఐఐలు రూ.1.86 లక్షల కోట్ల విలువైన స్టాక్స్ కొనుగోలు చేశాయి. విలువపరంగా డీఐఐల వద్ద గల ఈక్విటీలు రూ. 73.5 లక్షల కోట్లు! ఎఫ్‌పీఐల వాటాల విలువకంటే 1.9 శాతమే తక్కువ! దశాబ్దంక్రితం ఎఫ్‌పీఐల పెట్టుబడులలో దేశీ ఫండ్స్ ఈక్విటీల విలువ సగమేకావడం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం! ఈ బాటలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువలో మ్యూచువల్ ఫండ్స్(ఎంఎఫ్‌లు) పెట్టుబడులు 10వ వంతుకు చేరడం విశేషం!

### రిటైలర్ల బలమిది

**ఇ**టీవల కొన్నేళ్లుగా రిటైల్ ఇన్వెస్టర్లు దేశీ మార్కెట్లకు తరలి వస్తున్నారు. ఎంఎఫ్‌లలో భారీగా ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఫలితంగా 2019లో రూ. 7.7 లక్షల కోట్లుగా నమోదైన ఫండ్స్ నిర్వహణలోని ఆస్తుల విలువ (ఏయూఎం) 2024 డిసెంబర్‌కల్లా రూ. 31 లక్షల కోట్లను తాకింది! ఇదే కాలంలో సిప్ ద్వారా పెట్టుబడులు రూ. 8,518 కోట్ల నుంచి రూ. 26,549 కోట్లకు జంప్ చేశాయి. 2024 చివరి క్వార్టర్‌లో రిటైలర్లు స్టాక్స్‌లో రూ. 57,524 కోట్లు ఇన్వెస్ట్ చేశారు! ఈ జోష్‌తో గతేడాది 91 కంపెనీలు ఐపీఓలతో రూ.1.6 లక్షల కోట్లకు పైగా సమకూర్చుకోవడం కొసమెరుపు!!



**రూ. 78,000 కోట్లు** జనవరిలో ఎఫ్‌పీఐల అమ్మకాలు

**రూ. 86,000 కోట్లు** దేశీ ఫండ్స్ పెట్టుబడుల విలువ

**రూ. లక్ష కోట్లు** అక్టోబర్–డిసెంబర్‌లో ఎఫ్‌పీఐల అమ్మకాలు

**రూ. 1.86 లక్షల కోట్లు** ఇదే కాలంలో డీఐఐల కొనుగోళ్లు

# రూ.86,000 దాటేసిన బంగారం

### రూ.270 పెరుగుదల ● రూపాయి మరింత డౌన్



**న్యూఢిల్లీ:** బంగారం ధరలు మరో కొత్త గరిష్టానికి చేరాయి. ఢిల్లీ మార్కెట్లో 99.9 స్వచ్ఛత 10 గ్రాముల బంగారం ధర గురువారం రూ.270 లాభపడింది. రూపాయి మరో 16 పైసల నష్టంతో ఆల్‌టైమ్ కనిష్టాలకు (87.59) చేరడం బంగారం ధరలకు బలాన్నిస్తోంది. ఆర్‌బీఐ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు, అమెరికా వాణిజ్య సుంకాల పెంపు ఆందోళనలు దేశీ కరెన్సీ కోతకు కారణమయ్యాయి. స్థానిక ఆభరణాల వర్తకుల నుంచి కొనుగోళ్ల మద్దతు స్థిరంగా ఉందని, రూపాయి క్షీణతకుతోడు స్టాక్ మార్కెట్లో నష్టాలు పసిడి ర్యాలీకి దోహదపడినట్టు ట్రేడర్ల వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఇప్పటి వరకు ఢిల్లీలో బంగారం 10 గ్రాములకు రూ.6,680 (8.41 శాతం) పెరగడం గమనార్హం.

## హైదరాబాద్‌లో ఎంఎస్‌ఏ గ్రూప్ తొలి టీవీఎస్ డీలర్‌షిప్



**హైదరాబాద్:** ఆటోమోటివ్ సంస్థ ఎంఎస్‌ఏ గ్రూప్ హైదరాబాద్‌లో తన తొలి టీవీఎస్ డీలర్‌షిప్‌ను ప్రారంభించింది. టీవీఎస్ కస్టమర్లకు మెరుగైన 3ఎస్ సౌకర్యాలు (అమ్మకాలు, సేవలు, విడిభాగాలు) అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఎంఎస్‌ఏ గ్రూప్ తెలిపింది. టీవీఎస్ మోటార్స్ సేల్స్ జనరల్ మేనేజర్ కేంద్రర్నాక్ జోషి ప్రధాన షోరూంను, ఏరియా సేల్స్ మేనేజర్ విశాల్ విక్రమ్ సింగ్ వర్క్‌షాప్‌ను, ఏరియా సర్వీసెస్ మేనేజర్ వరుణ్ గుప్తా పార్ట్స్ కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఏ గ్రూప్, టీవీఎస్ గ్రూప్ అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాలసీ ముందు అప్రమత్తత

- అధిక వెయిటేజీ షేర్లలో లాభాల స్వీకరణ
- సెన్సెక్స్ నష్టం 213 పాయింట్లు

**ముంబై:** అధిక వెయిటేజీ ఎస్‌బీఐ (–2%), ఐటీసీ (–1.50%), ఎయిర్‌టెల్ (–2.50%) షేర్లలో లాభాల స్వీకరణ చోటు చేసుకోవడంతో స్టాక్ సూచీలు రెండోరోజూ నష్టాలు చవిచూశాయి. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాల వెల్లడికి(నేడు)ముందు ఇన్వెస్టర్లు అప్రమత్తత వహించారు. ఫలితంగా గురువారం సెన్సెక్స్ 213 పాయింట్లు నష్టపోయి 78,058 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 92 పాయింట్లు కోల్పోయి 23,603 వద్ద నిలిచింది. ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన సూచీలు ప్రారంభంలో కాసేపు సానుకూలంగా ట్రేడయ్యాయి. అయితే వడ్డీ రేట్ల సంబంధిత రంగాలైన రియల్టీ, ఆటో, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలు తలెత్తడంతో సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. ఒక దశలో సెన్సెక్స్ 427 పాయింట్లు బలహీనపడి 77,844 వద్ద, నిఫ్టీ 140 పాయింట్లు నష్టపోయి 23,556 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకాయి. ట్రేడింగ్ చివర్లో ఐటీ, సర్వీసు రంగాల షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించడంతో సూచీల నష్టాలు సగానికి పైగా తగ్గాయి.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..
కొత్తగా 2,835 విమానాలు కావాలి | ఐటీసీ లాభం డీలా





## యశస్వి జైస్వాల్, రాణా అరంగేట్రం

పేస్ బౌలర్ హర్షిత్ రాణా, ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఈ మ్యాచ్‌తో వన్డే క్రికెట్‌లోకి అడుగు పెట్టారు. భారత్ తరఫున వన్డేలు ఆడిన 257, 258వ ఆటగాళ్లుగా వీరిద్దరు గుర్తింపు పొందారు. భారత్ తరఫున ఇప్పటికే 19 టెస్టులు, 23 టి20లు ఆడిన 23 ఏళ్ల ముంబై ఆటగాడు జైస్వాల్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోగా... ఢిల్లీకి చెందిన రాణా ఆస్ట్రేలియా గడ్డపై తొలి రెండు టెస్టులు ఆడాడు. ఆపై ఇంగ్లండ్‌తో గత శుక్రవారం జరిగిన చివరి మ్యాచ్‌తో అంతర్జాతీయ టి20ల్లోకి అడుగు పెట్టాడు.

# శుబ్‌మన్, శ్రేయస్ సత్తా చాటగా...

స్వదేశంలో జరుగుతున్న పోరులో ఇంగ్లండ్‌పై భారత్ సంపూర్ణ ఆధిపత్యం కొనసాగుతోంది. టి20 సిరీస్‌లో ఘన విజయం సాధించిన టీమిండియా ఇప్పుడు వన్డేల్లో గెలుపుతో బోణీ చేసింది. బౌలింగ్‌లో జడేజా, రాణా రాణించడంతో ముందుగా ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే కట్టడి చేసిన జట్టు...ఆపై గిల్, శ్రేయస్, అక్షర్ బ్యాటింగ్‌తో 11.2 ఓవర్లు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని చేరింది. పేలవ బ్యాటింగ్‌తో ఇంగ్లండ్ మరోసారి పరాజయానికే పరిమితమైంది.

## తొలి వన్డేలో భారత్ ఘనవిజయం

### 4 వికెట్లతో ఇంగ్లండ్ పరాజయం ● ఆదివారం కటక్‌లో రెండో వన్డే

**నాగ్‌పూర్:** ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో భారత్ 1–0తో ముందంజ వేసింది. గురువారం జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ జోస్ బట్లర్ (67 బంతుల్లో 52; 4 ఫోర్లు), జాకబ్ బెతెల్ (64 బంతుల్లో 51; 3 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలు చేయగా...ఫిల్ సాల్ట్ (26 బంతుల్లో 43; 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) ధాటిగా ఆడాడు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా చెరో 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం భారత్ 38.4 ఓవర్లలో 6 వికెట్లకు 251 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' శుబ్‌మన్ గిల్ (96 బంతుల్లో 87; 14 ఫోర్లు), శ్రేయస్ అయ్యర్ (36 బంతుల్లో 59; 9 ఫోర్లు, 2 సిక్స్‌లు), అక్షర్ పటేల్ (47 బంతుల్లో 52; 6 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నారు. రెండో వన్డే ఆదివారం కటక్‌లో జరుగుతుంది.

**కీలక భాగస్వామ్యాలు...**

ఓపెనర్లు సాల్ట్, బెన్ డకెట్ (29 బంతుల్లో 32; 6 ఫోర్లు) ఇంగ్లండ్‌కు శుభారంభం అందించారు. వీరిద్దరు దూకుడుగా ఆడుతూ తొలి వికెట్‌కు 8.5 ఓవర్లలోనే 75 పరుగులు జోడించారు. ఓపెనర్లను నిలువరించడంలో భారత బౌలర్లు విఫలమవుతున్న స్థితిలో ఇంగ్లండ్ స్వయంకృతం ఇన్నింగ్స్‌ను మలుపు తిప్పింది. లేని మూడో పరుగు కోసం ప్రయత్నించిన సాల్ట్‌ను చక్కటి ఫీల్డింగ్‌తో శ్రేయస్ రనౌట్ చేయడంతో జట్టు తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత రెండు పరుగుల వ్యవధిలో మరో 2 వికెట్లు కోల్పోయి జట్టు కష్టాల్లో పడింది. సుదీర్ఘ విరామం తర్వాత వన్డే ఆడిన జో రూట్ (19) కూడా ఎక్కువ సేపు నిలవలేకపోయాడు. ఈ దశలో బట్లర్, బెతెల్ కలిసి ఇంగ్లండ్‌ను ఆదుకున్నారు. వీరిద్దరు భారీ షాట్లకు పోకుండా జాగ్రత్తగా ఆడారు. 58 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తయిన వెంటనే బట్లర్ నిష్క్రమించాడు. బెతెల్‌తో కలిసి ఐదో వికెట్‌కు అతను 14.3 ఓవర్లలో 59 పరుగులు జత చేశాడు. 62 బంతుల్లో బెతెల్ హాఫ్ సెంచరీ మార్క్‌ను చేరుకోగా...తర్వాతి బ్యాటర్లెవరూ నిలవలేకపోవడంతో మరో 16 బంతులు మిగిలి ఉండగానే ఇంగ్లండ్ ఆట ముగిసింది.



శ్రేయస్

**రాణించిన అక్షర్...**

ఛేదనలో ఆరంభంలో భారత్ తడబడింది. 19 పరుగుల వద్దే యశస్వి జైస్వాల్ (15), రోహిత్ శర్మ (2) వెనుదిరిగారు. అయితే గిల్, శ్రేయస్ భాగస్వామ్యంలో జట్టు దూసుకుపోయింది. ముఖ్యంగా శ్రేయస్ మెరుపు బ్యాటింగ్‌తో అలరించాడు. ఆర్చర్ ఓవర్లో వరుసగా 2 సిక్స్‌లు బాదిన అతను, కార్స్ ఓవర్లో మూడు ఫోర్లు కొట్టాడు. ఈ జోరులో 30 బంతుల్లోనే అతని అర్ధసెంచరీ పూర్తయింది. గిల్‌తో కలిసి మూడో వికెట్‌కు 94 పరుగులు (10.4 ఓవర్లలో) జోడించిన తర్వాత శ్రేయస్ వెనుదిరిగాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రమోట్ అయిన అక్షర్ పటేల్ కూడా గిల్‌కు తగిన విధంగా సహకరించడంతో జట్టు లక్ష్యం దిశగా సాగింది. ఈ క్రమంలో గిల్ 60 బంతుల్లో, అక్షర్ 46 బంతుల్లోనే హాఫ్ సెంచరీలను అందుకున్నారు. నాలుగో వికెట్‌కు 17.5 ఓవర్లలో 108 పరుగులు జత చేసిన అనంతరం అక్షర్ అవుటయ్యాడు. ఈ దశలో భారత్ విజయానికి 28 పరుగులు, గిల్ సెంచరీకి 19 పరుగులు అవసరమయ్యాయి. అయితే గిల్ సెంచరీ చేజార్చుకోగా, రాహుల్ (2) కూడా నిలబడలేదు. కానీ పాండ్యా (9 నాటౌట్), జడేజా (12 నాటౌట్) కలిసి మ్యాచ్‌ను ముగించారు.

**26 పరుగులు సమర్పించుకున్నా...**

కెరీర్‌లో తొలి వన్డే ఆడుతున్న రాణా బౌలింగ్ ఆరంభంలో తడబడ్డాడు. ముఖ్యంగా అతని మూడో ఓవర్లో సాల్ట్ 3 సిక్స్‌లు, 2 ఫోర్లతో చెలరేగిపోయాడు. ఈ ఓవర్లో సాల్ట్ వరుసగా 6, 4, 6, 4, 0, 6 బాదడంతో మొత్తం 26 పరుగులు వచ్చాయి. అయితే తన నాలుగో ఓవర్లో అతను సత్తా చాటి పరిస్థితిని మార్చాడు. మూడో బంతికి డకెట్‌ను అవుట్ చేసిన రాణా చివరి బంతికి బ్రూక్‌ను డకౌట్ చేశాడు. ఆ తర్వాత కీలకమైన లివింగ్‌స్టోన్ వికెట్ కూడా రాణా ఖాతాలోనే చేరింది.

### సినిమా చూస్తుండగా...

'నేను ఈ మ్యాచ్ ఆడతానని అనుకోలేదు. కాస్త ఎక్కువ సేపు మెలకువతో ఉండవచ్చు అనుకొని రాత్రి సినిమా చూస్తూ కూర్చున్నాను. అయితే కోహ్లి మోకాలికి గాయం అయిందని నువ్వు ఆడాల్సి ఉంటుందని కెప్టెన్ రోహిత్‌నుంచి ఫోన్ వచ్చింది. వెంటనే సినిమాను సగంలోనే ఆపేసి వెంటనే వెళ్లి పడుకున్నాను' –శ్రేయస్ అయ్యర్

జైస్వాల్‌ను ఆడించాలని టీమ్ మేనేజ్‌మెంట్ ముందే సిద్ధమైందని శ్రేయస్ వ్యాఖ్యలను బట్టి తెలుస్తోంది. గత కొంత కాలంగా వన్డేల్లో ఘనమైన రికార్డు ఉన్నా సరే... శ్రేయస్‌కు తుది జట్టులో చోటు లేకపోవడం ఆశ్చర్యకరం.



శుబ్‌మన్

**స్కోరు వివరాలు:**

**ఇంగ్లండ్ ఇన్నింగ్స్:** సాల్ట్ (రనౌట్) 43; డకెట్ (సి) జైస్వాల్ (బి) రాణా 32; రూట్ (ఎల్బీ) (బి) జడేజా 19; బ్రూక్ (సి) రాహుల్ (బి) రాణా 0; బట్లర్ (సి) పాండ్యా (బి) అక్షర్ 52; బెతెల్ (ఎల్బీ) (బి) జడేజా 51; లివింగ్‌స్టోన్ (సి) రాహుల్ (బి) రాణా 5; కార్స్ (బి) షమీ 10; రషీద్ (బి) జడేజా 8; ఆర్చర్ (నాటౌట్) 21; మహమూద్ (స్టంప్డ్) రాహుల్ (బి) కుల్దీప్ 2; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం (47.4 ఓవర్లలో ఆలౌట్) 248. వికెట్ల పతనం:** 1–75, 2–77, 3–77, 4–111, 5–170, 6–183, 7–206, 8–220, 9–241, 10–248. **బౌలింగ్:** షమీ 8–1–38–1, రాణా 7–1–53–3, అక్షర్ 7–0–38–1, పాండ్యా 7–1–37–0, కుల్దీప్ 9.4–0–53–1, జడేజా 9–1–26–3.

**భారత్ ఇన్నింగ్స్:** జైస్వాల్ (సి) సాల్ట్ (బి) ఆర్చర్ 15; రోహిత్ శర్మ (సి) లివింగ్‌స్టోన్ (బి) మహమూద్ 2; గిల్ (సి) బట్లర్ (బి) మహమూద్ 86; శ్రేయస్ (ఎల్బీ) (బి) బెతెల్ 59; అక్షర్ (బి) రషీద్ 52; రాహుల్ (సి) అండ్ (బి) రషీద్ 2; పాండ్యా (నాటౌట్) 9; జడేజా (నాటౌట్) 12; ఎక్స్‌ట్రాలు 13; **మొత్తం (38.4 ఓవర్లలో 6 వికెట్లకు) 251. వికెట్ల పతనం:** 1–19, 2–19, 3–113, 4–221, 5–225, 6–235. **బౌలింగ్:** ఆర్చర్ 7–1–39–1, మహమూద్ 6.4–0–47–2, కార్స్ 5–0–52–0, రషీద్ 10–1–49–2, బెతెల్ 3–0–18–1, లివింగ్‌స్టోన్ 5–0–28–0, రూట్ 2–0–10–0.

## గాయంతో దూరమైన కోహ్లి



టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లి లేకుండానే భారత జట్టు తొలి వన్డేలో బరిలోకి దిగింది. కుడి మోకాలికి గాయం కారణంగా కోహ్లి ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. బుధవారం ప్రాక్టీస్ సమయంలోనే అతనికి ఈ గాయమైందని టాస్ సమయంలో కెప్టెన్ రోహిత్ వెల్లడించాడు. అయితే మ్యాచ్ ముందు రోజు టీమ్ మేనేజ్‌మెంట్ ఈ విషయాన్ని చెప్పలేదు. గురువారం జట్టు సభ్యులందరితో కలిసి మైదానానికి వచ్చిన కోహ్లి స్వల్పంగా డ్రిల్స్‌లో పాల్గొన్నాడు. అయితే ఈ సమయంలో అతను కాలికి ప్లాస్టర్‌తో కనిపించాడు.





# స్వప్నిల్‌కు కాంస్యం

- పసిడి గెలిచిన దీపిక కుమారి
- 38వ జాతీయ క్రీడలు

**డెహ్రాడూన్:** జాతీయ క్రీడల్లో ఒలింపిక్ పతక విజేత స్వప్నిల్ కుసాలె కాంస్య పతకంతో సరిపెట్టుకున్నాడు. షూటింగ్ పురుషుల 50 మీటర్ల రైఫిల్ త్రి పొజిషన్ విభాగంలో మహారాష్ట్ర షూటర్ స్వప్నిల్ మూడో స్థానంలో నిలిచాడు. ఈ విభాగంలో సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు (ఎస్ఎస్‌సీబీ) తరఫున బరిలోకి దిగిన 25 ఏళ్ల నీరజ్ కుమార్ 464.1 పాయింట్లతో స్వర్ణం చేజిక్కించుకున్నాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఐశ్వరీ ప్రతాప్ సింగ్ (462.4 పాయింట్లు) రజత పతకం దక్కించుకోగా... పారిస్ ఒలింపిక్స్ కాంస్యం నెగ్గి ఈ విభాగంలో దేశానికి తొలి పతకం అందించిన స్వప్నిల్ (447.7 పాయింట్లు) కాంస్యం గెలుచుకున్నాడు. మరోవైపు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సురుచి సింగ్–ప్రమోద్ (హరియాణా) 17–7 పాయింట్ల తేడాతో అంజలి షెఖావత్–ఉమేశ్ చౌదరీ (రాజస్తాన్)పై గెలిచి పసిడి ఖాతాలో వేసుకుంది. రాహీ సర్నోబత్–ప్రణవ్ అరవింద్ పాటిల్ (మహారాష్ట్ర) జట్టు కాంస్యం గెలుచుకుంది. సుదీర్ఘ కాలంగా భారత టాప్ ఆర్చర్‌గా ఉన్న దీపిక కుమారి పసిడిని అందుకుంది. పారిస్ ఒలింపిక్స్‌లో పతకం సాధించడంలో విఫలమైన దీపిక నేషనల్ గేమ్స్‌లో జార్ఖండ్ తరఫున బరిలోకి దిగి వ్యక్తిగత విభాగంతో పాటు టీమ్ ఈవెంట్‌లోనూ స్వర్ణం కైవసం చేసుకుంది. పురుషుల విభాగంలో నాలుగుసార్లు ఒలింపిక్స్‌లో పాల్గొన్న సీనియర్ ఆర్చర్ తరుణ్‌దీప్ రాయ్‌ను ఓడించిన 18 ఏళ్ల బెంగాల్ ఆర్చర్ జుయెల్ సర్కార్ జాతీయ చాంపియన్‌గా అవతరించాడు. మరోవైపు బాక్సింగ్‌లో లవ్లీనా బొర్గొహైన్, ఆరుసార్లు ఆసియా చాంపియన్ శివ థాపా విజయాలు సాధించారు. మహిళల 75 కేజీల విభాగంలో లవ్లీనా తిరుగులేని ప్రదర్శన కనబర్చగా... పురుషుల 64 కేజీల విభాగంలో శివ థాపా (అసోం) సత్తాచాటాడు.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

## బిజినెస్ రీల్

### ఎటర్నల్‌గా జొమాటో పేరు మార్పు




**న్యూఢిల్లీ:** ఆహార, నిత్యావసరాల డెలివరీ సంస్థ జొమాటో పేరు ఎటర్నల్‌గా మారింది. అయితే, యాప్‌తో పాటు ఫుడ్ డెలివరీ వ్యాపారం బ్రాండ్ పేరు ఇకపైనా జొమాటోగానే కొనసాగనుంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనకు బోర్డు ఆమోదముద్ర వేసినట్లు షేర్‌హోల్డర్లకు రాసిన లేఖలో కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈవో దీపిందర్ గోయల్ తెలిపారు. ఎటర్నల్ కింద జొమాటో, బ్లింకిట్, డిస్ట్రిక్ట్, హైపర్‌ప్యూర్ అని నాలుగు ప్రధాన వ్యాపారాలు ఉంటాయని ఆయన వివరించారు. పేరు మార్పునకు షేర్ హోల్డర్లు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ, ఇతర త్రా నియంత్రణ సంస్థల నుంచి ఆమోదం రావాల్సి ఉందని గోయల్ తెలిపారు.

### హెన్లియస్‌తో రెడ్డీస్ జోడీ

**హైదరాబాద్, బిజినెస్ బ్యూరో:** అభివృద్ధి దశలో ఉన్న క్యాన్సర్ ఔషధాన్ని తదుపరి అభివృద్ధి, వాణిజ్యీకరించడానికి బయోటెక్ సంస్థ షాంఘై హెన్లియస్ బయోటెక్‌తో తమ అనుబంధ కంపెనీ లైసెన్స్ ఒప్పందాన్ని కుదుర్చుకుందని డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ తెలిపింది. ఒప్పందంలో భాగంగా ఔషధం అభివృద్ధి, తయారీ, వాణిజ్య సరఫరాకు హెన్లియస్ బాధ్యత వహిస్తుంది. అలాగే ఈ కంపెనీ 131.6 మిలియన్ డాలర్ల వరకు చెల్లింపులను అందుకోవచ్చని రెడ్డీస్ గురువారం తెలిపింది.

### ఎంటీఏఆర్‌కు రూ.200 కోట్ల కాంట్రాక్ట్

**హైదరాబాద్, బిజినెస్ బ్యూరో:** రక్షణ రంగ పరికరాల తయారీలో ఉన్న ఎంటీఏఆర్ టెక్నాలజీస్ తాజాగా రూ.200 కోట్ల విలువైన ఆర్డర్లను దక్కించుకుంది. క్లీన్ ఎనర్జీ–ఫ్యూయల్ సెల్స్, సివిల్ న్యూక్లియర్ పవర్, ఎంఎన్‌సీ ఏరోస్పేస్, స్పేస్ విభాగాలు వీటిని పొందినట్టు కంపెనీ తెలిపింది. చాలా ఆర్డర్లు 2025–26 చివరి నాటికి పూర్తి అవుతాయని వివరించింది.

### ఆకాశ ఎయిర్‌లో ప్రేమ్‌జీ ఫ్యామిలీ ఆఫీసు పెట్టుబడులు

**న్యూఢిల్లీ:** టెక్ దిగ్గజం అజీం ప్రేమ్‌జీ, మణిపాల్ గ్రూప్ చీఫ్ రంజన్ పాయ్‌లకు చెందిన ఫ్యామిలీ ఆఫీసులు తాజాగా విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్‌లో ఇన్వెస్ట్ చేశాయి. ఇందుకు సంబంధించి క్లేపాండ్ క్యాపిటల్ (రంజన్ పాయ్), ప్రేమ్‌జీ ఇన్వెస్ట్, అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థ 360 వన్ అసెట్ తదితర ఇన్వెస్టర్ల కన్సార్షియంతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆకాశ ఎయిర్ వెల్లడించింది. ప్రమోటరు ఝున్‌ఝున్‌వాలా కుటుంబం కూడా మరింతగా మూలధనం సమకూర్చనున్నట్లు వివరించింది.

### కోడిగుడ్లు (హోల్‌సేల్–నెక్ / 100కు రూ.లలో)

7-2-2025

| | |
|---|---|
| విశాఖ | 470–00 |
| చిత్తూరు | 493–00 |
| ఈస్ట్, వెస్ట్ గోదావరి | 452–00 |
| విజయవాడ | 500–00 |
| రిటైల్ ధర (డజను) | 72.00 |
| హైదరాబాద్ | 440–00 |
| వరంగల్ | 442–00 |
| రిటైల్ ధర | 5.00 |

### నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

| Symbol | LTP | (%)Change |
|---|---|---|
| CIPLA | 1,472.80 | 2.51 |
| ADANIPORTS | 1,166.10 | 1.9 |
| ITCHOTELS | 171.5 | 1.77 |
| DRREDDY | 1,240.00 | 1.01 |
| HDFCLIFE | 634 | 0.98 |

### నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

| Symbol | LTP | (%)Change |
|---|---|---|
| TRENT | 5,268.00 | -8.38 |
| BEL | 280.05 | -3.08 |
| BHARTIARTL | 1,621.90 | -2.32 |
| TITAN | 3,413.00 | -2.23 |
| ONGC | 256.45 | -1.99 |

### స్టాక్ మార్కెట్ డేటా

| | టర్నోవర్ (రూ. కోట్లలో) |
|---|---|
| బీఎస్ఈ | 4,825 |
| ఎన్ఎస్ఈ | 90,769 |
| ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్) | 1,50,774 |
| ఎఫ్ఐఐ | - 3,550 |
| డీఐఐ | + 2,721 |

### ముడిచమురు... (బ్యారెల్)

| | రాత్రి 11.30కు | క్రితం ముగింపు |
|---|---|---|
| నైమెక్స్ లైట్ స్వీట్ | 70.69 | $ 71.03 |
| బ్రెంట్ | 74.36 | $ 74.61 |

# కొత్తగా మరో 2,835 విమానాలు



- భారత్, దక్షిణాసియాలో డిమాండ్
- బోయింగ్ తాజా నివేదికలో వెల్లడి

**న్యూఢిల్లీ:** విమాన ప్రయాణానికి నానాటికీ పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి.. వచ్చే 20 ఏళ్లలో భారత్, దక్షిణాసియాలోని పౌర విమానయాన సంస్థలు కొత్తగా 2,835 విమానాలను సమకూర్చుకునే అవకాశం ఉందని యూఎస్‌కు చెందిన విమానాల తయారీ దిగ్గజం బోయింగ్ వెల్లడించింది. గురువారం విడుదల చేసిన కమర్షియల్ మార్కెట్ ఔట్‌లుక్ ప్రకారం.. భారత బలమైన ఆర్థిక వ్యవస్థ, వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశీయ మార్కెట్ మద్దతు, 2043 నాటికి ఏటా 7 శాతం కంటే వార్షిక ట్రాఫిక్ వృద్ధి ఇందుకు దోహదం చేయనుంది. అలాగే మెరుగైన కనెక్టివిటీ, విమాన రంగానికి మద్దతు ఇచ్చే విధానాలు వృద్ధికి ఆజ్యం పోస్తాయి. భారత ట్రావెల్ మార్కెట్‌లో అతిపెద్ద, అభివృద్ధి చెందుతున్న సెగ్మెంట్‌గా దేశీయ విమాన ట్రాఫిక్ ఉంటుంది.

లో–కాస్ట్ ఎయిర్‌లైన్స్ మరిన్ని కొత్త మార్గాలకు చేరుకోవడంతోపాటు, నూతన గమ్యస్థానాలను అనుసంధానిస్తాయి. అలాగే కార్గో విమానాల సంఖ్య అయిదింతలకు పెరుగుతుంది. అంతర్జాతీయంగా సరఫరా విస్తరణ, తయారీ, ఈ–కామర్స్ రంగం జోరు ఇందుకు కారణం.

**ప్రపంచంలోనే అత్యంత వేగంగా..**

బలమైన ఆర్థిక వ్యవస్థ, వాణిజ్య వృద్ధి, పెరుగుతున్న గృహ ఆదాయాలు, మౌలిక సదుపాయాలు, అభివృద్ధిలో పెట్టుబడులు.. వెరశి భారత్, దక్షిణాసియా ప్రాంతం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వాణిజ్య విమానయాన మార్కెట్‌గా కొనసాగుతోందని బోయింగ్ భారత్, దక్షిణాసియా కమర్షియల్ మార్కెటింగ్ ఎండీ అశ్విన్ నాయుడు తెలిపారు.

'ప్రజలకు విమాన ప్రయాణం ఎక్కువ అందుబాటులో వస్తుంది. రాబోయే రెండు దశాబ్దాలలో పెరిగిన డిమాండ్‌ను తీర్చడానికి ఈ ప్రాంతంలోని విమానయాన సంస్థలకు ఇంధనాన్ని సమర్థవంతంగా వినియోగించే ఆధునిక విమానాల అవసరం. వీటిలో న్యారో బాడీ విభాగంలో 2,445, వైడ్ బాడీ సెగ్మెంట్‌లో 370 విమానాలకు డిమాండ్ ఉండొచ్చు. పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, టెక్నీషియన్ల డిమాండ్ నాలుగు రెట్లు పెరిగి 1,29,000కి చేరుతుంది' అని చెప్పారు.

## వడ్డీ రేట్ల తగ్గింపుతో ఇళ్లకు డిమాండ్



- పావు శాతం అయినా తగ్గించాలి
- రియల్టర్ల మండలి నరెడ్కో వినతి

**న్యూఢిల్లీ:** దేశంలో ఇళ్లకు (హౌసింగ్) డిమాండ్‌ను పెంచేందుకు ఆర్‌బీఐ రెపో రేటును కనీసం 0.25 శాతం నుంచి 0.30 శాతం వరకు అయినా తగ్గించాలని రియల్టర్ల మండలి నరెడ్కో డిమాండ్ చేసింది. ''రియల్టీ రంగం బలమైన వృద్ధి, సానుకూల సెంటిమెంట్‌ను చూస్తోంది. రెపో రేటును కొంత మేర తగ్గించడం ద్వారా దీన్ని బలోపేతం చేయవచ్చు. 25–30 బేసిస్ పాయింట్లను తగ్గించాలి. ఇది రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు ఉత్సాహం ఇవ్వడమే కాకుండా, అనుబంధ రంగాలైన నిర్మాణం, సిమెంట్, స్టీల్‌కు కూడా ప్రయోజనం కల్పించినట్టు అవుతుంది''అని నరెడ్కో ప్రెసిడెంట్ జి.హరిబాబు తెలిపారు. ఆర్‌బీఐ ఎంపీసీ కీలక వడ్డీ రేట్లపై తన నిర్ణయాలను శుక్రవారం వెల్లడించనున్న నేపథ్యంలో నరెడ్కో ఈ సూచనలు చేయడం గమనార్హం. ''వడ్డీ రేట్ల తగ్గింపుతో టైర్–2, 3 పట్టణాల్లో అందుబాటు ధరల ఇళ్లకు ఎక్కువగా ప్రయోజనం కలుగుతుంది. సమ్మిళిత వృద్ధి, పట్టణాభివృద్ధి పట్ల ప్రభుత్వ ప్రణాళికలకు మద్దతునిస్తుంది. రేట్ల తగ్గింపుతో డెవలపర్లు, ఇళ్ల కొనుగోలుదారులకు తోడ్పాటు, పెట్టుబడులకు ప్రోత్సాహం లభిస్తుంది, లిక్విడిటీ మెరుగుపడుతుంది. దీంతో ప్రస్తుత ప్రాజెక్టుల నిర్మాణాన్ని డెవలపర్లు వేగవంతం చేయడంతో పాటు కొత్తవి ప్రారంభించేందుకు ఉత్సాహం వస్తుంది''అని హరిబాబు తెలిపారు. రెపో రేటు తగ్గింపుతో అన్ని ప్రాంతాల్లో స్థిరమైన వృద్ధి సాధ్యపడుతుందన్నారు.

**కచ్చితంగా ప్రయోజనమే..**

వడ్డీ రేట్ల తగ్గింపుతో రియల్ ఎస్టేట్ రంగానికి ప్రయోజనం దక్కుతుందని, రుణాల ధరలు దిగొస్తాయని, దిగువ, మధ్యాదాయ వర్గాల్లో సానుకూల సెంటిమెంట్ ఏర్పడుతుందని నైట్‌ఫ్రాంక్ సీఎండీ శిశిర్ బైజాల్ సైతం అభిప్రాయం వ్యక్తం చేశారు. ''రేట్ల తగ్గింపుతో బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీ మెరుగుపడుతుంది. దీంతో డెవలపర్లు తమ ప్రాజెక్టుల కోసం రుణాలు సులభంగా పొందగలరు''అని ఆయన చెప్పారు. వినియోగ వృద్ధికి బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి చేపట్టిన చర్యలకు మద్దతుగా, ఆర్‌బీఐ వడ్డీ రేట్లు తగ్గించాలని బీసీడీ గ్రూప్ సీఎండీ అంగద్ బేడి కోరారు.

### హెక్సావేర్ టెక్నాలజీస్ ఐపీవో 12న

- ధర శ్రేణి రూ. 674–708
- రూ. 8,750 కోట్ల ఇష్యూ



**న్యూఢిల్లీ:** డిజిటల్, టెక్నాలజీ సర్వీసుల సంస్థ హెక్సావేర్ టెక్నాలజీస్ ప్రతిపాదిత పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ఫిబ్రవరి 12న ప్రారంభమై 14న ముగియనుంది. షేరు ధర శ్రేణి రూ. 674–708గా ఉంటుంది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో ఉండే ఈ ఇష్యూ కింద ప్రమోటరు సీఏ మాగ్నమ్ హోల్డింగ్స్ రూ. 8,750 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించనుంది. ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజం కార్లైల్ గ్రూప్‌లో భాగమైన మ్యాగ్నంకు ప్రస్తుతం కంపెనీలో 95.03 శాతం వాటాలు ఉన్నాయి. అప్పర్ ప్రైస్ బ్యాండ్ ప్రకారం చూస్తే హెక్సావేర్ విలువ రూ. 43,000 కోట్లుగా ఉంటుంది. ఐటీ సర్వీసుల రంగంలో దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఇది భారీ ఐపీవో కానుంది. అప్పట్లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ రూ. 4,700 కోట్లు సమీకరించింది. హెక్సావేర్ ప్రధానంగా డేటా..ఏఐ, క్లౌడ్ సర్వీసులు తదితర అయిదు రకాల సేవలు అందిస్తోంది. కంపెనీని గత ప్రమోటరు బేరింగ్ ప్రైవేట్ ఈక్విటీ ఏషియా 2020లో డీలిస్ట్ చేసింది. దాదాపు సంవత్సరం తర్వాత 2021లో హెక్సావేర్‌లో బేరింగ్ వాటాలను కార్లైల్ గ్రూప్ కొనుగోలు చేసింది. 2024 సెప్టెంబర్‌తో ముగిసిన తొమ్మిది నెలల వ్యవధిలో కంపెనీ నికర లాభం రూ. 853 కోట్లు.

### ల్యాండ్‌లైన్ యూజర్లకు కొత్త నంబరింగ్ సిస్టం: ట్రాయ్




**న్యూఢిల్లీ:** వినియోగంలో లేని ఫోన్ నంబర్లను కూడా అందుబాటులోకి తెచ్చే దిశగా టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్.. కేంద్రానికి సిఫార్సులు చేసింది. వీటి ప్రకారం కొత్త నంబర్ సిస్టం కోడ్ ఇకపై టెలికం సర్కిల్ లేదా రాష్ట్ర స్థాయిలో ఉంటుంది. ల్యాండ్‌లైన్ యూజర్లు మరో ల్యాండ్‌లైన్ యూజరుకు కాల్ చేయాలంటే మొత్తం పది అంకెలు డయల్ చేయాల్సి వస్తుంది. ముందుగా సున్నాను, తర్వాత ఎస్‌టీడీ కోడ్, ఆ తర్వాత ఫోన్ నంబరును డయల్ చేయాల్సి ఉంటుంది. ఒకే ఎస్‌డీసీఏలో (షార్ట్ డిస్టెన్స్ చార్జింగ్ ఏరియా) లోకల్ కాల్ చేయాలన్నా ముందగా సున్నాను జోడించి, ఎస్‌డీసీఏ కోడ్, ఆతర్వాత యూజరు నంబరును డయల్ చేయాలి. కొత్త నంబరింగ్ విధానం వల్ల ప్రస్తుత యూజర్ల నంబర్లలో ఎలాంటి మార్పు ఉండదని ట్రాయ్ తెలిపింది. నూతన విధానాన్ని అమల్లోకి తెచ్చేందుకు టెలికం ఆపరేటర్లకు 6 నెలల వ్యవధినివ్వాలని టెలికం శాఖకు సూచించింది.

## ఈపీఎఫ్‌వో రూ.2 లక్షల కోట్ల క్లెయిమ్‌లు




- 2024–25లో 5 కోట్ల దరఖాస్తులకు ఆమోదం
- కార్మిక శాఖ ప్రకటన

**న్యూఢిల్లీ:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) సభ్యుల క్లెయిమ్‌ల పరిష్కారంలో కొత్త రికార్డులకు చేరుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సభ్యులకు సంబంధించి రూ.2,05,932 కోట్ల విలువైన క్లెయిమ్‌లను ఈపీఎఫ్‌వో ఆమోదించినట్టు కేంద్ర కార్మిక శాఖ ప్రకటించింది. మొత్తం పరిష్కరించిన క్లెయిమ్‌ల సంఖ్య 5.08 కోట్లను చేరుకున్నట్టు తెలిపింది. ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మరో రెండు నెలలు మిగిలి ఉండగా, అప్పుడే గతేడాది క్లెయిమ్ గణాంకాలను ఈ ఏడాది అధిగమించడం గమనార్హం. 2023–24 ఆర్థిక సంవత్సరం మొత్తం మీద 4.45 కోట్ల క్లెయిమ్‌లకు గాను చేసిన చెల్లింపులు రూ.1,82,838 కోట్లుగా ఉన్నాయి. క్లెయిమ్ పరిష్కారాల ప్రక్రియ పురోగతికి, ఫిర్యాదుల పరిష్కారం దిశగా ఈపీఎఫ్‌వో చేపట్టిన సంస్కరణల వల్లే ఈ ఘనత సాధించినట్టు కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి మనుసుఖ్ మాండవీయ తెలిపారు. క్లెయిమ్‌లను ఆటోమేటిగ్గా పరిష్కరించడం, సభ్యుల ప్రొఫైల్ మార్పులను సులభతరం చేయడం, పీఎఫ్ సొఫీ బదిలీకి వీలు కల్పించడం వంటి చర్యలను మంత్రి ప్రస్తావించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆటో క్లెయిమ్ పరిష్కారాలు రెట్టింపై 1.87 కోట్లుగా ఉన్నట్టు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో ఆటో క్లెయిమ్ పరిష్కారాలు 89.52 లక్షలుగా ఉన్నాయి.

# లాజిస్టిక్స్‌లో టాప్-25లో భారత్



- 2030 నాటికి చేరుకుంటుంది
- ఫలితమిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు
- పీఎం గతిశక్తి, నేషనల్ లాజిస్టిక్స్ పాలసీ దన్ను
- అధ్యయన నివేదిక వెల్లడి

**న్యూఢిల్లీ:** వేగవంతమైన వస్తు రవాణా, వ్యయాల తగ్గింపునకు వీలుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం గతిశక్తి, నేషనల్ లాజిస్టిక్స్ పాలసీల మద్దతుతో రవాణా రంగ విషయంలో ప్రపంచవ్యాప్తంగా భారత్ స్థానం మెరుగుపడనుంది. 'ప్రపంచ బ్యాంక్ లాజిస్టిక్స్ పనితీరు సూచిక'లో 2030 నాటికి భారత్ టాప్–25 దేశాల్లో ఒకటిగా ఉంటుందని ఒక అధ్యయనం అంచనా వేసింది. ఈఏసీ ఇంటర్నేషనల్ కన్సల్టింగ్ సాయంతో మెస్సే స్టట్‌గార్ట్ ఇండియా (అంతర్జాతీయ ప్రదర్శన సంస్థ) అధ్యయనం నిర్వహించి, ఒక నివేదిక విడుదల చేసింది. ఈ నెల 13–15 మధ్య ముంబైలో అంతర్జాతీయ లాజిస్టిక్స్ ఎగ్జిబిషన్ 'లాగిమ్యాట్ ఇండియా 2025' సదస్సుకు ముందు దీన్ని విడుదల చేయడం గమనార్హం. ప్రపంచ బ్యాంక్ లాజిస్టిక్స్ పనితీరు సూచీలో (ఎల్‌పీఐ) 139 దేశాలకు గాను భారత్ ప్రస్తుతం 38వ స్థానంలో ఉండగా, 2030 నాటికి టాప్–25లో చేరాలన్న లక్ష్యాన్ని కేంద్ర ప్రభుత్వం విధించుకుంది. పీఎం గతిశక్తి, నేషనల్ లాజిస్టిక్స్ పాలసీ కార్యక్రమాలతో పెద్ద ఎత్తున రవాణా వసతుల అభివృద్ధిని చేపట్టడం ఈ లక్ష్యం సాధనకు ఉపకరిస్తుందని ఈ నివేదిక అంచనా వేసింది.

**నివేదికలోని అంశాలు..**

- భారత ఫ్రైట్, లాజిస్టిక్స్ మార్కెట్ ఏటా 8.8 శాతం చొప్పున వృద్ధి చెందుతూ 2029 నాటికి 484.43 బిలియన్ డాలర్లకు చేరుకోనుంది. 2024 నాటికి ఇది 317.26 బిలియన్ డాలర్లుగా ఉంది.
- అంతర్జాతీయ లాజిస్టిక్స్ కేంద్రంగా మారే విషయంలో భారత్ చాలా వేగంగా అడుగులు వేస్తోంది.
- ప్రస్తుతం భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయాలు జీడీపీలో 13–14 శాతంగా ఉండగా, 2030 నాటికి ఒక అంకెకు తగ్గించాలన్నది ప్రభుత్వం లక్ష్యం. మౌలిక వసతులను ఇతోధికం చేయడం, సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా దీన్ని సాధించాలనుకుంటోంది.
- హైస్పీడ్ రహదారులు, హైపర్‌లూప్‌లు, కొత్త విమానాశ్రయాలు.. ఇలా బహుళ నమూనాల ద్వారా రవాణా సమయాన్ని 66 శాతం తగ్గించి, లాజిస్టిక్స్ పోటీతత్వాన్ని పెంచాలన్న లక్ష్యంతో ఉంది.
- జపాన్‌ను అధిగమించి 2026 నాటికి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ చేరనున్నట్టు అంచనాలున్నాయి. ఇందుకు పీఎం గతిశక్తి, నేషనల్ లాజిస్టిక్స్ పాలసీ తదితర బలమైన విధానాల మద్దతు అవసరం ఎంతో ఉంది.
- పీఎం గతిశక్తి కింద కేంద్రం రూ.11.17 లక్షల కోట్లతో 434 ప్రాజెక్టులను చేపట్టింది. తద్వారా లాజిస్టిక్స్ సామర్థ్యాలను పెంచే లక్ష్యంతో ఉంది.

**ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం అవసరం..**

''వినూత్నమైన పరిష్కారాలు, అత్యాధునిక టెక్నాలజీతో మౌలిక సదుపాయాల పరంగా అంతరం తొలగించడం ద్వారా అంతర్జాతీయ లాజిస్టిక్స్ దిగ్గజంగా భారత్ అవతరించొచ్చు. ఇందుకు ప్రభుత్వం, ప్రైవేటు రంగం సమన్వయంతో కలిసి పనిచేయడం ఎంతో అవసరం''అని ఈ నివేదిక సూచించింది.

## క్యూ3 ఫలితాలు

### ఐటీసీ లాభం డీలా రూ. 5,013 కోట్లు




**న్యూఢిల్లీ:** డైవర్సిఫైడ్ దిగ్గజం ఐటీసీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024–25) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 7 శాతం క్షీణించి రూ. 5,103 కోట్లకు పరిమితమైంది. గతేడాది(2023–24) ఇదే కాలంలో కేవలం రూ. 5,407 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం 8 శాతంపైగా బలపడి రూ. 20,946 కోట్లను తాకింది. గత క్యూ3లో రూ. 19,309 కోట్ల టర్నోవర్ అందుకుంది. అయితే మొత్తం వ్యయాలు సైతం 12 శాతం పెరిగి రూ. 14,414 కోట్లకు చేరాయి. కాగా.. రెడీ టు కుక్ ఫుడ్స్ విభాగంలోని ప్రసూమాలో 100 శాతం వాటా కొనుగోలు చేయనున్నట్లు ఐటీసీ పేర్కొంది. ఇందుకు తప్పనిసరి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలియజేసింది. తొలుత 62.5 శాతం వాటాకుగాను రూ. 187 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు వెల్లడించింది. తదుపరి మూడేళ్లలో దశలవారీగా మిగిలిన 37.5 శాతం వాటాను సొంతం చేసుకోనున్నట్లు వివరించింది. తొలుత ప్రసూమా మాతృ సంస్థ యాంపిల్ ఫుడ్స్ నుంచి 43.8 శాతం వాటాకు రూ. 131 కోట్లు వెచ్చించనుంది. ఈ బాటలో మరో రూ. 56 కోట్లతో వాటాను 62.5 శాతానికి పెంచుకోనున్నట్లు తెలియజేసింది.

**ఫలితాల నేపథ్యంలో ఐటీసీ షేరు బీఎస్ఈలో 1.5 శాతం క్షీణించి రూ. 441 వద్ద ముగిసింది.**

### హీరో మోటో డివిడెండ్ రూ. 100




**న్యూఢిల్లీ:** ద్విచక్ర వాహన దిగ్గజం హీరో మోటో కార్ప్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024–25) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం స్వల్పంగా 2 శాతం పుంజుకుని రూ. 1,108 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో రూ. 1,091 కోట్లు ఆర్జించింది. కంపెనీ బోర్డు వాటాదారులకు షేరుకి రూ. 100(5,000 శాతం) చొప్పున మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. కాగా.. మొత్తం ఆదాయం సైతం రూ. 9,788 కోట్ల నుంచి రూ. 10,,260 కోట్లకు ఎగసింది. వాహన విక్రయాలు 14.6 లక్షల నుంచి 14.64 లక్షల యూనిట్లకు బలపడ్డాయి. ఈవీ విడా అమ్మకాలు పుంజుకుంటున్నట్లు కంపెనీ పేర్కొంది. స్ప్లెండర్, ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్, సూపర్ స్ప్లెండర్ మోడళ్ల ద్వారా 100 సీసీ, 125 సీసీ విభాగాల్లో మార్కెట్ వాటా బలపడినట్లు తెలియజేసింది.

**బీఎస్ఈలో ఈ షేరు 1 శాతం నీరసించి రూ. 4,231 వద్ద ముగిసింది.**

### ఎన్ఎండీసీ పటిష్ట పనితీరు

లాభం, ఆదాయాల్లో మెరుగైన వృద్ధి




**న్యూఢిల్లీ:** ప్రభుత్వరంగ సంస్థ ఎన్ఎండీసీ డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో పటిష్ట పనితీరు చూపించింది. కన్సాలిడేటెడ్ లాభం క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూసినప్పుడు 29 శాతం వృద్ధితో రూ.1,897 కోట్లకు చేరుకుంది. ఆదాయం సైతం 21 శాతం వృద్ధితో రూ.6,943 కోట్లుగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ.1,493 కోట్లు, ఆదాయం రూ.5,747 కోట్ల చొప్పున ఉన్నాయి. ఐరన్ ఓర్ ఉత్పత్తి 9 శాతం పెరిగి 13.29 మిలియన్ టన్నులకు చేరుకోగా, విక్రయాలు 5 శాతం పెరిగి 11.94 మిలియన్ టన్నులుగా ఉన్నట్టు ఎన్ఎండీసీ వెల్లడించింది. ''బలమైన వృద్ధి ధోరణితో నాలుగో త్రైమాసికంలోకి అడుగుపెట్టాం. ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ సానుకూల పనితీరు చూపించాం''అని ఎన్ఎండీసీ సీఎండీ అమితవ ముఖర్జీ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు మొదటి తొమ్మిది నెలల్లో కంపెనీ లా భం 22 శాతం వృద్ధితో రూ.5,056 కోట్లకు చేరుకోగా, ఆదాయం రూ.15,770 కోట్ల నుంచి రూ.18,001 కోట్లకు పెరిగింది. ఉత్పత్తి 3 శాతం పెరిగి 30.77 మిలియన్ టన్నులకు చేరుకుంది.

### తగ్గిన ఎన్‌సీసీ లాభం




**హైదరాబాద్, బిజినెస్ బ్యూరో:** నిర్మాణ రంగ కంపెనీ ఎన్‌సీసీ లిమిటెడ్ డిసెంబర్ త్రైమాసికం కన్సాలిడేటెడ్ ఫలితాల్లో నికరలాభం 12 శాతం తగ్గి రూ.193 కోట్లకు వచ్చి చేరింది. ఎబిటా 12.6 శాతం క్షీణించి రూ.441 కోట్లు నమోదైంది. ఈపీఎస్ రూ.3.51 నుంచి రూ.3.08 నమోదైంది. టర్నోవర్ 1.8 శాతం అధికమై రూ.5,383 కోట్లు సాధించామని కంపెనీ ఎండీ ఏ.ఏ.వి.రంగ రాజు తెలిపారు.

**క్రితం ముగింపుతో పోలిస్తే ఎన్‌సీసీ షేరు ధర బీఎస్ఈలో గురువారం 1 శాతం క్షీణించి రూ.237.60 వద్ద స్థిరపడింది.**

### అరబిందో ఫార్మా లాభం రూ. 846 కోట్లు





**హైదరాబాద్, బిజినెస్ బ్యూరో:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ఔషధ రంగ దిగ్గజం అరబిందో ఫార్మా నికర లాభం రూ. 846 కోట్లుగా నమోదైంది. గత క్యూ3లో ఇది రూ. 940కోట్లు. మరోవైపు తాజాగా ఆదాయం రూ. 7,352 కోట్ల నుంచి రూ. 7,979 కోట్లకు చేరింది. త్రైమాసికాలవారీగా చూస్తే అత్యధిక ఆదాయాన్ని నమోదు చేసినట్లు కంపెనీ ఎండీ కె. నిత్యానంద రెడ్డి తెలిపారు. కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడం ఇందుకు దోహదపడినట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తయారీ సామర్థ్యాలను మరింతగా మెరుగుపర్చుకోనున్నామని, స్పెషాలిటీ.. ఇంజెక్టబుల్స్ వ్యాపారాన్ని విస్తరించనున్నామని నిత్యానంద రెడ్డి వివరించారు. దీనితో లాభదాయకత చెప్పుకోతగ్గ స్థాయిలో మెరుగుపడుతుందని చెప్పారు. సమీక్షాకాలంలో అమెరికా ఫార్ములేషన్ విభాగం సుమారు రెండు శాతం క్షీణించి రూ. 3,671 కోట్లుగా, యూరప్ ఫార్ములేషన్స్ 23 శాతం పెరిగి ఆదాయం రూ. 2,121 కోట్లుగా, గ్రోత్ మార్కెట్స్ విభాగం 39 శాతం వృద్ధితో రూ. 873 కోట్లుగా నమోదైంది. పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలపై కంపెనీ రూ. 450 కోట్లు వెచ్చించింది.

**బీఎస్ఈలో కంపెనీ షేరు స్వల్పంగా క్షీణించి రూ. 1,184.50 వద్ద క్లోజయ్యింది.**

### ఆర్ఈసీ లాభం అప్

- షేరుకి రూ. 4.3 డివిడెండ్



**న్యూఢిల్లీ:** ప్రభుత్వ రంగ ఫైనాన్షియల్ దిగ్గజం ఆర్ఈసీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024–25) మూడో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 23 శాతం జంప్‌చేసి రూ. 4,076 కోట్లను అధిగమించింది. అధిక ఆదాయం ఇందుకు దోహదపడింది. గతేడాది(2023–24) ఇదే కాలంలో కేవలం రూ. 3,308 కోట్లు ఆర్జించింది. వాటాదారులకు షేరుకి రూ. 4.3 చొప్పున డివిడెండ్ ప్రకటించింది. ఇందుకు ఈ నెల 14 రికార్డ్ డేట్‌గా బోర్డు నిర్ణయించింది. కాగా.. విద్యుత్ రంగ ఎన్‌బీఎఫ్‌సీ మొత్తం ఆదాయం సైతం రూ. 12,072 కోట్ల నుంచి రూ. 14,287 కోట్లకు ఎగసింది. మొత్తం వ్యయాలు రూ. 7,900 కోట్ల నుంచి రూ. 9,106 కోట్లకు పెరిగాయి.

**ఫలితాల నేపథ్యంలో ఆర్ఈసీ షేరు బీఎస్ఈలో 1.3 శాతం నీరసించి రూ. 435 వద్ద ముగిసింది.**

## ఆదాబ్ బిజినెస్

### MEA ప్రయత్నాలతో లిబియా నుండి 18 మంది
## భారతీయ పౌరులు స్వదేశానికి తిరిగి వచ్చారు



హైదరాబాద్, 06 ఫిబ్రవరి (ఆదాబ్ హైదరాబాద్): లిబియాలోని బెంఘాజీలో చిక్కుకున్న 18 మంది భారతీయ పౌరులను లిబియాలోని భారత రాయబార కార్యాలయం సమిష్టి ప్రయత్నాల ద్వారా విజయవంతంగా స్వదేశానికి తీసుకువచ్చారు. భద్రతా సమస్యల కారణంగా ఈ వ్యక్తులు అనేక వారాలుగా దేశంలోనే చిక్కుకున్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ (MEA) ప్రతినిధి రణధీర్ జైస్వాల్, X (గతంలో ట్విట్టర్)లో ఒక పోస్ట్‌లో ఈ పరిణామాన్ని ధృవీకరించారు, "లిబియాలోని బెంఘాజీ నుండి 18 మంది భారతీయ పౌరులు తిరిగి రావడానికి లిబియాలోని భారత రాయబార కార్యాలయం దోహదపడింది" అని పేర్కొన్నారు. కార్మికుల భద్రతను నిర్ధారించడానికి భారత రాయబార కార్యాలయం స్థానిక లిబియా అధికారులతో కలిసి పనిచేసిందని మరియు అవసరమైన ప్రయాణ పత్రాలు, అధికారాలను పొందడంలో వారికి సహాయం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలను హామీ ఇచ్చి చిక్కుకున్న వ్యక్తులు లిబియాకు ప్రయాణించారు, కానీ తరువాత వారు క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకున్నారు. వారి కేసులను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని మరియు సజావుగా స్వదేశానికి తిరిగి పంపే ప్రక్రియను నిర్ధారించడానికి రాయబార కార్యాలయం నిరంతరం సంప్రదింపులు జరుపుతుందని MEA హామీ ఇచ్చింది. ముఖ్యంగా, అదే బృందం నుండి ముగ్గురు వ్యక్తులు అక్టోబర్ ప్రారంభంలోనే భారతదేశానికి తిరిగి వచ్చారు. లిబియా అధికారుల వేగవంతమైన ప్రతిస్పందన, సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, జైస్వాల్, "లిబియా అధికారుల మద్దతు, సహకారానికి ధన్యవాదాలు" అని అన్నారు. విదేశాలలో ఉన్న భారతీయులందరి భద్రత సంక్షేమాన్ని నిర్ధారించడంలో భారత ప్రభుత్వం నిబద్ధతను కూడా ఆయన పునరుద్ఘాటించారు.

## సామాజిక మార్పును ప్రోత్సహిస్తున్న ఎంజీ సేవ

హైదరాబాద్ : భారతదేశంలో ఆటోమోటివ్ దృశ్యంలో జెఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా ప్రసిద్ధి చెందిన పేరు. ఇది తమ ఫ్లాగ్ షిప్ కార్యక్రమం, ఎంజీ సేవ' ద్వారా సామాజిక మార్పును ప్రోత్సహిస్తోంది. కంపెనీ యొక్క మొదటి కారు ప్రారంభమవడానికి ముందే ప్రారంభమైన ఎంజి సేవ సంప్రదాయబద్ధమైన హద్దులను మార్చే సామాజిక ఉన్నతి యొక్క కలను చిహ్నంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమం గురించి వ్యాఖ్యానిస్తూ, రాజీవ్ ఛాబా, సిఇఓ ఎమరైటస్ ఇలా అన్నారు, "కమ్యూనిటీ అనేది జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియాలో కీలకమైన బ్రాండ్ మరియు ప్రజల గురించి మా శ్రద్ధ అనేది మా కస్టమర్లను మరియు ఉద్యోగులను మించింది. సేవ అనేది మా స్వచ్ఛంద సమాజ సేవా కార్యక్రమం. ఇది మా మొదటి కారు విడుదలవడానికి ముందే రూపొందించబడింది. మహిళా సాధికారత మరియు బాలికల చదువు రంగాల్లో సానుకూలమైన ప్రభావం కలిగించే లక్ష్యంతో, మేము గత ఏడాది దేశవ్యాప్తంగా 70,000 మంది మహిళలకు మద్దతు ఇచ్చాము అని అన్నారు.

### ఎన్‌హెచ్ఏఐ నుండి 67.16 కోట్ల ప్రాజెక్టును
## పొందిన హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్

హైదరాబాద్, 06 ఫిబ్రవరి (ఆదాబ్ హైదరాబాద్): ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ (ఇపిసి) కాంట్రాక్టింగ్ సేవలలో ప్రముఖ సంస్థ అయిన హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (హెచ్ ఎంపిఎల్) (బిఎస్ఇ: 532467) కు, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) నుండి ఒక కీలక ప్రాజెక్ట్ లభించింది. కంపెనీకి హులికుంటే ఫీ ప్లాజా వద్ద (సిహెచ్.12. 300) వినియోగదారుల రుసుము వసూలు సంస్థగా వ్యవహ రించే అధికారం ఈ-టెండర్ ద్వారా పోటీ ధరపద్ధతిలో ఎల్ఓఏ (లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్) రూపంలో లభించింది. ఈ ప్రాజెక్ట్ విలువ రూ. 67.16 కోట్లు. ఇది కర్ణాటకలోని దోబస్పేట్ నుండి దొడబళ్ళాపురం బైపాస్ వరకు (ఎన్ హెచ్ 648, పాత ఎన్ హెచ్-207) నాలుగు లేన్ల రహదారి విస్తరణ ప్రాజెక్టుకు సంబం ధించినది. ఇటీవల, సంస్థ తన బోర్డు స్వీర్ పోర్ట్ షిప్‌యార్డ్ ప్రైవేట్ లిమిటెడ్ ను హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌తో విలీనం చేయడానికి సూత్రప్రాయ ఆమోదం తెలి పింది. ఈ విలీనం ద్వారా వ్యాపార సామ ర్థ్యాలను సమీకరిం చడం, అన్ని ప్రయోజనదారులకు మెరుగైన లాభదా యకత అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలోని అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల రంగంలో హెచ్ ఎంపిఎల్ ప్రముఖ స్థానాన్ని కలిగి ఉంది. సంస్థ ఎంఎస్ఆర్డిసి సహా అనేక ముఖ్య మైన ప్రాజెక్టులను ఇపిసి, హైబ్రిడ్ అన్యుటీ మోడల్ ద్వారా విజయవంతంగా పూర్తిచేసింది. 2019లో వాకన్-పాలి హైవే నిర్మాణాన్ని, కోవిడ్-19 సవాళ్లను ఎదుర్కొంటూ, విజయవంతంగా పూర్తి చేసింది. అంతేకాక, సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వే ప్యాకేజీ 11, ఎన్ హెచ్ 48 హైవే ప్రాజెక్ట్ వంటి ప్రతిష్టాత్మక పనులను చేపట్టి తన నైపుణ్యాన్ని నిరూపించింది. తాజాగా, సంస్థ మౌలిక వనరుల ఇపిసి కాంట్రాక్టింగ్ విభాగంలో మరింత విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో ఇపిసి కాంట్రాక్టులను దృష్టిలో ఉంచుకుని, ప్రొఫెషనల్ సేవలను అందించేందుకు హెచ్ఎంపి ఎల్ సిద్ధంగా ఉంది. దేశీయంగా మరియు అంతర్జాతీయంగా మౌలిక వనరుల రంగంలో మరింత పురోగమించేందుకు ఈ ప్రాజెక్ట్ కీలకమైన మైలురాయి కానుంది.

## ఆదాయ పన్ను స్లాబ్‌లను హేతుబద్ధీకరించిన బడ్జెట్



హైదరాబాద్ : సామాన్యులకు రాయితీలకు మించి, బడ్జెట్ 'లైట్ టచ్' నియంత్రణ విధానం ద్వారా వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి పెడుతుంది. తదుపరి ఐదేళ్లకు ఆర్థిక వ్యూహం వ్యవసాయం, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సంస్థలు, ఎగుమతులను ప్రోత్సహించడం, ముందుకు సాగుతున్నప్పుడు భారతదేశ సామర్థ్య నిర్మాణంలో ప్రైవేట్ రంగం నుంచి ఎక్కువ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వైపు దృష్టి సారించింది. ఆర్థిక మంత్రి ఆర్థిక వ్యూహం వినియోగాన్ని పెంచడం వైపు మొగ్గు చూపింది. అయితే 2024-25 బడ్జెట్ ప్రణాళికల నుంచి మూలధన లక్ష్యాన్ని విస్తృతంగా మార్చలేదు. బడ్జెట్ అందించిన కౌంటర్- సైక్లికల్ పుష్ దాని విస్తృత ఆర్థిక ఏకీకరణ వ్యూహంలో ఉంది. ఇది 2025-26లో 4.4% ఆర్థిక లోటును లక్ష్యంగా చేసుకుంది. ఆదాయపు పన్ను మార్పుల కారణంగా ఆదాయం కోల్పోయినప్పటికీ, 2025-26లో ఖర్చు వైపు కుదింపుతో ఆర్థిక ఏకీకరణ సాధించేందుకు అవకాశం ఉంటుంది. నేడు బడ్జెట్ ప్రకటన 2025-26లో స్థూల జాతీయోత్పత్తి వృద్ధిలో 6.6% అనే మా అంచనాను పటిష్టం చేస్తుంది. మార్కెట్ రుణాలు అంచనాలకు అనుగుణంగా ఉండటంతో బాండ్ మార్కెట్‌కు పెద్దగా ఆశ్చర్యం లేదు. రాబోయే రేట్ల కోతలు మరియు భారతీయ రిజర్వు బ్యాంకు ఓపెన్ మార్కెట్ కొనుగోళ్లతో పాటు, బాండ్ దిగుబడి తగ్గుతుందని అంచనా.

## మన దేశ సిద్ధాంతాలు ఎంతో గొప్పవి..

### కోజికోడ్ ఐఐఎం డైరెక్టర్ ప్రొఫెసర్ దెబాషిస్ ఛటర్జీ



శంకర్‌పల్లి 06 ఫిబ్రవరి (ఆదాబ్ హైదరాబాద్): పురాతనమైన భారత దేశ సిద్ధాంతాలు ఎంతో గొప్పవని, వీటిలో చాలా వాటిని జపాన్ లాంటి అభివృద్ధి చెందిన దేశాలు పాటిస్తున్నాయని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్, కొజికోడ్ డైరెక్టర్ ప్రొఫెసర్ దెబాషిస్ ఛటర్జీ స్పష్టం చేశారు. గురువారం శంకర్‌పల్లి మండలం దొంతాన్‌పల్లిలోని ఇక్ఫాయ్ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో 15 వ్యవస్థాపన దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారుసంస్కృతులు, భాషలు ఎంతో విజ్ఞానాన్ని అందిస్తాయని, అవి అంతర్జాతీయ స్థాయికి ఏ మాత్రం తీసుపోవని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రపంచంలో పేరొందిన బహుళ జాతి సంస్థలన్నీ భారతీయుల నేతృత్వంలో నడుస్తున్నాయని గుర్తు చేశారు. నాయకుడికి ప్రత్యేకమైన పంథా ఏమీ ఉండదని, తన అనుచరులను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి తోడ్పడే వారే నిజమైన లీడర్ అని అభిప్రాయపడ్డారు.రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్, ఇక్ఫాయ్ చాన్స్ లర్ డాక్టర్ సి. రంగరాజన్ వర్చువల్గా ప్రసంగిస్తూ..ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక దేశం మరో దేశం నుంచి నేర్చుకునేందుకు సంకోచించకూడదని సూచించారు. ఇలాంటి ఆరోగ్యకరమైన వాతావరణంలో ముందుకు సాగి అభివృద్ధి పంథా వైపు పయణించాని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇక్ఫాయ్ వైస్ చాన్స్‌లర్ ఎల్ ఎస్. గణేశ్, ఇక్ఫాయ్ సంస్థ విశిష్ఠ సలహాదారు డాక్టర్ మహేందర్ రెడ్డి, ఇక్ఫాయ్ సొసైటీ చైర్ పర్సన్ శోభారాణి యశస్వీ, హెచ్సీయూ వైస్ చాన్స్ లర్ బీజే.రావు,ఐబీఎస్ మాజీ డీన్ మెండు రామ్మోహన్ రావు,ఐఎంఐ మొబైల్ ఫౌండర్, జిడ్డు కృష్ణమూర్తి ఫౌండేషన్ సెక్రటరీ విశ్వనాథ్ అల్లూరి, రిజిస్ట్రార్ విజయలక్ష్మి, ప్రొఫెసర్లు, స్టూడెంట్లు పాల్గొన్నారు.

### నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్యఅతిథులుగా
## ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్, టైటిల్ విజేత ఎవరు?

- ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!




ఖమ్మం,06 ఫిబ్రవరి (ఆదాబ్ హైదరాబాద్): తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరింత వినోదం అందించేందుకు సిద్ధమైంది. ఆరంభం నుంచి మనసుని హత్తుకునే పాటలు, అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు పాపులర్ షో సరిగమప సీజన్ 16- ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలేకు చేరుకుంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో కొనసాగుతున్న సరిగమప 16 సీజన్ చివరి అంకానికి చేరుకుంది. నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్య అతిథులుగా ఉత్కంఠగా సాగిన సరిగమప సీజన్ -16 ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే, ఫిబ్రవరి 9 ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో! ఈ సీజన్కి ప్రముఖ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరి స్తుం డగా, ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సీజన్లో ఎంపికైన గాయనీగాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలొడీస్ మూడు జట్లుగా పోటీపడ్డారు. ఈ జట్లకు ప్రముఖ గాయకులు రేవంత్, రమ్య బెహర, అనుదీప్ దేవ్ మెంటర్లుగా వ్యవహరించారు. మెంటర్స్ మార్గదర్శకత్వంలో సోలో, డ్యూయెట్, గ్రూప్ యాక్ట్ వంటి క్లిష్టమైన రౌండ్లను ఎదుర్కొని ఆరుగురు కంటెస్టెంట్స్ గ్రాండ్ ఫినాలేకు చేరుకున్నారు. ఆరంభం నుంచీ అద్భుతమైన ప్రదర్శనలతో రాణిస్తున్న సాత్విక్, మేఘన, వైష్ణవి, మోహన్, అభిజ్ఞ, మానస ఫినాలేకు చేరుకుని టైటిల్ బరిలో నిలిచారు. ఈ ఆరుగురు సరిగమప 16-ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్ కోసం పోటీపడనున్నారు. ఉత్కంఠగా సాగనున్న ఈ గ్రాండ్ ఫినాలేకు తండేల్ చిత్ర బృందం నుంచి హీరో నాగచైతన్య, హీరోయిన్ సాయి పల్లవి, నిర్మాత అల్లు అరవింద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతేకాదు సీనియర్ నటి రాధ, హీరో విశ్వక్ సేన్ ఈ ఫినాలే ఎపిసోడ్కి హాజరై ఫైనలిస్ట్లో ఉత్సాహం నింపారు. ప్రముఖ గాయని మంగ్లీ ప్రత్యేక ప్రదర్శన ఇవ్వగా, సీరియల్ నటులు నిసర్గ గౌడ, ప్రీతి శర్మ, అభినవ్, సంగీత, పృథ్వీ, సాయికిరణ్ హాజరై ఫైనలిస్టులకు తమ మద్దతు తెలిపారు. రసవత్తరంగా సాగే ఈ గ్రాండ్ ఫినాలేలో ఫైనలిస్టులు పలు మ్యూజికల్ రౌండ్లలో పోటీపడి ప్రేక్షకులను అలరిస్తారు. ఈ గ్రాండ్ ఫినాలేలో గెలిచిన కంటెస్టెంట్ సరిగమప 16-ది నెక్ట్సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్తోపాటు పదిలక్షల నగదుని కూడా గెలుచుకోనున్నారు. హోరాహోరీగా సాగే ఈ సంగీత సమరంలో నిలిచి గెలిచేదెవరో తెలుసుకోవాలంటే తప్పకుండా చూడండి సరిగమప 16- ది నెక్ట్సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే మీ జీ తెలుగులో మాత్రమే!

## ఆదాబ్ స్పోర్ట్స్

## జడ్డూ అద్భుత రికార్డ్

### ఇంగ్లాండ్ పై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఘనత




టీమిండియా స్టార్ రవీంద్ర జడేజా చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో ఇంగ్లాండ్ పై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్ తో జరుగుతోన్న తొలి వన్డే లో ఈ ఘతన సాధించాడు. ఈ మ్యాచ్ లో మూడు వికెట్లు తీసిన అతడు.. జాకోబ్ బెథెల్ వికెట్ పడగొట్టడంతో అత్యధిక వికెట్ల మార్క్ ను టచ్ చేశాడు. మొత్తంగా అతడు ఇంగ్లాండ్ పై ఇప్పటి వరకు 41 వికెట్లు తీశాడు. ఇంకా ఈ మ్యాచ్ లో మరో రికార్డు కూడా సాధించాడు జడేజా. అంతర్జాతీయ క్రికెట్‌లో 600 వికెట్లు తీసిన 5వ భారత బౌలర్‌గా, 4వ భారత స్పిన్నర్ గానూ ఘనత సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అనిల్ కుంబ్లే (401 మ్యాచుల్లో 953 వికెట్లు), రవిచంద్రన్ అశ్విన్ (287 మ్యాచుల్లో 765 వికెట్లు), హర్భజన్ సింగ్ (365 మ్యాచుల్లో 707 వికెట్లు), కపిల్ దేవ్ (356 మ్యాచుల్లో 687 వికెట్లు) భారత్ తరుపున అత్యధిక వికెట్లు పడగొట్టారు.మొత్తంగా ప్రస్తుతం జరుగుతోన్న మ్యాచ్‌లో 9 ఓవర్లు బౌలింగ్ చేసిన అతడు 1 మెయిడిన్ ఓవర్ వేసి.. కేవలం 26 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు.

వన్డేల్లో ఇంగ్లాండ్ పై అత్యధిక వికెట్లు తీసింది వీరే.. 41 రవీంద్ర జడేజా, 40 జేమ్స్ అండర్సన్, 37 యాండ్రూ ఫ్లింటాఫ్, 36 హర్భజన్ సింగ్, 35 జవగళ్ శ్రీనాథ్, అశ్విన్

## 2 పరుగులకే అవుటైన హిట్ మ్యాన్

### తొలి వన్డేలోనూ రోహిత్ ది అదే తీరు!

టీమిండియా టెస్టు, వన్డే జట్ల సారథి రోహిత్ శర్మ గత కొంతకాలంగా ఫామ్ లో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. ఫామ్ లో లేని కారణంగా ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ లో ఓ మ్యాచ్ కు అతడిని పక్కనబెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. బ్యాటింగ్ లో లయను అందిపుచ్చుకోవడం కోసం ఇటీవల రంజీ క్రికెట్ బరిలో దిగినా కథ మారలేదు. ఇప్పుడు ఇంగ్లండ్ తో తొలి వన్డేలోనూ రోహిత్ ది అదే తీరు! ఓపెనర్ గా బరిలో దిగిన రోహిత్ శర్మ 7 బంతులు ఎదుర్కొని కేవలం 2 పరుగులు చేశాడు. ఇంగ్లండ్ బౌలర్ సకిబ్ మహ్మద్ బౌలింగ్ లో ఫ్లిక్ షాట్ కొట్టబోయి లివింగ్ స్టన్ కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఇంగ్లండ్ తో మూడు వన్డేల సిరీస్ లో మిగతా మ్యాచ్ ల్లోనూ రోహిత్ ఇదే విధంగా ఆడితే... ఛాంపియన్స్ ట్రోఫీ నాటికి పరిస్థితి ఏమిటన్నది సందేహంగా మారింది. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుండగా... రోహిత్ శర్మ నాయకత్వంలో ఇప్పటికే భారత జట్టును ప్రకటించారు. వరుసగా విఫలమవుతున్న రోహిత్ శర్మ... ఓపెనర్ గా శుభారంభం ఇవ్వకపోతే ఆ ప్రభావం తర్వాత వచ్చే బ్యాటర్లపై పడుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ వంటి మెగా ఈవెంట్లలో ఆ ప్రభావం తీవ్రస్థాయిలో ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఇంగ్లండ్ తో మిగిలిన రెండు వన్డేల్లో హిట్ మ్యాన్ ఎలా ఆడతాడో చూడాలి. ఇక, నేటి మ్యాచ్ విషయానికొస్తే... నాగపూర్ లో జరుగుతున్న ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ మొదట బ్యాటింగ్ చేసింది. 47.4 ఓవర్లలో 248 పరుగులకే ఆలౌట్ అయింది. 249 పరుగుల లక్ష్యఛేదనకు బరిలో దిగిన భారత జట్టు 21 ఓవర్లు ముగిసే సరికి 3 వికెట్లకు 143 పరుగులు చేసింది. శుభ్ మాన్ గిల్ 38, అక్షర్ పటేల్ 20 పరుగులతో క్రీజులో ఉన్నారు. శ్రేయాస్ అయ్యర్ చకచకా 59 పరుగులు చేసి అవుటయ్యాడు. అయ్యర్ 36 బంతులు ఎదుర్కొని 9 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టాడు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 22 బంతులాడి 15 పరుగులు చేసి ఆర్చర్ బౌలింగ్ లో అవుటయ్యాడు.

# టీమిండియా ఘన విజయం!

- వన్డేల సిరీస్‌లో టీమిండియా శుభారంభం..
- తొలి వన్డేలో సమష్టిగా రాణించిన భారత్..
- 248 పరుగులకే కుప్పకూలిన ఇంగ్లండ్..
- ఇంగ్లండ్ వెన్నువిరిచిన జడేజా, పేసర్ హర్షిత్ రాణా..
- 38.4 ఓవర్లలో భారత్ సునాయాస విజయం..
- 6 వికెట్లు కోల్పోయి విజయాన్నందుకున్న టీమిండియా




ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా శుభారంభం చేసింది. నాగ్‌పూర్ వేదికగా గురువారం జరిగిన తొలి వన్డేలో సమష్టిగా రాణించిన భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. బౌలింగ్‌లో హర్షిత్ రాణా, జడేజా సత్తా చాటగా.. బ్యాటింగ్‌లో శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ రాణించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ జోస్ బట్లర్(67 బంతుల్లో 4 ఫోర్లతో 52), జాకోబ్ బెతెల్(64 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3/26), అరంగేట్ర పేసర్ హర్షిత్ రాణా(3/53) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం భారత్ 38.4 ఓవర్లలో 6 వికెట్లకు 251 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. శుభ్‌మన్ గిల్(96 బంతుల్లో 14 ఫోర్లతో 87 ), అక్షర్ పటేల్(47 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 52 ) శ్రేయస్ అయ్యర్(36 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 59) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో సకీబ్ మహ్మూద్(2/47), ఆదిల్ రషీద్(2/49) రెండేసి వికెట్లు తీయగా.. జోఫ్రా ఆర్చర్, జాకోబ్ బెతెల్ తలో వికెట్ పడగొట్టారు.సూపర్ ఫీల్డింగ్‌తో ఫిల్ సాల్ట్‌ను రనౌట్ చేసిన శ్రేయస్ అయ్యర్.. బ్యాటింగ్‌లో రెండు కీలక వికెట్లు కోల్పోయిన తర్వాత దూకుడుగా ఆడి మ్యాచ్‌ను భారత్‌వైపు మలుపు తిప్పాడు. ఇంగ్లండ్ పేలవ ఫీల్డింగ్ కూడా భారత్‌కు కలిసొచ్చింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా 1-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డే ఆదివారం కటక్ వేదికగా జరగనుంది. స్వల్ప లక్ష్యచేధనకు దిగిన భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్(15), రోహిత్ శర్మ(2) తీవ్రంగా నిరాశపరిచారు. ఆర్చర్ బౌలింగ్‌లో తీవ్రంగా తడబడ్డ యశస్వి జైస్వాల్.. కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. ఆ వెంటనే రోహిత్ శర్మ అనవసర షాట్‌తో వికెట్ పారేసుకున్నాడు. దాంతో భారత్ 19 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్ దూకుడుగా ఆడాడు. గిల్ ఆచితూచి ఆడినా.. అయ్యర్ బౌండరీలతో చెలరేగాడు. దాంతో భారత్ పవర్ ప్లేలో 2 వికెట్ల నష్టానికి 71 పరుగులు చేసింది. అనంతరం అదే జోరు కొనసాగించిన అయ్యర్ 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. గిల్ కూడా బ్యాట్ ఝులిపించడంతో భారత్ 14 ఓవర్లలోనే 100 పరుగులు పూర్తి చేసుకుంది. క్రీజులో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని జాకోబ్ బెతెల్ విడదీసాడు. అయ్యర్‌ను ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 94 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అయ్యర్ ఔటైనా.. క్రీజులోకి వచ్చిన అక్షర్ పటేల్‌తో కలిసి శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడాడు. ఈ క్రమంలో అతను 60 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు అక్షర్ పటేల్ తనదైన షాట్లతో ఇంగ్లండ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 46 బంతుల్లో అతను కూడా హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. భారత్ విజయం లాంఛనమే అన్న పరిస్థితుల్లో అక్షర్ పటేల్‌ను ఆదిల్ రషీద్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 108 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్(2) తీవ్రంగా నిరాశపరిచాడు. ఆదిల్ రషీద్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. సెంచరీ చేయాలనే ఆలోచనతో దూకుడుగా ఆడిన శుభ్‌మన్ గిల్ క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. హార్దిక్ పాండ్యా (9నాటౌట్)తో కలిసి జడేజా(12 నాటౌట్) విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ముందుగా.. రవీంద్ర జడేజా(3/26), అరంగేట్ర పేసర్ హర్షిత్ రాణా(3/53) మూడేసి వికెట్లు తీయడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ జోస్ బట్లర్(67 బంతుల్లో 4 ఫోర్లతో 52), జాకోబ్ బెతెల్(64 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా, రవీంద్ర జడేజాతో పాటు మహమ్మద్ షమీ, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు. యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్ సంచలన ఫీల్డింగ్‌తో ఇంగ్లండ్ పతనాన్ని శాసించారు. దూకుడు మీదున్న ఓపెనర్లను తమ ఫీల్డింగ్‌తో పెవిలియన్ చేర్చారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు ఫిల్ సాల్ట్(26 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 43), బెన్ డకెట్(29 బంతుల్లో 6 ఫోర్లతో 32) అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. విధ్వంసకర బ్యాటింగ్‌తో భారత బౌలర్లపై విరుచుకుపడిన ఈ జోడీ 6 ఓవరల్లోనే 50 పరుగులు చేసింది. ఎడాపెడా బౌండరీలు బాదుతూ వేగంగా పరుగులు చేసింది. క్రీజులో సెట్ అయిన తర్వాత అనవసరం తప్పిదంతో ఫిల్ సాల్ట్ వికెట్ పారేసుకున్నాడు. శ్రేయస్ అయ్యర్ స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో రనౌట్‌గా వెనుదిరిగాడు. బౌండరీ లైన్ వద్ద అద్భుతంగా బంతిని ఆపిన అయ్యర్ వేగంగా త్రో వేసి ఫిల్ సాల్ట్‌ను పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 75 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. హర్షిత్ రాణా మరుసటి ఓవర్‌లోనే బెన్ డకెట్..యశస్వి జైస్వాల్ స్టన్నింగ్ క్యాచ్‌కు వెనుదిరిగాడు. ఇదే ఓవర్ చివరి బంతికి హ్యారీ బ్రూక్(0) కీపర్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. దాంతో 2 పరుగుల వ్యవధిలోనే ఇంగ్లండ్ మూడు వికెట్లు కోల్పోయింది. ఆచితూచి ఆడిన జోరూట్‌ను జడేజా వికెట్ల ముందు బోల్తాకొట్టించాడు. ఈ పరిస్థితుల్లో జాకోబ్ బెతెల్‌తో కలిసి జోస్ బట్లర్ జట్టును ఆదుకున్నాడు. ఆచితూచి ఆడిన ఈ జోడీ వీలు చిక్కిన బంతిని బౌండరీకి తరలించాడు. ఈ క్రమంలోనే అతను 58 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతన్ని అక్షర్ పటేల్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 59 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన లివింగ్ స్టోన్(5), బ్రైడన్ కార్స్(10) నిరాశపరిచారు. ఓవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు జాకోబ్ బెతెల్ 62 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. అతన్ని జడేజానే ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. ఆదిల్ రషీద్)8)ను జడేజా క్లీన్ బౌల్డ్ చేయగా.. సకీబ్ మహ్మూద్‌ను కుల్దీప్ యాదవ్ పెవిలియన్ చేర్చి ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

# ఎస్‌బీఐ లాభం రూ.16,891 కోట్లు



ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ నికర లాభం రూ.16,891 కోట్లుగా నమోదైంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి ఆర్జించిన రూ.9,164 కోట్ల లాభంతో పోలిస్తే 84 శాతం వృద్ధి కనబరిచింది. 2024-25లో సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికంలో నమోదైన రూ.18,331 కోట్ల లాభంతో పోలిస్తే మాత్రం భారీగా తగ్గింది. మరిన్ని ముఖ్యాంశాలు..

- ఈ క్యూ3లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) వార్షిక ప్రాతిపదికన 4 శాతం పెరిగి రూ.41,446 కోట్లకు చేరుకుంది. ఇదే కాలానికి బ్యాంక్ రుణాలు దాదాపు 14 శాతం వృద్ధి చెంది రూ.40.68 లక్షల కోట్లకు చేరినప్పటికీ, నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) మాత్రం 0.19 శాతం తగ్గుదలతో 3.15 శాతానికి పరిమితమైంది.
- డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో బ్యాంక్ డిపాజిట్లు 9.81 శాతం వృద్ధితో రూ.52.3 లక్షల కోట్లకు పెరిగాయి. అందులో దేశీయ బ్రాంచీల్లోని కరెంట్ అకౌంట్, సేవింగ్ అకౌంట్ల (కాసా) డిపాజిట్లు 4.46 శాతం పెరిగి రూ.19.65 లక్షల కోట్లకు చేరాయి.
- "కస్టమర్ల ప్రాధాన్యాలు మారడంతో సమీక్ష కాలానికి బ్యాంక్ నికర వడ్డీ మార్జిన్ 3.15 శాతానికి తగ్గింది. కస్టమర్లు పొదుపు ఖాతాల కంటే అధిక వడ్డీ ఆదాయం అందించే ఎఫ్‌డీల్లో సొమ్ము జమ చేస్తున్నారు. అయితే, మార్జిన్ 3 శాతం కంటే తగ్గదు. గత త్రైమాసికంలో మొత్తం డిపాజిట్లలో 39.2 శాతానికి తగ్గిన కాసా అకౌంట్ల వాటా మళ్లీ పెంచడం కష్టమే" నని ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి అన్నారు.
- ఆస్తుల నాణ్యత విషయానికొస్తే, డిసెంబరు చివరి నాటికి బ్యాంక్ మొండి బకాయిలు లేదా స్థూల నిరర్థక ఆస్తులు (గ్రాస్ ఎన్‌పీఏ) 2.07 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పీఏలు 0.53 శాతానికి జారుకున్నాయి. ఈ క్యూ3లో కొత్త రూ.3,823 కోట్ల రుణాలు మొండి పద్దులుగా మారాయని బ్యాంక్ తెలిపింది.

## బ్రైట్‌కామ్ గ్రూప్‌నకు సెబీ షాక్

రూ.34 కోట్ల భారీ జరిమానా

కంపెనీ ప్రమోటర్లపై ఐదేళ్ల పాటు నిషేధం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): వాటాదారులను నిండా ముంచిన హైదరాబాద్ కంపెనీ బ్రైట్‌కామ్ గ్రూప్ లిమిటెడ్ (బీజీఎల్)కు మార్కెట్ నియంత్రణ మండలి సెబీ పెద్ద షాకిచ్చింది. ఈ కంపెనీపైన, కంపెనీ ప్రమోటర్లు, ఇతరులపై రూ.34 కోట్ల భారీ జరిమానా విధించింది. ఇందులో కంపెనీ ప్రధాన ప్రమోటర్లు ఎం సురేశ్ కుమార్ రెడ్డి, కంచర్ల విజయ్ చెరో రూ.15 కోట్ల చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశించింది. దీనికి తోడు వీరిద్దరు ఐదేళ్ల పాటు సెక్యూరిటీస్ మార్కెట్లో పాల్గొనకుండా వేటు వేసింది. అంతేకాకుండా వీరిద్దరూ ఏ కంపెనీలోగానీ, సెబీ వద్ద నమోదైన సంస్థల్లోగానీ ఐదేళ్ల పాటు కీలక మేనేజ్‌మెంట్ పదవులు చేపట్టకూడదని స్పష్టం చేసింది. దీనికి తోడు కంపెనీ ఇతర డైరెక్టర్లు వై శ్రీనివాస రావుపై రూ.2 కోట్లు, ఎర్రదొడ్డి రమేష్ రెడ్డి, బీజీఎల్‌పై చెరో రూ.కోటి చొప్పున జరిమానా విధించింది. తప్పుడు రికార్డుల ద్వారా లేని టర్నోవర్, లాభాలు ఉన్నట్టు చూపి వీరు కంపెనీ షేర్ల విలువను భారీగా పెంచి, తమ వాటా షేర్లు అమ్ముకుని మదుపరులను నిండా ముంచినట్లు తేలడంతో సెబీ ఈ చర్య తీసుకుంది.

## 10 శాతం తగ్గిన అరబిందో ఫార్మా లాభం

రూ.846 కోట్లుగా నమోదు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో అరబిందో ఫార్మా నికర లాభం 10 శాతం క్షీణించి రూ.846 కోట్లుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో నికర లాభం రూ.940 కోట్లుగా ఉంది. త్రైమాసిక సమీక్షా కాలంలో మొత్తం ఆదాయం 8.5 శాతం వృద్ధి చెంది రూ.7,979 కోట్లుగా నమోదైంది. ఈ కాలంలో అమెరికా ఫార్ములేషన్స్ వ్యాపారం 2.3 శాతం తగ్గుదలతో రూ.3,671 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ తెలిపింది. మరోవైపు యూరప్ వ్యాపారం మాత్రం 22.7 శాతం వృద్ధితో రూ.2,121 కోట్లుగా ఉన్నట్లు పేర్కొంది. కాగా వర్ధమాన మార్కెట్లలో కూడా ఆదాయం 39.3 శాతం వృద్ధి చెంది రూ.873 కోట్లుగా నమోదైనట్లు తెలిపింది. సమీక్షా కాలంలో ఆర్ అండ్ డీ కోసం రూ.450 కోట్లు వెచ్చించినట్లు అరబిందో వెల్లడించింది. మొత్తం రెవెన్యూలో ఇది 5.6 శాతం.

## మార్కెట్లో రోల్స్ రాయిస్ ఘోస్ట్ సిరీస్ 2



ప్రారంభ ధర రూ.8.95 కోట్లు

లగ్జరీ కార్ల దిగ్గజం రోల్స్-రాయిస్.. భారత మార్కెట్లో ఘోస్ట్ సిరీస్ 2 కార్లను ప్రవేశపెట్టింది. ఈ కారు ఎక్స్‌షోరూమ్ ప్రారంభ ధర రూ8.95 కోట్లు. ఘోస్ట్ ఎక్స్‌టెండెడ్ సిరీస్ ధర రూ.10.19 కోట్లు కాగా బ్లాక్ బ్యాడ్జ్ ఘోస్ట్ సిరీస్ 2 ధర రూ.10.52 కోట్లు. చెన్నై,ఢిల్లీ షోరూమ్‌లలో మాత్రమే ఈ కారుకు ఆర్డర్లు స్వీకరించనున్నట్టు రోల్స్-రాయిస్ ప్రకటించింది.

## ఎయిర్‌టెల్ లాభం ఐదింతలు

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో భారతి ఎయిర్‌టెల్ ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన ఐదింతలకు పైగా పెరిగి రూ.16,134.6 కోట్లకు చేరుకుంది. మొబైల్ టవర్ల నిర్వహణ కంపెనీ ఇండస్ టవర్స్ వ్యాపార కన్సాలిడేషన్ గత నవంబరు నుంచి అమలులోకి రావడంతో పాటు మొబైల్ చార్జీల పెంపు కంపెనీ లాభాల వృద్ధికి దోహదపడింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో లాభం రూ.2,876.4 కోట్లుగా నమోదైంది. క్యూ3లో రూ.45,129.3 కోట్ల ఆదాయాన్ని గడించింది. 2023-24 క్యూ3లో నమోదైన రూ.37,899.5 కోట్ల రెవెన్యూతో పోలిస్తే 19 శాతం వృద్ధి కనబరిచింది. కాగా, ఈ క్యూ3లో కంపెనీకి ఒక్కో వినియోగదారు నుంచి లభించిన సగటు ఆదాయం (ఆర్పు) రూ.245కు పెరిగింది.

## జెప్టోతో స్కోడా జట్టు

టెస్ట్ డ్రైవ్‌కు 10 నిమిషాల్లోనే కైలాక్ కారు

స్కోడా కంపెనీ ఇటీవల మార్కెట్లో విడుదల చేసిన కైలాక్ కారు టెస్ట్ డ్రైవ్ కోసం జెప్టోతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం కింద జెప్టో కంపెనీ ఆసక్తి చూపిన కస్టమర్ల ఇంటి ముంగిటికి 10 నిమిషాల వ్యవధిలోనే కారును టెస్ట్‌డ్రైవ్‌కు తెస్తుంది. ఆసక్తి గల కస్టమర్ల కోసం జెప్టో తమ యాప్‌పై "10 నిమిషాల్లో టెస్ట్ డ్రైవ్" అనే ఒక టాబ్ ఏర్పాటు చేస్తుంది. చాలా మంది కస్టమర్లు 10 నిమిషాల్లోనే కారు డెలివరీ అని పొరపాటు పడుతున్నారని, ఇది కేవలం టెస్ట్‌డ్రైవ్ కోసమేనని జెప్టో సీఈఓ ఆదిత్ పలీచా స్పష్టం చేశారు.

## ఎన్‌సీసీ లాభంలో క్షీణత

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): డిసెంబరుతో ముగిసిన తృతీయ త్రైమాసికంలో ఎన్‌సీసీ లిమిటెడ్.. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.5,382.86 కోట్ల ఆదాయం పై రూ.193.18 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో లాభం రూ.220.65 కోట్లుగా ఉండగా ఆదాయం రూ.5,287.74 కోట్లుగా ఉంది. కాగా స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన రూ.4,719.75 కోట్ల ఆదాయంపై రూ.185.40 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. డిసెంబరుతో ముగిసిన తొమ్మిది నెలల కాలానికి గాను రూ.16,165.55 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయంపై రూ.566.06 కోట్ల నికర లాభాన్ని సాధించింది. డిసెంబరు ముగిసే నాటికి కంపెనీ ఆర్డర్ బుక్ రూ.55,548 కోట్లుగా ఉంది.

## కిమ్స్ హాస్పిటల్స్ ఆదాయం రూ.790 కోట్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): కృష్ణా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్ హాస్పిటల్స్) డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రూ.790 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయంపై రూ.93 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో లాభం రూ.77 కోట్లుగా ఉండగా స్థూల ఆదాయం 29.7 శాతం వృద్ధి చెందింది. డిసెంబరు త్రైమాసికం ముగిసే నాటికి కంపెనీ వద్ద రూ.112 కోట్ల నగదు, అందుకు సమానమైన నిల్వలు ఉన్నాయి. సీజనల్‌గా డిసెంబరు త్రైమాసికం అంతగా మెరుగ్గా ఉండకపోయినప్పటికీ నిర్వహణపరంగా సామర్థ్యాలను పెంచుకోవటంపై దృష్టి పెట్టడంతో మంచి ఫలితాలను నమోదు చేయగలిగినట్లు కిమ్స్ హాస్పిటల్స్ సీఎండీ బీ భాస్కర్ రావు తెలిపారు. కాగా సంస్థకు చెందిన అన్ని యూనిట్ల సహకారంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత లక్ష్యాలను అందుకుంటామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఎన్‌ఎండీసీ లాభంలో 30 శాతం వృద్ధి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌ఎండీసీ డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన రూ.1,944 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలం (రూ.1,492 కోట్లు)తో పోల్చితే లాభం 30 శాతం వృద్ధి చెందింది. త్రైమాసిక సమీక్షా కాలంలో మొత్తం ఆదాయం కూడా 21 శాతం వృద్ధితో రూ.5,410 కోట్ల నుంచి రూ.6,531 కోట్లకు చేరుకుంది. ఈ కాలంలో ముడి ఇనుప ఖనిజ ఉత్పత్తి 9 శాతం పెరిగి 1.32 కోట్ల టన్నులకు చేరుకుందని ఎన్‌ఎండీసీ పేర్కొంది. కాగా కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన కంపెనీ రూ.6,942.92 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.1,896.66 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ కొన్ని సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ వృద్ధి పథంలోనే సాగుతూ వస్తోందని ఎన్‌ఎండీసీ సీఎండీ అమితవ ముఖర్జీ తెలిపారు. దేశీయంగా ముడి ఇనుము, స్టీల్‌కు డిమాండ్ గణనీయంగా పెరుగుతూ వస్తోందన్నారు.

## మార్కెట్లో లాభాల స్వీకరణ

213 పాయింట్లు తగ్గిన సెన్సెక్స్

ముంబై: ఆర్‌బీఐ ద్రవ్యపరపతి సమీక్షకు ముందు అప్రమత్తతతో ఈక్విటీ మదుపరులు లాభాల స్వీకరణకు పాల్పడటంతో సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు తరలిపోవడమూ మార్కెట్‌ను కుంగదీసింది. గురువారం లాభాల్లో ట్రేడింగ్ ప్రారంభించిన సెన్సెక్స్.. తొలి గంటలోనే నష్టాల్లోకి మళ్లింది. ఒక దశలో 427 పాయింట్లు క్షీణించిన సూచీ.. చివరికి 213.12 పాయింట్ల నష్టంతో 78,058.16 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 92.95 పాయింట్లు కోల్పోయి 23,603.35 వద్దకు జారుకుంది.

**12 నుంచి హెక్సావేర్ టెక్నాలజీస్ ఐపీఓ:** ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజం కార్లైల్ గ్రూప్ పెట్టుబడులు కలిగిన మధ్య స్థాయి ఐటీ కంపెనీ హెక్సావేర్ టెక్నాలజీస్ పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) ఈ నెల 12న ప్రారంభమై 14న ముగియనుంది. ఐపీఓలో భాగంగా షేర్ల విక్రయ ధరల శ్రేణిని కంపెనీ రూ.674-708గా నిర్ణయించింది.

**మరో రికార్డు కనిష్ఠానికి రూపాయి:** భారత కరెన్సీ సరికొత్త రికార్డు కనిష్ఠ స్థాయికి పతనమైంది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 16 పైసలు క్షీణించి రూ.87.59 వద్ద ముగిసింది. ఈక్విటీ మార్కెట్లో నష్టాలు, దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడంతో పాటు డొనాల్డ్ ట్రంప్ సుంకాల దెబ్బతో అంతర్జాతీయ వాణిజ్య మార్కెట్లో పెరిగిన అనిశ్చితి రూపాయి క్షీణతకు కారణమవుతున్నాయని ఫారెక్స్ వర్గాలు పేర్కొన్నాయి.

## అందరి చూపూ ఆర్‌బీఐ వైపే

ముంబై: మధ్యతరగతి ప్రజలు, పారిశ్రామిక, వాణిజ్య వర్గాలు అందరూ భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) వైపే ఆశగా చూస్తున్నారు. సుమారుగా ఐదేళ్ల నుంచి వడ్డీ రేట్ల భారంతో ఉక్కిరిబిక్కిరవుతున్న తమకు కనీసం ఈ సారైనా ఊరట లభిస్తుందా అన్నదే అందరిలోనూ ఉత్సుకత. తన సారథ్యంలో తొలిసారిగా నిర్వహిస్తున్న ద్రవ్య విధాన కమిటీ నిర్ణయాన్ని ఆర్‌బీఐ నూతన గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం ఉదయం ప్రకటించనున్నారు. అంతర్జాతీయ, దేశీయ రేటింగ్ ఏజెన్సీలన్నీ కూడా ఈ పాలసీలో రెపో రేటు పావు శాతం కోత ఉంటుందని అంచనా వేస్తున్నాయి. 2020 మే నెలలో ఆర్‌బీఐ చిట్టచివరిగా రెపో రేటును 0.40 శాతం తగ్గించింది.

## షాంఘై కంపెనీతో డాక్టర్ రెడ్డీస్ లైసెన్సింగ్ ఒప్పందం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అభివృద్ధి దశలో ఉన్న క్యాన్సర్ ఔషధం హెచ్‌ఎల్‌ఎక్స్ 15 అభివృద్ధి, వాణిజ్యపరమైన విడుదల కోసం షాంఘై హెన్లియస్ బయోటెక్ కంపెనీతో లైసెన్సింగ్ ఒప్పందం కుదుర్చుకున్నట్టు డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ప్రకటించింది. తమ అనుబంధ కంపెనీ డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ ఎస్ఏ ఈ ఒప్పందంపై సంతకాలు చేసినట్టు తెలిపింది. డార్జలెక్స్, డార్జలెక్స్ ఫాస్‌ప్రోలకు బయోసిమిలర్ ఔషధం ఇది. ఈ ఒప్పందం ప్రకారం ఔషధం అభివృద్ధి, తయారీ, వాణిజ్యపరమైన సరఫరా బాధ్యత హెన్లియస్‌ది. ఇందుకోసం ఆ కంపెనీ 13.16 కోట్ల డాలర్లను అందుకుంటుంది. 3.3 కోట్ల డాలర్లు నేరుగా చెల్లిస్తారు. మిగతా సొమ్ము పురోగతి ఆధారంగా దశల వారీగా చెల్లిస్తారు. ఇవి కాకుండా వార్షిక అమ్మకాల ప్రాతిపదికన హెన్లియస్ బయోటెక్‌కు రాయల్టీ కూడా లభిస్తుందని డాక్టర్ రెడ్డీస్ వెల్లడించింది.

### ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

| 7వ తేదీ | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 440 | విజయవాడ | 500 |
| వరంగల్ | 442 | గోదావరి | 452 |
| చిత్తూరు | 493 | విశాఖపట్నం | 470 |
| | | డజను గుడ్లు రూ. | 72 |

### ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 103 | విజయవాడ | 119 |
| వరంగల్ | 103 | గుంటూరు | 114 |
| కరీంనగర్ | 103 | ఒంగోలు | 114 |
| మహబూబ్‌నగర్ | 103 | చిత్తూరు | 92 |
| కర్నూలు | 103 | నెల్లూరు | 97 |
| విశాఖపట్నం | 111 | అనంతపురం | 97 |
| గోదావరి | 119 | | |

### బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

| | 24 క్యారెట్లు | 22 క్యారెట్లు | కేజీ వెండి |
|---|---|---|---|
| హైదరాబాద్ | 86,510 ▲ | 79,300 ▲ | 1,07,000 ▲ |
| విజయవాడ | 87,500 ▲ | 82,500 ▲ | 97,500 ▼ |
| విశాఖపట్నం | 84,860 ▲ | 77,790 ▲ | 95,770 ▼ |
| రాజమండ్రి | 86,510 ▲ | 79,300 ▲ | 99,000 ▲ |
| ప్రొద్దుటూరు | 85,400 ▲ | 79,910 ▲ | 96,500 ▲ |
| ముంబై | 84,613 ▼ | 77,506 ▼ | 94,762 ▼ |

# అలవోకగా ఆడేశారు..

గిల్, శ్రేయాస్, అక్షర్ హాఫ్ సెంచరీలు

భారత్ ఘనవిజయం

జడేజా, రాణాలకు మూడేసి వికెట్లు

తొలి వన్డేలో ఇంగ్లండ్ చిత్తు



గిల్ (87)

జడేజా (3/26)



శ్రేయాస్ (59)



హర్షిత్ రాణా (3/53)

**నాగ్‌పూర్:** ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను కూడా టీమిండియా అదిరే విజయంతో ఆరంభించింది. వెటరన్ జడేజా (3/26)తో పాటు అరంగేట్ర పేసర్ హర్షిత్ రాణా (3/53) బౌలింగ్‌లో ఇంగ్లండ్‌ను కట్టడి చేయగా.. ఆ తర్వాత ఛేదనలో వైస్ కెప్టెన్ గిల్ (87), శ్రేయాస్ (59), అక్షర్ (52) కీలక అర్ధసెంచరీలతో ఆకట్టుకున్నారు. దీంతో గురువారం జరిగిన ఈ తొలి వన్డేలో భారత్ మరో 11.2 ఓవర్లుండగానే 4 వికెట్ల తేడాతో బోణీ చేసింది. అలాగే సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలవగా.. రెండో వన్డే ఆదివారం కటక్‌లో జరుగుతుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌటైంది. బట్లర్ (52), బెథెల్ (51) అర్ధసెంచరీలు సాధించగా, ఓపెనర్లు సాల్ట్ (43), డకెట్ (32) ఫర్వాలేదనిపించారు. ఆ తర్వాత ఛేదనలో భారత్ 38.4 ఓవర్లలో 6 వికెట్లకు 251 పరుగులు చేసి గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా గిల్ నిలిచాడు. ఈ వన్డేలో పేసర్ హర్షిత్, ఓపెనర్ జైస్వాల్ అరంగేట్రం చేశారు.

**భారీ భాగస్వామ్యాలతో..:** ఛేదనలో భారత్ 19 పరుగులకే ఓపెనర్లు రోహిత్ (2), జైస్వాల్ (15) వికెట్లను కోల్పోయింది. కానీ బరిలోకి దిగిన గిల్, శ్రేయా‌స్‌లతో పాటు బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుగా వచ్చిన అక్షర్ పటేల్ ఇంగ్లండ్ బౌలర్లను సునాయాసంగా ఎదుర్కొన్నారు. అలాగే వీరి మధ్య భారీ భాగస్వామ్యాలు నెలకొనడం విశేషం. ఆరంభంలో గిల్ నిదానం కనబర్చినా.. శ్రేయాస్ మాత్రం టీ20 ఆటతీరును రుచి చూపించాడు. బౌలర్ ఎవరైనా అలవోకగా బౌండరీలు సాధిస్తూ స్కోరు బోర్డును పరిగెత్తించాడు. ఆర్చర్ ఓవర్‌లో రెండు వరుస సిక్సర్లు బాదిన తను కేవలం 30 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేశాడు. అందులో 44 పరుగులు బౌండరీల రూపంలోనే రావడం విశేషం. కానీ 16వ ఓవర్‌లో బెథెల్ అతడిని ఎల్బీ చేయడంతో మూడో వికెట్‌కు 94 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అయితే అతడి వికెట్ తీసిన సంబరంలో ఉన్న ఇంగ్లండ్‌కు ఆ తర్వాత చుక్కలు కనిపించాయి. శ్రేయాస్ అవుటయ్యాక గిల్ జోరు పెంచాడు. అటు కుడి-ఎడమ చేతి కాంబినేషన్ కోసం రాహుల్‌కన్నా ముందే ఐదో స్థానంలో అక్షర్‌ను బరిలోకి దించారు. తను వచ్చీ రాగానే బాదుడు ఆరంభించడంతో ఇంగ్లండ్ బౌలర్లకు దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది. 60 బంతుల్లో గిల్ హాఫ్ సెంచరీ పూర్తి చేయగా.. అక్షర్ మాత్రం 46 బంతుల్లోనే పూర్తి చేశాడు. ఈ దశలో రషీద్ వరుస ఓవర్లలో అక్షర్, రాహుల్ (2)ల వికెట్లను తీశాడు. దీంతో నాలుగో వికెట్‌కు గిల్-అక్షర్ మధ్య నెలకొన్న 108 పరుగుల శతక భాగస్వామ్యం ముగిసింది. మరోవైపు శతకం పూర్తి చేస్తాడనుకున్న గిల్‌ను 37వ ఓవర్‌లో సకీబ్ పెవిలియన్‌కు చేర్చాడు. అప్పటికి జట్టు ఇంకా 14 పరుగుల దూరంలోనే ఉంది. దీంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా జడేజా (12 నాటౌట్), హార్దిక్ (9 నాటౌట్) 68 బంతులుండగానే మ్యాచ్‌ను ముగించారు.

**ఆరంభం బాగున్నా..:** టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌కు మెరుపు ఆరంభం దక్కింది. ఓపెనర్ సాల్ట్ మాత్రం దూకుడైన ఆటతో భారత్‌ను భయపెట్టాడు. రాణా వేసిన ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లోనైతే అతడు 6,4,6,4,0,6తో 26 పరుగులను రాబట్టాడు. మరో ఎండ్‌లో డకెట్ అడపాదడపా ఫోర్లతో సహకారం అందించాడు. అయితే అత్యంత ప్రమాదకరంగా మారిన ఈ జోడీకి తొమ్మిదో ఓవర్‌లో బ్రేక్ పడింది. మూడో రన్ కోసం ప్రయత్నించిన సాల్ట్.. శ్రేయాస్ త్రోతో రనౌట్‌గా వెనుదిరగ్గా తొలి వికెట్‌కు 75 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక తర్వాతి ఓవర్‌లోనే డకెట్, బ్రూక్ (0)లను రాణా అవుట్ చేయడంతో ఒక్కసారిగా స్కోరు మందగించింది. రూట్ (19) స్వల్ప స్కోరుకే వెనుదిరిగాక బట్లర్, బెథెల్ జాగ్రత్తగా ఆడుతూ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. ఈక్రమంలో బట్లర్ 31వ ఓవర్‌లో అర్ధసెంచరీ పూర్తి చేశాడు. కానీ కాసేపటికే అక్షర్‌కు చిక్కడంతో ఐదో వికెట్‌కు 59 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత బెథెల్ కూడా అర్ధసెంచరీ పూర్తి చేసినా.. మిగతా బ్యాటర్ల నుంచి సహకారం కరువైంది. జడేజా పొదుపైన బౌలింగ్‌తో పాటు బెథెల్ వికెట్ తీశాడు. 44వ ఓవర్‌లో ఆర్చర్ 4,6,4తో 16 రన్స్‌తో అదరగొట్టాడు. కానీ మరో నాలుగు ఓవర్లలోనే జట్టు ఇన్నింగ్స్ ముగిసింది.

**1** భారత్-ఇంగ్లండ్ మధ్య జరిగిన వన్డేల్లో ఎక్కువ వికెట్లు (42) తీసిన బౌలర్‌గా జడేజా. అండర్సన్ (40)ను అధిగమించాడు.

**1** మూడు ఫార్మాట్లలోనూ అరంగేట్ర మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసిన తొలి భారత బౌలర్‌గా హర్షిత్ రాణా. అలాగే అరంగేట్ర వన్డేలో భారత్ తరపున ఒకే ఓవర్‌లో ఎక్కువ పరుగులిచ్చుకున్న (26) బౌలర్‌గానూ రాణా నిలిచాడు.

**5** అంతర్జాతీయ క్రికెట్‌లో 600 వికెట్లు పూర్తి చేసిన ఐదో భారత బౌలర్‌గా జడేజా. కుంబ్లే (953), అశ్విన్ (765), హర్భజన్ (707), కపిల్ (687) ముందున్నారు.

### విరాట్‌కు గాయం

స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గాయం కారణంగా తొలి వన్డేకు దూరమయ్యాడు. బుధవారం రాత్రి తను మోకాలి నొప్పికి గురైనట్టు కెప్టెన్ రోహిత్ టాస్ సమయంలో తెలిపాడు. అయితే అతడి గాయం తీవ్రతపై బోర్డు ఇంకా స్పందించలేదు. చాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ మూడు మ్యాచ్‌లే ఆడనుండడంతో విరాట్ తదుపరి మ్యాచ్‌లో ఉంటాడా? లేడా? అనే సందేహం వ్యక్తమవుతోంది.

### యశస్వి సూపర్ క్యాచ్

అరంగేట్ర మ్యాచ్‌లోనే యశస్వీ జైస్వాల్ అద్భుత ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్నాడు. జోరు మీదున్న ఓపెనర్ డకెట్ పదో ఓవర్‌లో పుల్ షాట్‌కు ప్రయత్నించాడు. అయితే గాల్లోకి లేచిన బంతిని మిడ్ వికెట్ నుంచి జైస్వాల్ ముందుకు పరిగెత్తుతూ డైవ్ ద్వారా రెండు చేతుల్లో ఒడిసిపట్టుకున్నాడు. అసాధ్యం అనుకున్న ఈ క్యాచ్‌ను అందుకోవడంతో ఆ తర్వాత ఇంగ్లండ్ పరుగుల వేగం తగ్గి ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది.

### స్కోరుబోర్డు

**ఇంగ్లండ్:** సాల్ట్ (రనౌట్) 43; డకెట్ (సి) జైస్వాల్ (బి) రాణా 32; రూట్ (ఎల్బీ) జడేజా 19; బ్రూక్ (సి) రాహుల్ (బి) రాణా 0; బట్లర్ (సి) పాండ్యా (బి) అక్షర్ 52; బెథెల్ (ఎల్బీ) జడేజా 51; లివింగ్‌స్టోన్ (సి) రాహుల్ (బి) రాణా 5; కార్స్ (బి) షమి 10; రషీద్ (బి) జడేజా 8; ఆర్చర్ (నాటౌట్) 21; సకీబ్ (స్టంప్) రాహుల్ (బి) కుల్దీప్ 2; **ఎక్స్‌ట్రాలు: 5; మొత్తం: 47.4 ఓవర్లలో 248 ఆలౌట్; వికెట్ల పతనం:** 1-75, 2-77, 3-77, 4-111, 5-170, 6-183, 7-206, 8-220, 9-241, 10-248; **బౌలింగ్:** షమి 8-1-38-1; హర్షిత్ రాణా 7-1-53-3; అక్షర్ పటేల్ 7-0-38-1; హార్దిక్ పాండ్యా 7-1-37-0; కుల్దీప్ 9.4-0-53-1; రవీంద్ర జడేజా 9-1-26-3.

**భారత్:** జైస్వాల్ (సి) సాల్ట్ (బి) ఆర్చర్ 15; రోహిత్ (సి) లివింగ్‌స్టోన్ (బి) సకీబ్ 2; గిల్ (సి) బట్లర్ (బి) సకీబ్ 87; శ్రేయాస్ (ఎల్బీ) బెథెల్ 59; అక్షర్ (బి) రషీద్ 52; రాహుల్ (సి అండ్ బి) రషీద్ 2; హార్దిక్ (నాటౌట్) 9; జడేజా (నాటౌట్) 12; **ఎక్స్‌ట్రాలు: 13; మొత్తం: 38.4 ఓవర్లలో 251/6; వికెట్ల పతనం:** 1-19, 2-19, 3-113, 4-221, 5-225, 6-235; **బౌలింగ్:** ఆర్చర్ 7-1-39-1; సకీబ్ 6.4-0-47-2; కార్స్ 5-0-52-0; రషీద్ 10-1-49-2; బెథెల్ 3-0-18-1; లివింగ్‌స్టోన్ 5-0-28-0; రూట్ 2-0-10-0.

# స్పోర్ట్స్

## స్టొయినిస్ షాకింగ్ నిర్ణయం!

వన్డేలకు తక్షణం వీడ్కోలు



చాంపియన్స్ ట్రోఫీకి దూరం

స్టొయినిస్

**మెల్‌బోర్న్:** గాయాలతో సతమతమవుతున్న ఆస్ట్రేలియాకు చాంపియన్స్ ట్రోఫీ (సీటీ) ముందు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ మార్కస్ స్టొయినిస్ (35) హఠాత్తుగా వన్డేలకు వీడ్కోలు పలికి అందరికీ షాకిచ్చాడు. తక్షణం తాను 50 ఓవర్ల ఫార్మాట్ నుంచి తప్పుకొంటున్నట్టు అతడు ప్రకటించడంతో ఈ నెల 19 నుంచి జరిగే సీటీకి కూడా దూరమయ్యాడు. కీలక ఆటగాళ్లు కమిన్స్, మిచెల్ మార్ష్, హాజెల్‌వుడ్ గాయాల బారిన పడడంతో ఐసీసీ మెగా టోర్నీ కోసం తగిన జట్టును ఎంపిక చేయడానికి సెలెక్టర్లు నానా తంటాలు పడుతున్నారు. ఇప్పుడు స్టొయినిస్ రిటైర్మెంట్ ప్రకటనతో అతడి స్థానంలో మరో ఆటగాడిని వెతకాల్సిన పరిస్థితి. కాగా, సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో డర్బన్ సూపర్ జెయింట్స్ తరపున ఆడుతున్నప్పుడు తొడ కండర గాయం కావడంతోనే మార్కస్ ఈ నిర్ణయం తీసుకొన్నట్టు తెలుస్తోంది. అయితే, టీ20 ఫార్మాట్‌లో కొనసాగుతానని అతడు చెప్పాడు. 2021 టీ20 వరల్డ్‌కప్, 2023 వన్డే ప్రపంచకప్ నెగ్గిన జట్లలో మార్కస్ సభ్యుడు. ఆడిన 71 వన్డేల్లో 26.69 సగటుతో 1495 పరుగులు చేసిన స్టొయినిస్.. బంతితో 48 వికెట్లు పడగొట్టాడు. 74 టీ20ల్లో 1245 పరుగులు సాధించగా.. 45 వికెట్లు కూల్చాడు. కానీ, తన పదేళ్ల కెరీర్‌లో ఒక్క టెస్ట్ కూడా ఆడలేదు.

### కమిన్స్, హాజెల్‌వుడ్ అవుట్

కెప్టెన్ కమిన్స్‌తో పాటు పేసర్ హాజెల్‌వుడ్ గాయం కారణంగా చాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యారు. కమిన్స్ కెప్టెన్సీలోనే ఆసీస్ 2023 వన్డే వరల్డ్‌కప్ సాధించిన విషయం తెలిసిందే. ఇప్పటికే మిచెల్ మార్ష్ కూడా గాయంతో ఈ టోర్నీ నుంచి వైదొలిగాడు. సీటీ కోసం జనవరి 13న ఆసీస్ ప్రకటించిన ప్రాథమిక జట్టులో ఈ నలుగురు ఉండడం గమనార్హం. అయితే ఈనెల 12 వరకు టీమ్‌లో మార్పులు చేసుకునే అవకాశం ఉండడంతో క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) కొత్తగా మరో నలుగురితో వీరి స్థానాలను భర్తీ చేయనుంది.

## సెమీస్‌కు సాకేత్ జోడీ

చెన్నై ఓపెన్ టెన్నిస్

**చెన్నై:** డిఫెండింగ్ చాంపియన్ సాకేత్ మైనేని-రామ్‌కుమార్ రామనాథన్ జోడీ చెన్నై ఓపెన్ సెమీస్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన క్వార్టర్స్‌లో సాకేత్-రామనాథన్ జంట 6-3, 6-4తో ఇగోర్ అగఫనోవ్-ఎవజెన్నీ టియుర్నేవ్‌పై నెగ్గింది. మరో క్వార్టర్స్ మ్యాచ్‌లో గెలిచిన జీవన్ నెడుంజెళియన్-విజయ్ సుందర్ ప్రశాంత్ ద్వయం కూడా సెమీస్ చేరింది.

## శ్రీలంక 229/9

ఆసీస్‌తో రెండో టెస్ట్

**గాలె:** దినేష్ చాందిమల్ (74), కుశాల్ మెండిస్ (59 బ్యాటింగ్) అర్ధ శతకాలతో ఆదుకొన్నా.. ఆస్ట్రేలియా బౌలర్లు శ్రీలంకను భారీ స్కోరు చేయకుండా అడ్డుకొన్నారు. దీంతో గురువారం ఆరంభమైన రెండో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో లంక 9 వికెట్లకు 229 పరుగులు చేసింది. కెరీర్‌లో ఆఖరి టెస్ట్ ఆడుతున్న దిముత్ కరుణరత్నె (36), రమేష్ మెండిస్ (28) ఫర్వాలేదనిపించారు. మిచెల్ స్టార్క్, లియోన్ చెరో 3 వికెట్లు పడగొట్టారు.

## బీచ్ వాలీబాల్‌లో ఆంధ్రకు స్వర్ణం

● బాక్సింగ్‌లో తెలంగాణకు కాంస్యం

**హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి):** డెహ్రాడూన్‌లో జరుగుతున్న జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ నాలుగో పసిడి పతకం కైవసం చేసుకుంది. బీచ్ వాలీబాల్ ఫైనల్లో కె.మణికంఠ రాజు-ఎల్. సాయి ద్వయం 25-23, 21-19తో తమిళనాడు జోడీపై నెగ్గి, విజేతగా నిలిచింది. ఇక బాక్సింగ్ 91 ప్లస్ కిలోల విభాగంలో తెలంగాణ బాక్సర్ అబ్దుల్ జావేద్‌కు కాంస్యం లభించింది.

## 'ద హండ్రెడ్' జట్టును కొన్న 'సన్‌రైజర్స్'

**లండన్:** సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ 'ద హండ్రెడ్' లీగ్‌లో జట్టును కొనుగోలు చేసింది. 'నార్తర్న్ సూపర్ చార్జర్స్' జట్టులో పూర్తి 100 శాతం వాటాను రూ. 1086 కోట్లకు దక్కించుకుంది. తద్వారా ఈ లీగ్ జట్టును సొంతం చేసుకున్న మూడో ఐపీఎల్ ఫ్రాంచైజీగా హైదరాబాద్ నిలిచింది. ఓవల్ ఇన్విన్సిబుల్స్ జట్టులో 49 శాతం వాటాను రూ.645 కోట్లకు ముంబై ఇండియన్స్, మాంచెస్టర్ ఒరిజినల్స్ ఫ్రాంచైజీలో 70 శాతం వాటాను రూ.882 కోట్లకు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టు ఇప్పటికే చేజిక్కించుకున్నాయి.


## ఆసియా వింటర్ గేమ్స్‌కు చంద్ర

**హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి):** ఆసియా వింటర్ గేమ్స్‌లో పాల్గొనే భారత బృందంలో విశాఖపట్నం స్కేటర్ దండ చంద్రమౌళికి చోటు లభించింది. చైనాలోని హర్బిన్ నగరంలో ఈనెల 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరగనున్న ఈ పోటీల్లో భారత్ నుంచి మొత్తం 12 మంది స్కేటర్లు పాల్గొంటున్నారు.

## బ్యాడ్మింటన్‌లో కొత్త స్కోరింగ్ విధానం

ఆరు నెలలపాటు ప్రయోగాత్మకంగా అమలు

**న్యూఢిల్లీ:** బ్యాడ్మింటన్‌లో కొత్త స్కోరింగ్ విధానాన్ని తీసుకురావాలని అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) నిర్ణయించింది. 3x15 పేరిట నూతన పద్ధతిని ఎంపిక చేసిన టోర్నమెంట్లలో ఆరు నెలలపాటు వచ్చే ఏప్రిల్ నుంచి అమలు చేయనుంది. ప్రస్తుత స్కోరింగ్ విధానంలో 21 పాయింట్లతో బెస్టాఫ్ త్రీ గేమ్‌లు (3x21) నిర్వహిస్తున్నారు. అలా కాకుండా బెస్టాఫ్ త్రీ గేమ్‌లు 15 పాయింట్లతో జరుగుతాయి.




# నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం నాడు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల పరిణామాలు, అమెరికా బాండ్ల రాబడి తగ్గుముఖం పట్టడం వంటి పాజిటివ్ సంకేతాలు ఉన్నప్పటికీ, మన మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ నిర్ణయాలు శుక్రవారం నాడు వెల్లడి కానున్నాయి. ఈ సారి వడ్డీ రేట్లు తగ్గించేఅవకాశం ఉందన్న అంచనాలతో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. సెన్సెక్స్ 213.12 పాయింట్ల నష్టంతో 78058.16 వద్ద, నిఫ్టీ 92.95 పాయింట్ల నష్టంతో 23603.35 వద్ద ముగిశాయి. హైదరాబాద్‌లో 24 క్యారట్ల బంగారం 10 గ్రాముల ధర 240 రూపాయలు పెరిగి 84,870 రూపాయలు, 22 క్యారట్ల బంగారం 10 గ్రాముల ధర 220 రూపాయలు పెరిగి 77,798 రూపాయలు, వెండి కిలో ధర 95,740 రూపాయలుగా ఉన్నాయి.

### లాభపడిన షేర్లు

సిప్లా, అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, గ్రాసిం ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, విప్రో, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు లాభపడ్డాయి.

### నష్టపోయిన షేర్లు

ట్రెంట్, భారత్ ఎలక్ట్రానిక్స్, టైటాన్ కంపెనీ, ఎన్‌టీపీసీ, ఓఎన్‌జీసీ, ఎస్‌బీఐ, ఐటీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐచర్ మోటార్స్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, అపోలో ఆస్పటల్స్, హీరో మోటోకార్ప్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఆటో, ఎల్ అండ్ టీ, హిండాల్కో ఇండస్ట్రీస్, కోల్ ఇండియా, హిందుస్థాన్‌యూనిలీవర్, సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఫిన్‌సర్వ్, టీసీఎస్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టపోయాయి.

# అదరగొట్టిన ఎస్‌బీఐ




- క్యూ3లో నికర లాభం 84 % వృద్ధి
- 16,891కోట్లుగా నమోదు
- 4% పెరిగిన వడ్డీ ఆదాయం

**ముంబై :** ప్రభుత్వ రంగం లోని ఎస్‌బీఐ మూడో త్రైమాసి కంలో నిక ర లాభం 84.32 శాతం వృద్ధిని నమోదు చేసింది. బ్యాంక్ మూడో త్రైమాసికంలో 16,891 కోట్ల రూపా యల లాభాన్ని ఆర్జించింది. నికర వడ్డీ ఆదాయం 4.09 శాతం పెరిగి, 41,446 కోట్లుగా ఉన్నాయి. దేశంలోనే అతిపెద్ద బ్యాంక్‌గా ఉన్న ఎస్‌బీఐ నిరర్ధక ఆస్తులు (ఎన్‌పీఏ) 2.07 శాతంగా నమోదైనట్లు బ్యాంక్ తెలిపింది. గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో వచ్చిన 9,163 కోట్ల నికర లాభంతో పోల్చితే ఈ సారి 84.32 శాతం వృద్ధిని నమోదు చేసింది. రెండ త్రైమాసికంలో నమోదైన 18,331 కోట్ల రూపాయల నికర లాభంతో పోల్చితే మాత్రం 8 శాతం క్షీణత నమో దు చేసింది. బ్యాంక్ క్రెడిట్ వృద్ధి 13.49 శాతంగా ఉంది. దేశీయ అడ్వాన్స్‌లు 14.06 శాతం పెరిగా యి. బ్యాంక్ స్థూల అడ్వాన్స్‌లు 40 లక్షల కోట్లకు చేరాయి. మొత్తం బ్యాంక్ డిపాజిట్లు 9.81 శాతం పెరిగాయి. ఈ త్రైమా సికంలో బ్యాంక్ మొత్తం ఈ త్రైమా సికంలో ఆదాయం 1,28, 467.39 కోట్లుగా ఉంది.

## బడ్జెట్‌లో మధ్యతరగతికి
# అందని బెనిఫిట్స్

**న్యూఢిల్లీ:** బడ్జెట్‌లో ఆదాయ పన్ను పరిమితిని 12 లక్షలకు పెంచడం ఒక్కటే మధ్య తరగతి వారికి ఊరట కలిగించే అంశంగా ఉంది. బడ్జెట్ నుంచి మధ్యతరగతి వారు ఆశించిన ప్రధానమైన మూడు అంశాల్లో మాత్రం వారికి తీవ్ర నిరాశనే మిగిలింది. 12 లక్షల వరకు ఆదాయ పన్ను లేకపోవడం వల్ల మధ్యతరగతి వారికి అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉంది. దీని వల్ల వీరు వినియోగాన్ని పెంచే వీలు కలుగుతుంది. వినిమయం పెరిగితే ఆ మేరకు ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుంది. అయితే అదే సమయంలో మధ్య తరగతి కోరుకుంటున్న కొన్ని ముఖ్యమైన అంశాలు మాత్రం బడ్జెట్‌లో లేకపోవడం నిరాశపరిచిందని ఆర్ధిక నిపుణులు అభిప్రాయప డుతున్నారు.

### మెడికల్ ఇన్సూరెన్స్‌పై మినహాయింపులు...

ప్రస్తుతం మన దేశంలో కూడా వైద్య ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయి. సగటు మధ్యతరగతి ప్రజలు ఆసుపత్రి బిల్లుల చూసి ఆందోళన చెందుతున్నారు. ఖరీదైన వైద్య సేవలు పొందడంలోనూ చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇది వారికి తలకుమించిన ఆర్ధిక భారంగా మారుతోంది. పెరుగుతున్న మెడికల్ బిల్లుల ఖర్చులను తట్టుకునేందుకు తనకు, తన కుటుంబానికి తగిన ఇన్సూరెన్స్ కవరేజీ కలిగి ఉండడం తప్పనిసరిగా మారుతోంది.

కేంద్ర ప్రభు త్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్‌లో 5 లక్షల వర కు మెడికల్ ఇన్సూరెన్స్ కవరేజీ లభిస్తుంది. ఇది ఎక్కువగా పేదలకే ఉపయోగపడుతోంది. సీనియర్ సిటిజన్లు కూడా ఇది ప్రయోజకరంగా ఉంది. ఉద్యోగులు చాలా మంది యాజమాన్యలు కల్పిస్తున్న మెడికల్ ఇన్సూరెన్స్‌పై ఆధారపడుతున్నారు. స్వయం ఉపాధి పొందుతున్న వారు. ఇతరులు మెడికల్ ఇన్సూరెన్స్ కవరేజీ తీసుకోవాల్సిన తప్పనిసరి పరిస్థితి ఉంది. దేశంలో ప్రతి ఒక్కరికి మెడికల్ ఇన్సూరెన్స్ కవరేజీ ఉండాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ రంగంలోకి 100 శాత ఎఫ్‌డీఐని అనుమతి ఇచ్చింది.

మెడికల్ ఇన్సూరెన్స్ తీసుకునే వారు చెల్లించే ప్రీమియంను ఆదాయ పన్నులో డిడక్షన్ చేసుకునే వెసులుబాటు ఉండేది. ఇది ప్రస్తుతం కేవలం పాత పన్ను విధానంలో మాత్రమే అనుమతి ఇస్తున్నారు. కొత్త పన్ను విధానంలో ఈ తరహాలోఉండే ఎలాంటి డిడక్షన్లను అనుమతి ఇవ్వడంలేదు. పన్ను పరిధిని 12 లక్షలకు పెంచినప్పటికీ, మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియం డిడక్షన్ సదుపాయం లేకపోవడం మధ్య తరగతి వారిని తీవ్ర నిరాశకు గురి చేస్తోంది.




### ఎన్‌పీఎస్ కంట్రిబ్యూషన్‌పై....

నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)కు ఉద్యోగుల విషయంలో వారి వేతనంలో 14 శాతం వరకు పన్ను చెల్లింపుదారులకు కొత్త పన్ను విధానంలో మినహాయింపు ఇచ్చారు. అయితే స్వయం ఉపాధి పొందుతన్న వ్యక్తులకు, ప్రొఫెషనల్స్‌కు, వ్యాపారులకు మాత్రం కొత్త పన్ను విధానంలో బెనిఫిట్‌ను ఇవ్వలేదు. ఇలాంటి వారు తమ రిటైర్మెంట్ ప్లానింగ్‌లో భాగంగా ఎన్‌పీఎస్‌కు కంట్రిబ్యూష న్ అందించినప్పటికీ డిడక్షన్ సదుపాయం కల్పించలేదు. పాత పన్ను విధానంలో ఎన్‌పీఎస్‌కు చేసే కంట్రిబ్యూషన్‌కు 80సీ కింద డిడక్షన్ సదుపాయం ఉంది. ప్రైవేట్ రంగంలో ఉన్న ఉద్యోగులు తమ రిటైర్‌మెంట్ ప్లానింగ్‌లో భాగంగా ఎన్‌పీఎస్‌లో పాల్గొనేలా ఈ మినహాయింపు ఇచ్చారు. దీన్ని మరింత ముందుకు తీసుకుపో వడానికి కొత్త పన్ను విధానంలోనూ ఈ సదుపాయం కల్పించాల్సి ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### సవరించిన రిటర్న్‌ల కోసం

ప్రస్తుతం వ్యక్తులు సంబంధిత అసెస్‌మెంట్ సంవత్సరానికి సంబంధించి రిటర్న్‌లు దాఖలు చేసేందుకు డిసెంబర్ 31 వరకు గడువు ఉంటుంది. ఇలా గడువు ఉండడం వల్ల విదేశాల్లో చెల్లించిన పన్ను క్రెడిట్ (ఎఫ్‌టీసీ)ని క్లెయిమ్ చేయాల్సిన వ్యక్తులకు సవాల్‌గా మారనుంది. చాలా దేశాల్లో డిసెంబర్ 31 తరువాతే తుది పన్ను లాయబులిటీని ఖరారు చేస్తారు. అందువల్ల డిసెంబర్ 31 లోగానే క్లెయిమ్ దాఖలు చేయడం ఆతరణాత్మకంగా సాధ్యం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మన దేశం చాలా దేశాలతో పన్ను ఒప్పందాలపై సంతకాలు చేసినప్పటికీ రిటర్న్‌లను దాఖలు చేయడంలో సమయ పరిమితిల కారణంగా పన్ను చెల్లింపుదారులు భారత్‌లో తమ చట్టబద్దమమైన ఎఫ్‌టీసీని క్లెయిమ్ చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఇది అంతకు ముందున్న సమయం మార్చి 31 వరకు తిరిగి పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ అంశంపై బడ్జెట్లో ఎలాంటి ఊరట లభించలేదు.



# రూపాయి భారీ పతనం

**ముంబై :** డాలర్‌తో పోల్చితే రూపాయి పతనం మరింత వేగంగా కొనసాగుతోంది. గురువారం నాడు ఇతర ఆసి యా దేశాలతో పోల్చితే భారత్ కరెన్సీ విలువ అత్యధి కంగా పడిపోయింది. ఈ రోజు 14 పైసలు పతనమైన రూపాయి విలువ 87.64 రూపాయలుగా ఉంది. ఈ సంవత్సరం జనవరి 1వ తేదీన డాలర్‌తో మారకం విలువ 85.61 రూపాయలుగా ఉన్న విలువ క్రమంగా పడిపోతూ వస్తోంది. ఇంత తక్కువ కాలంలోనే రూపాయి విలువ ఇంతలా ఏనాడు పతనం కాలేదని ఆర్థిన నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికా డాలర్ ఇండెక్స్ బలపడడంతో దాదాపు అన్ని దేశాల కరెన్సీలు బలహీనప డుతున్నాయి. ఆసియా దేశాల్లో ఇండియన్ కరెన్సీనే అత్యధికంగా పతనమైనమైంది. కేవలం పది రోజుల్లోనే డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ 2 రూపాయలకు పైగా పనతనమైంది. జనవరి 29న రూపాయి విలువ 86.58 రూపాయలు, జనవరి 30న 86.64 రూపాయలు, రూపాయ లు, ఫిబ్రవరి 3న 86.69 రూపాయలు, ఫిబ్రవరి 4న 86.96 రూపాయ లు, ఫిబ్రవరి 5న 87.11 రూపాయలు, ఫిబ్రవరి 6న 87.54 పైసలు గా ఉంది. మన స్టాక్‌మార్కెట్ల నుంచి ఎఫ్‌ఐఐలు భారీగా తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం కూడా రూపాయి పతనానికి ప్రధాన కారణంగా ఉంది. ట్రంప్ అనుసరి స్తున్న వాణిజ్య విధానాలు కూడా రూపాయి విలువపై ప్రభావం చూపుతున్నాయి. అమెరి కా బాండ్ల రాబడి పెరుగుతుండడంతో మన మార్కెట్ల నుంచి ఎఫ్‌ఐఐలు తమ పెట్టుబ డులను తరలించు కుపోతున్నారు. రూపా యల పతనంతో అనేక రంగాలపై దీని ప్రభావం తీవ్రంగా పడుతోం ది. ప్రధానంగా చమురు దిగుమ తులు వ్యయం భారీగా పెరుగుతోంది. ప్రభు త్వంతో పాటు, కంపెనీల విదేశీ రుణ భారం, వడ్డీ భారం కూడా పెరుగు తోంది. రూపాయి పతనం ఇప్పట్లో ఆగేలా లేదని ఆర్థిన నిపుణులు అభిప్రాపడు తున్నా రు. కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బీఐ దీనిపై తగిన చర్యలు తీసు కోవాలని కూడా నిపు ణులు సూచిస్తున్నారు.

## టీసీఎస్ సీనియర్ ఉద్యోగులకు
# వేరియబుల్ పేలో కోత

**ముంబై :** ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) సీనియర్ ఉద్యోఉల వేరిబుల్ పేతలో కోత పెట్టింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి చెల్లించాల్సిన వేరియబుల్ పేలో కోత విధించింది. వర్క్ ఫ్రమ్ ఆఫీస్ నిబంధనలు పాటించినప్పటికీ చెల్లించాల్సిన మొత్తాన్ని తగ్గించింది. ఇలా చేయడం ఇది వరుసగా రెండో త్రైమాసికం. జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో కొందు ఉద్యోగులు త్రైమాసిక వేరియబుల్ పే అలవెన్స్ కింద 20-40 శాతం మాత్రమే అందుకున్నట్లు వార్తలు వచ్చాయి. కొందరికి పూర్తిగా చెల్లించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో చెల్లించిన 70 శాతంతో పోలిస్తే ఈ మొత్తం చాలా తక్కువని పలువురు ఉద్యోగులు చెప్పారు. త్రైమాసిక వేరియబుల్ పే అలవెన్స్ (క్యూవీపీ) కింద తనకు 54 వేల రూపాయలు రావాల్సి ఉండగా, గత త్రైమాసికంలో కేవలం 21 వేలు, ఈ త్రైమాసికంలో 16 వేలు మాత్రమే చెల్లించాలరని ఒక ఉద్యోగి ఆవేదన వ్యక్తం చేఫశారు. 70 శాతం మంది సీనియర్ ఉద్యోగులకు వంద శాతం క్యూవీపీ చెల్లింపులు జరిగాయని, 30 శాతం మంది సీనియర్ ఉద్యోగులకు మాత్రం పనితీరు ఆధారంగా వేరియబుల్ చేసినట్లు మరో ఉద్యోగి పేర్కొన్నారు. ఉద్యోగులను కార్యాలయాలకు రప్పించడంలో భాగంగా టీసీఎస్ వేరియబుల్ పే నిబంధనల్లో గతేడాది మార్పులు చేసింది. వేరియబుల్ పేను ఆఫీస్ హాజరుతో ముడిపెట్టింది. ఎవరైతే 60 శాతం కంటే తక్కువ ఆఫీస్‌కు హాజరవుతారో వారికి ఎలాంటి చెల్లింపులు ఉండవని టీసీఎస్ స్పష్టం చేసింది. 60-75 శాతం ఉన్న వారికి 50 శాతం, 75-85 శాతం ఉన్న వారికి 75 శాతం, 85 శాతం కంటే ఎక్కువ హాజరుంటేనే పూర్తి వేరియబుల్ పే అందుకొనేందుకు అర్హులుగా పేర్కొంది. వర్క్ ఫ్రమ్ ఆఫీస్ నిబంధనలు పాటించినప్పటికీ, వేరియబుల్‌లో సీనియర్ ఉద్యోగులకు కోత పెట్టినట్లు ఉద్యోగులు చెబుతున్నారు.







# ఫేక్ యాప్స్‌తో జాగ్రత్త

ఫేక్ యాప్స్‌తో అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసీ) పాలసీదారులకు సూచించింది. తమ పేరు మీద నకిలీ యాప్స్ సర్క్యులేట్ అవుతున్నట్లు సంస్థ దృష్టికి రావడంతో పబ్లిక్ అడ్వైజరీని జారీ చేసింది. ఇలాంటి యాప్స్‌ను నమ్మవద్దని ఎల్‌ఐసీ కోరింది. ఎల్‌ఐసీ ఇండియా పేరుతో కొన్ని నకిలీ మొబైల్ అప్లికేషన్లు చలామణి అవుతున్నట్లు సంస్థ దృష్టికి వచ్చిందని, పాలసీదారులు, కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలని కోరింది. ఎల్‌ఐసీ ఇండియా అధికారిక వెబ్‌సైట్, ఎల్‌ఐసీ డిజిటల్ యాప్, ఎల్‌ఐసీ వెబ్‌సైట్ ద్వారా లావాదేవీలు జరపాలని కోరింది. ఇతర మార్గాల ద్వారా చేసే చెల్లింపులకు ఎల్‌ఐసీ బాధ్యత వహించదని స్పష్టం చేసింది. ఎల్‌ఐసీ అధికారిక యాప్‌ను గుర్తించడంలో ఇబ్బందులు ఎదురైతే, వెబ్‌సైట్‌లోకి వెళ్లి సంబంధిత లింక్‌పై క్లిక్ చేసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించింది.

## ఐపీవోకు ఉయ్ వర్క్ ఇండియా

**ముంబై :** ప్రీమియం ప్లెక్సిబుల్ వర్క్ స్పేస్ ఆపరేటర్ ఉయ్ వర్క్ ఇండియా ఐపీఓకి రానుంది. ఈ మేరకు సెబీకి దరఖాస్తు చేసుకుంది. ఐపీఓలో భాగంగా 4,37,53,952 ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధానంలో విక్రయించనుంది. ఇందులో ప్రమోటర్ సెల్లింగ్ షేర్ హోల్డర్లయిన ఎంబసీ బిల్డ్‌కాన్‌ఎల్‌ఎల్‌పీ 3,34,58,659 షేర్లను, ఇన్వెస్టర్ సెల్లింగ్ షేర్ హోల్డర్ ఏరియల్ వే టెనెంట్ లిమిటెడ్ 1,02,95,293 షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధానంలో విక్రయించనున్నాయి. ఉయ్ వర్క్ ఇండియా చిన్న, మధ్యతరహా, భారీ స్థాయి సంస్థలు, స్టార్టప్‌లు, వ్యక్తులకు సరళతరమైన వర్క్‌స్పేస్‌ను అందిస్తోంది.

# ట్రంప్ మరో నిర్వాకం

**40 వేల మంది ఉద్యోగులు ఔట్**

**బై ఔట్ ప్యాకేజీలో 8 నెలల జీతం ఆఫర్**



**వాషింగ్టన్ :** అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల కోత విషయంలో ట్రంప్ ప్రభుత్వం వ్యూహం ఫలిస్తోంది. ఆ ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ (ఓపీఎం) ఇచ్చిన బై అవుట్ ఆఫర్ గడువు అమెరికా కాలమానం ప్రకారం గురువారంతో ముగియనుంది. దీంతో ఇప్పటికే 40,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ ఉద్యోగాలకు రాజీనామా చేసేందుకు అంగీకరించారు. ఈ విషయాన్ని ఓపీఎం ధృవీకరించింది. ట్రంప్ కార్యవర్గం అంచనా కంటే ఈ సంఖ్య చాలా తక్కువని, భవిష్యత్‌లో పెరుగుతుందని ఓపీఎం తెలిపింది. బై అవుట్ ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి ఒక మెమో వెలువడింది. ఈ మేరకు ఒక ఈ మెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాలు వదులుకుంటే ఎనిమిది నెలల జీతం ఇస్తామని ఇందులో పేర్కొన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలోపు ఓ నిర్ణయానికి రావాలని అందులో కోరారు. దీనిని ఎంచుకొన్న వారికి సెప్టెంబర్ వరకు పని చేయకుండానే జీతం పొందవచ్చని ప్రకటించినా దీనిపై ఎలాంటి హామీ లేదని ఉద్యోగ సంఘాలు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆఫర్‌ను 10-15 శాతం మందికి ఎంపిక చేసుకోవచ్చని ట్రంప్ కార్యవర్గం అంచనా వేసింది. ఇది విజయవంతమైతే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకు తగ్గవచ్చని భావిస్తున్నారు. ఒకవైపు ఫెడరల్ నిధులు, రుణాలను నిపివేసిన సమయంలో ఈ వార్త బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. చాలా స్థానిక సంస్థల ప్రభుత్వాలు, నాన్ ప్రాపిట్ సంస్థలపై దీని ప్రభావం ఉండనుంది. అత్యధిక మంది ప్రభుత్వ ఏజెన్సీలను పునర్ వ్యవస్థీకరించి, తగ్గించి మార్పులు చేయవచ్చని భావిస్తున్నారు. తాజాగా రాజీనామాను ఎంచుకున్న వారు మొత్తం ఉద్యోగుల్లో 2 శాతానికి సమానం. పౌర విధుల్లో పని చేస్తున్న వారు మాత్రం దీనికి అర్హులు. అమెరికా సైన్యం, పోస్టల్ సర్వీస్, ఇమిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ నేషనల్ సెక్యూరిటీ, పబ్లిక్ సేఫ్టీ వంటి విభాగాల్లో మినహాయింపులు ఉన్నాయి. గత సంవత్సరం చివరికి అమెరికాలో 30 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దేశం మొత్తం ఉద్యోగుల్లో ఇది 1.9 శాతానికి సమానం.

# సబ్ కా సాథ్ కాంగ్రెస్‌కు అర్థం కాదు

## వారి నుంచి సబ్‌కా వికాస్ ఆశించడం పెద్దతప్పు

- అంబేద్కర్‌ను వ్యతిరేకించారు, అవమానించారు.. భారతరత్న ఇవ్వలేదు
- ఓట్ల కోసమే జై భీమ్ నినాదాలు
- కాంగ్రెస్‌ది ఫ్యామిలీ ఫస్ట్ సిద్ధాంతం
- నా పాలసీ నేషన్ ఫస్ట్
- అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నాం
- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు సముచిత ప్రాధాన్యమిస్తున్నాం
- రాజ్యసభలో ప్రధాని మోడీ ప్రసంగం కాంగ్రెస్‌పై ధ్వజం

**న్యూఢిల్లీ:** సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటే కాంగ్రెస్‌కు అర్థంకావట్లేదని ప్రధాని మోడీ ఎద్దేవా చేశారు. గురువారం ఎగువసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధాని ప్రసంగించారు. రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా ఉందని కొనియాడారు. అది మనందరికీ ముంగుకు సాగే మార్గాన్ని చూపించిందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెహ్రూ పాలన నుంచి యూపీఏ హయాం వరకు చోటుచేసుకున్న పరిణామాలపై విరుచుకుపడ్డారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాసిన చరిత్ర కాంగ్రెస్‌దని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించేది. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ కాలరాసింది. సామాజిక సంస్కర్తపట్ల దారుణంగా ప్రవర్తించింది. అంబేడ్కర్‌ను కాంగ్రెస్ ఎన్నడూ గౌరవించలేదు. ఆయన్ను ఓడించేందుకు కుట్రలు చేసింది. కానీ ఇప్పుడు ఓట్ల కోసం జై భీమ్ నినాదాలు చేస్తోంది. కాంగ్రెస్ రంగులు మార్చే పార్టీ.. ఎస్సీ, ఎస్టీల ఆర్ధిక వెనుకబాటును తొలగించాలని అంబేడ్కర్ చెప్పారు. కానీ కాంగ్రెస్ ఆపని చేయలేక పోయింది. ప్రతీదానికి డాక్యుమెంట్ ఎవిడెన్స్ ఉన్నాయి. వాటిని ధ్రువీకరించొచ్చు. ఎన్నికల్లో బాబాసాహెబ్‌ను ఓడించేందుకు కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేయాలో అన్నీ చేసింది. ఏ అవకాశాన్ని వదిలిపెట్టలేదు. భారతరత్నకు ఆయన అర్హుడని ఎప్పుడూ భావించలేదు అని మోడీ ధ్వజమెత్తారు.

సబ్‌కా సాత్ కాంగ్రెస్‌కు సాధ్యంకాదు. సబ్‌కా వికాస్ అనేది కాంగ్రెస్‌కు అర్థంకాని విషయం. వారినుంచి సబ్‌కా సాత్, సబ్ కా వికాస్ ఆశించడం పెద్దతప్పు. అది వారిఆలోచనలకు అతీతమైనది. వారి రోడ్‌మ్యాప్‌కు కూడా సరిపోదు. ఎందుకంటే అదొక పెద్దపార్టీ. ఒక రాజవంశానికి అంకితమైన పార్టీ.. అందుకే సబ్ కా సాత్ వారికి సాధ్యంకాదు అని మోడీ విమర్శించారు. అబద్ధాలు.. మోసం, బుజ్జగింపు, పక్షపాతం కలిస్తే కాంగ్రెస్ మోడల్ అవుతుంది. కానీ మాకు దేశమే తొలి ప్రాధాన్యం. అందుకే ప్రజలు అభివృద్ధి మోడల్‌కు మద్దతిచ్చారు. మమ్మల్ని మూడుసార్లు ఆశీర్వదించారు. ఎన్డీయే ప్రభుత్వానికి అందరినీ సంతృప్తిపరిచే మోడల్. ప్రజల సంక్షేమం కోసం వనరులను గరిష్టంగా ఉపయోగించుకోవడమే మా ప్రయత్నం అని మోడీ చెప్పారు. తమ ప్రభుత్వ దృష్టి 'తుష్టికరణ్' కంటే 'సంతుష్టికరణ' (సంతృప్తి)పైనే ఉందని ఉద్ఘాటించారు. నేను చాలా గర్వంగా చెబుతున్నాను... ఐదు నుండి ఆరు దశాబ్దాలుగా, ప్రజలకు ప్రత్యామ్నాయ నమూనా లేదు. 2014 తర్వాత దేశం ఒక కొత్త మోడల్‌ను చూసింది. ఇది బుజ్జగింపుపై ఆధారపడదు. కానీ 'సంతుష్టికరణ (అందరి సంతృప్తి)కు ప్రాధాన్యం ఇస్తుందన్నారు.

మా ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్‌తో వెనుకబడిన వర్గాల జీవితాలను మెరుగుపరిచే ప్రయత్నం చేస్తోంది.



విశ్వకర్మ యోజనతో చేతివృత్తులవారి అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం. కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన పేదలను గౌరవిస్తున్నాం. పేదల అభివృద్ధే మా ప్రథమ ప్రాధాన్యం. కేవలం అర్హులకే లబ్ధి చేకూరేలా పథకాలను రూపొందించి అమలుచేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలను బలోపేతం చేస్తున్నాం. ఓబీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇవ్వలేదు. మేం వచ్చాక వారి డిమాండ్ నెరవేర్చాం. ఆర్థికంగా వెనుకబడిన పేదలకు 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇచ్చాం. దివ్యాంగుల గురించి మిషన్‌మోడ్‌లో పనిచేస్తున్నాం. దివ్యాంగుల కోసం ఎన్నో రకాల పథకాలు చేపట్టాం. ట్రాన్స్‌జెండర్స్‌కి రాజకీయాల్లో అవకాశం కల్పిస్తున్నాం. చరిత్రాత్మకమైన నారీశక్తి వందన్‌ను చట్టం తీసుకొచ్చాం అని మోడీ వెల్లడించారు. దేశానికి ఎదురయ్యే సమస్యలను తెలివిగా పరిష్కరించుకోవాలి. ఎప్పుడూ దేశ ప్రగతి గురించే మా ఆలోచనలు. గత పదేళ్లుగా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామని ప్రధాని వ్యాఖ్యానించారు.

# మహీంద్రా ఎక్స్‌ఈవీ9ఈ, బీఈ6 బుకింగ్స్ ప్రారంభం

**ముంబై :** మహీంద్రా అండ్ మహీంద్రా ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కార్లు ఎక్స్‌ఈవీ 9ఈ, బీఈ6 బుకింగ్స్ ఫిబ్రవరి 14 నుంచి ప్రారంభిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ రెండు కార్లలో మొత్తం 9 వేరియం ట్స్‌ను కంపెనీ తీసుకు వచ్చింది. మార్చి మధ్య నుంచి కొన్ని వేరియంట్స్, జూన్, ఆగస్టు మధ్యలో మరికొన్ని వేరియంట్స్ డెలివరీలు ఉంటాయని కంపెనీ తెలిపింది. బీఈ6 కారులో ప్రారంభ ధర 18.90 లక్షల నుంచి 26.90 లక్షల వరకు అందుబాటులో ఉన్నాయి. ఇందులో మొదటి ఐదు వేరియంట్స్‌ల 59 కిలోవాట్ అవర్ బ్యాటరీ ప్యాక్ ఉంటుంది. హై ఎండ్ కారులో 79 కిలోవాట్ అవర్ బ్యాటరీ ప్యాక్ ఉంటుంది. ఎక్స్‌ఈవీ 9ఈ కారులో నాలుగు వేరియంట్స్ ఉన్నాయి. ఈ కారులోనూ బ్యాటరీ ప్యాక్స్ బీఈ6 మాదిరిగానే ఉంటాయి. ధర మాత్రం ఎక్స్‌ఈవీ 9ఈ ప్రారంభ ధర 21.90 లక్షల నుంచి 30.50 లక్షల వరకు లభిస్తాయి. ఈ రెండు కార్లలో హైఎండ్ మోడల్స్ ఈ మార్చి మధ్య నుంచి డెలివరీలు ఉంటాయని తెలిపింది. మిగిలినవి జులై, ఆగస్టు నెలల్లో ఉంటాయి.



## లలితా జ్యువెల్లరీ 60వ షోరూమ్
### 8న ఖమ్మంలో గ్రాండ్ ఓపెనింగ్



**హైదరాబాద్ :** ప్రముఖ గనల షోరూమ్ లలితా జ్యువెల్లరీ ఖమ్మంలో తన 60వ షోరూమ్‌ను ప్రారంభించనుంది. ఈ నెల 8వ ఖమ్మంలో సంస్థ కొత్త షోరూమ్‌ను ప్రారంభి స్తోంది. ఈ సందర్భంగా కొత్త స్కీమ్‌ను ప్రారంభిస్తోంది. తయారీ ధరలకే బంగారం, వజ్రాభరణాలను అందించ నున్నట్లు తెలిపింది. సంస్థ దక్షణ భారత్ వ్యాప్తంగా ప్రముఖ పట్టణాలు, నగరాల్లో షోరూమ్‌లను ప్రారంభిం చినట్లు తెలిపింది. షోరూమ్‌ను ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి బల్లు బట్టి విక్రమార్క ప్రారంభిస్తారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, నగర మేయర్ నీరజ తదితరులు పాల్గొంటారు.

## ఐపీవోకు అట్లాంటా ఎలక్ట్రికల్స్

**ముంబై :** పవర్, ఆటో, ఇన్వెర్టర్ డ్యూటీ ట్రాన్స్‌ఫార్మర్ల తయారీలో అగ్రశ్రేణి సంస్థల్లో ఒకటైన అట్లాంటా ఎలక్ట్రికల్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకు రానుంది. ఈ మేరకు సెబీకి దరఖాస్తు చేసుకుంది. భారత్‌లో 200 మెగా హోల్ట్ యాంప్, 220 కిలోవోల్ట్‌ల వరకు సామర్ధ్యాలు ఉండే ట్రాన్స్‌ఫార్మర్లను తయారు చేస్తున్న అతి కొద్ది సంస్థల్లో అట్లాంటా ఎలక్ట్రికల్స్ ఒకటి. ఐపీఓలో 400 కోట్ల వరకు పేర్లను తాజాగా జారీ చేయనుంది. 38,10,895 వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధానంల విక్రయించనున్నారు. అర్హతకలిగిన ఉద్యోగులకు కూడా షేర్లలో కొంత భాగాన్ని రిజర్వ్ చేయనున్నారు. ఒక్కో షేరు ముఖ విలువ 2 రూపాయలుగా ఉంటుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను రుణాలు చెల్లింపు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు, ఇతర సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు కంపెనీ తెలిపింది.

## 12న హెక్సావేర్ టెక్నాలజీస్ ఐపీవో

**ముంబై:** హెక్సావేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ పబ్లిక్ ఆఫర్ ఫిబ్రవరి 12న ప్రారంభమై 14న ముగుస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ ఫిబ్రవరి 11న ఉంటుంది. ఐపీఓలో ఒక్కో షేరు ధరను 674 నుంచి 708 రూపాయలుగా నిర్ణయించారు. ఇన్వెస్టర్లు కనీసం 21 ఈక్విటీ షేర్లకు బిడ్డింగ్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఐపీఓలో భాగంగా ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్ సెల్లింగ్ షేర్ హోల్డరు సీపీఏ మ్యాగ్నం హోల్డింగ్స్ 8,750 కోట్ల వరకు విలువ చేసే షేర్లను విక్రయించనుంది.



ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ హరీశ్‌రావు దంపతులు స్నానమాచరించారు. ఈ సందర్భంగా అందరికీ శాంతి, సామరస్యం, శ్రేయస్సు కోసం తాము గంగను ప్రార్థించామన్నారు.

## ప్రజలకు కాంగ్రెస్ ముప్పుతిప్పలు

- కుమ్మరి నాగయ్య మృతి బాధాకరం
- ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలి: మాజీ మంత్రి హరీష్ రావు

**మనతెలంగాణ**/ హైదరాబాద్ : లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేదని గ్రామసభలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ములుగు జిల్లా, బుట్టాయిగూడెంకు చెందిన కుమ్మరి నాగయ్య (నాగేశ్వర్ రావు) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మాజీ మంత్రి హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టించుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుంటే, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖం చాటేస్తే, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పింది బిఆర్‌ఎస్ పార్టీ అని పేర్కొన్నారు. నాగయ్యకు మంచి వైద్యం అందించి, ప్రాణాలు కాపాడేందుకు ములుగు జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ ఎంతో ప్రయత్నించిందని, కానీ దురదృష్ట వశాత్తు నాగయ్య ప్రాణాలు వదిలారని అన్నారు. తన చావుతోనైనా అర్హులైన పేదలకు పథకాలు ఇవ్వాలని అధికారులకు చెబుతూ పురుగుల మందు తాగి, ఆసుపత్రి పాలైన నాగయ్య దుస్థితికి ప్రభుత్వమే కారణం అని అన్నారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని పేర్కొన్నారు. ఉన్నదాంతో కుటుంబాన్ని పోషిస్తూ జీవితం గడుపుతున్న నాగయ్య కుటుంబంలో గ్రామ సభల పేరిట నిప్పులు పోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు. భర్తను, తండ్రిని కోల్పోయి కన్నీరు మున్నీరు అవుతున్న భార్య, ముగ్గురు ఆడబిడ్డలను ఎవరు ఆదుకోవాలని నిలదీశారు. పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే యావతో, ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా, లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరపకుండా, జాబితా విడుదల చేస్తూ ప్రజల్లో గందరగోళం రేపింది కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. దీంతో పాటు, కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఎలు, నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాలు అంటూ బాహాటంగా ప్రకటించడంతో గ్రామ సభల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పట్ల ప్రజల్లో ఆందళన మొదలైందని చెప్పారు. దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, ఏడాది పాలనలో కాంగ్రెస్ చేసిందేముందని అడిగారు. గ్రామ సభల సాక్షిగా తిరగబడ్డ జనం, ఎక్కడికక్కడ నిలదీసిన దృశ్యాలు.. కాంగ్రెస్ 14 నెలల పాలన వైఫల్యాన్ని ఎత్తి చూపాయని అన్నారు. రోడ్డున పడ్డ నాగయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలారా.. ఆత్మహత్యలు పరిష్కారం కాదు... నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ పార్టీపై కొట్లాడుదాం.. హక్కుగా రావాల్సిన పథకాలను సాధించుకుందామని పిలుపునిచ్చారు. బిఆర్‌ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని, ధైర్యం కోల్పోవద్దు, ఆత్మహత్యలకు పాల్పడవద్దని హరీష్ రావు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

# దేశంలో కాంగ్రెస్ కులచిచ్చు

- సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ కోసం ప్రభుత్వం పనిచేస్తోంది
- రాజ్యసభలో ప్రధాని మోడీ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** బిజెపి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్' కోసం పనిచేస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ గురువారం అన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందన్నారు. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చల్లో పాల్గొన్న ఆయన 'కాంగ్రెస్ రాజకీయాల్లో కుటుంబానికి ప్రాధాన్యత ఇస్తారని, కానీ బిజెపి జాతికి ప్రాధాన్యత ఇస్తుంది' అన్నారు. 'ఐదారు దశాబ్దాల వరకు ప్రజలకు ప్రత్యామ్నాయ మోడల్ లేదు. 2014 తర్వాతే దేశం ఓ కొత్త మోడల్‌ను చూసింది. అది బుజ్జగింపు ఆధారమైనది కాక అందరికీ సంతృప్తిని కలిగించేది(సంతుష్టీకరణ్)' అని వివరించారు. 'ఎన్నికలప్పుడు తప్పుడు వాగ్దానాలు చేసి నమ్మిస్తారు, ప్రజలను మోసగించే రాజకీయాలతో నెట్టుకొస్తారు' అన్నారు. వనరులను సంపూర్ణంగా వినియోగించుకునే దానిపైనే బిజెపి ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్నారు. పథకాలన్ని నూటికి నూరు శాతం అమలు కావాలని, ఎవరూ వంచనకు గురికాకూడదనేదే తమ విధానం అని మోడీ స్పష్టం చేశారు. 'గత దశాబ్దంలో మేము 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్'ను అమలుచేసే ప్రయత్నం చేశాము. దాని ప్రభావాన్ని చూస్తున్నాము' అని మోడీ తెలిపారు. కాంగ్రెస్ కులతత్వాన్ని వ్యాపించే ప్రయత్నం చేసిందన్నారు. 'కులం విషయాన్ని వ్యాపింపజేశారు. మూడు దశబ్దాలుగా అన్ని పార్టీల ఓబిసి నాయకులు ఓబిసి కమిషన్ ఏర్పాటుకు డిమాండ్ చేశారు. కానీ అది తిరస్కరణకు గురయింది. నాడు వారి రాజకీయాలకు అది సరిపడి ఉండక పోవచ్చు. కానీ మేము ఓబిసి కమిషన్‌కు రాజకీయ హోదా కల్పించాము. తొలిసారిగా మేము ఆర్థికంగా వెనుకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్కలు కల్పించాము. దీనిని ఎస్సీ, ఎస్టీ, ఓబిసికి చెందిన సమూహాలు స్వాగతించాయి. దీనివల్ల ఎవరికీ ఎలాంటి సమస్య లేదు' అని మోడీ స్పష్టం చేశారు.

### ప్రధాని ప్రసంగం 'అబద్ధాల నది'

**మోడీ ప్రసంగాన్ని తీవ్రంగా విమర్శించిన కాంగ్రెస్**

రాజ్యసభలో ప్రధాని చేసిన ప్రసంగం 'అబద్ధాల నది', చరిత్రను వక్రీకరించేది అని కాంగ్రెస్ గురువారం విమర్శించింది. ఆయన ప్రజల అసలు సమస్యలపై అసలు మాట్లాడనే లేదంది. కాంగ్రెస్ క మ్యూనికేషన్స్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్‌ను ప్రధాని ప్రసంగంపై ప్రశ్నించినప్పుడు 'తన 90 నిమిషాల ప్రసంగంలో ఆయన అబద్ధాల నదిని ప్రవహింపజేశారు. ఆయన దగ్గర ఉన్నవి రెండే ఆయుధాలు: ఒకటి 'ప్రధాన్ మంత్రి కాంగ్రెస్ బద్నామ్ యోజన', రెండవది,'ప్రధాన్ మంత్రి ఇతిహాస్ తోడ్‌మరోడ్ యోజన'. ఆయన సరైన విషయాలపై మాట్లాడి ఉంటే మేము దానిపై చర్చించి ఉండేవాళ్లం. పొరపాటున కూడా నిజం మాట్లాడని వ్యక్తి ఆయన. అలాంటి వ్యక్తిని మేమెలా గౌరవిస్తాం?' అని పార్లమెంటు బయట పిటిఐ వీడియోస్‌కు తెలిపారు. ఇదిలావుండగా మోడీ మాత్రం 'పేదల ఉద్ధరణకు మా ప్రభుత్వం పనిచేస్తోంది. దేశంలోని మధ్యతరగతి, నయా మధ్య తరగతి వర్గాలతో పమానంగా పేదలు నేడు నిలబడుతున్నారు. బిజెపికి జాతే ప్రధానం..' అన్నారు.

## కులగణనపై చర్చకు సిద్ధం

- మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటనను స్వాగతిస్తున్నాం
- నివేదికను సరిదిద్దే వరకూ ఉద్యమం
- భవిష్యత్ కార్యాచరణ ప్రకటించిన బిసి సంఘాల నేతలు, బిసి మేధావులు

**మన తెలంగాణ**/ హైదరాబాద్ : సమగ్ర కులగణన నివేదికపై బిసి సంఘాలతో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడాన్ని బిసి సంఘాలు, మేధావులు స్వాగతించారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కులగణన నివేదికను పున:సమీక్షిస్తామంటే ప్రభుత్వంతో చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సమగ్ర కులగణన రిపోర్టును వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టిన బిసి సంఘాలు బిసి ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేయడానికి క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడానికి గురువారం బేగంపేటలోని ఓ ప్రైవేటు హోటల్లో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకలాభరణం కృష్ణమోహన్రావు, బిసి మేధావుల ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టీ చిరంజీవులు, ఎంబిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్, బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్ చారి పలువురు బిసి సంఘాల నేతలు పాల్గొన్నారు.

## బంగబంధు నివాసానికి నిప్పు

### బంగ్లాలో నిరసనకారుల విధ్వంసం



**ఢాకా:** బంగాదేశ్‌లో మరోసారి హింసాత్మక సంఘటనలు చెలరేగాయి. బంగబంధుగా పేరొందిన షేక్ ముజిబుర్ రెహమాన్ చారిత్రక నివాసంపై దాడి జరిగింది. కొందరు నిరసనకారులు ఆయన నివాసంపై దాడి చేసి నిప్పంటించారు. అనూహ్యంగా పదవి కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనా సామాజిక మాధ్యమం వేదికగా ప్రసంగిస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఆమె ప్రసంగంలో మహమ్మద్ యూనస్ నేతృత్వం లోని మధ్యంతర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేయాలని అవామీ లీగ్ పార్టీకి ఆమె పిలుపునిచ్చారు. ఈ నేపథ్యం లోనే ఢాకాలో సంఘటనలు చెలరేగినట్టు తెలుస్తోంది. ఇంటికి నిప్పు పెట్టడంపై సైతం ఆమె స్పందించారు.న " వారు ఓ భవనాన్ని కూల్చివేయగలరు. కానీ చరిత్రను కాదు. దీన్ని వారు గుర్తించుకోవాలి ' అని పేర్కొన్నారు. ఈ ఇల్లు అధికారవాదం, ఫాసిజానికి చిహ్నమని నిరసనకారులు పేర్కొన్నారు. అంతేకాక, 1972 నాటి రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. హసీనా తండ్రి ముజిబుర్ రెహమాన్‌కు బంగబంధుగా పేరుంది. బంగ్లాదేశ్ విముక్తి పోరాటాన్ని భారత్ సాయంతో పూర్తి చేశారు. అనంతరం 1975 లో ఆయన అధికార నివాసంలో ఉండగా సైన్యం దాడి చేసి ఆయనతోసహా ఇంట్లో వారిని చంపేసింది. రెహమాన్‌తో సహా ఆ కుటుంబంలో మొత్తం 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో హసీనా, ఆమె సోదరి రెహనా జర్మనీలో ఉండటంతో బతికిపోయారు. బంగ్లా చరిత్రలో ముజిబుర్ నివాసం ఒక ఐకానిక్ చిహ్నంగా గుర్తింపు పొందింది. అవామీ లీగ్ పాలనలో దీన్ని మ్యూజియంగా మార్చారు.

## వనరులు సమకూర్చకుండా వర్సిటీలపై రాజకీయాలు

- తెలంగాణ విద్యా కమిషన్ ఆధ్వర్యంలో యుజిసి ముసాయిదాపై సదస్సు



**మనతెలంగాణ** /హైదరాబాద్ : విద్యారంగంలో మార్పులు మంచివి కావని ప్రొఫెసర్ హరగోపాల్ పేర్కొన్నారు. మార్పులు ఎందుకు చేస్తున్నారు..? ఈ మార్పుల వల్ల విద్యారంగ భవిష్యత్‌కు ఎలా మంచిదో ఈ దేశానికి యుజిసి చెప్పాల్సిన అవసరముందన్నారు. విశ్వవిద్యాలయాల్లో సంస్కరణల కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ రూపొందించిన ముసాయిదాపై గురువారం తెలంగాణ విద్యా కమిషన్ ఆధ్వర్యంలో 'యుజిసి నిబంధనలు రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో జోక్యం' అనే అంశం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ప్రొఫెసర్ విశ్వేశ్వర్‌రావు, ప్రొఫెసర్ తిరుపతి రావు, ప్రొఫెసర్ సులేమాన్ సిద్దిఖీ, ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ రమా మెల్కోటే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొ.హరగోపాల్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాలకు కావాల్సిన వనరులను సమకూర్చి యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిని కాపాడాల్సిన యుజిసి, అది తప్ప మిగిలిన పనులన్నీ చేస్తోందని విమర్శించారు. యూనివర్సిటీలకు వనరులను సమకూర్చకుండా ఈ రాజకీయాలు చేయడం మంచింది కాదని అన్నారు. ఈ సందర్భంగా యుజిసి ముసాయిదా 2025 వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వ తీసుకున్న నిర్ణయానికి సదస్సు మద్దతు ప్రకటించింది.

## ట్రేడ్

### యాత్రికులకు మేక్ మైట్రిప్ కొత్త ఫీచర్

**న్యూఢిల్లీ:** మేక్ మైట్రిప్ యాత్రికులు సరైన బస కనుగొనడంలో సహాయపడటానికి 'లవ్డ్ బై డివోటీస్' ఫీచర్‌ను ప్రారంభించింది. మేక్ మైట్రిప్ బుక్కింగ్స్‌లో యాత్రా గమ్యస్థానాలు 2024–25 ఆర్థిక సంవత్సరం క్యూ3లో 10 శాతం వాటా కలిగి ఉన్నాయి. ప్లాట్‌ఫామ్‌లో ఆధ్యాత్మికమైన గమ్యస్థానాల కోసం శోధనలు 2022తో పోల్చినప్పుడు 2024లో 46 శాతం పెరిగాయి. బసను గుర్తించడం సులభతరం చేయడానికి మేక్ మై ట్రిప్ 'లవ్డ్ బై డివోటీస్'ను ప్రవేశపెట్టింది. దీనిలో 26 ఆధ్యాత్మిక గమ్యస్థానాలలో 450+ హోటల్స్, హోమ్ స్టేస్ కలక్షన్ ఉంది.

### పుణేలో లాట్టే అతిపెద్ద ఐస్‌క్రీమ్ తయారీ కేంద్రం

**పుణె:** లాట్టే వెల్‌ఫుడ్ మహారాష్ట్రలోని పుణేలో అతిపెద్ద అత్యాధునిక ఐస్‌క్రీమ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. లాట్టే గ్రూప్ ఛైర్మన్ డాంగ్ బిన్ షిన్‌తో కలిసి ఈ కేంద్రాన్ని మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రారంభించారు. 60 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలోని ఈ కేంద్రం ఉంది. 50 మిలియన్ లీటర్ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో కూడిన ఈ కేంద్రాన్ని రానున్న రోజుల్లో 100 మిలియన్ లీటర్ల వరకు విస్తరించనున్నారు. ఈ అత్యాధునిక తయారీ కేంద్రం ద్వారా రానున్న మూడేళ్ల కాలంలో హ్యావ్‌మోర్ వృద్ధి రేటు వేగవంతమవుతుంది. రూ.500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ తయారీ కేంద్రం రానున్న రెండేళ్ల కాలంలో 1000 మందికి ఉపాధి కల్పించనుంది.

### కమ్మిన్స్ ఇండియా లాభం 13 శాతం వృద్ధి

**ముంబై :** డిసెంబర్ ముగింపు నాటి మూడో త్రైమాసిక ఫలితాల్లో కమ్మిన్స్ ఇండియా నికర లాభం 12.98 శాతం పెరిగి రూ.514 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ లాభం రూ.455 కోట్లుగా ఉంది. కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం రూ.3,041 కోట్లకు పెరిగింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.2,501.81 కోట్లతో పోలిస్తే ఆదాయం 21.56 శాతం వృద్ధి నమోదు చేసింది. దేశీయ అమ్మకాలు వార్షికంగా 18% పెరిగి రూ.2,577 కోట్లకు చేరుకోగా, ఎగుమతులు ఏడాదికి 43% పెరిగి రూ.464 కోట్లకు చేరుకున్నాయి. కమ్మిన్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్వేతా ఆర్య మాట్లాడుతూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో అనిశ్చితుల నేపథ్యంలో 2024–25 క్యూ2లో నెమ్మదిగా వృద్ధి చెందిన తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ కోలుకుంటోందని అన్నారు.

# అదరగొట్టిన ఎస్‌బిఐ



- క్యూ3లో లాభం రూ.16,892 కోట్లు
- గతేడాదితో పోలిస్తే లాభం 84 శాతం పెరిగింది

**ముంబై:** దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) 2024–25 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో అద్భుతంగా రాణించింది. బ్యాంక్ నికర లాభం రూ.16,891.44 కోట్లతో వార్షిక ప్రాతిపదికన 84.32 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఏడాది క్రితం అంటే 2023–24 మూడో త్రైమాసికంలో బ్యాంక్ రూ. 9164 కోట్ల లాభాన్ని ఆర్జించింది. అక్టోబర్–డిసెంబర్ త్రైమాసికంలో బ్యాంక్ మొత్తం ఆదాయం 8.69 శాతం పెరిగి రూ.1,28,467 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఇది రూ.1,18,193 కోట్లుగా ఉంది. గత త్రైమాసికంతో పోలిస్తే ఆదాయం 0.52 శాతం క్షీణించింది. అక్టోబర్‌డి–సెంబర్ త్రైమాసికంలో ఎస్‌బిఐ నికర వడ్డీ ఆదాయం (ఎన్‌ఐఐ) వార్షిక ప్రాతిపదికన 4 శాతం పెరిగి రూ.41,446 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఎన్‌ఐఐ రూ.39,816 కోట్లుగా ఉంది. జూలై–సెప్టెంబర్ త్రైమాసికంలో ఇది రూ.41,619.54 కోట్లుగా ఉంది. త్రైమాసిక ప్రాతిపదికన దీనిలో పెద్ద మార్పు లేదు.

### ఐటిసి లాభంలో 7 శాతం క్షీణత

అక్టోబర్‌డి–సెంబర్ త్రైమాసికంలో ఎఫ్‌ఎంసిజి కంపెనీ ఐటిసి కంపెనీ నిరాశ పర్చింది. కంపెనీ నికర లాభం రూ. 5,013 కోట్లతో 7.27 శాతం తగ్గింది. గతేడాది ఇదే సమయంలో సంస్థ లాభం రూ.5,406 కోట్లుగా ఉంది. మూడో త్రైమాసికంలో ఐటిసి ఆదాయం రూ.20,349 కోట్లతో 9.05 శాతం పెరిగింది. గతేడాది ఇదే సమయంలో సంస్థ ఆదాయం రూ.18,660 కోట్లుగా ఉంది. ఎన్‌ఎస్‌ఇ మార్కెట్లో గురువారం ఐటిసి షేరు విలువ 1.20 శాతం పడిపోయి రూ. 442.75 కి చేరింది.

### ఎయిర్‌టెల్ లాభం 505 శాతం జంప్




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024–25) మూడో త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 505 శాతం పెరిగింది. క్యూ3 (అక్టోబర్–డిసెంబర్)లో కంపెనీ లాభం రూ.14,781 కోట్లు నమోదైంది. గతేడాది ఇదే సమయంలో సంస్థ లాభం రూ.2,442 కోట్లుగా ఉంది. ఇక క్యూ2 (జులై–సెప్టెంబర్)లో రూ.3,593 కోట్లతో పోలిస్తే ఇప్పుడు లాభం 311 శాతం పెరిగింది. ఆఫ్రికాలో స్థిరమైన కరెన్సీ విస్తరణ, ఇండస్ టవర్స్ లిమిటెడ్ కన్సాలిడేషన్‌తో కంపెనీ లాభాలు పెరిగాయి. ఎయిర్‌టెల్ మొత్తం ఆదాయం రూ.38,339 కోట్ల నుంచి రూ.45,599 కోట్లకు పెరిగింది. ఆర్పు (సగటు యూజర్‌కు రెవెన్యూ) రూ.208 నుంచి రూ.245 కి పెరిగింది.

## హైదరాబాద్ నుండి విజయవాడకు తొలి ఎలక్ట్రిక్ బస్సు

**ప్రారంభించిన రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




**మన తెలంగాణ**/ హైదరాబాద్ : అంతర్జాతీయ ట్రావెల్‌టెక్ కంపెనీ ఫ్లిక్స్‌బస్ హైదరాబాద్ నుండి విజయవాడ మార్గంలో తన మొదటి ఎలక్ట్రిక్ బస్సును ప్రారంభించింది. గురువారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఫ్లిక్స్‌బస్ పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఈ మార్గంలో నాలుగు ఎలక్ట్రిక్ బస్సులు నడపాలని యోచిస్తోంది. ఈ నెల చివరిలో కార్యకలాపాలు ప్రారంభం కానుండగా, కంపెనీ మొదట రెండు వారాల పాటు టెస్ట్ రన్ నిర్వహించాలని యోచిస్తోంది. ఇది పూర్తయిన తర్వాత బ్యాటరీ పనితీరు, ప్రయాణీకుల బుకింగ్ నమూనాలు వంటి అంశాలను 12 వారాలు లెక్కించనున్నారు. ఫ్లిక్స్‌బస్ కంపెనీ ఇటిఒ మోటార్స్‌తో కలిసి ఎలక్ట్రిక్ బస్సులను చార్జ్ చేయడానికి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తుంది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలను నడిపేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. కొత్త ఎలక్ట్రిక్ వెహికల్ (ఇవి) విధానం 2026 డిసెంబర్ 31 వరకు పన్నుల మినహాయింపును కలిగి ఉంది. నిబంధనలకు కట్టుబడి ఉండే ఇవి ఆపరేటింగ్ కంపెనీలకు ప్రోత్సహిస్తామని, ఫ్లిక్స్‌బస్‌ను ఇక్కడ ప్రారంభించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఫ్లిక్స్ బస్ ఇండియా ఎండి సూర్య ఖురానా మాట్లాడుతూ, కంపెనీ భారతదేశంలోని 200కి పైగా నగరాలకు నెట్‌వర్క్‌ను విస్తరించిందని అన్నారు. ఇటిఒ మోటార్స్ గ్రూప్ సిఎంఒ రాజీవ్ వైఎస్‌ఆర్ మాట్లాడుతూ, కంపెనీ సాంకేతికత ఫ్లిక్స్‌బస్ నెట్‌వర్క్‌తో కలిసి గ్రీన్ ట్రాన్స్‌పోర్టేషన్‌లో ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుందని అన్నారు. మొదటి సంవత్సరంలో ఫ్లిక్స్‌బస్ ఇండియా దక్షిణ భారతదేశంలో 75కి పైగా, ఉత్తర భారత్‌లో 140 నగరాలతో సహా 200కి పైగా సిటీలను అనుసంధానించింది. బెంగళూరు నుండి హైదరాబాద్, బెంగళూరు నుండి చెన్నై, చెన్నై నుండి మధురై, ఢిల్లీ నుండి లక్నో వంటి మార్గాలు ఉన్నాయి. ఈ సంవత్సరం దాని నెలవారీ ప్రయాణికుల సంఖ్య ఆరురెట్లు పెరిగిందని కంపెనీ పేర్కొంది.

## టిసిఎస్ సీనియర్ ఉద్యోగుల వేరియబుల్ అలవెన్స్‌లో కోత

**న్యూఢిల్లీ :** దేశీయ అతిపెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) వరుసగా రెండో త్రైమాసికంలో తన సీనియర్ ఉద్యోగుల వేరియబుల్ అలవెన్స్(క్యూవిఎ)లో కోతపెట్టింది. ఉద్యోగులు ఆఫీసు పని నియమాలను పాటించినప్పటికీ కొంత మందికి వారి భత్యాలలో 20 నుంచి 40 శాతం మాత్రమే లభించాయి. ఆ కంపెనీ ఉద్యోగి ఒకరు మాట్లాడుతూ, గతంలో తనకు రూ. 50,000 నుంచి 55,000 జీతం వచ్చేదని, ఇప్పుడు అది చాలా తగ్గిందని అన్నారు. గత సంవత్సరం టిసిఎస్‌ఉద్యోగుల జీతాలకు వేరియబుల్ పేను ఆఫీస్ హాజరుకు అనుసంధానించింది. ఇప్పుడు ఉద్యోగులు పూర్తి త్రైమాసిక వేరియబుల్ పే పొందాలంటే కనీసం 85 శాతం హాజరు ఉండాలి. ఉద్యోగుల హాజరు 60 శాతం కంటే తక్కువగా ఉన్నట్లయితే వారు త్రైమాసిక బోనస్‌కు




అనర్హులు అవుతారు. ఉద్యోగుల పనితీరు ఆధారంగా జూనియర్ ఉద్యోగులు అధిక క్యూవిఎ పొందగా, సీనియర్ ఉద్యోగులు తక్కువ చెల్లింపులు పొందారు. టిసిఎస్ 2024 ఏప్రిల్‌లో జీతాల పెంపుదల ప్రవేశ పెట్టగా, కంపెనీ ప్రత్యర్థి సంస్థలు ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్ తరువాత దానిని అమలు చేశాయి. ఈ త్రైమాసికంలో టిసిఎస్‌లో 25,000 మందికి పైగా ఉద్యోగులకు పదోన్నతి లభించింది.

## జొమాటో ఇకపై ఎటర్నల్‌గా మార్పు

**న్యూఢిల్లీ :** ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో తన పేరును ఎటర్నల్‌గా మార్చింది. దీనికి కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. ఫిబ్రవరి 6న స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో కంపెనీ ఈ సమాచారాన్ని ఇచ్చింది. జొమాటో గ్రూప్ సిఇఒ, సహ వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ బిఎస్‌ఇకి రాసిన లేఖలో, బ్లింకిట్‌ను కొనుగోలు చేసినప్పుడు కంపెనీ, బ్రాండ్, యాప్ మధ్య తేడాను గుర్తించడానికి అంతర్గతంగా 'ఎటర్నల్' (జొమాటోకు బదులుగా) ఉపయోగించడం ప్రారంభించారు. ఇప్పుడు కంపెనీ పేరును 'జోమాటో లిమిటెడ్' నుండి 'ఎటర్నల్ లిమిటెడ్' గా మార్చాలని నిర్ణయించామని కంపెనీ తెలిపింది. అయితే జొమాటో యాప్ పేరు మారదని, కానీ స్టాక్ టిక్కర్ జొమాటో నుండి ఎటర్నల్‌గా మారుతుందని సంస్థ వెల్లడించింది. ఎటర్నల్‌లో నాలుగు ప్రధాన వ్యాపారాలు ఉంటాయి. వాటిలో జొమాటో, బ్లింకిట్, డిస్ట్రిక్ట్, హైపర్‌ప్యూర్ వంటివి ఉన్నాయి. గురువారం జొమాటో స్టాక్ 0.53 శాతం క్షీణతతో రూ.229.90 వద్ద ముగిసింది.




## హైదరాబాద్‌లో ఎంఎస్‌ఎ గ్రూప్ తొలి టివిఎస్ డీలర్‌షిప్

**మనతెలంగాణ**/ హైదరాబాద్: ఆటోమోటివ్ పరిశ్రమలో విశ్వసనీయ సంస్థ అయిన ఎంఎస్‌ఎ గ్రూప్ హైదరాబాద్‌లో తమ తొలి టివిఎస్ డీలర్‌షిప్‌ను ప్రారంభించింది. ఈ అత్యాధునిక 3ఎస్ సౌకర్యం (అమ్మకాలు, సేవ, విడిభాగాలు), ప్రస్తుత భవిష్యత్ టివిఎస్ కస్టమర్లకు మెరుగైన అనుభవాన్ని అందించనుంది. ప్రముఖ ద్విచక్ర వాహన తయారీదారులలో ఒకటైన టివిఎస్ మోటర్ కంపెనీ హైదరాబాద్‌లో ప్రధాన డీలర్‌షిప్‌గా ఎంఎస్‌ఎ టివిఎస్‌ను స్వాగతించడానికి సంతోషిస్తోంది. ప్రపంచ స్థాయి ఉత్పత్తులు, కస్టమర్ సేవలను అందించడంలో టీవీఎస్ నిబద్ధతను కొత్త షోరూమ్ ప్రతిబింబిస్తుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్రనాక్ జోషి (జనరల్ మేనేజర్ సేల్స్, టివిఎస్ మోటర్) షోరూమ్‌ను ప్రారంభించారు. విశాల్ విక్రమ్ సింగ్ (ఏరియా సేల్స్ మేనేజర్) అత్యాధునిక వర్క్‌షాప్‌కు, వరుణ్ గుప్తా (ఏరియా సర్వీసెస్ మేనేజర్) పార్టస్ కౌంటర్‌కు ప్రారంభోత్సవం చేశారు.

# వరుసగా రెండో రోజూ నష్టాల్లో సూచీలు

## సెన్సెక్స్ 213 పాయింట్లు, నిఫ్టీ 73 పాయింట్లు చొప్పున నష్టం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల పరిణామాలు, అమెరికా బాండ్ల రాబడి తగ్గుముఖం పట్టడం వంటి పాజిటివ్ సంకేతాలున్నప్పటికీ.. మన మార్కెట్లు నష్టాల్లో ముగియడం గమనార్హం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ నిర్ణయాలు శుక్రవారం వెలువడనున్న వేళ మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించడమే దీనికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.
సెన్సెక్స్ ఉదయం 78,513.36 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,271.28) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ.. రోజంతా అదే బాటలో పయనించింది. చివరికి 213.12 పాయింట్ల నష్టంతో 78,058.16 వద్ద ముగిసింది. నిఫ్టీ 73.55 పాయింట్ల నష్టంతో 23,622.75 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.60గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్టెల్, టైటాన్, ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐటీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74.94 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2880 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## భారీ ఐస్క్రీమ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన లాట్టే




వుణే : అంతర్జాతీయ విస్తరణ ప్రయాణంలో కీలకమైన మైలురాయిగా నిలిచే అతిపెద్ద అత్యాధునిక ఐస్క్రీమ్ తయారీ కేంద్రాన్ని మహారాష్ట్రలోని వుణేలో ప్రారంభించడం గర్వంగా ఉందని లాట్టే ప్రకటించింది. లాట్టే గ్రూప్ ఛైర్మన్ డొంగే బిన్షిన్ తో కలిసి ఈ కేంద్రాన్ని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారత్లో రిపబ్లిక్ ఆఫ్ కొరియా రాయబారి షియోన్గ్ హో లీ , రాష్ట్ర ప్రభుత్వాధికారులు, కొరియా ప్రభుత్వాధికారులు, స్థానిక కొరియా అసోసియేషన్, సమూహ సభ్యులు, లాట్టే ఇండియా వ్యాపార ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. 60,000 చదరవు మీటర్ల విస్తీర్ణంలోని ఈ కేంద్రం భారతీయ మార్కెట్పై లాట్టే నిబద్ధత, ఆవిష్కరణలపై వ్యూహాత్మక దృష్టి, సుస్థిర వృద్ధికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ సందర్భంగా లాట్టే గ్రూప్ ఛైర్మన్ మాట్లాడుతూ, ఉత్కృష్టత, ఆవిష్కరణలపై నిబద్ధతతో సదా మా ప్రయాణం సాగింది.

## జీసిసి మార్కెట్లో ఎడ్జ్ను కొనుగోలు చేసిన ఫినోమ్

గ్లోబల్ ఏఐ దిగ్గజం ఫినోమ్, బెంగళూరుకు చెందిన టాలెంట్ మొబిలిటీ మరియు రిసోర్స్ మేనేజ్మెంట్ సంస్థ ఎడ్జ్ను స్వాధీనం చేసుకుంది. ఈ కొనుగోలు ద్వారా ప్రొఫెషనల్ సర్వీసెస్ మరియు గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ కోసం ఫినోమ్ యొక్క వర్క్ఫోర్స్ ఇంటెలిజెన్స్ పరిష్కారాలు మరింత బలపడనున్నాయి. ఈ కొనుగోలు భారతదేశంలో ఫినోమ్ విస్తరణకు కీలకమైంది. సంస్థ వచ్చే రెండేళ్లలో హైదరాబాద్, విశాఖ, బెంగళూరులోని తమ కార్యాలయాల్లో ఉద్యోగుల సంఖ్యను రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశవ్యాప్తంగా మరిన్ని కార్యాలయాలను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఎడ్జ్ ఆంటాలజీలు మరియు ఆటోమేషన్ ఫ్రేమ్వర్క్ ద్వారా కంపెనీలు రిసోర్స్ మేనేజ్మెంట్ను మెరుగుపరచుకోవడంతో పాటు, తక్కువ సమయంలో సరైన ఉద్యోగులను ఖాళీగా ఉన్న స్థానాల్లో భర్తీ చేసుకోవచ్చు. కంపెనీలకు ఇది వ్యయపరంగా సమర్థతను పెంచడంతో పాటు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ మార్కెట్లో శక్తివంతమైన పరిష్కారాలను అందించగలుగుతుంది. ఫినోమ్ యొక్క ఏఐ మరియు టాలెంట్ ఇంటెలిజెన్స్ సామర్థ్యాలు సంస్థలకు పెద్ద ప్రయోజనం కలిగిస్తాయి, అని ఎవరెస్ట్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ శరత్ హరి పేర్కొన్నారు. ఈ కొనుగోలు ఫినోమ్ యొక్క వ్యూహాత్మక ముందడుగును సూచిస్తుంది. ఫినోమ్ సీఈఓ మరియు సహ వ్యవస్థాపకులు మహే బాయిరెడ్డి వ్యాఖ్యానిస్తూ, ఏఐ మరియు ఆటోమేషన్ ద్వారా హెచ్ఆర్ టీమ్లు విస్తృత స్థాయిలో అద్భుతమైన అనుభవాలను అందించగలుగుతాయి. ప్రొఫెషనల్ సర్వీసెస్ కంపెనీలు గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్కు మెరుగైన పరిష్కారాలను అందించేందుకు ఈ కొనుగోలు కీలకంగా మారింది అని తెలిపారు.

## హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్కు ఎన్ హెచ్ఏఐ నుండి 67.16 కోట్ల ప్రాజెక్టు

హైదరాబాద్: ఇంజినీరింగ్, ప్రొక్యూర్మెంట్, కన్స్ట్రక్షన్ (ఇపిసి) కాంట్రాక్టింగ్ సేవలలో ప్రముఖ సంస్థ అయిన హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (హెచ్ఎంపిఎల్) (బిఎస్ఇ: 532467) కు, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ ఏ ఐ) నుండి ఒక కీలక ప్రాజెక్ట్ లభించింది. కంపెనీకి హులికుంటే ఫీ ప్లాజా వద్ద (సిహెచ్. 12.300) వినియోగదారుల రుసుము వసూలు సంస్థగా వ్యవహరించే అధికారం ఈ-టెండర్ ద్వారా పోటీ ధరపద్ధతిలో ఎల్ఓఏ (లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్) రూపంలో లభించింది. ఈ ప్రాజెక్ట్ విలువ రూ. 67.16 కోట్లు. ఇది కర్ణాటకలోని దోబస్పేట్ నుండి దొడబళ్ళావురం బైపాస్ వరకు (ఎన్ హెచ్ 648, పాత ఎన్ హెచ్-207) నాలుగు లేన్ల రహదారి విస్తరణ ప్రాజెక్టుకు సంబంధించినది. ఇటీవల, సంస్థ తన బోర్డు స్వేర్ పోర్ట్ షిప్యార్డ్ ప్రైవేట్ లిమిటెడ్ ను హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్తో విలీనం చేయడానికి సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ఈ విలీనం ద్వారా వ్యాపార సామర్థ్యాలను సమీకరించడం, మరియు అన్ని ప్రయోజనదారులకు మెరుగైన లాభదాయకత అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. తాజాగా, సంస్థ మౌలిక వనరుల ఇపిసి కాంట్రాక్టింగ్ విభాగంలో మరింత విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో ఇపిసి కాంట్రాక్టులను దృష్టిలో ఉంచుకుని, ప్రొఫెషనల్ సేవలను అందించేందుకు హెచ్ఎంపిఎల్ సిద్ధంగా ఉంది. దేశీయంగా మరియు అంతర్జాతీయంగా మౌలిక వనరుల రంగంలో మరింత పురోగమించేందుకు ఈ ప్రాజెక్ట్ కీలకమైన మైలురాయి కానుంది.

## ఇన్వెస్కో ఇండియా బిజినెస్ సైకిల్ ఫండ్ ప్రారంభం

ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ ఈ రోజు తన కొత్త ఫండ్ ఇన్వెస్కో ఇండియా బిజినెస్ సైకిల్ ఫండ్ (వ్యాపార చక్రాల ఆధారిత పెట్టుబడి థీమ్ను అనుసరించి ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్) ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇన్వెస్కో ఇండియా బిజినెస్ సైకిల్ ఫండ్ ఈక్విటీ మరియు ఈక్విటీ సంబంధిత సాధనాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలిక మూలధన ప్రశంసలను ఉత్పత్తి చేయడానికి ప్రయత్నిస్తుంది, ఆర్థిక వ్యవస్థలోని వ్యాపార చక్రాల యొక్క వివిధ దశలలో వివిధ రంగాలు మరియు స్టాక్ల మధ్య డైనమిక్ కేటాయింపుల ద్వారా వ్యాపార చక్రాలను స్వారీ చేయడంపై దృష్టి పెడుతుంది. ఇది ఆర్థిక, వ్యాపారం మరియు కంపెనీ జీవితచక్రాలపై దృష్టి సారించే సంపూర్ణ పెట్టుబడి విధానాన్ని అవలంబిస్తుంది. లాంచ్లో , ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ ఫండ్ మేనేజర్ ఆదిత్య ఖేమానీ మాట్లాడుతూ ప్రతి వ్యాపార చక్రం ఒక అవకాశాన్ని అందిస్తుంది. ఇన్వెస్కో వద్ద, గ్రా వృద్ధి, ద్రవ్యోల్బణం మరియు క్రెడిట్ సైకిల్స్ వంటి స్థూల ధోరణులు రంగాలు, థీమ్లు మరియు స్టాక్లను గణనీయంగా ప్రభావితం చేస్తాయని మేము అర్థం చేసుకున్నాము. దాని స్టాక్ పనితీరును నడపడంలో కంపెనీ జీవితచక్రాన్ని గుర్తించడం కూడా అంతే ముఖ్యమైనది. అందువల్ల, ఆర్థిక మరియు మార్కెట్ చక్రాలను అర్థం చేసుకోవడం మాత్రమే కాకుండా, విజయానికి సిద్ధంగా ఉన్న అవకాశాలను గుర్తించడానికి కంపెనీ జీవితచక్రం యొక్క ప్రస్తుత దశను కూడా అధ్యయనం చేయడం వివేకంఅన్నారు.

## ఊబకాయం ఉన్న ప్రతి ముగ్గురిలో ఒకరికి నిర్లక్ష్యం



గుండెకవాటాల వ్యాధులు (సీవీడీ) ప్రపంచవ్యాప్తంగా, మన దేశంలోనూ మరణాలకు ప్రధాన కారణం అవుతున్నాయి. వీటికి ప్రధాన కారణం ఊబకాయం. అది మనదేశంలో తీవ్రంగా ఉంది. నోవోనార్డిస్క్ తాజాగా 2వేల మంది ఊబకాయులు, 300 మంది వైద్యులతో ఒక పరిశోధన చేసింది. దేశంలో ఊబకాయం వల్ల తలెత్తుతున్న సవాళ్లు, అవగాహన లేమి, దాని నియంత్రణ వ్యూహాలపై చర్చించారు. దేశంలో పెరుగుతున్న గుండెకవాటాల వ్యాధి సమస్యలకు ఇది ఉపయోగపడుతుంది.
దేశంలోని ఊబకాయుల్లో మూడోవంతు మంది తమది సాధారణ బరువే అనుకుంటారు. ఊబకాయం తీవ్రతపై చాలామందికి అవగాహన లేదని, దానివల్ల వారి గుండెఆరోగ్యంపై ప్రభావం పడుతోందని వైద్యులు అంటున్నారు.
దీనిపై కిమ్స్ ఆస్పత్రి గుండెవైద్య నిపుణుడు డాక్టర్ రాజేంద్రకుమార్ జైన్ మాట్లాడుతూ, ఊబకాయానికి, గుండెఆరోగ్యానికి మధ్య సంబంధాన్ని కాదనలేం.
అధికబరువు వల్ల గుండెపై ఒత్తిడి పెరిగి.. గుండెపోటు, స్ట్రోక్, గుండెకవాటాల వ్యాధి ముప్పు పెరుగుతుంది. బరువు తగ్గించడం, త్వరగాచికిత్స చేయడంతోనే ఈ పరిణామాలను నివారించడంలో కీలకం అని చెప్పారు.

# 70,000 మంది మహిళలు బాలికలకు ఎంజి సేవా సామాజిక సాధికారత



భారతదేశ ఆటోమోటివ్ రంగంలో ప్రముఖ పేరున్న జెఎస్డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా, దాని ప్రధాన చొరవ 'ఎంజి సేవా' ద్వారా సామాజిక మార్పును నడిపిస్తోంది. కంపెనీ మొదటి కారును విడుదల చేయడానికి ముందే ప్రారంభించబడిన ఎంజి సేవా సాంప్రదాయ సరిహద్దులను అధిగమించే సామాజిక అభ్యున్నతి దార్శనికతను కలిగి ఉంది. దాని ప్రధాన భాగంలో,ఎంజి సేవా విద్య మరియు పరిశుభ్రత ప్రాప్యతలో అంతరాలను తగ్గించడంపై దృష్టి పెడుతుంది, ముఖ్యంగా బాలికా విద్య మరియు మహిళా సాధికారతపై దృష్టి పెడుతుంది. 2024 లో మాత్రమే, ఈ చొరవ 1.2 లక్షలకు పైగా లబ్ధిదారుల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపింది, వారిలో 70,000 మందికి పైగా మహిళలు. అధునాతన అభ్యాస అవకాశాలను పొందడం, ప్రారంభ అక్షరాస్యతను పెంపొందించడం మరియు తల్లుల విద్యకు మద్దతు ఇవ్వడం ద్వారా, ఎంజి సేవా యువతులు మరియు వారి కుటుంబాలలో ఆకాంక్షలను పెంపొందిస్తుంది మరియు సామర్థ్యాన్ని అన్లాక్ చేస్తుంది. ఈ కార్యక్రమం యొక్క సమగ్ర అభివృద్ధి విధానం విద్యకు మించి విస్తరించి, వ్యక్తిగత వృద్ధి, సమాజ ఆరోగ్యం మరియు సమ్మిళితత్వం యొక్క కీలకమైన అంశాలను పరిష్కరిస్తుంది. కేంద్రీకృత జోమాట్లాడుతూ క్యాలు ప్రత్యేకమైన అవసరాలున్న పిల్లలకు సమ్మిళిత అవకాశాలను సృష్టిస్తాయి, వారి విద్యా ప్రయాణాలలో మరియు అంతకు మించి అభివృద్ధి చెందడానికి మరియు విజయం సాధించడానికి వారికి సాధికారత కల్పిస్తాయి. ఈ చొరవపై సిఈఓఎమెరిటస్ రాజీవ్ చాబా మాట్లాడుతూ జెఎస్డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియాలో కమ్యూనిటీ ఒక ప్రధాన బ్రాండ్ స్తంభం, మరియు ప్రజల పట్ల మా సంరక్షణ మా కస్టమర్లు మరియు ఉద్యోగులకు మించి ఉంటుంది. మా స్వచ్ఛంద సమాజ సేవా కార్యక్రమం, సేవా, మా మొదటి కారును ప్రారంభించటానికి ముందే రూపొందించబడింది. మహిళా సాధికారత మరియు బాలికల విద్య రంగాలలో సానుకూల ప్రభావాన్ని సృష్టించే లక్ష్యంతో, సేవా కింద, గత సంవత్సరంలో దేశవ్యాప్తంగా 70,000 మందికి పైగా మహిళలకు మద్దతు ఇచ్చాము. మా దృష్టి సరళమైనది కానీ శక్తివంతమైనది - 'మేము అమ్మే కార్ల మాదిరిగానే మహిళలకు మద్దతు ఇవ్వడం'. అర్థవంతమైన మార్పును నడిపించడానికి మరియు అందరికీ ప్రకాశవంతమైన, మరింత సమానమైన భవిష్యత్తుకు దోహదపడటానికి మేము ప్రయత్నిస్తామన్నారు.

## ఏఐ మెంటర్తో గ్రేట్ లెర్నింగ్ కొత్త లెర్నింగ్

బెంగళూరు, , 2025: ప్రొఫెషనల్ లెర్నింగ్ మరియు అప్స్కిల్లింగ్లో ప్రపంచ అగ్రగామిగా ఉన్న గ్రేట్ లెర్నింగ్, ఏఐ మెంటర్ మరియు ఏఐ టీచర్లను ప్రారంభించడంతో దాని వృద్ధి యొక్క తదుపరి దశను చార్ట్ చేయడానికి ని ఉపయోగించుకుంటోంది. ఈ పురోగతి ఏఐ ఆవిష్కరణలు మొత్తం డిజిటల్ లెర్నింగ్ అనుభవాన్ని మార్చడానికి సిద్ధంగా ఉన్నాయి, అధిక-నాణ్యత విద్యను వ్యక్తిగతీకరించిన, ప్రాప్యత చేయగల, సరసమైన మరియు ప్రపంచవ్యాప్తంగా అభ్యాసకులకు స్కేలబుల్గా చేస్తాయి.ఏఐ మెంటర్తో, ప్రతి అభ్యాసకుడు ప్రతి దశలోనూ వారి అభ్యాస ప్రయాణంలో వారికి మద్దతు ఇవ్వడానికి వారి స్వంత వ్యక్తిగత లెర్నింగ్ కోచ్ను పొందుతారు. ఇది 24/7 సందేహ నివృత్తితో మరియు ప్రాజెక్టులపై పనిచేసేటప్పుడు దశలవారీ మార్గదర్శకత్వంతో నిరంతరాయ అభ్యాస అనుభవాన్ని అందిస్తుంది. కోడింగ్ చేస్తున్నప్పుడు ఒక అభ్యాసకుడు చిక్కుకుపోతే, ఏఐమెంటర్ రియల్-టైమ్ కోడింగ్ మద్దతును అందిస్తుంది, తద్వారా వారు నేరుగా సమాధానాన్ని వెల్లడించకుండా సరైన పరిష్కారం వైపు మళ్లించబడతారు. ఇది -ఆధారిత మాక్ ఇంటర్వ్యూల ద్వారా వారిని ఉద్యోగానికి సిద్ధంగా ఉంచుతుంది, వాస్తవ ప్రపంచ ఉద్యోగ ఇంటర్వ్యూ దృశ్యాలను అనుకరించడానికి, ఇది అభ్యాసకులు ఇంటర్వ్యూలను ఛేదించడానికి వారి విశ్వాసాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది.

## పాలసీ బజార్ భాగస్వామ్యంతో పి.ఎన్.బి. మెట్లైఫ్ స్మార్ట్ ఇన్వెస్ట్ పెన్షన్ ప్లాన్

గురుగ్రాం : పి.ఎన్.బి. మెట్లైఫ్, భారత దేశంలోని అగ్రశ్రేణి బీమా కంపెనీల్లో ఒకటి. ప్రస్తుతం పాలసీబజార్ భాగస్వామ్యంతో కలిసి పి.ఎన్.బి. మెట్లైఫ్ ఆవిష్కరిస్తోంది స్మార్ట్ ఇన్వెస్ట్ పెన్షన్ ప్లాన్. ఇది ఒక యూనిట్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్ వ్యక్తిగత పెన్షన్ ప్లాన్. తమ రాబోయే సంవత్సరాలను బంగారుమయం చేసుకోవాలని భావించే వ్యక్తులకు సహాయకారిగా ఇది రూపొందించబడింది ఈ స్మార్ట్ ఇన్వెస్ట్ పెన్షన్ ప్లాన్ అనేది 40 నుంచి 50 సంవత్సరాల నడుమ ఉండే వ్యక్తుల కోసం రూపొందించినది మరియు ముందస్తు పదవీ విరమణ ప్రణాళికకు అనువైన విధానం కూడా అందుబాటులో ఉంటుంది. మెచ్యూరిటీ అయిన వెంటనే వినియోగదారులు తక్షణ యాన్యుటీ తీసుకునే వెసులుబాటు ఉంది లేదా కొన్ని సంవత్సరాలపాటు వాయిదా వేసుకునే సదుపాయం ఉంది. దీనికి అదనంగా మెచ్యూరిటీ మొత్తంలో 60% వరకు పన్ను-రహిత ఏకమొత్తంగా ఉపసంహరించుకునే అవకాశం ఉంటుంది. స్మార్ట్ ఇన్వెస్ట్ పెన్షన్ ప్లాన్ రెండు ఫండ్స్తో కలిసి వస్తుంది. అవి : పెన్షన్ మిడ్ క్యాప్ ఫండ్ మరియు పెన్షన్ బాండ్ ఫండ్. ఈ రెండు ఫండ్స్ ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 14, 2025 వరకు ఎన్.ఎ.వి. 10 చొప్పున అందుబాటులో ఉంటాయి. కొత్త పథకం ఆవిష్కరణ సందర్భంగా పి.ఎన్.బి. మెట్లైఫ్ ఎం.డి. సి.ఇ.ఒ. సమీర్ బన్సల్ మాట్లాడుతూ, భారత దేశంలో పెద్ద వయసున్నవారి సంఖ్య పెరుగుతోంది. 2050 నాటికి వీరి జనాభా శాతం దాదావు రెట్టింపు అవుతుందని అంచనా. ఈ జనాభా మార్పు పరిణామం, ఆయుర్దాయం పెరగడం కలిపి ప్రతి ఒక్కరూ జీవితంలో వీలైనంత త్వరగా పదవీ విరమణ ప్రణాళిక రూపొందించుకోవాల్సిన ముఖ్య అవసరాన్ని ప్రస్ఫుటం చేస్తోంది. స్మార్ట్ ఇన్వెస్ట్ పెన్షన్ ప్లాన్ కోసం పాలసీబజార్తో భాగస్వామ్యం అవడం ద్వారా, మేము పదవీవిరమణ సమయ ప్రణాళికలు మరింత మంది ప్రజలకు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ముఖ్యంగా డిజిటల్ ప్లాట్ఫాంలలో చురుగ్గా ఉంటూ పదవీ విరమణ ప్రణాళికలకు సరైన ఆర్థిక మార్గనిర్దేశం కోసం వెతుకుతున్న వారికి అనువుగా రూపొందించాం. కలిసికట్టుగా జీవితాన్ని ముందుకు తీసుకెళదాం అనే మా ముఖ్య ఉద్దేశాన్ని ఇది సమ్మిళితం చేస్తుంది. సురక్షితమైన మరియు సంతృప్తికరమైన భవిష్యత్తు కోసం సమష్టి సహకారంతో మరియు నమ్మకంతో ప్రణాళిక చేసుకునే అవకాశాలను బలోపేతం చేస్తుందని వ్యాఖ్యానించారు.

## తొలి టీవీఎస్ డీలర్షిప్ను ప్రారంభించిన ఎంఎస్ఏ గ్రూప్



హైదరాబాద్: 1915లో కార్యకలాపాలను ప్రారంభించిన, ఆటోమోటివ్ పరిశ్రమలో విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందిన ఎం ఎస్ఏ గ్రూప్, హైదరాబాద్లో తమ తొలి టీవీఎస్ డీలర్షిప్ను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ అత్యాధునిక 3 సౌకర్యం (అమ్మకాలు, సేవ మరియు విడిభాగాలు) ప్రస్తుత మరియు భవిష్యత్ టీవీఎస్ కస్టమర్లకు సౌకర్యవంతమైన మరియు మెరుగైన అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది.
భారతదేశంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీదారులలో ఒకటైన టీవీఎస్ మోటర్ కంపెనీ, హైదరాబాద్లో తమ అధీకృత ప్రధాన డీలర్షిప్గా ఎం ఎస్ఏ టీవీఎస్ను స్వాగతించడానికి సంతోషిస్తుంది. ప్రపంచ స్థాయి ఉత్పత్తులు మరియు కస్టమర్ సేవలను అందించడంలో టీవీఎస్ నిబద్ధతను కొత్త షోరూమ్ ప్రతిబింబిస్తుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్రాక్ జోషి (జనరల్ మేనేజర్ - సేల్స్, టీవీఎస్ మోటర్ కంపెనీ) - షోరూమ్ ప్రారంభోత్సవం చేయగా, విశాల్ విక్రమ్ సింగ్ (ఏరియా సేల్స్ మేనేజర్, టీవీఎస్ మోటర్ కంపెనీ) - అత్యాధునిక వరాప్ ప్రారంభోత్సవం, వరుణ్ గుప్తా (ఏరియా సర్వీసెస్ మేనేజర్, టీవీఎస్ మోటర్ కంపెనీ) - పార్ట్స్ కౌంటర్ ప్రారంభోత్సవం చేశారు.

## మార్పును ప్రేరేపించేలా గాంత్ పే ధ్యాన్





ముంబై : భారతదేశంలో ప్రతి నాలుగు నిమిషాలకు ఒక మహిళకు రొమ్ము క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అవుతున్న నేపథ్యంలో క్యాన్సర్ సంరక్షణకు అడ్డంకులను అధిగమించడం చాలా ముఖ్యం. ఎందుకంటే చాలా కేసులను ముందుగానే గుర్తిస్తే సమర్థవంతంగా చికిత్స చేయవచ్చు. 75% మంది భారతీయ మహి ళలు స్క్రీనింగ్లను చేయించుకోకపోవడం లేదా నిర్లక్ష్యం చేయడం చేస్తున్నారని, 60% మంది స్నేహితులు, కుటుంబ సభ్యులతో రొమ్ము క్యాన్సర్ గురించి చర్చించడంలో అసౌకర్యంగా భావిస్తున్నారని ఒక సర్వే తెలిపింది. 'గాంత్ పే ధ్యాన్' (గడ్డలపై దృష్టి పెట్టండి) ప్రచారం ద్వారా, మహిళలు ఈ విధమైన స్క్రీనింగ్ లను చేయించుకోవడాన్ని, దాని గురించి చర్చించడాన్ని టాటా ట్రస్ట్స్ ప్రోత్సహిస్తోంది. తాము చేసే ఆహారంలో గడ్డలను (ముద్దగా మారడం, ఉండలు) నివారించడానికి వారు చేసే శ్రద్ధను వారి రొమ్ముల ముద్దలను తనిఖీ చేయడానికి కూడా విస్తరించాలని ఇది సూచిస్తుం ది. సాధారణ వంటగది పనిని స్వీయపరిశీలన, సాధికారత చర్యగా మారుస్తోంది. ఈ భారీ స్థాయి ప్రచారం ఇటీవల 'గాంత్ పే ధ్యాన్' వంట పుస్తకం ఆవిష్కరణతో ముగిసింది. ఇది 'మార్పును ప్రేరేపించడం, ఒకసారి ఒక వంటకం' అనే ప్రత్యేక ఉద్దేశ్యంతో వంటకాల తయారీలను కలిగి ఉన్న మొట్టమొదటి ప్రయ త్నం. ఇది ఆన్లైన్లో అందుబాటులో ఉంది. ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ వంటల పుస్తకం సహజంగా ముద్దలు కట్టేందుకు దారితీసే వంటకాలతో రూపొందించబడింది. ఈ వంటకాలను మాస్టర్ చెఫ్లు షిప్ర ఖన్నా, శాంతా శర్మా, అలాగే చెఫ్లు అనన్య బెనర్జీ, శైలజా ఏచూరి, ప్రియా గుప్తా, వరప్రసాద్ కార్త్యేని, లేబా అఫ్రఫ్లతో సహ ప్రచార కర్తలుగా మారిన నిపుణులైన భారతీయ చెఫ్ల నుండి సేకరించారు.
ఈ వంటల పుస్తకాన్ని ప్రముఖ పోషకాహార నిపుణురాలు రుజుతా దివేకర్, ప్రముఖ రొమ్ము క్యాన్సర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రాజేంద్ర బద్వే సమీక్షించారు. టాటా ట్రస్ట్స్ నుండి శిల్పి ఘోష్ నిర్వహించిన పాడ్కాస్ట్లో రొమ్ము క్యాన్సర్, మహిళల శ్రేయస్సు పోషకాహారం అనే అంశాలను అన్వేషించారు. ఈ వంటల పుస్తకం గత సంవత్సరం ట్రస్ట్స్ ప్రారం భించిన చెఫ్ సంజీవ్ కపూర్ నటించిన 'సామాజిక ప్రయోగం' చిత్రం 'గాంత్ పే ధ్యాన్' యొక్క పొడిగింపు. ఇది దేశవ్యాప్తంగా యువతలో, ఈ రంగంలో పని చేసే నిపుణులలో గణనీయమైన ఆసక్తిని రేకెత్తించింది.

## ఈటిఓ మోటర్స్తో చేతులు కలిపిన ఫ్లిక్స్బస్




హైదరాబాద్ : ప్రపంచ ట్రావెల్-టెక్ లీడర్ అయిన ఫ్లిక్స్బస్ ఇండియా , భారతదేశంలో తమ మొదటి ఎలక్ట్రిక్ బస్సు మార్గాన్ని ప్రారంభించడంతో తమ తొలి వార్షికోత్సవాన్ని వేడుకగా జరుపుకుంది, ఇది 2 ఉద్గారాలను తగ్గించడం మరియు పర్యావరణ అనుకూల ప్రయాణ అవకాశాలను ప్రోత్సహించడం అనే దాని నిబద్ధతలో ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుంది. ఈటిఓ మోటర్స్ భాగస్వామ్యంతో ఫ్లిక్స్బస్ ఇండియా చేపట్టిన ఈవీ బస్సు కార్యకలాపాలను హైదరాబాద్లోని ఐటీసీ కాకతీయ హోటల్లో తెలంగాణ ప్రభుత్వ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీలోని జర్మన్ రాయబార కార్యాలయంలో డిజిటల్ మరియు రవాణా కౌన్సెలర్ శ్రీ అలెగ్జాండర్ రెక్; థండర్ ప్లస్ సీఈఓ మరియు ఈటిఓ గ్రూప్ గ్రూప్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీ రాజీవ్ వైఎస్ఆర్ మరియు ఫ్లిక్స్బస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సూర్య ఖురానా కూడా హాజరయ్యారు.
ఈ ప్రారంభోత్సవ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఫ్లిక్స్బస్ మరియు ఈటిఓ మోటర్స్ కలిసి సాంకేతిక ఆధారిత ప్రత్యామ్నాయంతో తెలంగాణ మరియు దక్షిణ భారత దేశంలోని ప్రజల సుదూర పర్యావరణ అనుకూల ప్రయాణ అవసరాలను తీరుస్తాయి. రెండు కంపెనీలకు మేము అభినందనలు తెలియజేస్తున్నాము మరియు దేశవ్యాప్తంగా ఈ-బస్సుల స్వీకరణను వేగవంతం చేయడంలో వారు సహాయపడతారని ఆశిస్తున్నాము అని అన్నారు.

## లవ్డ్ బై డివోటీస్ను ప్రారంభించిన మేక్ మైట్రిప్




గురుగ్రామ్ : భారతదేశంలో ఆధ్యాత్మిక ప్రయాణం ఎంతో అభివృద్ధిని చూసింది, యాత్రా గమ్యస్థానాలు ఇప్పుడు మేక్ మైట్రిప్ వారి మొత్తం గదుల రాత్రి బుకింగ్స్ 3 ఆర్థిక సంవత్సరం 25లో 10% భాగస్వామం కలిగి ఉన్నాయి. ప్లాట్ ఫాంలో ఆధ్యాత్మికమైన గమ్యస్థానాల కోసం శోధనలు 2022తో పోల్చినప్పుడు 2024లో 46% పెరిగాయి, ఇది విశ్రాంత ప్రయాణాని కంటే విలక్షణంగా ఉండే ఎంతో అర్థవంతమైన మరియు ఆధ్యాత్మికంగా సుసంపన్నమైన ప్రయాణాల కోసం ప్రయాణికులలో పెరుగుతున్న ప్రాధాన్యతను సూచిస్తోంది. తమ అవసరాలకు తగిన విధంగా సదుపాయాలతో ఉన్న సరైన బసను కనుగొనడం వారికి ప్రాధాన్యతగా మారింది. బసను గుర్తించడం సులభతరం చేయడానికి, మేక్ మై ట్రిప్ లవ్డ్ బై డివోటీస్ ను పరిచయం చేసింది, దీనిలో 26 ప్రముఖ ఆధ్యాత్మిక గమ్యస్థానాలలో 450+ హోటల్స్ మరియు హోమ్ స్టేస్ యొక్క కలక్షన్ ఉంది. ఆధ్యాత్మిక ప్రయాణాల ప్రణాళిక ఊహలను తొలగించి ప్రయాణికులు సౌకర్యం, సౌకర్యం మరియు పొందడానికి తమ నిర్దిష్టమైన అవసరాలను కేటాయించే బసలను కనుగొనేలా ఇది హామీ ఇస్తుంది. ఈ పురోగతి గురించి, అంకిత్ ఖన్నా, చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్-హోటల్, గ్రోత్ ఎమర్జింగ్ బిజినెసెస్ మాట్లాడుతూ, మెరుగైన రహదారులు, రైలు మరియు ఎయిర్ ల కనక్టివిటీతో భారతదేశపు ఆధ్యాత్మిక గమ్యస్థానాలను చేరుకోవడం ఇంతకు ముందు కంటే సులభమైంది. నిజమైన ప్రయాణికుల అభిప్రాయాలు, టెక్నాలజీని వినియోగించి అభివృద్ధి చేయబడిన ఇది ప్రయాణికులు సరైన బసను కనుగొనడంలో సహాయపడుతుంది. లక్ష్యం సాధారణం- ప్రణాళికా ఒత్తిడ్ని తొలగించడం. అందువలన భక్తులు నిజంగా ఏది ప్రాధాన్యత గల తమ విశ్వాసం మరియు అనుభవం పైన దృష్టి కేంద్రీకరిస్తారు. అని అన్నారు.

## పశ్చిమ బెంగాల్లో అంబుజా నియోటియా గ్రూప్

# రూ.15,000 కోట్లకు పైగా పెట్టుబడి



కోల్కతా 5: తూర్పు భారతదేశంలోని ప్రముఖ వ్యాపార సంస్థ అంబుజా నియోటియా గ్రూప్, రాబోయే ఐదు సంవత్సరాలలో పశ్చిమ బెంగాల్లో ₹15,000 కోట్లకు పైగా ప్రతిష్టాత్మక పెట్టుబడి ప్రణాళికను ప్రకటించింది. ఈ పెట్టుబడులు ఆరోగ్య సంరక్షణ, ఆతిథ్యం, పర్యాటకం, నివాస మరియు వాణిజ్య రియల్ ఎస్టేట్ మరియు దాని రకమైన మొట్టమొదటి గోల్ఫ్-నేపథ్య టౌన్షిప్లో విస్తరించి, రాష్ట్ర ఆర్థిక వృద్ధి మరియు అభివృద్ధికి గ్రూప్ యొక్క దీర్ఘకాలిక నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. కోల్కతాలో జరిగిన 8వ బెంగాల్ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్లో మాట్లాడుతూ, అంబుజా నియోటియా గ్రూప్ ఛైర్మన్ హర్షవర్ధన్ నియోటియా, వ్యాపార అనుకూల వాతావరణాన్ని పెంపొందించినందుకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు మరియు దాని నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి, పెరుగుతున్న మౌలిక సదుపాయాలు మరియు ఆసియా మార్కెట్లకు సామీప్యతతో సహా బెంగాల్ యొక్క వ్యూహాత్మక ప్రయోజనాలను హైలైట్ చేశారు. గౌరవనీయ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నుండి చురుకైన పాలన మరియు మద్దతును కూడా ఆయన గుర్తించారు, ఇది ఈ ప్రాంతంలో పెట్టుబడి అవకాశాలను ఉత్ప్రేరకపరచడంలో సహాయపడింది.

## ఐపీవో కోసం అట్లాంటా ఎలక్ట్రికల్స్ సెబీకి డీఆర్హెచ్పీ

2024 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి పరిమాణంపరంగా పవర్, ఆటో, ఇన్వర్టర్ డ్యూటీ ట్రాన్స్ఫార్మర్ల తయారీకి సంబంధించి భారత్లోనే అగ్రశ్రేణి సంస్థల్లో ఒకటైన (మూలం: క్రిసిల్ రిపోర్ట్) అట్లాంటా ఎలక్ట్రికల్ లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) కోసం మార్కెట్ల నియంత్రణ సెబీకి పత్రాలను దాఖలు చేసింది. భారత్లో 200 మెగా వోల్ట్-యాంప్ (ఎంవీయే) మరియు 220 కిలోవోల్టు వరకు సామర్థ్యాలుండే ట్రాన్స్ఫార్మర్లను తయారు చేస్తున్న అతి కొద్ది సంస్థల్లో అట్లాంటా ఎలక్ట్రికల్స్ కూడా ఒకటి దీని ప్రకారం రూ. 400 కోట్ల వరకు షేర్లను తాజాగా జారీ చేయనుండగా, 38,10,895 వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధానంలో విక్రయించనున్నారు. అర్హత కలిగిన ఉద్యోగులకు కూడా షేర్లలో కొంత భాగం రిజర్వ్ చేయబడుతుంది. ఒక్కో షేరు ముఖవిలువ రూ. 2గా ఉంటుంది. కృపేష్భాయ్ నరహరిభాయ్ పటేల్, నిరాళ్ కృపేష్భాయ్ పటేల్, అమిష్ కృపేష్భాయ్ పటేల్, తన్మయ్ సురేంద్రభాయ్ పటేల్, నరహరిభాయ్ ఎస్ పటేల్ ఫ్యామిలీ ట్రస్ట్, పటేల్ ఫ్యామిలీ ట్రస్టీ ప్రైవేట్ లిమిటెడ్, నిరాళ్ పటేల్ ఫ్యామిలీ ట్రస్ట్, అమిష్ పటేల్ ఫ్యామిలీ ట్రస్ట్, తన్మయ్ పటేల్ ఫ్యామిలీ ట్రస్ట్ మరియు అట్లాంటా యూహెచ్వీ ట్రాన్స్ఫార్మర్స్ ఎల్ఎల్పీ ఈ కంపెనీకి ప్రమోటర్లుగా ఉన్నాయి.

## మూడోత్రైమాసికంలో కన్సాలిడేటెడ్

# ఆదాయం రూ. 4,807 కోట్లు




భారతదేశంలోని ప్రముఖ ఎక్స్ఛేంజ్ అయిన ఎన్ఎస్ఈ మూడోత్రైమాసికం లో రూ. 5,023 కోట్లు మరియు గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ. 3,974 కోట్లుగా ఉన్న ఏకీకృత మొత్తం ఆదాయాన్ని రూ. 4,807 కోట్లుగా నివేదించింది. మూడోత్రైమాసికం లో లావాదేవీ ఛార్జీల నుండి ఏకీకృత ఆదాయం రూ. 3,445 కోట్లుగా ఉంది, నగదు మార్కెట్ మరియు ఉత్పన్నాల విభాగంలో వాల్యూమ్లలో తగ్గుదల కారణంగా 4% వరుస తగ్గుదల. ఏకీకృత ప్రాతిపదికన, మూడోత్రైమాసికం లో మొత్తం వ్యయం 17% తగ్గి రూ. 1,084 కోట్లకు చేరుకుంది. డిసెంబర్ 31, 2024తో ముగిసిన తొమ్మిది నెలలకు, ఏకీకృత మొత్తం ఆదాయం సంవత్సరానికి 30% పెరిగి రూ. 14,780 కోట్లకు చేరుకుంది మరియు 25 మూడోత్రైమాసికంకి నికర లాభం రూ. 9,538 కోట్లు. 25 మూడోత్రైమాసికంలో ఒక్కో షేరుకు ఆదాయం (వార్షికం కానిది) 924లో రూ. 23.51 నుండి రూ. 38.54కి పెరిగింది, బోనస్ ఈక్విటీ షేర్ల జారీని పరిగణనలోకి తీసుకున్న తర్వాత.

## భారత్ టెక్స్ 2025లో భాగస్వామిగా గోకల్దాస్ ఎక్స్పోర్ట్స్

భారతదేశంలోని అతిపెద్ద వస్త్ర మరియు దుస్తుల తయారీదారులు మరియు ఎగుమతిదారులలో ఒకటైన గోకల్దాస్ ఎక్స్పోర్ట్స్, అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రపంచ వస్త్ర ఈవెంట్లలో ఒకటైన భారత్ టెక్స్ 2025లో సుస్థిరత భాగస్వామిగా తన అనుబంధాన్ని ప్రకటించింది. గోకల్దాస్ ఎక్స్పోర్ట్స్లో, స్థిరత్వం కేవలం ఒక బాధ్యత మాత్రమే కాదు, ఒక ప్రధాన వ్యాపార వ్యూహం. భారత్ టెక్స్ 2025లో స్థిరత్వ భాగస్వామిగా, బాధ్యతాయుతమైన మరియు స్థితిస్థాపక వస్త్ర తయారీ భవిష్యత్తును రూపొందించే అంతర్దృష్టులను పంచుకోవడం, ప్రపంచ వాటాదారులతో సహకరించడం మరియు సంభాషణలను నడిపించడం కోసం మేము ఎదురుచూస్తున్నాము అని గోకల్దాస్ ఎక్స్పోర్ట్స్ వైస్-ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివరామకృష్ణన్ గణపతి అన్నారు.

## బజాజ్ ఫిన్సర్వ్ మల్టీ క్యాప్ ఫండ్ని ప్రారంభించిన బజాజ్ ఫిన్సర్వ్

ముంబై : బజాజ్ ఫిన్సర్వ్ ఏఎంసి బజాజ్ ఫిన్సర్వ్ మల్టీ క్యాప్ ఫండ్ను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది, ఇది లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్ మరియు స్మాల్ క్యాప్ స్టాక్లలో పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండ్ ఈక్విటీ స్కీమ్. ఫండ్ సబ్స్క్రిప్షన్ కోసం ఫిబ్రవరి 6, 2025న తెరవబడి ఫిబ్రవరి 20, 2025 న ముగుస్తుంది. బజాజ్ ఫిన్సర్వ్ ఏఎంసి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గణేష్ మోహన్ మాట్లాడుతూ , బజాజ్ ఫిన్సర్వ్ మల్టీ క్యాప్ ఫండ్ ఇన్వెస్టర్లకు పట్టించుకోని ఆస్తులలో దాచిన విలువను అన్లాక్ చేయడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది. ఆకర్షణీయమైన ధరలకు మరియు వాటి అంతర్లీన విలువకు దిగువన అందుబాటులో ఉన్న కంపెనీలలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఇది విరుద్ధమైన వ్యూహాన్ని ఉపయోగిస్తుంది, అన్ని మార్కెట్ విభాగాలలో వృద్ధిని సంగ్రహించడం లక్ష్యంగా పెట్టుకుంది, అదే సమయంలో వారి వ్యాపార చక్రాల సమయంలో పూర్తిగా కార్యరూపం దాల్చడానికి అవకాశాలను అనుమతిస్తుంది. కేవలం రాబడిని కోరుకోవడం కంటే, మేము వ్యూహాత్మక అంతర్దృష్టి మరియు క్రమశిక్షణతో స్థిరమైన సంపదను నిర్మించడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

## మహీంద్రా ఎలక్ట్రిక్ ఆరిజిన్ 9 వేరియంట్ల బుకింగ్లు

ముంబై : పెరుగుతున్న డిమాండ్కు అనుగుణంగా వేరియంట్ల యొక్క దశలవారీ ఉత్పత్తి ని ఆరంభమైందని ప్యాక్ త్రీ కోసం డెలివరీలు మార్చి 2025 మధ్యలో ప్రారంభమవుతాయి; జూన్ మరియు ఆగస్టు 2025 మధ్య అన్ని ఇతర ప్యాక్ల మధ్య డెలివరి చేయనున్నట్టు తెలిపింది. మహీంద్రా యొక్క ఎలక్ట్రిక్ ఆరిజిన్ ఎస్యువి లు ప్రపంచాన్ని తలపించే ఫీచర్లతో కొత్త బెంచ్మార్క్ను సెట్ చేశాయి, ఇది అల్టిమేట్ ఇండియా ప్రైడ్ మూమెంట్గా నిలిచింది. బహుళ ధరల వద్ద ఈ వరల్డ్ బీటర్లను యాక్సెస్ చేయాలనుకునే కస్టమర్ల నుండి వచ్చిన అద్భుతమైన స్పందన కారణంగా, మహీంద్రా ఎక్స్ఈవీ 9 ఈ మరియు బిఈ 6 క్క పూర్తి లైనప్ ఫిబ్రవరి 14, 2025, నుండి బుకింగ్కు అందుబాటులో ఉంది, దని మహీంద్ర ప్రకటించింది.

## బ్రైట్‌కామ్ గ్రూపునకు రూ.34 కోట్ల ఫైన్

**న్యూఢిల్లీ:** ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లను అక్రమంగా మార్చినందుకు హైదరాబాద్‌కు చెందిన డిజిటల్ మార్కెటింగ్ సర్వీసుల కంపెనీ బ్రైట్‌కామ్‌గ్రూపు ప్రమోటర్లతోపాటు మరికొందరికి మార్కెట్ రెగ్యులేటర్ సెబీ రూ.34 కోట్ల ఫైన్‌వేసింది. బ్రైట్‌కామ్ గ్రూపు లిమిటెడ్(బీజీఎల్) ప్రమోటర్లు సురేశ్ కుమార్‌రెడ్డి, కంచర్ల విజయ్‌కు రూ.15 కోట్ల ఫైన్ పడింది. వీరిద్దరూ సెక్యూరిటీ మార్కెట్లలో లావాదేవీలు చేయకుండా ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. డైరెక్టర్ వంటి ఉన్నత స్థాయి పోస్టులు చేపట్టవద్దని సెబీ ఆదేశించింది. బీజీఎల్‌కు చెందిన వై.శ్రీనివాస రావుకు రూ.రెండుకోట్లు, యెర్రగొండి రమేశ్ రెడ్డికి రూ.కోటి జరిమానా వేసింది.

# ఎస్‌బీఐ లాభం 84 శాతం జంప్




**న్యూఢిల్లీ:** స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) నికర లాభం కిందటేడాది అక్టోబర్- డిసెంబర్ (క్యూ3) లో 84 శాతం పెరిగింది. 2023 డిసెంబర్ క్వార్టర్‌లో రూ.9,164 కోట్ల నికర లాభం రాగా, క్యూ3 లో రూ.16,891 కోట్లు వచ్చాయి. నికర వడ్డీ ఆదాయం రూ.39,816 కోట్ల నుంచి 4 శాతం వృద్ధి చెంది రూ.41,445.5 కోట్లకు చేరుకుంది. ఇతర ఆదాయం మాత్రం 3.65 శాతం తగ్గి రూ.11,040.76 కోట్లుగా నమోదైంది. మొండిబాకీల కోసం చేసే ప్రొవిజన్లు మాత్రం క్యూ3 లో 32.4 శాతం పెరిగాయి. 2023 డిసెంబర్ క్వార్టర్‌లో రూ.911.06 కోట్లను ప్రొవిజన్ల కోసం కేటాయించిన ఎస్‌బీఐ, క్యూ3 లో రూ. 3,823 కోట్లను పక్కన పెట్టింది. గ్రాస్ నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పీఏ) రేషియో కిందటేడాది సెప్టెంబర్ క్వార్టర్‌లో 2.13 శాతం ఉంటే డిసెంబర్ క్వార్టర్‌లో 2.07 శాతంగా రికార్డయ్యింది. నెట్ ఎన్‌పీఏల రేషియో 0.53 శాతం దగ్గర ఫ్లాట్‌గా ఉంది. ఎస్‌బీఐ ఇచ్చిన లోన్లు ఏడాది ప్రాతిపదికన క్యూ3 లో 13.49 శాతం పెరిగాయి. ముఖ్యంగా ఎస్‌ఎంఈలకు ఇచ్చిన లోన్లు 18.7 శాతం వృద్ధి చెందగా, వ్యవసాయ రుణాలు 15.31 శాతం, కార్పొరేట్ రుణాలు 14.86 శాతం, రిటైల్ లోన్లు 11.65 శాతం పెరిగాయి. క్యూ3 రిజల్ట్స్ నిలకడగా ఉన్నాయని ఎస్‌బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి అన్నారు. వివిధ దేశాల మధ్య కొనసాగుతున్న ట్రేడ్ వార్ ప్రభావం ఇంకా మనపై పడలేదని, ఇన్‌ఫ్లేషన్ మరింత తగ్గుతుందని అన్నారు. 'అన్‌సెక్యూర్డ్ లోన్లపై 30-35 శాతం గ్రోత్ ఉండకపోవచ్చు. కానీ డబుల్ డిజిట్ గ్రోత్ నమోదు చేస్తాం' అని శెట్టి అన్నారు.

### ఐదు రెట్లు పెరిగిన ఎయిర్‌టెల్ లాభం




టెలికం ఆపరేటర్ ఎయిర్‌టెల్ గత డిసెంబరుతో ముగిసిన మూడో క్వార్టర్ ఫలితాలను గురువారం ప్రకటించింది. ఈసారి కంపెనీ నికర లాభం ఐదు రెట్లు పెరిగి రూ.16,134.6 కోట్లు అయింది. 2023 డిసెంబర్ క్వార్టర్‌లో రూ.2,876.4 కోట్లు వచ్చాయి. కార్యకలాపాల నుంచి రూ.45,129.3 కోట్ల రెవెన్యూ వచ్చింది. ఏడాది ప్రాతిపదికన ఇది 19 శాతం పెరిగింది. కన్సాలిడేటెడ్ లెక్కన లాభం 19 శాతం పెరిగి రూ.5,514 కోట్లకు చేరింది. ఒక్కో కస్టమర్ నుంచి వచ్చే సగటు ఆదాయం (ఏఆర్‌పీయూ) రూ.208 నుంచి రూ.245కు చేరింది.

# ఆటో సేల్స్ 7 శాతం అప్

- 16 శాతం పెరిగిన పీవీల అమ్మకాలు



**న్యూఢిల్లీ:** మనదేశంలో వాహనాల రిటైల్ అమ్మకాలు గత నెలలో ఏడు శాతం పెరిగి 22,91,621 యూనిట్లకు చేరాయి. గత ఏడాది జనవరిలో 21,49,117 యూనిట్లు అమ్ముడయ్యాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఫాడా) తెలిపింది. ప్యాసింజర్ వెహికల్స్ (పీవీ) అమ్మకాలు ఏడాది ప్రాతిపాదికన 16 శాతం ఎగిసి 4,65,920 యూనిట్లకు చేరాయని ఫెడరేషన్ ప్రెసిడెంట్ సీఎస్ విఘ్నేశ్వర్ చెప్పారు. టూవీలర్లు, త్రీవీలర్లు, ట్రాక్టర్లు, కమర్షియల్ వెహికల్స్ అమ్మకాలు కూడా బాగున్నాయని చెప్పారు. ఇన్వెంటరీ స్థాయిలు 50-55 రోజుల స్థాయికి పడిపోయాయి. టూవీలర్ల అమ్మకాలు నాలుగు శాతం పెరిగి 15,25,862 యూనిట్లకు చేరాయి. కమర్షియల్ వెహికల్స్ అమ్మకాలు ఎనిమిది శాతం పెరిగి 99,425 యూనిట్లకు ఎగిశాయి. ట్రాక్టర్ సేల్స్ ఐదు శాతం పెరిగి 93,381 యూనిట్లకు చేరాయి.

## నెఫ్రోప్లస్ చేతికి ఏడు క్లినిక్స్

**హైదరాబాద్ , వెలుగు:** కిడ్నీ రోగులకు డయాలసిస్ సేవలు అందించే హైదరాబాద్ కంపెనీ నెఫ్రోప్లస్ ఫిలిప్పీన్స్‌లో ఏడు డయాలసిస్ క్లినిక్స్‌ను కొన్నది. ఈ అక్విజిషన్‌ద్వారా ఫిలిప్పీన్స్‌లోనే అతిపెద్ద డయాలసిస్ ప్రొవైడర్‌గా ఎదిగినట్టు తెలిపింది. కంపెనీ ఈ దేశంలో 36 క్లినిక్స్‌ను నిర్వహిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 270 నగరాల్లో 475 డయాలసిస్ క్లినిక్స్‌ను నిర్వహిస్తున్నామని ఫౌండర్ వుప్పల విక్రమ్ చెప్పారు.



## ఎంఎస్‌ఏ గ్రూప్ డీలర్‌షిప్ ప్రారంభం

**హైదరాబాద్, వెలుగు:** ఆటోమోటివ్ పరిశ్రమకు చెందిన సంస్థ ఎంఎస్‌ఏ గ్రూప్, హైదరాబాద్‌లో గురువారం తమ తొలి టీవీఎస్ డీలర్‌షిప్‌ను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఇక్కడ 3ఎస్ ఫెసిలిటీ (అమ్మకాలు, సేవ, విడిభాగాలు) ఉంటుంది. ప్రస్తుత, కొత్త టీవీఎస్ కస్టమర్లకు సౌకర్యవంతమైన, మెరుగైన అనుభవాన్ని అందించేలా షోరూమ్‌ను తీర్చిదిద్దామని తెలిపింది. ప్రారంభోత్సవంలో టీవీఎస్ సీనియర్‌ఎగ్జిక్యూటివ్‌లు కేంద్రాంక్ జోషి, విశాల్ విక్రమ్ సింగ్, వరుణ్ గుప్తా పాల్గొన్నారు.




## నైపుణ్యంపై దృష్టి పెట్టండి

- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్

**హైదరాబాద్, వెలుగు:** నైపుణ్యం, విస్తరణ, వ్యాపార సామర్థ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం, సమాచార సాంకేతికత (ఐటీ) విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ కంపెనీలకు సూచించారు. రాష్ట్రంలో గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల (జీసీసీ) వృద్ధి కోసం ప్రభుత్వంతో వ్యాపార ప్రముఖులు చర్చించేందుకు హైదరాబాద్‌లో మూవ్ ఇన్ సింక్ జీసీసీ కాన్‌క్లేవ్ 2025 నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు ఆర్థిక వృద్ధికి మూలమన్నారు. ఇవి మన ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైన వృద్ధి శక్తిగా మారాయన్నారు. హైదరాబాద్ అన్నింటా మొదటిస్థానంలో ఉందని, దీనికి గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల సహకారం ఎంతో ఉందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన టైర్2 సిటీల పాలసీ ద్వారా హైదరాబాద్ వెలుపల కంపెనీలు ఏర్పాటు చేస్తే ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు జయేశ్ రంజన్ తెలిపారు.

## హెన్లియస్ బయోటెక్‌తో డాక్టర్ రెడ్డీస్ ఒప్పందం

**న్యూఢిల్లీ:** క్యానర్స్ చికిత్సలో వాడే ఓ డ్రగ్‌ను చైనీస్ కంపెనీతో కలిసి డాక్టర్ రెడ్డీస్ అమ్మనుంది. ఇందుకు సంబంధించి డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ చైనీస్ సబ్సిడరీ, షాంఘై హెన్లియస్ బయోటెక్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. డార్జాలెక్స్, డార్జాలెక్స్ ఫాస్ప్రోకి బయోసిమిలర్ అయిన హెచ్‌ఎల్‌ఎక్స్ 15 ను ఈ రెండు కంపెనీలు తయారు చేసి, అమ్మనున్నాయి. ఒప్పందం ప్రకారం హెన్లియస్ డ్రగ్‌ను డెవలప్ చేయడంతో పాటు, తయారు చేస్తుందని, అమ్ముతుందని డాక్టర్ రెడ్డీస్ పేర్కొంది. యూఎస్, యూరప్‌లో అమ్మేందుకు డాక్టర్ రెడ్డీస్‌కు ఎక్స్‌క్లూజివ్ రైట్స్ దక్కుతాయి. ఈ రైట్స్ పొందేందుకు హెన్లియస్‌కు మొత్తం 131.6 మిలియన్ డాలర్లను కంపెనీ చెల్లిస్తుంది. 33 మిలియన్ డాలర్లను అడ్వాన్స్‌గా ఇవ్వడంతో పాటు, సేల్స్‌పై రాయల్టీ, మైలురాయి దాటితే అదనపు పేమెంట్స్ కూడా చెల్లించాల్సి ఉంటుంది.

## ఈ నెల 12 నుంచి హెక్సావేర్ ఐపీఓ

- ఐటీ సెక్టార్‌లో అతిపెద్ద ఇష్యూ ఇదే

**న్యూఢిల్లీ:** ప్రైవేట్ ఈక్విటీ కంపెనీ కార్లైల్‌పెట్టుబడులు ఉన్న ఐటీ కంపెనీ హెక్సావేర్ టెక్నాలజీ ఈ నెల 12-14 తేదీల మధ్య ఐపీఓకు రానుంది. ఇష్యూ ద్వారా రూ.8,750 కోట్లు సేకరించనుంది. ప్రైస్ బ్యాండ్‌ను రూ.674-708 మధ్య నిర్ణయించారు. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ ఈ నెల 11న ఉంటుంది. అప్పర్ ఎండ్ ప్రైస్ బ్యాండ్ ప్రకారం కంపెనీ వాల్యుయేషన్‌ను రూ.43 వేల కోట్లుగా లెక్కించారు. ఇది పూర్తిగా ఆఫర్ ఫర్‌సేల్ (ఓఎఫ్ ఎస్ ) విధానంలో ఉంటుంది. ఫ్రెష్ ఇష్యూ లేదు. ఓఎఫ్‌ఎస్ కింద ప్రమోటర్ సీఏ మాగ్నమ్ హోల్డింగ్స్ షేర్లను అమ్ముతుంది. దీనివల్ల కంపెనీకి ఎలాంటి ఆదాయమూ రాదు. మనదేశంలో ఐటీ ఐపీఓల్లో ఇదే అతిపెద్దది. టీసీఎస్ 20 ఏళ్ల కిందట రూ.4,700 కోట్లు సేకరించింది.

## జొమాటో గ్రూపు కొత్త పేరు ఎటర్నల్

**న్యూఢిల్లీ:** జొమాటో గ్రూప్ పేరు ఎటర్నల్‌గా మారింది. పేరు మార్చడానికి బోర్డు డైరెక్టర్లు ఆమోదం తెలిపారని కంపెనీ ప్రకటించింది. ఎటర్నల్ కింద జొమాటో, బ్లింకిట్, డిస్ట్రిక్ట్, హైపర్‌ప్యూర్ బిజినెస్‌లు ఉంటాయి. జొమాటో డాట్ కామ్‌ను ఎటర్నల్ డాట్ కామ్‌గా, మార్కెట్‌లో స్టాక్ టిక్కర్ పేరును జొమాటో నుంచి ఎటర్నల్‌కు మార్చనున్నారు. జొమాటో ప్రస్తుతం సెన్సెక్స్‌లో ట్రేడవుతున్న విషయం తెలిసిందే. బ్లింకిట్‌ను కొనుగోలు చేసినప్పటి నుంచి జొమాటోకి బదులుగా ఎటర్నల్ పేరును ఇంటర్నల్‌గా వాడుతున్నామని కంపెనీ సీఈఓ దీపిందర్ గోయెల్ పేర్కొన్నారు. ఎటర్నల్ పేరు మీద కొత్త లోగోను కూడా లాంచ్ చేశామన్నారు..

## హైదరాబాద్–విజయవాడ మార్గంలో ఫ్లిక్స్ ఈ–బస్సులు




**హైదరాబాద్, వెలుగు:** ఎలక్ట్రిక్ బస్సు సేవలు అందించే ట్రావెల్ టెక్ కంపెనీ ఫ్లిక్స్‌బస్ ఇండియా హైదరాబాద్-విజయవాడ మార్గంలో నాలుగు ఎలక్ట్రిక్ బస్సు సేవలను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది. ఈటిఓ మోటర్స్ భాగస్వామ్యంతో ఫ్లిక్స్‌బస్ ఇండియా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ నెల చివరిలో ప్రారంభమయ్యే కార్యకలాపాలకు ముందు రెండు వారాల టెస్ట్ రన్ జరుగుతుంది. తదనంతరం బ్యాటరీ పనితీరు, ప్రయాణీకుల బుకింగ్ వంటి కొలమానాల ఆధారంగా సేవలు అందిస్తారు. బస్సుల బ్యాటరీల చార్జింగ్‌కోసం 240 కిలోవాట్ల ఫాస్ట్ చార్జర్లను వాడతారు. ఈ సందర్భంగా ఫ్లిక్స్‌బస్ ఇండియా ఎండి సూర్య ఖురానా మాట్లాడుతూ ప్రారంభ ఆఫర్‌గా హైదరాబాద్-విజయవాడ మార్గంలో టికెట్‌ను రూ.99కే అందిస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా 200లకుపైగా నగరాల్లో సేవలు అందిస్తున్నామని ఆయన చెప్పారు.

GENERAL NEWS జనరల్

## ప్రైవేట్ ఆస్తులపై సీసీఎల్ఏకు అధికారాల్లేవ్

- నిషేధిత జాబితాలో చేర్చడానికి వీల్లేదు: హైకోర్టు



**హైదరాబాద్, వెలుగు:** ప్రైవేట్ ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చే అధికారం ప్రభుత్వానికి లేదని హైకోర్టు తెలిపింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలోని తన వ్యవసాయ భూమిని అమ్ముకుందామంటే ధరణి పోర్టల్‌లో స్లాట్ బుకింగ్‌కు అవకాశం లేకుండా బ్లాక్ చేశారని బాచుపల్లికి చెందిన ఎస్. వెంకట సుబ్బయ్య హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి గురువారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫున న్యాయవాది కటిక రవీందర్‌రెడ్డి వాదనలు వినిపించారు. "పిటిషనర్ సర్వే నెంబర్132/సి/బి/1/2లోని 1.26 ఎకరాలను సాదా బైనామా కింద కొనుగోలు చేశారు. 1992లో చట్టప్రకారం క్రమబద్ధీకరించుకున్నారు. దీనికి సంబంధించి పట్టా కూడా జారీ అయింది. పిటిషనర్ ఈ భూమిని అమ్ముకునేందుకు రిజిస్ట్రేషన్ ఫీజు తదితరాల కింద ఇ-చలాన్ రూపంలో రూ.30.35 లక్షలు చెల్లించారు. విక్రయం కోసం ధరణిలో స్లాట్ బుక్ చేసుకోవాలనుకుంటే సర్వే నెంబర్ బ్లాక్ చేశారు. జుల్ఫికర్ అలీఖాన్ అనే వ్యక్తి ఇచ్చిన వినతిపత్రం ఆధారంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) రిజిస్ట్రేషన్ కాకుండా ఉత్తర్వులు జారీ చేశారు. ఇలా రిజిస్ట్రేషన్‌ను నిలిపివేసే అధికారం సీసీఎల్ఏకు లేదు" అని వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ కింద అనుసరించాల్సిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చలేరని, మార్గదర్శకాలకు విరుద్ధంగా తీసుకున్న నిర్ణయాలు చెల్లుబాటు కావని స్పష్టం చేశారు. అంతేగాకుండా సెక్షన్ 22ఏలో ఆస్తులను చేర్చే అంశానికి సంబంధించి వింజమూరి రాజగోపాలాచారి వర్సెస్ రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి కేసులో ఇదే హైకోర్టు ఫుల్‌బెంచ్ మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. నిషేధిత జాబితాలోని ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయరాదన్న మార్గదర్శకాలను రిజిస్ట్రేషన్ అధికారులు అమలు చేయాల్సి ఉందన్నారు. అందువల్ల పిటిషనర్‌కు చెందిన పత్రాలను పరిశీలించి రిజిస్ట్రేషన్, స్టాంపుల చట్టం ప్రకారం ఉన్నట్టయితే ఉత్తర్వుల కాపీ అందిన 4 వారాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశిస్తూ విచారణను ముగించారు.

# రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్

- గురువారం 15,752 మెగావాట్ల డిమాండ్ నమోదు
- కరెంటు కొనుగోళ్లలో వెయ్యి కోట్లను ఆదా చేసిన విద్యుత్ సంస్థలు
- 13 నెలలు విద్యుత్ ఆప్టిమైజేషన్ చేసిన డిస్కంలు



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రికార్డులు తిరగరాస్తున్నది. గతంలో మార్చి, ఏప్రిల్ నెలల్లో ఉండే అధిక డిమాండ్ ఫిబ్రవరి ప్రారంభంలో, జనవరి ఎండింగ్ వరకే వచ్చేసింది. ఫిబ్రవరిలోని ఉష్ణోగ్రతలు అధికమవడం, యాసంగి పంటల సాగు పుంజుకోవడంతో రాష్ట్రంలో విద్యుత్ వాడకం గణనీయంగా పెరుగుతున్నది. గతేడాది మార్చి8న అత్యధిక విద్యుత్ డిమాండ్ 15,623 మెగావాట్‌లు కాగా.. ఈ సారి ఫిబ్రవరి 6న 15,752 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదై రాష్ట్రంలో పీక్ డిమాండ్ రికార్డులను బద్దలు కొట్టింది. ఫిబ్రవరిలోనే రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఏర్పడడంతో ఈ సారి వేసవిలో రాష్ట్రంలో విద్యుత్ పీక్ డిమాండ్ 17 వేల మెగావాట్లకు చేరే అవకాశం ఉందని విద్యుత్ అధికారులు అంచనా వేస్తున్నారు. గతేడాది డిసెంబర్ నెలతో పోలిస్తే 13.49శాతం, జనవరి నెలతో పోలిస్తే 10.10శాతం అధికంగా డిమాండ్ నమోదైంది. డిమాండ్ ఎంత పెరిగినా సరఫరా చేసేందుకు విద్యుత్ సంస్థలు సిద్ధంగా ఉండాలని సర్కారు అధికారులను ఆదేశించింది.

**పెద్దమొత్తంలో డబ్బు ఆదా!**

విద్యుత్ పంపిణీ సంస్థలు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా గతంలో ఉన్న 9134 మెగావాట్ ల లాంగ్ టర్మ్ కాంట్రాక్టెడ్ అగ్రిమెంట్స్ ఉన్న విద్యుత్ ప్లాంట్ల నుంచి కరెంట్ కొనుగోళ్లు చేస్తూనే షార్టేజ్ ఉన్నప్పుడు పవర్ ఎక్స్ఛేంజీ ద్వారా కొనుగోళ్లు చేస్తున్నారు. విద్యుత్ కొరత టైమ్‌లో బయట తక్కువ ధరకు లభ్యమైన సమయంలో లాంగ్ టర్మ్ అగ్రిమెంట్ లు ఉన్నప్పటికీ ఖరీదైన థర్మల్ పవర్ స్టేషన్‌లను బ్యాక్‌డౌన్ చేసి తక్కువ ధరకు పవర్ ఎక్స్ఛేంజీ నుంచి కొంటున్నరు. దీంతో విద్యుత్ కొనుగోళ్లలో విద్యుత్ సంస్థలు భారీ డబ్బు ఆదా చేశాయి. ఇటీవల డిసెంబర్, జనవరి నెలలలో విద్యుత్ సంస్థలు యూనిట్‌కు యావరేజీగా రేట్ రూ.2.69 నుంచి రూ.2.82 చొప్పున కొనుగోళ్లు చేశాయి. ఖరీదైన థర్మల్ పవర్ కేంద్రాల నుంచి యూనిట్‌కు సగటున రూ.3.97 నుంచి రూ.4.18 వరకు ఖర్చవుతుంది. ఈ నేపథ్యంలో థర్మల్ స్టేషన్‌లను బ్యాక్ డౌన్ చేసి పవర్ ఎక్స్ఛేంజీ నుంచి తక్కువ ధరకు కొనుగోళ్లు చేయడం ద్వారా డిసెంబర్ నెలలో రూ.196.68 కోట్లు ఆదా జరిగింది. ఇలా గత 2023 డిసెంబర్ నుంచి 2025 జనవరి వరకు గడిచిన 13 నెలల్లో రూ.982.66 కోట్లు ఆదా చేసినట్టు విద్యుత్ వర్గాలు వెల్లడించాయి.

**వినియోగదారులపై తగ్గిన భారం**

విద్యుత్ సంస్థలు ఇలా వెయ్యికోట్ల వరకు ఆదా చేయడంతో రాష్ట్ర వినియోగదారులపై అంతమేరకు భారం తగ్గింది. పవర్ బ్యాంకింగ్ పాలసీ, ఆప్టిమైజేషన్ వంటి చర్యలతో కరెంట్‌ను తక్కువ ధరకు కొనుగోళ్లు చేసి విద్యుత్ సంస్థలకు అధిక భారం పడకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంతో అధిక చార్జీల భారం నుంచి వినియోగదారులకు రిలీఫ్ లభించినట్లయింది.



## ప్రమాదంలో ప్రింట్ మీడియా

**పూర్వ వైభవం రావాలంటే మేనేజ్మెంట్ల తీరు మారాలి: దేవులపల్లి అమర్**

**హైదరాబాద్, వెలుగు:** డిజిటల్ మీడియా వినియోగం పెరగడంతో ప్రింట్ మీడియా సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని సీనియర్ జర్నలిస్టు దేవులపల్లి అమర్ అన్నారు. డిజిటల్, ఎలక్ట్రానిక్ మీడియా ఉపయోగం పెరగడంతో వార్తా పత్రికల సర్క్యులేషన్, ప్రకటనల ఆదాయం తగ్గిందని, అనేక ప్రఖ్యాత పత్రికా సంస్థలు నిలదొక్కుకోవడానికి ఇబ్బంది పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ వీసీ ప్రొఫెసర్ ఎస్ బషీరుద్దీన్ 89వ జయంతి సందర్భంగా గురువారం అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో ఏర్పాటు చేసిన సభలో అమర్ స్మారకోపన్యాసం చేశారు. డిజిటల్ యుగంలో తప్పుడు వార్తల వ్యాప్తి పెరిగిందని, దీన్ని అరికట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. పత్రికలకు పూర్వ వైభవం రావాలంటే మేనేజ్మెంట్ల ధోరణి మారాలని, వ్యాపార దృష్టితో కాకుండా ప్రజా సమస్యల పరిష్కార కోణంలో పనిచేయాలని సూచించారు. ఒక్కో పత్రిక ప్రింట్‌కు దాదాపు రూ.30 ఖర్చయితే.. దానిని మార్కెట్లో అమ్మేది రూ.5 నుంచి 7 మాత్రమేనని చెప్పారు. కార్యక్రమంలో ఓపెన్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ ఎల్ విజయకృష్ణారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ పుష్పా చక్రపాణి పాల్గొన్నారు.

## వ్యర్థాల నిర్వహణపై నిర్లక్ష్యం

**జీటీఎన్ ఇంజనీరింగ్ కంపెనీకి చెందిన రూ.51 లక్షలు సీజ్ చేసిన ఈడీ**




**హైదరాబాద్, వెలుగు:** పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనలు పాటించని జీటీఎన్ ఇంజనీరింగ్ (ఇండియా) లిమిటెడ్‌కు చెందిన బ్యాంక్ అకౌంట్స్‌లోని రూ.51.24 లక్షలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జప్తు చేసింది. కంపెనీ నుంచి వెలువడే వ్యర్థాలను శుద్ధి చేసే ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్వహణకు ఖర్చు చేయాల్సిన డబ్బును దారి మళ్లించినట్లు గుర్తించిన ఈడీ.. ప్లాంట్ నిర్వహణకయ్యే ఖర్చు మొత్తాన్ని తాత్కాలికంగా సీజ్ చేసింది. ఈ మేరకు హైదరాబాద్ జోన్ ఈడీ కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించింది. సంగారెడ్డి జిల్లాలోని జీటీఎన్ ఇంజనీరింగ్ లిమిటెడ్ (పర్ఫెక్ట్ నిట్టర్స్) పరిశ్రమ నుంచి వెలువడే వ్యర్థాలను శుద్ధి చేసేందుకు ఏర్పాటు చేసిన ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఈటీపీ)ను వినియోగించలేదు. దీని ద్వారా కంపెనీకి రూ.51.24 లక్షలు ఆదా అయ్యింది. వ్యర్థాలను శుద్ధి చేయకుండా నిర్లక్ష్యం వహించడంతో పరిసర ప్రాంతాల్లోని నీరు, వాతావరణం కలుషితం అయ్యాయి. వ్యర్థాలను తరలించడం కోసం కంపెనీ రూ.23.83 లక్షలు ఖర్చు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. నిబంధనలు పాటించకపోవడంతో వాతావరణ కాలుష్యం జరిగిందని పేర్కొంటూ పీసీబీ సంగారెడ్డి జిల్లా అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో గతంలో కేసు ఫైల్ చేసింది. ఈ కేసు చార్జ్‌షీట్ ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసింది. ప్లాంట్ నిర్వహణకు ఖర్చు చేయకుండా ఇతర అవసరాల కోసం నిల్వ ఉంచిన నిధులను జప్తు చేసింది.



ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకులు జగ్గీ వాసుదేవ్ గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో సీఎంను కలిసిన సద్గురు.. ఈశా ఫౌండేషన్ కొనసాగిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి వివరించారు.



## టీజీపీఎస్సీని విజిట్ చేసిన మహారాష్ట్ర కమిషన్ ప్రతినిధి

**హైదరాబాద్, వెలుగు:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను గురువారం మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతినిధి ధనశ్రీ నటేకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు కమిషన్ అధికారులు స్వాగతం పలికారు. టీజీపీఎస్సీలో అమలు చేస్తున్న పలు విధానాలను కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం ఆమెకు వివరించారు. తెలంగాణలో అమలు చేస్తున్న పలు విధానాలను మహారాష్ట్రలోను అమలు చేస్తామని ధనశ్రీ నటేకర్ చెప్పారు. కార్యక్రమంలో టీజీపీఎస్సీ సెక్రటరీ నవీన్ నికోలస్, పలువురు మెంబర్లు ఉన్నారు.



# సౌతాఫ్రికా టి20 లీగ్ టైటిల్ రేసులో సన్‌రైజర్స్

## సూపర్ కింగ్స్ 6 వికెట్ల తేడాతో చిత్తు

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో డిఫెండింగ్ చాంపియన్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ మరోసారి టైటిల్ రేసులో నిలిచింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో జొబర్గ్ సూపర్ కింగ్స్‌ను చిత్తు చేసి క్వాలిఫయర్2కు అర్హత సాధించింది. సెంచూరియన్ వేదికగా సాగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సూపర్ కింగ్స్ తొలుత బౌలింగ్ చేసింది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి 184 పరుగులు చేసింది. ఓపెనర్లు బెడింగ్‌హాం (14 బంతుల్లో 27), టోనీ డి జోర్జి (9 బంతుల్లో 14) ధాటిగా ఇన్నింగ్స్ ఆరంభించగా, జోర్డాన్ హెర్మాన్ (16 బంతుల్లో 12), అబెల్ (10 బంతుల్లో 10) నిరాశపరిచారు. ఈ క్రమంలో ఐడెన్ మార్క్రమ్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. 40 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్ల సాయంతో 62 పరుగులు చేసి ఆఖరి వరకు అజేయంగా నిలిచాడు. మిగతా వాళ్లలో వికెట్ కీపర్ బ్యాటర్ ట్రిస్టన్ స్టబ్స్ 21 బంతుల్లో 26 పరుగులు చేయగా, ఆఖర్లో మార్కో జాన్సెన్ మెరుపు ఇన్నింగ్స్ (12 బంతుల్లో 23) ఆడాడు. ఫలితంగా సన్‌రైజర్స్ 6 వికెట్లు నష్టానికి 184 పరుగులు నమోదు చేయగలిగింది. జొబర్గ్ సూపర్ కింగ్స్ బౌలర్లలో ఇమ్రాన్ తాహిర్, విల్‌జోయెన్ చెరో 2 వికెట్లు దక్కించుకోగా, మహీశ్ తీక్షణ, మొయిన్ అలీ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక లక్ష్య ఛేదనలో జొబర్గ్ శుభారంభమే అందుకున్నా దానిని కొనసాగించలేకపోయింది. ఓపెనర్లలో డెవాన్ కాన్వే (20 బంతుల్లో 30) రాణించగా, కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ (18 బంతుల్లో 19) మాత్రం విఫలమయ్యాడు. మిగిలిన ఆటగాళ్లలో జేపీకింగ్ (9), విహాన్ ల్యూబే (13), మొయిన్ అలీ (0),




హార్డస్ విల్‌జోయెన్ (14) పూర్తిగా నిరాశపరచగా, వికెట్ కీపర్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టో ధనాధన్ దంచికొట్టాడు. కేవలం 17 బంతుల్లోనే 37 పరుగులు సాధించాడు. అతడికి తోడుగా ఇవాన్ జోన్స్ (17 బంతుల్లో 22 నాటౌట్) రాణించాడు. కానీ అప్పటికేపరిస్థితి చేజారిపోయింది. 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 7 వికెట్లు నష్టపోయిన జొబర్గ్ సూపర్ కింగ్స్ 152 పరుగులకేపరిమితమైంది. దీంతో 32 పరుగుల తేడాతో గెలుపొందిన సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ జొబర్గ్‌ను ఎలిమినేట్ చేసి క్వాలిఫయర్2కు అర్హత సాధించింది.

# ఐపిఎల్ ఆరెంజ్ క్యాప్ హీరోస్

## బ్యాటింగ్ నైపుణ్యాలతో చెరగని ముద్ర

### ఈ యేడాది ఎవరిని వరించేనో?



**న్యూఢిల్లీ;** ఐపిఎల్ 2025 సమీపిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రతిష్టాత్మక టి20 టోర్నమెంట్ కోసం ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎదురు చూస్తున్నారు. టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మన్‌కు ప్రదానం చేసే ఆరెంజ్ క్యాప్‌ను గెలుచుకోవడానికి ప్రతీ ఆటగాడు పోటీపడతాడు. త్వరలో జరగబోయే ఐపీఎల్‌లో ఈ ఏడాది ఆరెంజ్ క్యాప్ ఎవరికి దక్కుతుందనేది ఆసక్తిని కలిగిస్తోంది. ఆరెంజ్ క్యాప్ విజేతలు తమ సుప్రీం బ్యాటింగ్ నైపుణ్యాలతో ఐపీఎల్ చరిత్రలో చెరగని ముద్ర వేశారు. ఐపీఎల్ ప్రారంభమైన 2008-2025 ఇప్పటి వరకూ ఆరెంజ్ క్యాప్ విజేతల జాబితాలో తొలిసారి ఆస్ట్రేలియా ప్లేయర్ షాన్ మార్ష్ కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరపున ఆడి 616 పరుగులు చేశాడు. తదుపరి వరుసగా మాథ్యూస్ హెడెన్ (2009), సచిన్ టెండూల్కర్ (2010), క్రిస్ గేల్ (2011, 2012), మైఖేల్ హస్సీ (2013), రాబిన్ ఊతప్ప (2014), డేవిడ్ వర్నర్ (2015, 2017, 2019), విరాట్ కోహ్లీ (2016, 2024), వేన్ విలియంసన్ (2018), కేఎల్ రాహుల్ (2020), రుతురాజ్ గైక్వాడ్ (2021), జోస్ బట్లర్ (2022), శుభ్‌మన్ గిల్ (2023)లు ఆరెంజ్ క్యాప్‌లు గెలుచుకున్నారు. ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఈ స్టార్లు, క్రికెట్ చరిత్రలోనే రికార్డు సృష్టించారు. వీరిలో పలువుర

ు ఆటగాళ్లు రిటైర్మెంట్ అనంతరం కోచ్‌లు, కామెంటేటర్లు, టీం మెంటర్లు వంటి విభిన్న పాత్రల్లో కొనసాగుతున్నారు. తొలిసారి ఆరెంజ్ క్యాప్ గెలిచిన భరత్ ఆటగాళ్లలో 2010లో 618 పరుగులు చేసి ముంబై ఇండియన్స్‌ను ఫైనల్‌కు నడిపించిన సచిన్ టెండూల్కర్, రిటైర్మెంట్ తర్వాత కూడా క్రికెట్‌కు దగ్గరగానే ఉన్నాడు. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ మెంటర్‌గా సేవలు అందిస్తున్నాడు. విరాట్ కోహ్లీ 2016, 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడి 973, 741 పరుగులు చేశాడు, 2016లో విరాట్ కోహ్లీ సాధించిన 973 పరుగుల రికార్డ్ ఇప్పటికీ ఎవ్వరూ చేరుకోలేని ఘనతగా నిలిచింది. కెప్టెన్సీ నుంచి తప్పుకున్నప్పటికీ, కోహ్లీ ఇప్పటికీ బెంగళూరు జట్టుకు కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. కేఎల్ రాహుల్ కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరపున 670 పరుగులు చేసి 2020లో అత్యుత్తమ బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచాడు. రాహుల్ ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. భారత జట్టులో కూడా ప్రధాన బ్యాట్స్‌మెన్‌గా కొనసాగుతున్నాడు. రుతురాజ్ గైక్వాడ్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో కీలకంగా వ్యవహరించడమే కాకుండా, 635 పరుగులు చేసి తన సంచలనాత్మక ప్రదర్శనతో 2021లో చెన్నై జట్టును టైటిల్ గెలిపించాడు. ఇప్పటికీ సీఎస్‌కే తరఫున నంబర్ 1 ఓపెనర్‌గా కొనసాగుతున్నాడు. భవిష్యత్తులో భారత జట్టుకు కెప్టెన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాగా శుభ్‌మన్ గిల్ గుజరాత్ టైటాన్స్ జట్టులో 2023లో ఆడి 890 పరుగులు చేశాడు. గుజరాత్ టైటాన్స్‌ను ఫైనల్‌కు నడిపించిన గిల్, తన అద్భుతమైన ఫామ్‌తో భారత జట్టులో కీలక బ్యాట్స్‌మన్‌గా ఎదిగాడు. అన్ని ఫార్మాట్‌లలో అతను భారత క్రికెట్ భవిష్యత్తుగా నిలుస్తున్నాడు.






# గాయత్రికి పసిడి

## జాతీయ క్రీడల్లో టిజి టీమ్‌కు కాంస్యం

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదే ఖాతాలో మూడో స్వర్ణ పతకం చేరగా, మహిళల ఆర్చరీలో తెలంగాణ టీమ్‌కు కాంస్యం దక్కంది. డెహ్రాడూన్‌లో జరిగిన మహిళల కనోయ్ స్లాలోమ్ కే-1 విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నాగిడి గాయత్రి పసిడి పతకం సాధించింది. అలాగే ఆర్చరీలో ఆంధ్రప్రదేశ్‌కు ఒక రజతం, ఒక కాంస్యం లభించాయి. కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లో తిరుమూరు గణేశ్ మణిరత్నం-మాదాల సూర్య హంసిని జోడీ రజత పతకం గెలిచింది. ఫైనల్లో గణేశ్-సూర్య హంసిని ద్వయం 148-154 పాయింట్ల తేడాతో రిషభ్ యాదవ్-దీప్షిక (హరియాణా) జంట చేతిలో ఓడింది. కాంపౌండ్ పురుషుల వ్యక్తిగత విభాగంలో తిరుమూరు గణేశ్ మణిరత్నం కాంస్య పతకం సంపాదించాడు. మరోవైపు తెలంగాణ ఖాతాలో ఒక కాంస్య పతకం చేరింది. మహిళల ఆర్చరీ కాంపౌండ్ టీమ్ విభాగంలో చికిత, మానస నయన, శ్రేష్ఠరెడ్డి, మన్సూరా హాసీబాలతో కూడిన తెలంగాణ జట్టు కాంస్య పతకాన్ని దక్కించుకుంది. ఇందులో తెలంగాణ జట్టు 232 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానంలో నిలిచింది. తదుపరి పోటీలు ముగిసే సమయానికి ఆంధ్రప్రదేశ్ 3 స్వర్ణాలు, 1 రజతం, 4 కాంస్యాలతో కలిపి 8 పతకాలతో 18వ స్థానంలోనూ, తెలంగాణ 1 స్వర్ణం, 3 కాంస్యాలతో కలిపి 4 పతకాలతో 25వ స్థానంలో ఉన్నాయ.

# గుజరాత్ జెయింట్స్ మహిళా జట్టుకు కొత్త కెప్టెన్

**న్యూఢిల్లీ:** మహిళల ఐపీఎల్-2025 సీజన్ ప్రారంభానికి ముందు గుజరాత్ జెయింట్స్ ఫ్రాంఛైజీ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇంత వరకూ పనిచేసిన కెప్టెన్‌ను మార్చి కొత్త కెప్టెన్‌ను గుజరాత్ యాజమాన్యం నియమించింది. ఇంత వరకూ పనిచేసిన బెత్ మూనీ (ఆస్ట్రేలియా) స్థానంలో ఆష్లే గార్డనర్‌ను (ఆస్ట్రేలియా) నూతన సారథిగా నియమిస్తున్నట్లు జెయింట్స్ యాజమాన్యం ప్రకటించింది. గత రెండు సీజన్లలో పేలవ ప్రదర్శనల నేపథ్యంలో కెప్టెన్‌ను మారుస్తున్నట్లు యాజమాన్యం వెల్లడించింది. జెయింట్స్ గత రెండు సీజన్లలో (2023, 2024) చిట్ట చివరిస్థానంలో నిలిచింది. 2023 సీజన్లో 8 మ్యాచ్‌లు ఆడగా, అందులో 2 మ్యాచ్‌లను గెలిచిన జెయింట్స్, 2024 సీజన్లోనూ అదే ప్రదర్శనను పునరావృతం చేసింది.




గత రెండు సీజన్లలో జెయింట్స్ ప్రదర్శన బాగా లేనప్పటిక గార్డనర్ మాత్రం వ్యక్తిగతంగా రాణించింది. గార్డనర్ డబ్ల్యూ పీఎల్ మొత్తంలో 324 పరుగులు చేసి 17 వికెట్లు పడగొట్టింది. కాగా తనను కెప్టెన్‌గా నియమించడం పట్ల గార్డనర్ హర్షం వ్యక్తం చేసింది. జట్టును ముందుండి నడిపించడానికి ఉత్సాహంగా ఉన్నానని తెలిపింది. తమ జట్టులో భారతీయ ప్రతిభ పుష్కలంగా ఉందని పేర్కొంది. జెయింట్స్ కెప్టెన్‌గా ఎంపిక కావడం తనకు దక్కిన గౌరవమని తెలిపింది. తదుపరి సీజన్లో జెయింట్స్‌కు నాయకత్వం వహించడానికిసిద్ధం గా ఉన్నానని ప్రకటించింది.

# 'ఇవి' రంగానికి బడ్జెట్ బూస్ట్..

**ముంబై, ఫిబ్రవరి 6:** ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీకి కీలకమైన ఖనిజాలపై ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ (బీసీడీ)ని తొలగించాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించడంతో ఎలక్ట్రిక్ వాహనాలు మరింత సరసమైన ధరకు అందుబాటులోకి రానున్నాయి. లిథియం అయాన్ బ్యాటరీలు, సంబంధిత రంగాల స్థానిక తయారీని పెంచడానికే కేంద్ర ప్రభుత్వం ఇలాంటి కీలకమైన చర్యలను తీసుకుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో కోబాల్ట్ పౌడర్, లిథియంఅయాన్ బ్యాటరీవ్యర్థాలు, స్క్రాప్, సీసం, జింక్, ఇతర పన్నెండు కీలకమైన ఖనిజాలపై బీసీడీ నుంచి పూర్తి మినహాయింపును ప్రకటించారు. అంతేకాకుండా అవసరమైన బ్యాటరీ ఉత్పత్తి పరికరాలపై దిగుమతి సుంకాలను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. కేంద్రం తాజా నిర్ణయంతో బ్యాటరీ తయారీ ఖర్చులు తగ్గి ఎలక్ట్రిక్ వాహనాలు మరింత తక్కువ ధరకే వినియోగదారులకు అందుతాయని నిపుణులు భావిస్తున్నారు. భారతదేశంలో బ్యాటరీలు, బ్యాటరీ సెల్లను ఉత్పత్తి చేయడంలో చురుకుగా పనిచేస్తున్న టాటామోటార్స్, ఓలా ఎలక్ట్రిక్, లాగ్9 మెటీరియల్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి వాటితో స్థానిక ఉత్పత్తిదారులకు కేంద్రం చర్యలు మరింత ప్రోత్సాహకంగా మారనున్నాయి. భారతదేశంలో



బ్యాటరీలకు ప్రధాన సరఫరాదారులుగా కొనసాగుతున్న చైనా, దక్షిణ కొరియాతో సహా ఇతరమార్కెట్లపై ఆధార పడడాన్ని తగ్గించడానికి స్థానిక తయారీ ఊతం ఇవ్వడానికి కేంద్రం ఈచర్యలు తీసుకుందని నిపుణులు చెబుతున్నారు. భారతదేశానికి సంబంధించిన బ్యాటరీ రీసైక్లింగ్, తయారీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి బడ్జెట్ 2025 కీలకంగా మారుతుందని వివరిస్తున్నారు. బ్యాటరీరీసైక్లింగ్, 'ఇవి' సరఫరా విషయాల్లో పెట్టుబడిని పెంపొందించడంతో పాటు 'ఇవి' మొబైల్ బ్యాటరీల తయారీ పెరుగుతుందని తద్వారా స్థానికులకు ఉద్యోగాలు కూడా లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈవీ బ్యాటరీ రంగం ప్రధానంగా పన్ను మినహాయింపు నుంచి ప్రయోజనం పొందుతుంది. ముఖ్యంగా కేంద్రం చర్యల కారణంగా ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సరసమైనవిగా మారతాయి.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల పరిణామాలు, అమెరికా బాండ్ల రాబడి తగ్గుముఖం పట్టడం వంటి పాజిటివ్ సంకేతాలున్నప్పటికీ, దేశీయ మార్కెట్లు నష్టాల్లో ముగియడం విశేషం. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ నిర్ణయాలు వెలువడనున్న వేళ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడమే దీనికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. సెన్సెక్స్ ఉదయం 78,513.36 పాయింట్ల వద్ద క్రితం ముగింపు 78,271.28 పాయింట్ల లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ, రోజంతా అదే బాటలో పయనించింది. చివరికి సెన్సెక్స్ 213.12 పాయింట్లు నష్టపోయి 78,058.16 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 73.55 పాయింట్ల నష్టంతో 23,622.75 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.87.60గా ఉంది. భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, ఎన్‌టిపిసి, స్టేట్



బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.94 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2880 డాలర్ల వద్ద ట్రేడయింది. భారతదేశంలో రెండవ అతిపెద్ద ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ తాజాగా ఉద్యోగులకు మార్చి నెలాఖరులోగా అన్యువల్ కాంపెన్సేషన్ రివిజన్ లెటర్స్ విడుదల చేస్తామని తెలిపింది. అయితే డెలివరీ యూనిట్ల నుంచి వచ్చిన సిఫార్సుల ఆధారంగా పెంపుపై పని చేస్తున్నట్లు చెప్పారు. జాబ్ లెవెల్ 5 అండ్ అంతకంటే తక్కువ ఉన్నవారికి జనవరి 1 నుంచి పెంపుదల అమల్లోకి వస్తుంది. అలాగే జాబ్ లెవెల్ 6 ఇంకా అంతకంటే పై ఉన్నవారికి ఏప్రిల్ 1 నుంచి వేతన పెంపు లభిస్తుంది అని బెంగళూరులోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌లోని చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ షాజీ మాథ్యూ ఉద్యోగులకు టౌన్‌హాల్‌లో తెలిపిన విషయం విదితమే.

# ఫేక్ యాప్స్‌తో జాగ్రత్త: ఎల్ఐసి

**ముంబై, ఫిబ్రవరి 6:** ఫేక్ యాప్స్ అప్రమత్తంగా ఉండాలంటూ ప్రభుత్వరంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) పాలసీదారులకు సూచించింది. తమ పేరు మీద నకిలీ యాప్‌లు సర్క్యులేట్ అవుతున్నట్లు దృష్టికి రావడంతో తాజాగా పబ్లిక్ అడ్వైజరీని జారీ చేసింది. అలాంటి యాప్స్ వలలో పడొద్దని సూచించింది. ఎల్ఈసీ ఇండియా పేరు మీద కొన్ని నకిలీ మొబైల్ అప్లికేషన్‌లు చెలామణి అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. కాబట్టి పాలసీహోల్డర్లు, కస్టమర్‌లు అప్రమత్తంగా ఉండాలి. ఎల్ఈసీ ఇండియా అధికారిక వెబ్‌సైట్, ఎల్ఈసీ డిజిటల్ యాప్, ఎల్ఐసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఇతరమార్గాల ద్వారా లావాదేవీలు జరపాలి అని సూచి ంచింది. ఇతర మార్గాల ద్వారా చెల్లింపులకు ఎస్ఐసీ బాధ్యత వహించబోదని స్పష్టంచేసింది. ఎస్ఐసీ అధికారిక యాప్‌ను గుర్తించడంలో ఇబ్బందులు ఎదురైతే. వెబ్‌సైట్‌లోకి వెళ్లి సంబంధిత లింక్‌పై క్లిక్ చేసి మీకు కావాల్సిన (ఆండ్రాయిడ్/ఐఓఎస్) యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.




# రిలయన్స్ పవర్ షేర్ల ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 6:** ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ దాదాపు దశాబ్ధానికి పైగా పతనం వల్ల మార్కెట్లో కనుమరుగయ్యాయి. విడిపోయినప్పుడు అన్నతో సమానంగా ఆస్తులు పొందిన అనిల్ తర్వాతి కాలంలో భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయి దివాలా తీసిన సంగతి తెలిసిందే. అయితే దాదాపు ఏడాది కాలం నుంచి అనిల్ అంబానీ తన రెండవ ప్రయాణంలో అనేక విజయాలను నమోదు చేస్తున్నారు. కంపెనీలను అప్పులనుంచి విముక్తి చేస్తున్నారు. అయితే కుమారుల సహకారంతో వ్యాపారంలో తిరిగి పుంజుకుంటున్న అనిల్ అంబానీ నిరంతరం కొత్త విజయాలను సాధిస్తూ తన కంపెనీలను పునఃనిర్మిస్తున్నారు. వివరాల్లోకి వెళితే అనిల్ అంబానీకి చెంది రిలయన్స్ పవర్ కంపెనీ షేర్లలో భారీ పెరుగుదలను నమోదు చేశాయి. గురువారం ఇంట్రాడేలో స్టాక్ ధర 7శాతం మేర లాభపడి రూ.43.69కి చేరింది. దీనికి కారణం డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రిలయన్స్ పవర్ రూ.41.95 కోట్ల లాభాన్ని నమోదు చేయటమే. గత ఏడాది ఇదే కాలంలో కంపెనీ భారీ నష్టాన్ని చూసిన సంగతి తెలిసిందే. రిలయన్స్ పవర్ క్రమంగా తన అప్పుల భారాన్ని తగ్గించుకుంటూ, కొత్త ప్రాజెక్టులపై దృష్టిని కేంద్రీకరించటం కొనసాగించటంతో 5 ఏళ్ల కాలంలో స్టాక్ ధర 3700 శాతానికి పైగా పెరుగుదలను చూసింది. గత ఏడాది కంపెనీ పనితీరును పరిశీలిస్తే.. అంబానీ పవర్‌కంపెనీ డిసెంబర్ త్రైమాసికంలో రూ.1,136.75 కోట్ల నష్టాన్ని చూసింది. డిసెంబర్ 2024తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ వ్యాపార ఆదాయం రూ.2159.44 కోట్లుగా ఉండగా.. ఖర్చులు రూ.2109.56 కోట్లుగా నమోదు చేసింది. ప్రస్తుతం కంపెనీ రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో ప్రాజెక్టులను దక్కించుకునేందుకు అడుగులు వేస్తోంది. ఇతర దేశాల్లో సైతం ప్రాజెక్టులను చేపడుతోంది. స్టాక్ మార్కెట్లో ఇన్వెస్టర్లను ఆకట్టుకుంటున్న ప్రధాన అంశం కంపెనీ పూర్తిగా రుణాలను చెల్లించి జీరో బ్యాంక్ లోన్స్ స్థాయికి చేరుకోవటమే. దీనికి తోడు ప్రస్తుతం కంపెనీ పనితీరు మెరుగుపడి త్రైమాసికంలో చాలా కాలం తర్వాత లాభదాయకమైన రిపోర్ట్ కార్డ్ రావటం పెట్టుబడిదారులను ఆకట్టుకుంటోంది. మార్చి 27, 2020లో పవర్ కంపెనీ షేర్లు ఒక్కోటి రూ.1.13 రేటు వద్ద ఉన్నాయి. అయితే కంపెనీపై నమ్మకంతో ముందుకు సాగిన పెట్టుబడిదారులు ప్రస్తుతం స్టాక్ దూకుడు పెరుగుదల నుంచి మంచి లాభాలను ఆర్జిస్తున్నారు.




# ఎస్‌బిఐ నికర లాభం 84% వృద్ధి

**ముంబై, ఫిబ్రవరి 6:** ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మూడవ త్రైమాసిక ఫలితాలను అదరగొట్టింది. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో స్టాండెలోన్ ప్రాతిపదికన రూ.16,891 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.9.163 కోట్ల నికర లాభంతో పోలిస్తే నికర లాభం 84శాతం పెరిగింది. మార్కెట్ అంచనాలు మించి నికర లాభాన్ని నమోదు చేయడం విశేషం. అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే మాత్రం నికర లాభంలో 8శాతం క్షీణత నమోదైంది. రెండవ త్రైమాసికంలో నికర లాభం రూ.18,331 కోట్లుగా ఉంది. ఇక సమీక్షా త్రైమాసికంలో వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం రూ.1.06 లక్షల కోట్ల నుంచి 10శాతం వృద్ధితో రూ.1.17 లక్షల కోట్లకు పెరిగింది. గత త్రైమాసికంలో 2.13 శాతంగా ఉన్న స్థూల నిరర్థక ఆస్తులు 2.07 శాతానికి తగ్గాయి. అలాగే 0.53 శాతంగా ఉన్న నికర ఎన్‌పిఎలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఫలితాల నేపథ్యంలో బ్యాంకు షేర్లు 0.39శాతం నష్టంతో 763.05 వద్ద కొనసాగింది.




# వాణిజ్యం

## బ్లాక్‌రాక్‌లో కొత్త ఉద్యోగాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:** ప్రపంచంలోనే ప్రముఖ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ బ్లాక్‌రాక్ ఇంక్. భారత్‌లో దాదాపు 1,200 మంది కొత్త ఉద్యోగులను నియమించుకోనుంది. దీని ద్వారా దేశంలో తన ఉద్యోగుల సంఖ్యను విస్తరించే ప్రణాళికలను ప్రకటించారు. కంపెనీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) సామర్థ్యాలను పెంచడం, ముంబై, గుర్గావలో బహట్స్‌గా పిలువబడే దాని సపోర్ట్ హబ్లను పెంచేందుకు ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ తోడ్పడుతుందని కంపెనీ ప్రకటించింది. మెరుగైన అసెట్ మేనేజ్మెంట్ సేవల కోసం ఏఐను ఉపయోగించుకోవాలంటే బ్లాక్ విస్తృత వ్యూహంలో భాగంగా ఈ ఉద్యోగాలు కల్పించనున్నారు. ఇంజినీర్లు, డేటా నిపుణులతో సహా కృత్రిమ మేధ సాంకేతికతల అభివృద్ధి, వాటిని అమలు చేసే విభాగాల్లో రిక్రూట్‌మెంట్ ఉంటుందని కంపెనీ అధికారులు తెలిపారు. ముంద్రి, గుర్గావ్ బ్లాక్‌లోని రాక్ బహట్లు




ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్, రిస్క్ మేనేజ్‌మెంట్ మెంట్, ఫైనాన్షియల్ ఇంజినీరింగ్, బిజినెస్ ఆపరేషన్స్, డేటా అనలిటిక్స్ వంటి విలువ ఆధారిత సేవలకు సంబంధించి కొత్త ఆవిష్కరణలు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. కొత్త ఉద్యోగులతో మొత్తం భారత్‌లో వీరి సంఖ్య 3,500 కు చేరుతుంది. బ్లాక్ సంస్థ ప్రికిన్ అనే అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీని కూడా కొనుగోలు చేయనుంది. దానితో బెంగళూరులో 1,500 మంది ఉద్యోగులతో గ్లోబల్ సామర్థ్యాల కేంద్రాన్ని బ్లాక్ రాక్ సొంతం చేసుకో నుంది. ఈ కొనుగోలు సంస్థ ఇంటెలిజెన్స్, అనలిటిక్స్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తుంది. సంస్థకు కీలకమైన కార్యకలాపాలు స్థావరంగా ఈ బెంగళూరు కార్యాలయంలో ఉన్నట్లు కంపెనీ ప్రదర్శిస్తోంది. పెరుగుతున్న శ్రామిక శక్తికి అనుగుణంగా ముంబైలోని శివారులోని గోరేగావ్‌లో అదనపు కార్యాలయ ఒదిరాయ్ రియాల్టీ లిమిటెడ్ నుంచి బ్లాక్‌టెక్ లీజుకు తీసుకువెళ్లింది. దీనికి సంబంధించి ఇరు సంస్థల మధ్య దాదాపు రూ.400 కోట్లు విలువైన డీల్ కుదిరింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.